Sisters Day



ఆప్యాయత, అనురాగాల
కలబోత సోదరి ప్రేమ.
కష్టసుఖాలు పంచుకుంటూ
ఆత్మీయ అనుబంధాలతో
పెనవేసుకున్న బంధం అది.
చెరగని బంధాన్ని విశ్వవ్యాప్తం చేసే
సిస్టర్స్ డే నేడు!


ప్రేమ | స్నేహ బంధం

మధ్య పేజీల్లో

చరిత్రలో తీయనిది, మధుర జ్ఞాపకాలను
మిగిల్చేది స్నేహమే. కష్టానష్టాల్లో వీడని
ఉత్తమోత్తముడే స్నేహితుడు.
స్నేహితుడే నిజమైన హితుడు.
స్నేహబంధాన్ని మరింత
పటిష్టం చేస్తూ జరుపుకునే
ఫ్రెండ్‌షిప్ డే నేడు

Friendship Day





ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అమరావతి కృష్ణా
★★★★★
ఆదివారం 6 ఆగస్టు 2017
20

పరికరాల జాడేది..?

- వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి బడ్జెట్ కేటాయింపు
- డీబీటీ తప్పనిసరివల్లే రైతులకు చేరడంలో జాప్యం



ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు పూర్తయింది.. బడ్జెట్ కేటాయింపు జరిగాయి. కానీ వ్యవసాయ యాంత్రీకరణ (ఫామ్ మెకనైజేషన్) పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీపై అందించే పరికరాల జాడ మాత్రం కనుచూపుమేరలో కనిపించడంలేదు. క్షేత్ర స్థాయి అధికారులు మాత్రం అవిగో.. ఇవిగో వస్తున్నాయంటూ కాలం వెళ్లదీస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డైరెక్టు బెనిఫిషియర్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాల్సి రావటం వల్ల వ్యవసాయ పరికరాలు రైతులకు అందటంలో జాప్యం జరుగుతోందని తెలుస్తోంది..

19

మెట్టకూ పట్టిసీమ నీరు



- జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- రూ.2400 కోట్లతో చింతలపూడి ఎత్తిపోతల పథకం
- కృష్ణానదిపై మరో బ్యారేజ్, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం : మంత్రి ఉమా
- ఆటస్థలాల అభివృద్ధికి చర్యలు : రవీంద్ర
- మట్టి పరీక్షలతో రైతుకు ఎంతో మేలు : చైర్‌పర్సన్ అనురాధ
- చివరి భూములకు నీటి సరఫరా పెంచాలి : ఎమ్మెల్యే కాగిత

వచ్చే ఏడాది నుంచి మెట్ట ప్రాంతానికి పట్టిసీమ నీరిస్తామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమా పేర్కొన్నారు. చైర్‌పర్సన్ గద్దె అనురాధ అధ్యక్షతన శనివారం జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మెట్ట పంటలు కాపాడటానికి రూ.2400 కోట్లతో చింతలపూడి ఎత్తిపోతల పథకానికి టెండర్లు పిలిచామని, ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో శంకుస్థాపన చేస్తారని చెప్పారు. ప్రకాశం బ్యారేజీ ఎగువన ఇబ్రహీంపట్నం వద్ద మరో బ్యారేజీ, దిగువన చెక్‌డ్యామ్‌లు నిర్మిస్తామన్నారు. పాఠశాలల్లో ఆటస్థలాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి రవీంద్ర అన్నారు. మట్టి పరీక్షలతో రైతుకు ఎంతో మేలు జరుగుతోందని, ఈ విషయంలో జిల్లా దేశంలో అగ్రస్థానంలో ఉందని జడ్పీ చైర్‌పర్సన్ అనురాధ పేర్కొన్నారు. చివరి భూములకు సాగునీటి విడుదల పెంచాలని పెడన ఎమ్మెల్యే కాగిత కోరారు.

3లో

ఉద్రిక్తం

- చేపల చెరువు తవ్వకం వివాదం
- దొండపాడులో పరస్పరం దాడులు
- ఎనిమిది మందికి గాయాలు
- సీపీఎం ఆధ్వర్యంలో దళితుల ధర్నా
- డీఎస్పీ, ఆర్డీవో జోక్యం
- పోలీస్ పికెట్ ఏర్పాటు

చేపల చెరువు తవ్వకం విషయమై గుడివాడ రూరల్ మండలం దొండపాడులో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పరస్పరం దాడి చేసుకోవడంతో ఇరువర్గాలకు చెందిన ఎనిమిది మంది గాయపడ్డారు. దళితులపై దాడులకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. డీఎస్పీ మహేష్, ఫిషరీ జేడీ యాకూబ్ బాషా, ఆర్డీవో చక్రపాణి సంఘటనా స్థలానికి చేరుకుని చెరువు తవ్వకాన్ని తాత్కాలికంగా నిలిపివేయించారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు.



రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద దళితుల ధర్నా

14లో

గంటల్లో పరిహారం





- చంద్రన్న బీమా చెల్లింపులు వేగవంతం
- సెర్ఫ్‌కు బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వం
- ఒక్క రూపాయి ప్రీమియం అక్కర్లేదు
- పెద్ద కర్మకు రెండు రోజులు ముందుగానే పరిహారం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : కార్మికులకు చంద్రన్న బీమా పరిహారం చెల్లింపులను ప్రభుత్వం మరింత సరళం చేసింది. ప్రస్తుతం బాధితులకు ఇన్సూరెన్స్ సంస్థలే చెల్లింపులు చేస్తున్నాయి. దీనివల్ల బాధితులకు సకాలంలో చెల్లింపులు అందటం లేదన్న విమర్శలు వస్తుండటంతో ప్రభుత్వం చంద్రన్న బీమాలో కొన్ని మార్పులు చేసింది. తాజా విధానం ప్రకారం లబ్ధిదారులకు నేరుగా ఇక సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ(సెర్ఫ్) పరిహారం చెల్లిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాజాగా సెర్ఫ్ కార్యక్రమాలపై జరిపిన సమీక్షలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని సెర్ఫ్ అధికారులు తెలిపారు. ఇక మీదట బాధితులకు సంబంధించిన డాక్యుమెంట్లు సరిగ్గా ఉంటే ఇన్సూరెన్స్ కంపెనీల ప్రమేయం లేకుండా సెర్ఫ్ చెల్లింపులు జరుపుతుంది. దీనికోసం ప్రభుత్వం సెర్ఫ్‌కు కొంత నిధిని కూడా ఇవ్వనున్నట్లు తెలిసింది. చంద్రన్న బీమాలో రిజిస్టరయిన వ్యక్తి మరణించిన తరువాత అతనికి సంబంధించిన రికార్డులన్నీ సక్రమంగా ఉన్నట్లయితే సెర్ఫ్ నేరుగా ఆ కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించనున్నది. ఇందుకు సంబంధించిన కసరత్తు సెర్ఫ్‌లో ప్రస్తుతం జరుగుతున్నది... చంద్రన్న బీమాలో అసంఘటిత కార్మికులను రిజిస్టర్ చేయడం కూడా చాలా సులభం. నేరుగా ఆన్‌లైన్ ద్వారా పేర్లు నమోదు చేయించుకోవచ్చు. ఎవరికైనా ఆన్‌లైన్‌పై అవగాహన లేక పోతే పంచాయతీ కార్యదర్శి, గ్రామ సమాఖ్య సభ్యుల వద్ద రిజిస్టర్ చేయించుకోవచ్చు...

ఒక్కరూపాయి ప్రీమియం కట్టక్కర్లేదు....

చంద్రన్న బీమాలో లబ్ధి పొందడానికి అసంఘటిత కార్మికులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించనక్కర్లేదు. గ్రామ సమాఖ్య సభ్యులకు ఖర్చులకు కేవలం రూ. 15 చెల్లిస్తే చాలు, వారే దానికి సం బంధించిన వ్యవహారాలు చూస్తారు. మనిషి సహజమరణం చెందిన, ప్రమాదవశాత్తు ప్రాణం కోల్పోయినా వాటికి సంబంధించిన వివరాలను కూడా గ్రామ సమాఖ్యలే సేకరించి, క్లైమ్‌కోసం సెర్ఫ్‌కు పంపిస్తారు,

ఆలస్యం నివారణకే...

చంద్రన్నబీమాలో లబ్ధి పొందేందుకు మరణించిన వారి వివరాలను పంపించడంలో ఇక ఏమాత్రం ఆలస్యం జరగడానికి వీల్లేదు. ఖచ్చితంగా నిర్ధారిత సమయంలో వివరాలు పంపించాలని సీఎం ఆదేశించినట్లు తెలిసిందే, ఈమేరకు సెర్ఫ్ అధికారులు కూడాసంబందిత విభాగాలకు ఉత్తర్వులు జారీ చేశారు. జూన్, జూలై నెలలకు సంబంధించి జరిగిన బీమా చెల్లింపులపై సమీక్ష జరిగినప్పుడు ఆయా విభాగాల నుంచి అందాల్సిన వివరాలు సకాలంలో రావడంలేదని తేలింది. గ్రామ పంచాయతీల నుంచి ఆన్‌లైన్‌లో వివరాలు కేవలం రెండు రోజులలోనే రావాల్సి ఉండగా మూడున్నర రోజులు పడుతున్నట్లు వెల్లడైంది. అలాగే పట్టణ మునిసిపల్ ప్రాంతాల నుంచి రెండు రోజులలోనే వివరాలు పంపించాల్సి ఉండగా నాలుగున్నర రోజులు పడుతున్నట్లు తేలింది.
వైద్య ఆరోగ్య శాఖ నుంచి అంటే ప్రభుత్వ ఆస్పత్రులలో మరణించిన వ్యక్తుల వివరాలు ఆరున్నర రోజులకు గాని రావడం లేదు. మెడికో లీగల్ కేసులు, ప్రమాదాలలో మరణిస్తే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ఒకటిన్నర రోజు తీసుకుంటున్నారు. మరణించిన వ్యక్తికి సంబందించి ఇంక్వెస్ట్ రిపోర్ట్ రెండున్నర రోజులు, పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్‌ను ఏడు రోజులకు పంపిస్తున్నట్లుగా వెల్లడయింది. ఇంత జాప్యం అనేది ఉండకూడదని ప్రభుత్వం సంకల్పించింది. ఏ విభాగం నుంచైనా సరే 48 గంటలలోపే వివరాలు వచ్చేలా సెర్ఫ్ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఎందుకంత తొందర...

అసంఘటిత కార్మికుల కుటుంబాలు పేదరికంలో మగ్గుతుంటాయి. వారికి చంద్రన్న బీమా ద్వారా వచ్చే లబ్ధి మొత్తాన్ని త్వరగా ఇవ్వాలి. నిబంధనల మేరకు ఇవ్వాల్సిన మొత్తాన్ని మృతుడి పెద్దకర్మకు రెండు రోజుల ముందే చెల్లించాలన్నది తాజా నిర్ణయం. డాక్యుమెంట్లు క్లియర్‌గా ఉంటే ఇక ఎవరి ప్రమేయం లేకుండానే సెర్ఫ్ డబ్బు మొత్తాన్ని అందచేస్తుంది. నేరుగా లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్‌లో డబ్బు పడిపోతుంది.

బీమాలో ప్రభుత్వ వాటానే ఎక్కువ

చంద్రన్నబీమా సొమ్ములో ప్రభుత్వవాటానే అత్యధికం. అసంఘటిత కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం అమ్ ఆద్మీ బీమా యోజనను అమలు చేస్తున్నది. ఇందులో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి బీమా వర్తిస్తుంది. చంద్రన్నబీమాలో 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు వరకు బీమా వర్తిస్తుంది. చంద్రన్నబీమాలో ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తికి ఎల్ఐసీ రూ 75,000 ఇస్తుంది. ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఇతోధికంగా ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ఒరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీతో భాగస్వామ్యం కలిసి మిగతా రూ 4.25లక్షలు కూడా చేర్చి మొత్తంగా ఐదులక్షల రూపాయలను చెల్లిస్తున్నారు. ఒరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రభుత్వం డబ్బు చెల్లిస్తుంది.

బీమా మొత్తం చెల్లింపులో నాలుగో స్థానంలో కృష్ణా జిల్లా...


గత ఏడాది అక్టోబర్ నుంచి అసంఘటిత రంగ కార్మికులకు చంద్రన్నబీమా అమలవుతున్నది. అప్పటి నుంచి ఈ నెల నాలుగో తేదీ వరకు ఆయా జిల్లాల్లో జరిగిన క్లైముల పరిష్కారం పరిశీలిస్తే కృష్ణా జిలా నాలుగో స్థానంలో ఉంది. అక్టోబరు నుంచి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 59,252 సాధారణ క్లైములు, 7677 ప్రమాదానికి సంబంధించిన క్లైములు వచ్చాయి. వీటిలో ఎల్ఐసీ ద్వారా సాధారణ కేసులలో 53,775, ప్రమాదానికి సంబంధించిన కేసులలో క్లైములు 3771 పరిష్కారమయ్యాయి. ఒరియంటల్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాదానికి సంబంధించిన క్లైములు 4529 పరిష్కారమయ్యాయి. టోటల్‌గా రూ 382.85 కోట్లమేరకు చెల్లింపులు జరిగాయి. చెల్లింపులలో రాష్ట్ర సగటు 67.04 శాతంగా ఉంది.

క్లైముల పరిష్కారంలో విజయనగరం, అనంతపురం, చిత్తూరు, కృష్ణాజిల్లాలు 85 శాతానికిపైగా చెల్లింపులు చేసి నాలుగో స్థానంలో నిలిచాయి. కడప, శ్రీకాకుళం 86 శాతానికిపైగా క్లైములు పరిష్కరించి మూడో స్థానంలో ఉండగా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, కర్నూలు జిల్లాలు 87 శాతం మేరకు క్లైములు పరిష్కరించి రెండో స్థానంలో నిలిచాయి. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు అన్ని జిల్లాలకంటే ఎక్కువగా 88 శాతం మేరకు క్లైములు పరిష్కరించి మొదటి స్థానంలో నిలిచాయి.

జిల్లా సమాఖ్య కాల్ సెంటర్‌ను వినియోగించు కోవడంలోనూ నాలుగో స్థానమే...


గ్రామాలలో లబ్ధిదారులకు సహాయపడేందుకు బీమా మిత్రలు ప్రతి మండలానికి ఇద్దరు ఉన్నారు...సెర్ఫ్ కాల్ సెంటర్ 155214కు లబ్ధిదారులు ఫోన్ చేసి చెబితే బీమా మిత్రలు స్పందిస్తారు. అక్టోబర్ నుంచి ఈ నెల నాలుగో తేదీ వరకు కాల్‌సెంటర్ సేవలను వినియోగించుకుని 68,558 మంది తమ క్లైములును నమోదు చేసుకున్నారు. వీటిలో 1580 క్లైములు తిరస్కరణకు గురయ్యాయి. వీటిలో డిజేబులిటీ క్లైములు 252 ఉన్నాయి. కాల్‌సెంటర్‌కు కాల్ వచ్చిన రోజునే 46,667 రిజిస్టర్ అయ్యాయి. అంత్యక్రియలకు అప్పటికప్పుడే రూ. 5000 చొప్పున 38,760 క్లైములకు చెల్లించారు. ఏడు రోజులలో క్లైములను అప్‌లోడ్ చేయడంలో కృష్ణా జిల్లా నాలుగో స్థానంలో ఉంది. ఈ జిల్లాలో కేవలం 59.2 మేరకే అప్‌లోడు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా మాత్రం 83.68 శాతం మేరకు అప్‌లోడు చేసి టాప్‌లో నిలిచింది. అన్ని జిల్లాలకంటే తక్కువగా కర్నూలు జిల్లాలో కేవలం 42.44 శాతమే ఆప్‌లోడు అయ్యాయి. అప్‌లోడు చేయడంలో రాష్ట్ర సగటు 61.92 శాతంగా ఉంది.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...
ప్రత్యేక దర్శనం : ఆగస్టు 21 నుంచి నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.
కాటేజీలు : సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.
ఆర్జితం : అక్టోబర్ 5వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను ఆదివారం జారీ చేస్తారు.
గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.
- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

మెట్టకూ పట్టిసీమ నీరిస్తాం

● రూ.2400 కోట్లతో చింతలపూడి ఎత్తిపోతల
● కృష్ణానదిపై మరో బ్యారేజి, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)
జిల్లాను సస్యశ్యామలం చేస్తామని, వచ్చే ఏడాది నుంచి మెట్ట ప్రాంతానికి పట్టిసీమ నీరు సరఫరా చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ అధ్యక్షతనజరిగింది. ఈ సమావేశానికి హాజరైన మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ, మెట్ట ప్రాంతంలో పంటలు కాపాడటానికి రూ.2400 కోట్లతో చింతలపూడి ఎత్తిపోతల పథకానికి టెండర్లు పిలిచామన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో శంకుస్థాపన చేస్తారన్నారు. వచ్చే ఏడాది జూలై నాటికి గోదావరి జలాలు జిల్లాలోని మెట్ట ప్రాంతానికి వస్తాయన్నారు. వేంపాడు మేజర్ వద్ద కాలువలు వెడల్పు చేసి కృష్ణా, పశ్చిమగోదావరి నియోజకవర్గాల్లో సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. యాపిల్ మినహా మిగిలిన అన్ని పంటలు పండే విధంగా కృష్ణాను సస్యశ్యామలం చేస్తామన్నారు. ప్రకాశం బ్యారేజీ ఎగువన ఇబ్రహీం పట్నం వద్ద మరో బ్యారేజీ, అలాగే దిగువన చెక్‌డ్యామ్‌లు నిర్మిస్తామన్నారు. తద్వారా ఉప్పునీటి ముప్పు నుంచి జిల్లాను కాపాడతామన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులి చింతల దాటి కృష్ణానది నీరు మనకు రావాల్సి ఉందన్నారు. ఆ నీరు ఈ ఏడాది ఇప్పటి వరకు జూరాల వరకే పరిమితం అయ్యాయన్నారు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు కృష్ణానీటిని నూరు శాతం వినియోగించుకున్న తరువాతే కిందకు వదిలే అవకాశాలు ఏర్పడ్డాయన్నారు. అలాంటి పరిస్థితులను అధిగమించి డెల్టాను కాపాడుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. ఈ ఏడాది జూన్‌లోనే పట్టిసీమ నీరు డెల్టాకు సరఫరా చేశామన్నారు. ఇప్పటివరకు 27 టీఎసంసీల నీటిని పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజీకి తెచ్చామన్నారు. నవంబరు లేదా డిసెంబరు నాటికి 80 టీఎంసీల పట్టిసీమ నీరు తేవాలనే పట్టుదలతో ఉన్నామన్నారు. చివరి భూముల రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రిజర్వులో ఉంచిన మూడున్నర టీఎంసీల్లో 5వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామన్నారు. ఈ నీటితో చివరి భూములకు సైతం ఇబ్బందులుండవన్నారు. తన ఎదుగుదలకు మొదట్నుంచి సహకరిస్తున్న నందిగామ, జగ్గయ్యపేట ప్రజలను ఆదుకుంటామన్నారు. రూ.1600 కోట్లతో ప్రాజెక్టు నిర్మించి రుణం తీర్చుకుంటానన్నారు.


జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ అనురాధ


సమావేశంలో మాట్లాడుతున్న పెడన ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు


మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకురాలు తాతినేని పద్మావతి

చివరి భూములకు నీరు పెంచాలి
ఎమ్మెల్యే కాగిత

చివరి భూములకు సాగునీరు పెంచాలని పెడన ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు సమా వేశంలో కోరారు. తన నియోజకవర్గంలో చివరి భూములకు సాగునీటి సమస్య ఎదురవు తోందన్నారు. నీటి సరఫరా పెంచడంతో పాటు విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలన్నారు. ఉచితం పోను మిగిలిన సమయంలో విద్యుత్ సరఫరాకు రైతులు బిల్లులు చెల్లిస్తారన్నారు. నూజివీడు ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ, నూజివీడు మండలంలో అనేక గ్రామాల్లో రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారన్నారు. తక్షణం నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కోర్టు స్టే వల్ల బీమా పథకం రైతులకు నష్టదాయకం అవుతుందన్నారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించాల న్నారు. సాయిల్‌హెల్త్ కార్డుల వల్ల జిల్లాలో ఎరువుల వాడకం తగ్గడం వల్ల 60 కోట్ల రూపాయల మేర తక్కువ ఎరువుల వాడకం జరిగిందన్నారు.


ప్రసంగిస్తున్న ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని

ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవొద్దు
ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు

ఫించన్ల పంపిణీ విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు రావద్దంటూ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు పేర్కొన్నారు. గ్రామీణాభి వృద్ధిపై జరిగిన చర్చలో భాగంగా పించన్ల పంపిణీ పై అర్జునుడు మాట్లాడుతూ, ప్రతి నెలా 2 నుంచి 5 శాతం మేర పించన్ల పంపిణీ ఆగిపోతుందన్నారు. ఇందుకు కారణాలేమిటో అన్వేషించడంలో అధికారులు విఫలమవుతున్నా రన్నారు. సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటే పొర పాట్లు జరగవన్నారు. ఆ పని చేయక పోవడం వల్లనే ఇలా జరుగు తోందన్నారు. ఉద్దేశపూర్వకంగానే ఇలా చేస్తున్నారేమో పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జగ్గ య్యపేట ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, ఇన్‌చార్జి సీఈవో సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల పట్ల ఆసక్తి పెంచాలి : మంత్రి రవీంద్ర

పాఠశాలస్థాయి నుంచి విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలని రాష్ట్ర న్యాయశాఖ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విద్యాశాఖ పై సమీక్షలో ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో ఆట స్థలాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో 228 పాఠశాలల్లో ఆట స్థలాల అభివృద్ధి పనులు మంజూరు చేయగా, 200 స్కూళ్ళలో పనులు జరుగు తున్నాయన్నారు. ఆయా పాఠశాలలకు క్రీడా పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. అన్ని పాఠశాలల్లోను వాకింగ్ ట్రాక్‌లు అభివృద్ధి చేస్తామన్నారు. దీనిపై ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని డీఈవో దేవానందరెడ్డిని మంత్రి రవీంద్ర ఆదేశించారు.

సాయిల్ హెల్త్ కార్డుల్లో జిల్లా అగ్రస్థానం : జడ్పీ ఛైర్‌పర్సన్ అనురాధ

సాయిల్ హెల్త్ కార్డులు రైతులకు ఎంతో లాభసాటిగా ఉన్నాయని ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. వ్యవసాయ శాఖ సమీక్ష లో భాగంగా ఆమె మాట్లాడుతూ, సాయిల్ హెల్త్ కార్డులు అందించడంలో జిల్లా దేశం లోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ కార్డుల వల్ల ఎరువుల వినియోగం తగ్గిం దన్నారు. తద్వారా కోట్ల రూపాయల ఖర్చు భారం రైతులకు తగ్గుతుందన్నారు. గ్రామా లలో లింకురోడ్లు, జడ్పీ రోడ్ల నిర్వహణకు ప్రభుత్వం రూ.15.30 కోట్లు మంజూరు చేయడం పట్ల ఛైర్‌పర్సన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో మండలాల వారీగా పనులు చేపడ తామన్నారు. పాఠశాలల్లో టాయిలెట్ల నిర్వహణ, తదితర సమస్యల పరిష్కారానికి సర్వశిక్షాభియాన్, డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తొలుత జడ్పీ ఛైర్‌పర్సన్ సమావేశాన్ని ప్రారంభిస్తూ కొత్త ఎన్నికైన ముసునూరు, గుడివాడ ఎంపీపీ లను అభినందించారు.

జడ్పీలో సమస్యలు ఏకరువు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)
పాఠశాలల్లో సమస్యలు, చివరి భూములకు సాగునీటి సమస్య, పింఛన్లలో ఇబ్బందులను జడ్పీ సమావేశంలో సభ్యులు ఏకరువు పెట్టారు. అవనిగడ్డలో ప్రైవేటు స్కూల్స్, కళాశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, సీట్ల కేటాయింపులో నిబంధనలు పాటించడం లేదని జడ్పీటీసీ సభ్యుడు కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. జి.కొండూరు మండలంలో పాఠశాల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు కోరారు. బంటుమిల్లి హైస్కూల్‌లో తరగతి గదుల కొరత, టాయిలెట్ల సమస్యను జడ్పీటీసీ సభ్యుడు చెప్పారు. కోడూరు హైస్కూల్‌లో వంట షెడ్లు, సైకిల్ స్టాండ్ సమస్యను జడ్పీటీసీ సభ్యుడు బండే శ్రీను ప్రస్తావించారు. మచిలీపట్నంలోని పలు పాఠశాలల్లో కనీసం బెంచీలు లేవని నారాయణ ప్రసాద్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, అధికారులు పాఠశాలలను పరిశీలించాలని, వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖపై జరిగిన చర్చలో రామరాజుఛానల్‌కు నీటిసరఫరా పెంచాలని గూడూరు ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు కోరారు. దివిసీమ చివరి భూములకు సాగునీరుతక్కువ స్థాయిలో వస్తోందని, నీటి మట్టాలు పెంచాలని జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరావు కోరారు. తమ మండలానికీ పట్టిసీమ నీరు సరఫరా చేయాలని కృత్తివెన్ను ఎంపీపీ అన్నారు. నాగాయలంక మండలంలో దీవి గ్రామాలు పలు సమస్యలకు గురవుతున్నాయని జడ్పీటీసీ సభ్యుడు ప్రస్తావించారు. కరెంటు, సాగునీటి కోసం గుంటూరు జిల్లా అధికారులపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. నాలుగేళ్ళుగా ఆయా గ్రామాలలో పంటలు లేవన్నారు. ఈ ఏడాదైనా సాగునీరు ఇచ్చి పంటలు పండేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఉమాను కోరారు. ఈ విషయంపై గుంటూరు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాకపోకలకు ఆటంకంగా ఉన్న ఫంటు నిర్మాణ పనులు చేపట్టాలని కోరాగా, వెంటనే టెండర్లు పిలవాలని ఉమా అధికారులను ఆదేశించారు.

పింఛన్ల పంపిణీపై ఫిర్యాదులు

వేలిముద్రలు పడక పోవడం వల్ల పింఛన్లు అందక అనేక మంది ఇబ్బంది పడుతున్నారని బ్యాంకు కరస్పాండెంట్లు పలుచోట్ల సక్రమంగా పనిచేయడం లేదన్నారు. దీనిపై మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేస్తూ జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు సూచించిన విధంగా బ్యాంక్ కరస్పాండెంట్లు పని చేయాలన్నారు. అవసరమైతే ఇందుకోసం జీవో విడుదల చేస్తామన్నారు. జిల్లాలో 92 శాతం పింఛన్ల పంపిణీ ఐదు రోజుల్లో పూర్తయిందని కరస్పాండెంట్ల ద్వారా ఇబ్బందులు తలెత్తితే తగిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు అన్నారు. జిల్లాలో 3.55 లక్షల పింఛన్ల పంపిణీ జరుగుతుండగా, వాటిలో 17 వేల పింఛన్లు మాత్రమే బ్యాంకు కరస్పాండెంట్లు, పంచాయతీ సెక్రటరీల ద్వారా పంపిణీ జరుగుతోందని డీఆర్డీఏ పీడీ చంద్రశేఖరరాజు తెలిపారు. సబ్సిడీ రుణాల పంపిణీపై ఆరోపణలు వ్యక్తం చేశారు. బ్యాంకర్లు, అధికారుల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు కాపు, బ్రాహ్మణ పేదలకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. సక్రమంగా పంపిణీ జరిగితేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుం దన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీలు బచ్చుల అర్జునుడు, ఎఎస్ రామకృష్ణ, ఎమ్మెల్యేలు మేకా ప్రతాప్‌అప్పారావు, శ్రీరాం తాతయ్య, వైసీపీ ఫ్లోర్ లీడర్ తాతినేని పద్మావతి, సీఈవో సత్య నారాయణ, జిల్లా అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్:ఫిదా, **కోమల:** నక్షత్రం, **కమల్:** ఏజెంట్ భైరవ, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** దర్శకుడు, **రామకృష్ణ:** నక్షత్రం

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 10 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 7న

(ఆగస్టు 6వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

3/2 చానల్‌కు గుండేరు నీరు

ఘంటసాల: శ్రీకాకుళం రోడ్డులో ఉన్న గుండేరు డ్రెయిన్‌లో నీటిని పక్కనే ఉన్న 3/2 చానల్‌కు లిఫ్ట్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. సాగునీరు అందకపోవటంతో 3/2 చానల్ పరిధిలోని నారుమళ్లు ఎండిపోవటం, వ్యవసాయ పనులు ఆలస్యమవుతున్న విషయాన్ని స్థానిక టీడీపీ నేతలు, రైతులు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దృష్టికి ఇటీవల తీసుకెళ్లారు. అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్‌శాఖ అధికారులను మంత్రి ఆదేశించడంతో ఇంజన్ల సహాయంతో చానల్‌లోకి నీటిని తోడి పంట పొలాలకు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. నెల రోజులపాటు ఇదే విధానం కొనసాగుతుందని శ్రీకాకుళం డీసీ ఛైర్మన్ సూరపనేని శివరామప్రసాద్ తెలిపారు.

నోరు, భాష అదుపులో పెట్టుకోవాలి

● జగన్‌పై టీడీపీ నేతల ఆగ్రహం

కొడాలి (ఘంటసాల): సీఎం చంద్రబాబుపై ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై టీడీపీ నాయకులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నోరు, భాష అదుపులో పెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు జగన్‌ను హెచ్చరించారు. శనివారం కొడాలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు మాట్లాడుతూ, చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చాలని జగన్ ఓ వీధి రౌడీలా మాట్లాడారని దుయ్యబట్టారు. గౌరవప్రదమైన పదవి నిర్వహిస్తున్న వ్యక్తిని విమర్శించటం తగదన్నారు. శ్రీకాకుళం డీసీ ఛైర్మన్ సూరపనేని శివరామప్రసాద్ మాట్లాడుతూ జగన్‌కు తొందరగా సీఎం కావాలనే పిచ్చిపట్టినట్టుందన్నారు. బెదిరించటం, జైళ్లకు వెళ్లటం జగన్‌కు అలవాటైపోయిందన్నారు. ఇప్పటికైనా తన భాష మార్చుకోవాలని హితవు పలికారు. తుమ్మల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ సభ్యులకు రుపేకార్డులు

నాగాయలంక: నగదు రహిత లావాదేవీలను సహకార సంఘాల సభ్యులు ప్రోత్సహించాలని నాగాయలంక పీఏసీఎస్ అధ్యక్షుడు వర్రే రాంబాబు కోరారు. శనివారం స్థానిక కార్యాలయంలో సంఘం పరిధిలోని 11 గ్రామాల సభ్యులకు 525 రుపేకార్డులను అందజేశారు. అనంతరం వర్రే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సొసైటీల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

రూ.36,400 అపరాధ రుసుం

విద్యుత్ అధికారుల తనిఖీలు

అవనిగడ్డ: అవనిగడ్డ సెక్షన్‌లో శనివారం విద్యుత్ అధికారులు పలుచోట్ల తనిఖీలు నిర్వహించి రూ.36,400 అపరాధ రుసుం విధించారు. 1230 కనెక్షన్లను తనిఖీ చేసి అదనపు లోడు ఉన్న 20 సర్వీసుదారుల నుంచి రూ.26,400, ఒక కేటగిరిలో సర్వీసు తీసుకుని మరో కేటగిరిలో విద్యుత్ వినియోగించుకుంటున్న ముగ్గురికి రూ.5వేలు, మీటర్ లేకుండా విద్యుత్ వాడుకుంటున్న వినియోగదారులకు రూ.5వేల అపరాధరుసుం విధించినట్టు అధికారులు తెలిపారు. ఉయ్యూరు డివిజన్ డీఈఈ టి.వెంకటేశ్వరరావు, అవనిగడ్డ ఏఈ జి.వెంకటరాజు, ఐదుగురు ఏఈలు, లైన్‌మెన్లు 11 మంది పాల్గొన్నారు.

భూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం



రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్న ప్రత్యేకాధికారి మోహనరావు

వాడవాడలా మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు

దక్షిణచిరువోలులంక (అవనిగడ్డ రూరల్): దక్షిణ చిరువోలులంకలో శనివారం నిర్వహించిన మీ ఇంటికి మీభూమి గ్రామసభలో తహసీల్దార్ ఆసియానాయక్ 20 అర్జీలను స్వీకరించారు. ముగ్గురికి పట్టాదారు పాస్ పుస్తకాలను మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు చేతలుమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం మీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఎంపీపీ బి.కనకదుర్గ, సర్పంచ్ సనకా రాంబాబు, ఎండీవో సునీతాశర్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 50,435 సాగు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

జిల్లాలో 50,435 రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసినట్లు వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.మోహనరావు తెలిపారు. ధ్రువీకరణ పత్రాలు అందుకున్న రైతులకు వివిధ బ్యాంక్‌ల నుంచి ఇప్పటి వరకు రూ.12.53 కోట్లు పంట రుణాలు ఇప్పించినట్లుగా చెప్పారు. అవనిగడ్డ మండలంలో 25 మందికి బ్యాంకుల ద్వారా రూ.3 లక్షలు పంటరుణాలుగా అందజేశామన్నారు. సాగునీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో రెయిన్ గన్స్, ఆయిల్ ఇంజన్లను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

నాచుగుంట, ఈలచెట్లదిబ్బలో ..

నాగాయలంక: గ్రామసభల ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ వీరాంజనేయ ప్రసాద్ సూచించారు. శనివారం ఈలచెట్లదిబ్బ, నాచుగుంట గ్రామాల్లో మీ ఇంటికి మీభూమి కార్యక్రమం జరిగింది. నాచుగుంటలో 37, ఈలచెట్లదిబ్బలో 50 అర్జీలను స్వీకరించినట్లు వీఆర్వో షేక్ మహ్మద్ తెలిపారు.

32 అర్జీలు అందజేత

సాలెంపాలెం (కోడూరు): సాలెంపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద మీ ఇంటికి మీ భూమి గ్రామసభ జరిగింది. 32 మంది రైతులు తమ అర్జీలను డిప్యూటీ తహసీల్దార్ కె.శ్రీధర్‌బాబుకు అందించారు. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ, అర్జీలను తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. వీఆర్వో నాగేశ్వరరావు, ఆర్ఐ నాగవల్లి, సర్పంచ్ ఒడుగు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

రైతులు చొరవ చూపాలి

ఆముదార్లంక (చల్లపల్లి): భూ సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి..మీ భూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బి.భిక్షారావు తెలిపారు ఆముదార్లంకలో జరిగిన గ్రామసభలో ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు ప్రసంగిస్తూ, ప్రజల వద్దకు అధికారులు వచ్చినపుడే సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు చొరవ చూపాలన్నారు. సర్పంచ్ ఆలూరి నాగేంద్రం, ఎండీవో పి.వెంకటేశ్వరరావు, వీఆర్వో కె. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ మాయాజాలంపై అధికారుల నిలదీత

మోపిదేవిలంక (మోపిదేవి): మోపిదేవిలంకలో మరుగుదొడ్లు అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టర్ మాయజాలంపై గ్రామస్థులు అధికారులను నిలదీశారు. శనివారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తురకా మంగమ్మ అధ్యక్షతన జరిగింది. సభలో ఎంపీడీవో స్వర్ణభారతి మాట్లాడుతుండగా.. మండల స్థాయి అధికారులే ఓ కాంట్రాక్టర్‌ను తీసుకొచ్చి మరుగుదొడ్లు నిర్మించేందుకు తమతో ఒప్పందం కుదిర్చారని, ప్రస్తుతం బిల్లులు తీసుకుని మరుగుదొడ్లు పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ వెళ్లిపోయాడని.. మా పరిస్థితి ఏమిటంటూ పలువురు గ్రామస్థులు అధికారుల వద్ద వాపోయారు. అనేక పర్యాయాలు అధికారులకు కాంట్రాక్టర్ తీరును తెలియజేసినప్పటికీ ఏ ఒక్కరూ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీడీవో.. మరుగుదొడ్లు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్‌కు వారంరోజులు గడువు ఇచ్చామని, పూర్తి చేయని పక్షంలో అతన్ని తొలగించి లబ్ధిదారుల పేరు బిల్లులో వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రెవెన్యూ, భూ సమస్యలకు సంబంధించి అర్జీలను తహసీల్దార్ విమలకుమారి స్వీకరించారు. డిప్యూటీ తహసీల్దార్ శివరామకృష్ణ, సర్వేయర్ అప్పారావు, ఆర్ఐ పి.శ్రీనివాస్, ఈవోఆర్డీ వి.దిలీప్‌కుమార్, హౌసింగ్ ఏఈ భాస్కరరావు, కార్యదర్శి కె.రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.



ఎంపీడీవో స్వర్ణభారతిని నిలదీస్తున్న గ్రామస్థులు

పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు తాగించాలి



సదస్సులో మాట్లాడుతున్న సీడీపీవో పద్మావతి

తల్లిపాల వారోత్సవాలు

అవనిగడ్డ : తల్లిపాలు బిడ్డలకు ఆరోగ్యకరమని సీడీపీవో టి.జె.పద్మావతి అన్నారు. శనివారం స్థానిక ఒకటో వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీడీపీవో మాట్లాడుతూ, తల్లిపాలతో శిశువుకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. బాలింతలు, గర్భిణీలు చిన్నారుల విషయంలో మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలని, తద్వారా పోషకవిలువలు అందుతాయన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త విజయకుమారి, ఏఎన్ఎం అమరావతి పాల్గొన్నారు.

తల్లిపాలు శ్రేయస్కరం

మోపిదేవి : తల్లిపాల ద్వారా బిడ్డలకు పోషక విలువలు లభిస్తాయని, ప్రతి ఒక్కరూ పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు ఇవ్వాల్సిన అవసరముందని ఐసీడీసీఎస్ సీడీపీవో పద్మావతి అన్నారు. శనివారం స్థానిక మండల కార్యాలయంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ, మాతాశిశు మరణాలు తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమృతహస్తం ప్రవేశపెట్టి పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా దివిసీమ ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బాలింతలు, గర్భినీలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లికర్జునరావు, ఎంపీడీవో స్వర్ణభారతి, తహసీలార్ విమలకుమారి, సర్పంచ్ కె.పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ సభ్యులు ఎం.సురేష్, రావి రత్నగిరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుల జాబితా చదువుతున్న ఏఈ అప్పయ్యనాయుడు

నిబంధనలకనుగుణంగా వ్యవహరించండి

హౌసింగ్ ఏఈపై ఆర్డీవో ఆగ్రహం

దక్షిణ చిరువోలులంక (అవనిగడ్డ రూరల్): అవనిగడ్డ హౌసింగ్ ఏఈ టి.అయ్యప్పనాయుడిపై బందరు ఆర్డీవో పి.సాయిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం దక్షిణ చిరువోలులంక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సనకా రాంబాబు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. హౌసింగ్ ఏఈ లబ్ధిదారుల జాబితాను చదివి వినిపిస్తున్నారు. అదే సమయంలో ఏఈకి ఫోన్ వస్తే మాట్లాడుతున్నారు. దీంతో ఆర్డీవోకు కోపం వచ్చింది. లబ్ధిదారుల జాబితా చదువుతున్న సమయంలో ఫోన్ మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ఆర్డీవో ప్రశ్నించారు. నియమనిబంధనలకనుగుణంగా వ్యవహరించాలని హెచ్చరించారు. అనంతరం దక్షిణచిరువోలులంకకు సాధికారత సర్వే ద్వారా 68 మంది అర్హులను గుర్తించినట్లు ఏఈ తెలిపారు. పీఎంఈవై కింద 12 గృహాలు మంజూరుకాగా, ఇప్పటికే అవి పూర్తయ్యాయన్నారు. ఐదు ఎన్టీఆర్ గృహాలు మంజూరైనట్లు ఆయన చెప్పారు. మండల ప్రత్యేకాధికారి మోహనరావు, ఎంపీపీ బి.కనకదుర్గ, తహసీల్దార్ ఆసియానాయక్, ఎండీవో సునీతాశర్మ పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

అవనిగడ్డ: బెల్టుషాపుల నివారణపై స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో శనివారం ఎక్సైజ్ అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రమేష్ మాట్లాడుతూ, బెల్టుషాపులకు సంబంధించి ఎలాంటి సమాచారం అందినా తక్షణమే వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెల్టుషాపుల నిరోధానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. బెల్టుషాపుల సమాచారం అందించిన వారిపేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

అవనిగడ్డ: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని మంచి పౌరులుగా జీవించాలని సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు కోరారు. మండల న్యాయసేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని విద్యనభ్యసించాలని, కష్టపడి చదివి తల్లిదండ్రులు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి బి.లక్ష్మణరావు మాట్లాడుతూ, సాధించాలనే దృక్పథం ఉంటే ఎటువంటి పనినైనా చేయగలుగుతామన్నారు. ఏజెఎఫ్‌సీఎం అమర రంగేశ్వరరావు మాట్లాడుతూ చట్టాల మీద అవగాహన కల్పించేందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తల్లిదండ్రులకు తెలియకుండా ఇల్లు విడిచి వెళ్లరాదని సూచించారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడపరాదని, చట్టాలు, న్యాయం గురించి ఇప్పటి నుంచే అవగాహన పెంచుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అందె శ్రీరామకృష్ణమూర్తి, లోక్‌అదాలత్ సభ్యులు గొర్రెపర్తి శ్రీనివాసరావు, హెచ్‌ఎం బి.శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

ఎల్ఐసీ పాలసీదారులపై జీఎస్టీ ఉపసంహరించాలి

అవనిగడ్డ: ఎల్ఐసీ పాలసీదారులపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలని ఏఐఐఈ ప్రధాన కార్యదర్శి వి.కిషోర్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎల్ఐసీ కార్యాలయంలో బ్రాంచ్ 31 వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ రద్దు కోరుతూ లక్షలాది మంది పాలసీదారులు సంతకాలు చేసి కేంద్ర ఆర్థిక మంత్రికి పంపించినట్లు చెప్పారు. 130 రకాల వస్తువులపై జీఎస్టీ ఉపసంహరించినందున పాలసీపై కూడా జీఎస్టీని రద్దు చేయాలన్నారు. జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలో వాటాలు ఉపసంహరించాలన్న నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కిరణ్‌కుమార్, చందపాల్, మధుసూదనరావు, సాంబశివరావు పాల్గొన్నారు.


చిల్లులు పడిన రేకుల షెడ్డులోనే విద్యాభ్యాసం


వర్షానికి తడిచిన తరగతి గది


శిథిలావస్థకు చేరిన రేకుల షెడ్డు

'చదువులతల్లి'కి కష్టాలెన్నో..!

మౌలిక వసతులు కల్పిస్తున్నాం.. విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం.. ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది.. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అంటూ అధికారులు, పాలకులు చెప్పే మాటల్లో ఎంత వాస్తవికత ఉందో నాగాయలంక జడ్పీ పాఠశాలను చూస్తే ఇట్టే బోధపడుతుంది. చిల్లులుపడిన ఇనుప రేకుల షెడ్డులోను, శిథిలావస్థకు చేరిన గోడల మధ్య విద్యార్థులు పాఠాలను వల్లె వేస్తున్నారు. వర్షం వస్తే తడవని చోటంటూ లేదు. అక్కడే సర్ది కూర్చోబెట్టి ఉపాధ్యాయులు మొక్కుబడిగా విద్యాబోధన చేస్తున్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

- శిథిలావస్థలో నాగాయలంక జడ్పీ పాఠశాల
- చిల్లులు పడిన రేకుల షెడ్డు, కూలే గోడల మధ్యే విద్యాబోధన
- అసౌకర్యానికి గురౌతున్న విద్యార్థులు
- భయాందోళనలో తల్లిదండ్రులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు


(నాగాయలంక)

నాగాయలంక జడ్పీ పాఠశాలను సెప్టెంబర్, 1946 లో స్థాపించారు. తొలుత తాటాకు చావిడిలో 6 నుంచి 10 తరగతులను ప్రారంభించారు. అనంతరం పక్కాభవనాలు, రేకుల షెడ్డులను ప్రభుత్వం నిర్మించింది. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించటంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులు ఉత్సాహంగా ఈ పాఠశాలకు వచ్చేవారు. ఉన్నత చదువులు చదివి, అనేక రంగాలలో స్థిరపడి పాఠశాలకు ఘనకీర్తి తెచ్చారు. వందలోపు విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాలలో నేడు ఆరు వందలకుపైగా చిన్నారులు విద్యాబోధన చేస్తూ పాఠశాల కీర్తిని ఇనుమడింపజేస్తున్నారు.

అయితే, విద్యార్థుల సంఖ్య పెరగటంతో పాఠశాలలో భవనాల కొరత ఏర్పడింది. ఐదు దశాబ్దాల క్రితం నిర్మించిన పక్కా భవనాలు, రేకులషెడ్డు నేడు శిథిలావస్థకు చేరటంతో ప్రభుత్వం దశాబ్దకాలం క్రితం సర్వశిక్షా అభియాన్ నిధులతో రెండు గదుల భవనం, ఒక అంతస్తు ఎనిమిది గదులు కల్గిన రెండు పక్కా భవనాలను నిర్మించింది. రెండు గదులు కల్గిన భవనంలో ప్రధానోపాధ్యాయులు, సిబ్బందికి కేటాయించగా, అంతస్తు గల భవనంలో 8,9,10 తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. ఆరు, ఏడు తరగతులు చదివే విద్యార్థులకు చిల్లులు పడ్డ రేకులషెడ్డే శరణ్యమయ్యాయి. గోడలు శిథిలావస్థకు చేరాయి. వర్షం కురిస్తే రేకుల నుంచి తరగతి గదుల్లోకి నేరుగా వర్షం నీరు చేరుతుంది. పిల్లలను బడికి పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారు. వర్షానికి గోడలు ముద్దయి చెమ్మ చేరటంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

ఇదే విషయాన్ని పలుమార్లు పాలకులు, అధికారుల దృష్టికి యాజమాన్యం తీసుకెళ్లింది. శిథిలావస్థకు చేరిన భవనాన్ని పడగొడితేగాని నూతన భవనానికి నిధులు మంజూరు చేయలేమని అధికారులు తేల్చిచెప్పారు. వారి ఆదేశాలు పాటించి పాత భవనాలను తీసివేసి రెండేళ్లు దాటుతున్నా ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదని యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేస్తోంది. విద్యార్థుల సౌకర్యార్థం భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని అధికారులను కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం
పి.వి.నాగేశ్వరరావు, ఎంఈవో



పాఠశాలలో గదుల కొరత ఉంది. ఈ విషయాన్ని పలుసార్లు ఉన్నతాధికారులకు వినతి చేశాం. ఇటీవల పాఠశాలకు 9 గదులు కావాలని స్థానిక ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ద్వారా విద్యాశాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపాం. భవనాలు మంజూరైతే విద్యార్థులకు ఇబ్బందులు తొలగుతాయి.

వర్షం వస్తే తరగతి గదులు ముద్దవుతున్నాయి
బి.ప్రణతి, 6వ తరగతి



రేకుల షెడ్డుకు చిల్లులు పడడంతో వర్షం కురిస్తే తరగతి గదులు దడిచి ముద్దవుతున్నాయి. ఎంకాలంలో రేకుల నుంచి ఆవిర్లు వస్తున్నాయి. షెడ్డులో కూర్చుని పాఠాలు వినాలంటే తీవ్ర అసౌకర్యంగా ఉంది.


జయపురం వద్ద కాలువ పనులను పర్యవేక్షిస్తున్న నాగేంద్రనాథ్

రైతాంగానికి శాపంగా ఆధునికీకరణ పనులు

రైతాంగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు 'ఎర్నేని'

కోడూరు: డెల్టా ఆధునికీకరణ పనులు రైతాంగానికి శాపంగా మారాయని రైతాంగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎర్నేని నాగేంద్రనాథ్ ఆరోపించారు. శనివారం విశ్వనాథపల్లి, నరసింహపురం, వి.కొత్తపాలెం, జయపురం ప్రధాన కాలువలను, ఆధునికీకరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్నేని మాట్లాడుతూ, ఎగువ ప్రాంతంలో ప్రధాన పంటకాలువలకు మరమ్మతులు చేయకుండా దిగువన పనులు చేయటంతో సాగునీరు పూర్తిస్థాయిలో చివరి భూములకు అందడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టమొచ్చినట్టు పనులు నిర్వహిస్తున్నారన్నారు. కాలువ మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టాలని అధికార యంత్రాగాన్ని కోరారు. ఆయన వెంట పత్తి ఆంజనేయగాంధీ, కొండవీటి వెంకట నారాయణ ఉన్నారు.

రైతు పక్షపాతి చంద్రబాబు: తుమ్మల

కొడాలి (ఘంటసాల): సీఎం చంద్రబాబు రైతుల పక్షపాతి అని, రైతుల అభివృద్ధికి ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు


సదస్సులో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ చౌదరిబాబు

అధ్యక్షతన శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చౌదరిబాబు మాట్లాడుతూ, అష్టకష్టాలతో కొట్టుమిట్టాడుతున్న వ్యవసాయరంగాన్ని కాపాడటానికి టీడీపీ ప్రభుత్వం రైతులకు ఎన్నో ప్రోత్సహకాలు అందిస్తుందన్నారు. యంత్ర పరికరాలు, విత్తనాలను సబ్సిడీపై మంజూరు చేస్తున్నారన్నారు. భూయాజమాన్య హక్కుపత్రాల్లో లోపాలను సవరించుకునేందుకు గ్రామాల్లోనే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారన్నారు. సర్పంచ్ గుమ్మడి విజయ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు జి.కృష్ణయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, ఈవోపీఆర్‌డీ సీతారామారావు, హౌసింగ్ ఏఈ శంకరరావు, కార్యదర్శి రాఘవరావు, పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ కార్యవర్గం

చల్లపల్లి : లయన్స్‌క్లబ్- వీఆర్‌కె నగర్ 2017-18 సంవత్సరానికి నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా అడపా గురవయ్య, కార్యదర్శిగా బుల్లా కిషోర్, కోశాధికారిగా డాక్టర్ మాలెంపాటి గోపాల కృష్ణయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు ఎఎల్‌ఆర్‌కె.ప్రసాద్, టి.సాంబశివరావులు తెలిపారు. ఉపాధ్యక్షులుగా గోపీకృష్ణ, వై.ఉదయభాస్కర్‌రావు, సహాయ కార్యదర్శిగా వెంకట వరప్రసాద్, టామర్‌గా కె.శ్రీనివాస్, ట్విస్టర్‌గా నాగపోతురాజు, సభ్యత్వ కమిటీ చైర్మన్‌గా డి.సాంబశివరావు ఎన్నికయ్యారు.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి- ఏడుగురికి గాయాలు

నాగాయలంక: ప్రమాదవశాత్తు ఆటో చెట్టుకు ఢీకొన్న దుర్ఘటనలో డ్రైవర్‌కు తీవ్రగాయాలై.. వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం జరిగింది. మండలంలోని వక్కపట్ల వారిపాలెం పంచాయతీ శివారు కొఠారిపాలెంకు చెందిన ఆటో డ్రైవర్ పెంజర్తి శివనాగరాజు (26) అవనిగడ్డ నుంచి ఎనిమిది మంది ప్రయాణీకులతో నాగాయలంక వస్తుండగా ఆటో అదుపు తప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో ముందుభాగంగా పూర్తిగా దెబ్బతింది. డ్రైవర్‌కు తీవ్ర గాయాలవ్వగా అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురికి గాయాలయ్యాయి. వీరు ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారు. నాగాయలంక ఇన్‌చార్జ్ ఎస్సై టి.నాగేంద్రరావు ఘటనాస్థలికి, ఆసుపత్రికి వచ్చి పూర్వపరాలను సేకరించారు. ప్రమాద ఘటనపై కేసు


మృతుడు శివనాగరాజు

నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆసుపత్రి వద్ద బంధువుల రోదన

శివనాగరాజు మృతి వార్త తెలుసుకుని కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మృతదేహాన్ని చూసి రోధించారు. మృతునికి భార్య, ఇద్దరు చిన్నారులు కలరు.

ప్రతి ఇంటిని జియోట్యాగింగ్ చేయాలి

● ఆన్‌లైన్‌పై అవగాహన

మోపిదేవి: పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గృహాల డిజిటలైజేషన్ ప్రక్రియపై శనివారం స్థానిక మండల కార్యాలయంలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీఆర్ఐఎస్ జిల్లా మాస్టర్ ట్రైనర్ కె.సతీష్ మాట్లాడుతూ, ప్రతి పంచాయతీలోనూ ఇంటిని జియోట్యాగింగ్, ఫొటోలు తీయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని మీసేవగా మార్చాలని సంకల్పించటం జరిగినట్లు చెప్పారు. డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని కార్యదర్శులకు సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో తక్కువ పంచాయతీల్లో మాత్రమే డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించామని, వీలైనంత త్వరగా అన్ని పంచాయతీల్లో దీనిని వేగవంతం చేయాలని అన్నారు.



- 20కి పైగా దేశాలలో లైట్ రైల్ పరుగులు
- దేశంలోనే విజయవాడలోనే మొట్టమొదటి లైట్‌రైల్

'లైట్' గా తీసుకోవద్దు! ఒక వ్యవస్థ ఏర్పడితే.. ఆ వ్యవస్థ సుదీర్ఘ కాలం మనగలిగితే అది విజయవంతంగా నడుస్తున్నట్టే లెక్క! లైట్ రైల్ ప్రాజెక్టు రవాణా వ్యవస్థ అన్నది అర్ధ శతాబ్దం కిందటే అభివృద్ధి చెందిన దేశాలలో అక్కడి అత్యుత్తమ రవాణా వ్యవస్థలలో అంతర్భాగంగా ఏర్పాటు కావటం విశేషం. అన్ని రంగాల్లోనూ ప్రపంచ దేశాలతో పోటీలు పడుతున్న చైనా, జపాన్ వంటి దేశాలలో లైట్ రైల్ ప్రాజెక్టులను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు కావటం చూస్తే.. లైట్ రైల్ ప్రాజెక్టుకు భవిష్యత్తు ఉన్నది అన్నది తేటతెల్లమౌతోంది.

ఆ దేశాల్లో లైట్ రైల్.. విజయవంతం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ప్రపంచవ్యాప్తంగా చూస్తే 20 కి పైగా దేశాలలో లైట్ రైల్ ప్రాజెక్టులు విజయవంతంగా నడుస్తున్నాయి. సగటున 13 నుంచి 15 లక్షల జనాభా కలిగిన ప్రాంతాలలో లైట్ రైల్ ప్రాజెక్టులను నడుపుతున్నారు. సగటున 28 నుంచి 35 కిలోమీటర్ల పరిధిలో లైట్ రైల్ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. ఒక్క చైనాలో మాత్రమే 66 కిలోమీటర్ల పైబడి లైట్ రైల్స్ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. డీసీ 600 వీ - డీసీ 750 వీ విద్యుత్ సామర్ధ్యంతో ఇవి పనిచేస్తున్నాయి. ఒక రోజులో సగటున 1.10 లక్షల నుంచి 2 లక్షల వరకు ప్రయాణీకులు అభివృద్ధి చెందిన దేశాలలోని లైట్ రైల్ ప్రాజెక్టుల్లో పయనిస్తున్నారు. ఇవన్నీ అక్కడ లాభదాయకంగానే ఉండటం గమనార్హం. రెండున్నరేళ్ళ నుంచి మూడేళ్ళ కాల వ్యవధిలోనే సింహభాగం లైట్‌రైల్ ప్రాజెక్టులు సాకారం కావటం గమనార్హం. దేశంలో ప్రత్యేక లైట్ రైల్ ప్రాజెక్టు ఎక్కడా లేదు. నోయిడాలో మెట్రో రైల్ ప్రాజెక్టుకు అనుసంధానం చేయటానికి డీఎల్ఎఫ్ కాలనీ నుంచి 5 కిలోమీటర్ల మేర లైట్ రైల్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది మెట్రోకు అనుసంధానం అవుతుంది కాబట్టి.. పూర్తి స్థాయి ప్రాజెక్టుగా చెప్పటానికి వీలు లేదు. దాదాపుగా 16 నగరాల్లో మెట్రో రైల్ ప్రాజెక్టులు మాత్రమే నడుస్తున్నాయి. దేశంలోనే తొలి లైట్ రైల్ ప్రాజెక్టు నవ్యాం ధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఏర్పాటు కానుండటం విశేషం. లైట్ రైల్ ప్రాజెక్టు విషయానికి వస్తే మీడియం మెట్రో రైల్ ప్రాజెక్టుల కంటే 25 శాతం వ్యయం తక్కువగా ఉండటం, కిలోమీటర్‌కు రూ.80 కోట్ల వ్యయాన్ని తగ్గించుకోగలగటం, నిర్వహణ ఖర్చును తగ్గించుకోగలగటం, మెట్రోకు దాదాపుగా సరిసమానంగా ప్రయాణీకులను చేరవేయగలగటం వంటి సానుకూల అంశాలున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేస్తోంది. లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారు? పరిధి ఎంత? ఎంత మంది ప్రయాణిస్తున్నారు? సాంకేతిక వివరాలు ఏమిటో చూద్దాం...

సింగపూర్‌లో



సింగపూర్‌లో మొత్తం 28.8 కి.మీ విస్తీర్ణంలో లైట్ రైల్ ట్రాన్స్‌పోర్ట్ నడుస్తోంది. 1999లో 7.8 కిలోమీటర్ల మేర మొదటగా లైట్ రైల్ ట్రాన్సిట్‌ను ఏర్పాటు చేశారు. 2005లో సెంగ్‌కాంగ్(తూర్పు) 2005లో సెంగ్‌కాంగ్ (పశ్చిమ)లలో 5, 8 స్టేషన్లతో 10.7 కిలోమీటర్ల మేర విస్తరించారు. 2005లోనే పంగోల్ (తూర్పు)లో 7 స్టేషన్లతోనూ, 2014లో పంగోల్ (పశ్చిమ)లో 6 స్టేషన్లతో మొత్తం 10. 3 కిమీ. మేర విస్తరించారు.

చైనాలో



చైనా విస్తృత లైట్ రైల్ నెట్‌వర్క్ కలిగి ఉంది. చాంగ్‌చున్‌లో రెండు కారిడార్లలో అభివృద్ధి చేశారు. ఒక కారిడార్‌లో లైట్ రైల్, మరో కారిడార్‌లో ర్యాపిడ్ ట్రాన్సిట్‌ను అభివృద్ధి చేశారు. మొత్తం 66.09 కి.మీ. అభివృద్ధి చేశారు. కారిడార్-1 లో సగటున రోజూ 1,40,000 మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తుంటే.. 2లో రోజుకు 2 లక్షల మంది సగటున రాకపోకలు సాగిస్తున్నారు. దీనికంటే ముందుగా చైనాలోని టియన్‌మన్, యూన్ లాంగ్ జిల్లాల్లో 1988 లోనే ఎంటీఆర్ లైట్ రైల్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. మొత్తం 36.2 కి.మీ మేర, డీసీ 750 వీ విద్యుత్ సామర్థ్యంతో, 1,435 ఎంఎం ట్రాక్‌గేజ్‌తో అభివృద్ధి చేశారు.

తైవాన్‌లో

తైవాన్‌లోని కోషియాంగ్‌లో 22.1 కిలోమీటర్ల నిడివిలో గంటకు 70 కి.మీ. వేగంతో వెళ్ళేలా లైట్ రైల్ ట్రాన్స్‌పోర్టును అభివృద్ధి చేశారు. ఎట్ గ్రేడ్, ఎలివేటెడ్ విధానంలో దీనిని ఏర్పాటు చేశారు. 36 స్టేషన్లకు శ్రీకారం చుట్టారు. 14 స్టేషన్లు ఇంకా నిర్మాణ దశలో ఉన్నాయి. 2018 నుంచి లైట్‌రైల్ ఆపరేషన్స్ ప్రారంభ మౌతాయి. తైవాన్‌లో రెండు ట్రాక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ట్రాక్‌గేజ్ 1,435 ఎంఎంగా ఉంటుంది. రెండు స్టేషన్‌ల దగ్గర టెర్మినల్ బిల్డింగ్స్ ఏర్పాటు చేశారు.

ఇజ్రాయెల్‌లో

ఇజ్రాయెల్ దేశంలోని జెరూసలేంలో సిటీ పాస్ కన్సార్టియం సంస్థ 13.8 కిలోమీటర్ల దూరంలో ఒక కారిడార్‌లో ట్రామ్ విధానంలో లైట్ మెట్రో రైల్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. రెండు ట్రాకుల విధానంలో దీనిని ఏర్పాటు చేశారు. గంటకు 50 కి.మీ వేగంతో, డీసీ 750 వీ విద్యుత్ వ్యవస్థతో ఏర్పాటైన లైట్ రైల్‌ను 2011లో ప్రారంభించారు. ఆగస్టు 19, 20011లో ఫ్రీ ట్రయిల్ వేశారు. రోజూ సగటున 1,30,000 మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారు.

జపాన్‌లో



జపాన్ దేశం లైట్ మెట్రో రైల్స్ కు పెద్ద పీట వేసింది. ఒసాకా, సకాయ్, ఒసాకా ప్రిఫెక్చర్, జపాన్ లలో ట్రామ్ వే విధానంలో లైట్ రైల్ వ్యవస్థను అభివృద్ధి. చేయటం జరిగింది. ఫుకోకా ప్రిఫెక్చుర్ ప్రాంతంలో 16 కిలోమీటర్ల పరిధిలో ఎలక్ట్రికల్ లైట్ రైల్ వ్యవస్థను అభివృద్ధి చేయటం జరిగింది. మార్చి 21, 1956 లోనే దీనిని ప్రారంభించటం జరిగింది. అప్పట్లోనే 1435 ఎంఎం గేజ్ , డీసీ 600 వీ విద్యుత్ సామర్థ్యంతో ఏర్పాటు చేయటం విశేషం. గంటకు 60 కి.మీ వేగంతో లైట్ రైళ్ళు ప్రయాణిస్తాయి. ఈ నిడివిలోనే మొత్తం 21 స్టేషన్ల నిర్మాణం తలపెట్టారు. కురోసాకి, చికుహో నొగాటాలలో టెర్మినల్ బిల్డింగ్స్‌ను ఏర్పాటు చేశారు.

మరెన్నో దేశాల్లో...

ఫిలిప్పైన్స్‌లో రెండు ప్రాంతాలలో లైట్ రైల్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. టర్కీలో రెండు చోట్ల, తైవాన్‌లో ఒక చోట, బెల్జియంలో ఒకటి, ఐర్లాండ్‌లో లూస్ ప్రాంతంలో ఒకటి, ఇటలీలో రెండు చోట్ల , నెదర్లాండ్స్, నార్వే, పోలండ్, పోర్చుగల్ , రొమేనియా, స్పెయిన్, స్విట్జర్లాండ్, ఉక్రెయిన్, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాలలో లైట్ రైల్ ప్రాజెక్టులు విజయవంతంగా నడుస్తున్నాయి.



తైవాన్‌లో లైట్ రైల్


మంగళగిరిలో జపాన్ బృందం పర్యటన

ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై త్వరలో సర్వే

మంగళగిరి టౌన్: రాజధాని ప్రాంతంలో ప్రధాన పట్టణంగా వున్న మంగళగిరిలో భవిష్యత్ అవసరాల మేరకు ట్రాఫిక్‌ను ఎలా క్రమబద్దీకరించాలని అనే విషయమై సమగ్ర సర్వే నిర్వహించేందుకు జపాన్ ప్రతినిధి బృందం శనివారం పట్టణంలో పర్యటించింది. సీఆర్‌డీఏ పరిధిలోని అన్ని పట్టణాల్లో భవిష్యత్ అవసరాలపై సర్వే నిర్వహించి తగిన సలహాలు, సూచనలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జపాన్‌కు చెందిన జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ సొసైటీకి బాధ్యతలను అప్పగించింది. 2050 నాటికి జనాభా ఎంతవరకు పెరగొచ్చు, అలాంటి పరిస్థితులలో ఇప్పుడున్న ఇరుకు రోడ్లను ఎంత మేరకు విస్తరించాలి, ఏయే ప్రాంతాలను విస్తరిస్తే అనుకూలంగా వుంటుంది అనే అంశాలను ఈ సొసైటీ పరిశీలిస్తుంది. ఈ సొసైటీకి రాష్ట్రానికి చెందిన ఆర్వీ అసోసియేట్స్ సహకారం అందించనుంది. సొసైటీ ప్రతినిధి టొనోహిరో టకాతి, ఆర్వీ అసోసియేట్స్ మేనేజరు కే జగదీష్‌లు అధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదార్లను పరిశీలించారు. వైష్ణవి కల్యాణ మండపం వద్ద నుంచి మిద్దె సెంటరు మీదుగా వడ్లపూడి సెంటరు వరకు తిరిగారు. అనంతరం పట్టణం నుంచి బైపాస్‌ను చేరుకునేందుకు మరోమార్గంగా వున్న ఆత్మకూరు రోడ్డును సందర్శించారు. మునిసిపల్ కమిషనరు ఎన్వీ నాగేశ్వరరావు బృందానికి కావలసిన వివరాలను వెల్లడించారు. ట్రాఫిక్‌తోపాటు మోటరైజ్డ్, నాన్ మోటరైజ్డ్ వాహనాలు, ఇతర అంశాలను సమగ్ర సర్వే నిర్వహించనున్నారు. మరో వారం పదిరోజుల్లో సర్వే ప్రారంభమవుతుందని, అధ్యయనం అనంతరం తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తారని తెలిపారు. బృందం వెంట మునిసిపల్ డీఈ పంచుమర్తి ఏడుకొండలు, ఏఈ రాము, ప్రణాళికా విభాగం అధికారి మల్లికార్జునరావు, కౌన్సిలర్లు నరేంద్ర, గోలి నాగశ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు వున్నారు.



మంగళగిరి మిద్దె సెంటరును పరిశీలిస్తున్న జపాన్ ప్రతినిధి బృందం



లేఅవుట్ల అభివృద్ధి చకచకా..

- జోన్- 3లోని ఎల్పీఎస్ లేఅవుట్లకు త్వరలో టెండర్లు
- అంచనా వ్యయం సుమారు రూ.841 కోట్లు
- ఈ జోన్‌లో నేలపాడు, శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి
- ఇప్పటికే 2 జోన్లకు రూ.1331 కోట్లతో టెండర్ల ఆహ్వానం

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

రాజధాని ప్రాంతంలోని మరి కొన్ని గ్రామాలకు చెందిన ఎల్పీఎస్ లేఅవుట్లను అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి పరచేందుకు సీఆర్డీయే ఒకట్రెండు రోజుల్లో టెండర్లను పిలవబోతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. జోన్-3 లో కొంత కొంత చేరి ఉన్న నేలపాడు, శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి లేఅవుట్ల కోసం సుమారు రూ.841 కోట్లతో అంచనాలు రూపొందించిన ఈ సంస్థ ఆ పనులు చేపట్టే కాంట్రాక్టర్ల ఎంపిక కోసం నేడోరేపో బిడ్లను ఆహ్వానించబోతోందని సమాచారం.

గత వారం, 10 రోజుల్లో జోన్-1, జోన్-2 ల అభివృద్ధి కోసం సీఆర్డీయే రూ.1331.11 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను ఆహ్వానించిన సంగతి విదితమే. అంటే.. జోన్-3తో కలిపి ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధికి సీఆర్డీయే మొత్తంమీద రూ.2172.11 కోట్ల విలువైన పనులకు టెండర్లను పిలుస్తున్నట్లవుతోంది!

ఇదే కోవలో.. రాజధానిలోని మిగిలిన అన్ని జోన్లలో ఉన్న ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధి కోసం కూడా వెంటవెంటనే టెండర్లు పిలిచేందుకు ఈ సంస్థ సిద్ధమవుతోంది.

12 జోన్లు- 29 గ్రామాలు..

రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన 29 గ్రామాలకు చెందిన వారికి బదులుగా కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లతో కూడిన ఎల్పీఎస్ లేఅవుట్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పరుస్తామని పూలింగ్ సమయంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి విదితమే. ఈ వాగ్దానాన్ని నెరవేర్చేందుకు సీఆర్డీయే సదరు లేఅవుట్లను 12 జోన్లుగా విభజించింది. అయితే ఇలా చేసేటప్పుడు ఆయా గ్రామాలను కాకుండా ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పనలో భాగంగా రాజధానిలో ఏర్పాటు చేసే సీవరేజ్ లైన్ల లెవెల్స్‌ను పరిగణనలోకి తీసుకుంది. ఫలితంగా.. చాలా గ్రామాల లేఅవుట్లు ఏదో ఒక జోన్‌లో పూర్తిగా రాకుండా, వాటిల్లోని కొన్ని ప్లాట్లు ఒక జోన్‌లో, మరి కొన్ని ఇంకొక జోన్ పరిధిలోకి వచ్చాయి. ఉదాహరణకు.. అనంతవరం లేఅవుట్‌లోని ప్లాట్లు జోన్-1, 2, 4, 5ల్లో రాగా, శాఖమూరుకు చెందినవి 1, 2, 3, 9లలో ఉన్నాయి. కాగా.. 12 జోన్లలో 8 (ఉండవల్లి), 11 (పెనుమాక)లకు టెండర్లు పిలిచే విషయాన్ని సీఆర్డీయే ప్రస్తుతానికి పక్కన పెట్టింది. ల్యాండ్ పూలింగ్‌ను వ్యతిరేకిస్తూ, ఆ విధానంలో తమ భూములను రాజధానికి ఇచ్చేందుకు ఆయా గ్రామాల్లోని మెజారిటీ రైతులు నిరాకరిస్తుండడం ఇందుకు కారణం.

రూ.10 వేల కోట్లు ఇవ్వనున్న 'హడ్కో'

మొత్తం 12లో 8, 11ని మినహాయించి, మిగిలిన 10 జోన్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పరచేందుకు మొత్తం సుమారు రూ.14,000- రూ.15,000 కోట్ల వ్యయమవుతుందని సీఆర్డీయే అంచనా వేసినట్లు తెలుస్తోంది. ఈ నిధుల కోసం 'హడ్కో'ను ఈ సంస్థ ఆశ్రయించగా రూ.10,000 కోట్ల వరకూ రుణంగా ఇచ్చేందుకు అంగీకరించింది. దీంతో ఒకపక్క మిగిలిన దాదాపు రూ.5,000 కోట్ల సమీకరణకు మార్గాలను అన్వేషిస్తూనే, మరొకపక్క మంజూరైన హడ్కో రుణంతో ఒకదాని వెంబడి ఒక జోన్ అభివృద్ధికి సీఆర్డీయే టెండర్లను పిలుస్తోంది. ఇప్పటికి జోన్-1 (అనంతవరం, నెక్కల్లు, శాఖమూరు లేఅవుట్లలో కొంతకొంత భాగం- అన్నీ కలిపి 2144.40 ఎకరాలు)కు రూ.632.90 కోట్లతోనూ, జోన్-2 (నేలపాడు, శాఖమూరు, నెక్కల్లు, తుళ్లూరు, అనంతవరంలలో కొంత భాగం- మొత్తం 2085.49 ఎకరాలు)కు రూ.698.21 కోట్లతోనూ బిడ్లను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఇదే కోవలో.. నేడో రేపో జోన్-3 (మొత్తం 2138.99 ఎకరాలు)కు కూడా టెండర్లను పిలవనుంది. మిగిలిన 7 జోన్లకు సంబంధించిన బిడ్లను రానున్న కొద్ది నెలల్లో పిలిచేందుకు వీలుగా అధికారులు అంచనాలను రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నారు. నిధుల లభ్యతనుబట్టి వీటి టెండర్లను పిలుస్తారని తెలుస్తోంది.

ఏమేం వసతులు కల్పిస్తారంటే..

ఈ నిధులతో ఎల్పీఎస్ లేఅవుట్లలో అత్యాధునిక రహదారులు, మురుగుకాల్వలు, నీటి సరఫరా, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్తు, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, పునరుపయోగానికి ఉద్దేశించిన నీరు ఇత్యాది వాటికి సంబంధించిన వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. అమరావతి బ్లూ- గ్రీన్ కాన్సెప్ట్ లో భాగంగా జలవనరులు, పచ్చదనం పెంపొందిస్తారు. ఎంపికైన సంస్థలు ఈ పను లను ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) విధానంలో చేయడమే కాకుండా ఆయా మౌలిక వసతులను ఏడేళ్లపాటు నిర్వహించాల్సి ఉంటుంది.

నిర్మాణ పద్ధతులపై అవగాహన

- అర్బన్ ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ ఆటోమేషన్‌పై శిక్షణ
- హాజరైన దేశ, విదేశాల నిపుణులు



సీఆర్డీయే అధికారులనుద్దేశించి ప్రసంగిస్తున్న డాక్టర్ స్పైరోస్

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలో నిర్మాణ కార్యకలాపాలు ఊపందుకుంటున్న తరుణంలో 'అర్బన్ ఇంజినీరింగ్, కన్ స్ట్రక్షన్ ఆటోమేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అంశంపై విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం వర్క్‌షాపు నిర్వహించారు. దేశ, విదేశాలకు చెందిన నిపుణులు పాల్గొని, ఆయా అంశాల గురించి వివరించారు. సీఆర్డీయే, అమృత యూనివర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మోడరన్ ప్రికాస్ట్ కన్‌స్ట్రక్షన్, సీస్మిక్ డిజైన్స్ ఫర్ రెసిలియెంట్ ప్రికాస్ట్ కన్‌స్ట్రక్షన్స్ అనే అంశంపై డాక్టర్ స్పైరోస్ ట్సోకంటాస్, డిజాస్టర్ రిసిలియెంట్ సిటీస్‌పై డాక్టర్ టి.ఎం.శ్రీవల్స కొలత్యార్ వివరించారు. ప్రికాస్టింగ్ విధానంలో ప్రత్యేక డిజైన్‌కాన్సెప్ట్, హైరైజ్ ఆఫీస్ భవనాలు, ఆస్ట్రేలియా ప్రిక్యాస్టింగ్ విధానం, ప్రికాస్ట్ బీమ్, రోబోటిక్ షట్టరింగ్ టెక్నాలజీ, ఆటోమేటెడ్ కాంక్రీట్ స్ట్రక్చర్ డబుల్‌వాల్, ఆటోమేటెడ్ వైర్‌మెష్ వెల్డింగ్, అఫర్డబుల్ హౌసింగ్ తదితర అంశాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజెప్పారు. దేశ, విదేశాల్లోని వివిధ ప్రాంతాల్లో అనుసరించే నిర్మాణ విధానాలు, టెక్నాలజీ గురించి వివరించారు. బిల్డింగ్ ఇన్ఫర్మేషన్‌మోడల్ (బీఐఎం)ను ఉపయోగించే జరిపే నిర్మాణాల గురించి జి.భాను, జియో టెక్నికల్ ఇంజినీరింగ్‌లో సస్టెయినబిలిటీ అనే అంశంపై డాక్టర్ అనిల్‌కుమార్‌శర్మ తెలిపారు. రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్ అప్లికేషన్స్ ఫర్ అర్బన్‌ప్లానింగ్‌పై డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి, స్మార్ట్ సిటీల్లో హరిత నివాస వాతావరణం అనే అంశంపై పి.స్వాతి, స్మార్ట్ సిటీల్లో మోటారురహిత రవాణాపై డాక్టర్ టి.ఎం.రాహుల్ వివరించారు. ఈ వర్క్‌షాపు సమన్వయకర్తలుగా అమృత యూనివర్సిటీ డైరెక్టర్ (ఎఫ్అండ్ఎ) భూలక్ష్మీ సత్యసాయి, సీఆర్డీయే జాయింట్ డైరెక్టర్ (హెచ్ఆర్) ఎస్.శర్మద వ్యవహరించారు. సీఆర్డీయే ఇంజినీరింగ్, ప్లానింగ్, అర్బన్ ఇన్‌ఫ్రా సర్వీసెస్, ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ హౌస్‌బిల్డింగ్ అధికారులతోపాటు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ)కి చెందిన అధికారులు కూడా ఈ వర్క్‌షాపులో పాల్గొన్నారు.

అమెరికాలో తెలుగు విద్యార్థులకు సహకరిస్తాం

నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహన కృష్ణ



సదస్సులో మాట్లాడుతున్న నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ

మేడికొండూరు: విద్య, ఉపాధి కోసం అమెరికా వచ్చే తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు అన్ని విధాలా తమ వంతు సహకారం అందిస్తామని నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ చెప్పారు. మేడికొండూరు మండలంలోని పేరేచర్ల ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నత విద్య-ఉపాధి అవకాశాలపై శనివారం ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ ప్రతినిధులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహనకృష్ణ మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లాలనుకుకే విద్యార్థులు సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇప్పటి వరకు నాట్స్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు అనేక విధాలుగా సహకారం అందించామని తెలిపారు. భవిష్యత్‌లోను కొనసాగిస్తామని చెప్పారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ వైవిఎస్ఎస్ఎస్వి ప్రసాదరావు మాట్లాడుతూ విదేశాలలో ఉన్నత విద్య పూర్తి చేసినవిద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని కోరారు. నాట్స్ ప్రతినిధులను కళాశాల యాజమాన్యం దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరిరావు, ఏవో బండారు సీతారామయ్య, ప్రొఫెసర్ కె.బాబూరావు తదితరులతో పాటు వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీని అవమానించిన ఘనత వైఎస్‌దే

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి



మాట్లాడుతున్న గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్

విజయవాడ: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై జగన్ అనుచిత వాఖ్యలను రాజకియాలకు అతీతంగా అన్ని పార్టీలు ఖండించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ వరప్రసాద్ అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గొట్టిపాటి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గం నుంచి మాజీ ప్రధాని దిగవంత పీవీ నరసింహరావును పార్లమెంట్ స్థానానికి ఏకగ్రీవం చేసిన ఘనత టీడీపీదైతే ఆయనపై చెప్పులు వేయించిన ఘనుడు వైఎస్ అని విమర్శించారు. నంద్యాల సభలో ముఖ్యమంత్రిపై వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి చేసిన వాఖ్యలను సుమోటోగా తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చిరుమామిళ్ల సుర్యనారాయణ ప్రసాద్, లుక్కా సాయిరాం గౌడ్, శాఖమూరి పూర్ణ చంద్రరావు, కొంగర సాయి, నందమూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి రూ.4వేల కోట్ల ప్రతిపాదనలు

- ఆర్అండ్‌బీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు

సత్తెనపల్లి: రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి రూ.4 వేల కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు రాష్ట్ర ఆర్అండ్‌బీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. పట్టణంలోని ఎన్ఎస్పీ అతిథి గృహంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవేల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రెండేళ్లకు గాను రూ.94 వేల కోట్ల నిధులను మంజూరు చేయబోతున్నట్లు సంబంధిత కేంద్ర మంత్రి ప్రకటించి నట్లు మంత్రి తెలిపారు. నిధులు మంజూరు కాగానే రాష్ట్రంలో ప్రాధాన్యత క్రమంలో రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. రోడ్ల అభివృద్ధికి సంబంధించి 13 జిల్లాల ఆర్అండ్‌బి ఎస్ఈల



నుంచి వివరాలు సేకరించామన్నారు. విశాఖ భూముల కుంభకోణ విషయంలో సిట్ నిజాయితీగా వ్యవహరిస్తుందన్నారు. భూముల కుంభకోణ ఆరోపణలు రుజువైతే చట్టం తనపని తాను చేసుకుపోతుందన్నారు. విచారణలో వాస్తవాలు బయటపడితే మంత్రి అయినా, ఎమ్మెల్యే అయినా చర్యలకు ఒకటేనన్నారు. పేరేచర్ల నుంచి కొండమోడు వరకు కూడా రోడ్డును అభివృద్ధి చేస్తామని తెలిపారు.

మెడికల్ వెబ్ కౌన్సెలింగ్ ప్రారంభం

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

మొదటి విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిపోయిన కాంపిటెంట్ అథారిటీ ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి శనివారం మధ్యాహ్నం నుంచి వెబ్‌కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ఈనెల ఏడు మధ్యాహ్నం వరకు వెబ్‌కౌన్సెలింగ్ కొనసాగనుంది. కాలేజీలలో సీట్లు పొంది రిపోర్ట్ చేయనివారి సీట్లు, మొదటి విడత కౌన్సెలింగ్ అనంతరం సుమారు 540కుపైగా బీడీఎస్ సీట్లు, 180కుపైగా ఎంబీబీఎస్ సీట్లు కాంపిటెంట్ అథారిటీ కోటా కింద సీట్లు మిగిలాయి.

జగన్ వ్యాఖ్యలను సమర్థించడం సిగ్గు

జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆచంట సునీత

జగ్గయ్యపేట: జగన్ చేసిన ఆరోపణలను సిగ్గు లేకుండా ఆ పార్టీ నేతలు సమర్థించుకుంటున్నారని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆచంట సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె శనివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలను ప్రజలు అంతా ముక్త కంఠంతో ఖండిస్తున్న వైసీపీ నేతలు సమర్థించుకోవటం ధారుణమని అన్నారు. జగన్ వైఖరి నచ్చకనే 21 మంది ఎమ్మెల్యేలు తెలుగుదేశంలో చేరారని అన్నారు. రోజా మహిళా జాతికే మచ్చ తెచ్చేలా మాట్లాడుతున్నారని, ఆమెకు రాష్ట్ర బహిష్కారం తప్పదన్నారు. జగన్ వైఖరీతో వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ మూత పడక తప్పదన్నారు. సీఎంను కాల్చి చంపాలని భావిస్తున్న ఆయనకు ప్రజలంటే ఏ పాటి గౌరవం, ప్రాణాలకు విలువ ఇస్తాడో తెలుస్తుందన్నారు.

దుర్గగుడి పవిత్రోత్సవాలు 12 నుంచి

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు త్రయాహ్నిక దీక్షా పూర్వక పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ఏ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 12న ఆలయ శుద్ధి అమ్మవారి ప్రధాన ఉపాలయమూర్తులకు స్నపనాభిషేకం, అలంకారం, ప్రాతఃకాల అర్చన, భక్తులకు సర్వదర్శనం ప్రారంభం అవుతుందని, ఆ రోజు ఉదయం జరిగే ఖడ్గమాల సేవ నిలుపుదల చేసినట్లు ఈవో పేర్కొన్నారు. 13న దేవతామూర్తులకు పవిత్రధారణ, ఉదయం నుంచి వివిధ వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 14న ఉదయం నిత్యహోమాలు, పూర్ణాహుతి కలశోద్వాసన నిర్వహించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

ఒలింపిక్ సంఘం అక్రమాలపై

సీబీసీఐడీ విచారణ జరపాలి

గాంధీనగర్ : కృష్ణాజిల్లా ఒలింపిక్ సంఘంలో జరిగిన అక్రమాలపై సీబీసీఐడీ విచారణ చేపడితే అక్రమార్కులు ఎవరో తెలుస్తుందని ఒలింపిక్ సంఘం కోశాధికారి కె.పి.రావు పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కె.పి.రావు మాట్లాడుతూ అన్యాయంగా, అక్రమంగా తమ ఒలింపిక్ సంఘాన్ని రద్దు చేశారని, ఏది నిజమైన, సంఘమో ఏది నకిలీ సంఘమో త్వరలోనే తెలుస్తుందని అన్నారు. ఒలింపిక్ సంఘంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, డీజీపీ సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్లనున్నట్టు తెలిపారు. కొంతమంది తనపై అవాకులు చవాకులు పేలుతున్నారని, సీబీసీఐడీ విచారణ చేపడితే దోచుకున్న సొమ్ము బయటికి వస్తుందన్నారు. కొమ్మారెడ్డి పట్టాభిని హోటల్ అసోసియేషన్ నుంచి ఎందుకు తొలగించారో అందరికి తెలిసిన విషయమన్నారు. ఒలింపిక్ సంఘంలో 40 ఏళ్ల నుంచి ఉన్న తనపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఉషారామ విద్యార్థుల స్వచ్ఛభారత్




స్వచ్ఛ భారత్‌లో విద్యార్థులు

తేలప్రోలు(ఉంగుటూరు): ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్‌ఎస్ విద్యార్థులు మండల పరిధిలోని కొయ్యగూరపాడులో స్వచ్ఛ భారత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు ఎంపీయూపీ పాఠశాల ప్రాంగణానికి రంగులు వేసి, పిచ్చిమొక్కలు తొలగించి మొక్కలను నాటారు. స్కూల్ చుట్టూ డ్రైనేజీలను తవ్వి, చెత్తకుండీలను ఏర్పాటు చేశారు. స్కూల్ విద్యార్థులకు పాఠశాల, పరిసరాలను శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీహరి, ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ, హెచ్‌ఎం జ్ఞానానందం పాల్గొన్నారు.

మెగా..క్రమబద్ధీకరణ..!

- 25 వేల పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం
- మరో 10 వేలకు పైగా కొత్త పట్టాలు
- ఆక్రమణదారుల స్థలాల క్రమబద్ధీకరణకు మినహాయింపు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

బెజవాడలో.. మరికొద్ది రోజుల్లో పేద, మధ్య తరగతి వర్గాలకు స్వాంతన కలిగించటానికి మెగా క్రమబద్ధీకరణ జరగనుంది. క్రమబద్ధీకరణలో భాగంగా నూతనంగా ఇళ్ల పట్టాలు ఇవ్వటం, గతంలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించటంతో పాటు ఆక్రమణ దారుల స్థలాలను రెగ్యులరైజ్ చేయటం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. విజయవాడ నగర జనాభాలో 27 శాతం మేరకు కొండ ప్రాంతాల్లో నివశిస్తున్నారు. మరో 25 శాతంపైగా కాల్వగట్లు, నదీతీర ప్రాంతాల్లో నివశిస్తున్నారు. గతంలో కొండ ప్రాంతాల్లో నివశించే వారికి మాత్రం 25 వేల వరకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ఆ తర్వాత ఇప్పటి వరకు కొత్తగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నవారికి ఇళ్ల పట్టాలు ఇవ్వలేదు. ఎప్పటి నుంచో కొండ ప్రాంత వాసులు పట్టాలకోసం డిమాండ్ చేస్తున్నారు. నగరంలో కొండ ప్రాంత వాసులకు ఇళ్ల పట్టాల క్రమబద్ధీకరణ రాజకీయ హామీగా మిగిలిపోయింది. కిందటి ఎన్నికల్లో టీడీపీ కూడా హామీ ఇచ్చింది. ఘన విజయాన్ని సాధించింది. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ, 37 మంది కార్పొరేటర్లకు నగర ప్రజలు పట్టం కట్టారు. ఈ క్రమంలో టీడీపీ ప్రభుత్వం కూడా తానిచ్చిన హామీలను నెరవేర్చే అంశంపై దృష్టి సారించింది. గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారి లెక్క తీయించింది. పాతిక వేల మంది బీ ఫారం పట్టాలు పొందిన వారందరికీ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించాలని నిర్ణయించింది. ఈ చర్యతో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలు ప్రజల ఆస్తిగా మారనుంది. కొత్తగా గుర్తించిన పది వేల మందికి బీ ఫారం పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పది వేల మందికి తక్షణం రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉండదు. అయితే ఇంటికి పట్టా వస్తుంది. భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పిస్తారు. కొండ ప్రాంతాల్లో ఉండే వారి కోసం ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, నూతనంగా బీ ఫారం పట్టాల పంపిణీ ఒక ఎత్తు అయితే నగరంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన పేదలకు స్వాంతన కలిగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదలకు రెగ్యులైజేషన్ సదుపాయం కల్పించాలని గతంలో ప్రభుత్వం 296 జీవో విడుదల చేసింది. ఆ తర్వాత ప్రభుత్వం కొన్ని సవరింపులు చేస్తూ 135వ నంబర్ జీవోను విడుదల చేసింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నగరంలో పది వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే సింహభాగం దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. కేవలం 800 మందికి మాత్రమే క్రమబద్ధీకరణ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల గురించి తెలియకుండా కాలువగట్టు వాసులు, కృష్ణాతీర ప్రాంత వాసులు కూడా దరఖాస్తు చేసుకున్నారు. మార్గదర్శకాల గురించి తెలిసిన వారు ఎలాంటి దరఖాస్తులు చేయలేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని జీవో నంబర్ 135లో పొందు పరిచిన కొన్ని నిబంధనలకు మినహాయింపు ఇచ్చే విషయమే ప్రభుత్వం ఆలోచిస్తోంది. జీవో 135కు సవరింపులు చేయటం ద్వారా ప్రభుత్వ ఆక్రమిత స్థలాలలో ఉన్న మరింత మంది పేద, మధ్యతరగతి వర్గాలకు న్యాయం చేయాలని భావిస్తోంది.

ఆన్‌లైన్‌లో కొత్త సిరీస్ ఫ్యాన్సీ నంబర్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రవాణా, రవాణాయేతర వాహనాలకు ఆన్‌లైన్‌లో సరికొత్త ప్రీమియం (ఫ్యాన్సీ) శ్రేణి నంబర్లు అందుబాటులోకి వచ్చాయి. ఏపీ 16 ఈజే సిరీస్‌పై సరికొత్త నంబర్లు అందుబాటులోకి వచ్చాయి. వాహనాలు కొనుగోలు చేసిన వారు వాహన డీలర్ల దగ్గరే రూ. 100లు చెల్లించి ప్రీమియం (ఫ్యాన్సీ) నంబర్‌ను నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. వాహన డీలర్ దగ్గర ప్రీమియం నంబర్ నమోదు చేయించుకున్న తర్వాత టెంపరరీ రిజిస్ట్రేషన్ చేయించుకుని రవాణా శాఖ కార్యాలయానికి రావాల్సి ఉంటుంది. రవాణా శాఖ కార్యాలయానికి వచ్చేటపుడు ఎంచుకున్న ప్రీమియం నంబర్‌కు సంబంధించిన నిర్ణీత ఫీజుకు ఒక డిమాండ్ డ్రాఫ్ట్, ఆక్షన్‌లో పాడుకునేందుకు ఎంత కోట్ చేయగలరో ఆ మొత్తానికి మరో డిమాండ్ డ్రాఫ్ట్‌ను తీసుకుని రావాల్సి ఉంటుంది. ఎంచుకున్న ప్రీమియం నెంబర్‌కు పోటీ వస్తే.. ఆక్షన్‌లో ఎక్కువ కోట్ చేసిన వారికి ఆ నెంబర్‌ను కేటాయిస్తామని జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీసీ) ఈ మీరా ప్రసాద్ తెలిపారు.

ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చిన సరికొత్త సిరీస్ ప్రీమియం నంబర్లు

ట్రాన్స్‌పోర్టు కేటగిరీ

ఏపీ 16 టీఎల్ 0001 ఏపీ 16 టీఎల్ 0003 ఏపీ 16 టీఎల్ 0005 ఏపీ 16 టీఎల్ 0007 ఏపీ 16 టీఎల్ 0009 ఏపీ 16 టీఎల్ 0999 ఏపీ 16 టీఎల్ 0111 ఏపీ 16 టీఎల్ 0123 ఏపీ16 టీఎల్ 0222 ఏపీ 16 టీఎల్ 0306 ఏపీ 16 టీఎల్ 0333 ఏపీ 16 టీఎల్ 0369 ఏపీ 16 టీఎల్ 0405 ఏపీ 16 టీఎల్ 0444 ఏపీ 16 టీఎల్ 0555 ఏపీ 16 టీఎల్ 0567 ఏపీ 16 టీఎల్ 0666ఏపీ16 టీఎల్ 0777 ఏపీ 16 టీఎల్ 0786 ఏపీ 16 టీఎల్ 0789 ఏపీ 16 టీఎల్ 0818 ఏపీ 16 టీఎల్ 0888 ఏపీ 16 టీఎల్ 0909 ఏపీ 16 టీఎల్ 0999 ఏపీ 16 టీఎల్ 1111 ఏపీ 16 టీఎల్ 1116 ఏపీ 16 టీఎల్ 1188 ఏపీ 16 టీఎల్ 1234 ఏపీ 16 టీఎల్ 1314

నాన్ ట్రాన్స్‌పోర్టు కేటగిరీ

ఏపీ 16 ఈజే 0001 ఏపీ 16ఈజే 003 ఏపీ 16 ఈజే 005 ఏపీ 16 ఈజే 0006 ఏపీ 16ఈజే 0007 ఏపీ 16ఈజే 009 ఏపీ 16ఈజే 0111 ఏపీ 16 ఈజే 0 123ఏపీ 16ఈజే 0222 ఏపీ 16ఈజే 0234 ఏపీ 16ఈజే 0306ఏపీ 16 ఈజే 0333 ఏపీ 16 ఈజే 0369ఏపీ 16ఈజే 0405 ఏపీ 16ఈజే 0444 ఏపీ 16 ఈజే 0555 ఏపీ 16 ఈజే 0567 ఏపీ 16 ఈజే 0666 ఏపీ 16ఈజే 0777 ఏపీ 16ఈజే 0786 ఏపీ 16ఈజే 0789 ఏపీ 16 ఈజే 0818 ఏపీ 16 ఈజే 0088ఏపీ 16ఈజే 0909 ఏపీ 16ఈజే 0999 ఏపీ 16 ఈజే 1111 ఏపీ 16 ఈజే 1116.

వెంకయ్య నాయుడి ఎన్నిక తెలుగు జాతికి గర్వకారణం

మంత్రి పైడికొండల మాణిక్యాలరావు



మంత్రికి మిఠాయిలు తినిపిస్తున్న బీజేపీ నాయకులు

విజయవాడ: దేశ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయిన ఎం వెంకయ్య నాయుడు తెలుగు జాతికి గర్వకారణమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. దేశ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయిన సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధరణ కార్యకర్తగా పార్టీలో చేరి అత్యున్నత పదవులు చేపట్టిన వెంకయ్యనాయుడును ప్రతీ కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశంలోనే అత్యంత గౌరవప్రదమైన పదవి దక్కడం తాము అదృష్టంగా భావిస్తున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షుడు పదవిని తెలుగు వారికి దేశ ప్రధాని నరేంద్ర మోది ఇచ్చిన బహుమతిగా స్వీకరించాలని అభిప్రాయపడ్డారు. అనంతరం నగర బీజేపీ నేతలు, కార్యకర్తలకు మిఠాయిలు తినిపించి సంబరాలు చేసుకున్నారు.

● విజయవాడ రెవెన్యూ డివిజన్‌లో 27 మంది డీలర్ల రాజీనామా
● కమీషన్ పడిపోవటం, నిత్యావసరాలు తగ్గిపోవడం
● నిర్వహణ కష్టం కావడంతో డీలర్‌షిప్‌లకు రాజీనామా

ప‘రేషన్’..!

"డిపోలు మేం నిర్వహించలేం.. అప్పుల పాలు కాలేం" అంటూ చౌక డిపో డీలర్లు ఒక్కొక్కరుగా రాజీనామాలు చేస్తున్నారు. విజయవాడ రెవెన్యూ డివిజన్‌లో ఒక్కసారిగా 27 మంది రేషన్ డీలర్లు పౌరసరఫరాల శాఖ అధికారులకు రాజీనామాలు సమర్పించటం సంచలనం కలిగిస్తోంది. విజయవాడలోనే ముగ్గురు డీలర్లు రాజీనామాలు చేశారు. దీంతో పౌరసరఫరాల శాఖ అధికారులు ఖాళీల భర్తీకి ఆగమేఘాల మీద నోటిఫికేషన్ జారీ చేశారు. మరికొందరు డీలర్లు ఇదే బాటలో ఉన్నారని తెలిసింది. ఉపాధి సంగతి దేవుడెరుగు? కనీసం దుకాణాల నిర్వహణకు కూడా ఆదాయం రావటం లేదని, వేరే ఉపాధి మార్గాలు అన్వేషించుకుందామన్న ఉద్దేశ్యంతో రాజీనామాలు చేసినట్టు చెబుతున్నారు.

ఆంధ్రజ్యోతి, విజయవాడ:

చౌక డిపోల పరిధిలో రెండు నెలలుగా బియ్యం మాత్రమే సరఫరా చేస్తున్నారు. నిత్యావసరాలు చిక్కిపోతున్నాయి. బియ్యం, పంచదార, కందిపప్పు, గోధుమలు, పామోలివ్, కిరోసిన్ వంటి వాటితో పాటు పలు ఇతర నిత్యావసరాలు అందుబాటులో ఉండే చౌక డిపోలు ఇప్పుడు కళ తప్పాయి. గోధుమలు అందించటం లేదు. కందిపప్పు ఊసే లేదు. ఆఖరుకు పంచదార కోటా కూడా ఇవ్వలేని పరిస్థితి . తాజాగా కిరోసిన్ సరఫరా కూడా నిలిచిపోయింది. ప్రస్తుతం చౌక దుకాణాల ద్వారా కేవలం ఒక బియ్యం మాత్రమే పంపిణీ జరుగుతోంది. కొన్ని నెలలుగా బియ్యం మాత్రమే సరఫరా చేస్తుండటంతో చౌక డిపో డీలర్ల ఉపాధికి దెబ్బ తగులుతోంది. నిత్యావసరాల సరఫరా తగ్గిపోవటంతో డీలర్లకు న్యాయబద్ధమైన ఆదాయం పడిపోయింది. ఒక రేషన్ షాపు పరిధిలో 100 నుంచి 500 కార్డులున్నాయి. ఐదువందలు కార్డులున్న రేషన్ దుకాణానికి సంబంధించి చూస్తే గరిష్టంగా 100 క్వింటాళ్ల బియ్యం, 250 కిలోల పంచదార, 500 లీటర్ల కిరోసిన్ వస్తాయి. మిగిలిన నిత్యావసరాలు కూడా కోటాను బట్టి వుంటాయి. చౌక దుకాణాల్లో బియ్యం తప్ప ఏమీ ఇవ్వకపోవటంతో డీలర్లకు కమీషన్ రూపంలో వచ్చే ఆదాయం గణనీయంగా పడిపోయింది. వాస్తవానికి డిపో డీలర్లకు ఎంత ఆదాయం వస్తుందో చూస్తే 500 రేషన్ కార్డులున్న చౌక దుకాణ డీలర్‌కు కి లో బియ్యానికి రూ.70 పైసల కమీషన్ వస్తుంది. క్వింటాకు రూ. 70లు వస్తాయి. వంద క్వింటాళ్లకు రూ. ఏడు వేల కమీషన్ వస్తుంది. అరకిలో పంచదారకు ఏడు పైసల కమీషన్ ఇస్తారు. ఈ లెక్కన 250 కిలోలకు ఏడు పైసల చొప్పున రూ. 17.50ల కమీషన్ వస్తుంది. అదే కిరోసిన్‌కు లీటర్‌కు 25 పైసల చొప్పున 500 లీటర్లకు రూ. 125 ల కమీషన్ వస్తుంది. ఈ లెక్కన చూస్తే డీలర్‌కు రూ. ఎనిమిది వేల లోపే ఆదాయం వస్తుంది. ఇటీవల కాలంలో కిరోసిన్‌ను రద్దు చేశారు. పంచదార కోటా ఇవ్వటం లేదు. కేవలం బియ్యం మాత్రమే ఇవ్వటం వల్ల గరిష్టంగా రూ. ఏడు వేలు మాత్రమే కమీషన్ వస్తోంది. ఇక డీలర్ల విషయానికి వస్తే స్టాక్ పాయింట్ నుంచి ఒకేసారి బియ్యం, పంచదారను దిగుమతి చేసుకోవటానికి అయ్యే రవాణా వ్యయం కింటాకు రూ. ఎనిమిది రూపాయలు అవుతుంది. వంద క్వింటాళ్లకు రూ. 800 ఖర్చు అవుతుంది. పట్టణాల్లో వుండే డీలర్లు


పాతచిత్రం

షాపు అద్దెకు రూ. 4 వేలు, గ్రామాల్లో అయితే రూ. రెండు వేల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. డీలర్ నిత్యావసరాలను ఇచ్చేటపుడు హెల్పర్ సహాయం తప్పనిసరి. హెల్పర్ ఎన్ని రోజులు పనిచేస్తే అన్ని రోజుల కూలీ చెల్లించాలి. డీలర్‌కు పట్టణంలో రూ. మూడు వేలు, గ్రామాల్లో రూ.రెండు వేలు ఖర్చు అవుతుంది. మొత్తం చూస్తే పట్టణాల్లో రూ. 7800, గ్రామాల్లో రూ. 5000 ఖర్చు అవుతుంది. పట్టణ డీలర్లకు ఆదాయం మిగిలే పరిస్థితి లేదు. గ్రామీణ డీలర్లు రూ.రెండు వేలతో నెట్టుకొచ్చేపరిస్థితి లేదు. విజయవాడ రెవెన్యూ డివిజన్‌లో ఒక్కసారిగా 27 మంది డీలర్లు రాజీనామా చేయటానికి ఇదే ప్రధాన కారణం. మరింత మంది రాజీనామాకు సిద్ధంగా వున్నట్లు తెలుస్తోంది. జిల్లా యంత్రాంగం దృష్టి సారించి డీలర్ల వ్యవస్థను కాపాడాల్సిన అవసరం ఉంది.

టెన్త్ , ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు

11 వరకు తత్కాల్ ఫీజు చెల్లింపునకు గడువు

మచిలీపట్నం-టౌన్: ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు ఈనెల 11వ తేదీలోపు తత్కాల్ ఫీజు చెల్లించవచ్చునని డీఈవో డి. దేవానందరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పదో తరగతికి హాజరయ్యే విద్యార్థులు పరీక్ష ఫీజుతో పాటు 500 రూపాయలు తత్కాల్ ఫీజు చెల్లించాలన్నారు. ఇంటర్ విద్యార్థులు వెయ్యి రూపాయలు తత్కాల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. సెప్టెంబరు నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం అవుతాయని ఆయన తెలియజేశారు.

తెలుగు రాష్ట్రాలు పోరాడాలి

● సాగునీటిపై ...
● ఎర్నేని నాగేంద్రనాథ్



చల్లపల్లి : సాగునీటి విషయంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ఉమ్మడిగా ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలపై పోరాటం చేయాలని రాష్ట్ర రైతాంగ సమాఖ్య అధ్యక్షుడు ఎర్నేని నాగేంద్రనాథ్ పిలుపునిచ్చారు. చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆల్మట్టి నుంచి నేటికీ దిగువకు నీరు విడుదల కాలేదన్నారు. ఎగువ రాష్ట్రాలు అక్రమంగా ప్రాజెక్టులు నిర్మించటం, ఎత్తిపోతల ద్వారా నీటి దోపిడీ చేస్తూ తెలుగు రాష్ట్రాల ప్రజల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయొద్దని, తీర్పును నోటిపై చేసేందుకు వీలులేకుండా సుప్రీం కోర్టులో వేసిన కేసులను ఉపసంహరించుకుని రెండు రాష్ట్రాలూ కలిసి పోరాడితేనే తెలుగు రాష్ట్రాలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిచేయాల్సిందిగా జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు విజప్తి చేసినా నేటికీ సరిచేయం లేకపోయారని తెలిపారు. కాల్వల వ్యవస్థ బాగు చేయనంత కాలం రైతులకు మేలు జరగదని, ఇందు కోసం ప్రత్యేక కమిటీని వేయాలని సూచించారు.

ఏడు వేల క్యూసెక్కుల నీరు వదులుతున్నామనీ, 50 శాతం ఎక్కువ వర్షపాతం పడిందని అధికారులు చెబుతున్నప్పుడు సాగు ముమ్మరం కావాల్సి వుండగా, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. వర్షపాతంపై ఇరిగేషన్, రెవెన్యూ, వాతావరణ శాఖలు వేర్వేరుగా లెక్కలు చెప్పడం దారుణమన్నారు. మూడో విడత రుణ మాఫీ చెల్లింపులు జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి రత్నగిరిరావు, రైతు సంఘం నేతలు సురేంద్రనాధ్ బెనర్జీ, రామారావు, ఆంజనేయగాంధీలు పాల్గొన్నారు.

వైభవంగా శతకుండాత్మక మహాలక్ష్మి సుదర్శన యాగం


యాగంలో పాల్గొన్న ఈవో దంపతులు




దేవాదాయశాఖ కమిషనర్ అనురాధ

ప్రజలందరూ సుభిక్షంగా, సుఖశాంతులతో వర్ధిల్లాలని పాడిపంటలతో కళకళలాడాలని కళా ఆర్ష విజ్ఞాన ట్రస్ట్, దుర్గగుడి సంయుక్త ఆధ్వర్యంలో దుర్గగుడిలో శనివారం శతకుండాత్మక మహాలక్ష్మి సుదర్శన యాగం వైభవంగా జరిగింది. రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ వై.వి.అనురాధ, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.సూర్యకుమారి దంపతులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పలు ఆధ్యాత్మిక సంస్థలు, దేవాలయాల్లో శతకుండాత్మక మహాలక్ష్మి సుదర్శన యాగం నిర్వహించడం శుభప్రదమన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ వై.గౌరంగబాబు, సభ్యులు సాంబసుశీలాదేవి, కె.సూర్యలత, ఇ.సాంబశివరావు, జి.పద్మశేఖరరావు పాల్గొన్నారు -వన్‌టౌన్

‘చేనేత’కు అంతర్జాతీయ గుర్తింపు

● ప్రభుత్వం కృషి చేస్తోంది : జౌళీశాఖ కమిషనర్ నరేష్
● రేపు ఘనంగా చేనేత వస్త్ర దినోత్సవం



మాట్లాడుతున్న జౌళీ శాఖ కమిషనర్ శ్రీనరేష్

విజయవాడ: చేనేత వస్త్రాలకు అంతర్జాతీయ గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జౌళీ శాఖ (హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్‌టైల్) కమిషనర్ ఎన్. శ్రీనరేష్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేనేత వస్త్ర దినోత్సవం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం జరగనున్న వేడుకలపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల మంది చేనేత కార్మికులున్నట్లు చెప్పారు. చేనేత వస్త్రాల వినియోగంపై విస్తృత ప్రచారం చేసి అంతర్జాతీయంగా గుర్తింపు సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. చేనేత వస్త్ర దినోత్సవాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెంనాయుడు హాజరవుతున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా వివిధ చేనేత వస్త్రాల ఎక్స్‌పో ప్రదర్శన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. స్వరాజ్య మైదానంలో జరిగే హ్యాండ్‌లూమ్ వాక్‌లో యువత భాగస్వామ్యం కావాలని కోరారు. జాయింట్ డైరెక్టర్లు మురళీకృష్ణ, శ్రీకాంత్ ప్రభాకర్, డిప్యూటీ డైరెక్టర్లు రవీంద్ర, ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై

సానుకూలంగా స్పందించిన సీఎం


ముఖ్యమంత్రికి విద్యుత్ కార్మికుల సమస్యలు వివరిస్తున్న టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు సాంబశివరావు, ప్రసాద్‌లు

ఎన్టీటీపీఎస్ (ఇబ్రహీంపట్నం): విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూలంగా స్పందించినట్లు టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పర్వతనేని సాంబశివరావు, ఎస్.ప్రసాద్‌లు తెలిపారు. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలసి సమస్యలు వివరించిన అనంతరం వారు ఎన్టీటీపీఎస్ ఏ కాలనీలోని టీఎన్‌టీయూసీ యూనియన్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమస్యలు చెప్పినప్పుడు ముఖ్యమంత్రి స్పందించిన తీరును వారు ఈ సమా వేశంలో వివరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కో, ఏపీఎస్‌పీడీసీఎల్‌ల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు ఆదేశాలననుసరించి సమాన పనికి సమానవేతనం, ట్రాన్స్‌కో, డిస్కమ్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ డ్రైవర్‌లను జేఎల్ఎంగా నియమించాలని, కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణకు సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లటంతో ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ విషయాలపై కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణను కలసి వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. కోగంటి వెంకటేశ్వరరావు, కాంట్రాక్టు కార్మిక సంఘం కార్యదర్శి మందడపు దుర్గారావు, ప్రచార కార్యదర్శి ఆకునూరి రత్నశేఖర్ పాల్గొన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు

మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల పోస్టులు

విజయవాడ : జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లను ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్పు చేసిన సందర్భంగా ఒక్కో స్కూల్‌కు మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల పోస్టులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూళ్లకు 50 మంది మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లను మంజూరు చేశారు. అలాగే మైదాన ప్రాంతాల్లో కూడా ప్రిన్సిపాల్‌తో పాటు ఆర్ట్స్, క్రాఫ్ట్ టీచర్లను, నాన్ టీచింగ్ సిబ్బందిని కూడా మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందు

నేడు ఇంటర్నేషనల్ సిస్టర్స్‌డే

అనుబంధాల జడి తరగని ప్రేమ సడి

International Sisters Day



● ఆప్యాయత అనురాగాల అనుబంధం ● జీవితాంతం తోడునీడగా అక్కచెల్లెళ్ల సంబంధం

ఒకే పేగు తెంచుకుని లోకం చూసిన బంధం... ఎన్నాళ్లయినా ఎన్నేళ్లయినా ఇరిగిపోని గంధం, చెరిగిపోని గ్రంథం, వసివాడని అనుబంధం అక్కచెల్లెళ్ల సంబంధం. ఆప్యాయత అనురాగాల అనుబంధంతో ఒకరికొకరు కొండంత ప్రేమను పంచుకుంటూ...నిండుగా దీవించుకుంటారు. పుట్టింటి గౌరవాన్ని కాపాడుతూ, మెట్టినింటి పేరుప్రతిష్ఠలను ఇనుమడింప చేయడంలో తీరిక లేకపోయినా నిత్యం ఒకరికొకరు పలకరించుకుంటారు. పోట్లాటలు, అలకలు, బుజ్జగింపులు, ఊరడింపులు...చిన్ననాటి మధుర గుర్తులు... తిరిగిరాని ఆ రోజులను గుర్తు చేసుకుంటూ ఉత్తేజితమవుతారు. అమ్మ, నాన్న, బిడ్డలు, జీవిత భాగస్వాములతో పంచుకోలేని విషయాలను సైతం అరమరికలు లేకుండా చర్చించుకుని సేద తీరుతారు.

నేడు అక్కచెల్లెళ్ల దినోత్సవం..ఎలా స్థిరపడిందో తెలియదు కానీ ఏటా ఆగస్టు మొదటి ఆదివారాన్ని అక్కచెల్లెళ్ల దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా దశాబ్దాలుగా నిర్వహించుకుంటున్నారు. బిజీబిజీ ప్రపంచంలో జీవించే తోబుట్టువులు పాశ్చాత్య దేశాల్లో ఈ రోజు తప్పనిసరిగా కలుస్తారు. ఇష్టమైన ప్రాంతానికి వెళ్లి మనసారా మాట్లాడుకుంటారు. ఇష్టమైన వంటకాలను ఆరగిస్తారు. మన దేశంలో దశాబ్దకాలంగా సిస్టర్స్‌డే ను నిర్వహించుకుంటున్నారు. తల్లిదండ్రుల నీడలో ఒకే చోట పెరిగినా, వివాహానంతరం భిన్నమైన కుటుంబాల్లో తల్లిగా, ఆలిగా, కోడలిగా క్షణకాలం కూడా తీరిక లేకుండా జీవిస్తూ కూడా అక్కచెల్లెళ్లతో అనురాగబంధాన్ని కొనసాగిస్తూ సమస్యల్లో ఒకరికొకరు తోడునీడగా నిలుస్తున్నారు. భారతీయ కుటుంబ వ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడటంలో తమదైన పాత్ర పోషిస్తున్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగవుతోన్న కాలంలో తోబుట్టువుల మధ్య ఆరోగ్యకరమైన సంబంధ బాంధవ్యాలు కొనసాగించడం తప్పనిసరి. ఈ క్రమంలో నేడు సిస్టర్స్‌డేను పురస్కరించుకుని కొంత మంది అక్కచెల్లెళ్లు తమ అంతరంగాన్ని ఆంధ్రజ్యోతితో ఆవిష్కరించారిలా...

– ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్



మా అనుబంధం ప్రత్యేకం

మా ఇద్దరి అనుబంధం తెలిసిన వాళ్లు అక్కచెల్లెళ్లగా కంటే ఫ్రెండ్స్ అనే అంటారు. అమ్మనాన్న కుమారి, ఆచంట వెంకటేశ్వరరావులు ఆ ఇద్దరినీ చిన్ననాటి నుంచి ఒకే పాఠశాలలో చదివించారు. వివాహానంతరం దూరంగా ఉంటున్నా నిత్యం ఫోన్‌లో మాట్లాడుకోవాల్సిందే. ఇద్దరికీ చిన్న పిల్లలు ఉండటంతో పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అభిప్రాయాలు పంచుకుంటాం. ఒకరికి కష్టం వస్తే మరొకరం సానుకూలంగా స్పందిస్తాం. చిన్ననాటి అల్లరి గుర్తు చేసుకుని నవ్వుకుంటాం. పాఠశాలలో ఇద్దరిలో ఎవరికి బహుమతులు వచ్చినా ఇద్దరికీ వచ్చినంతగా సంబరపడేవాళ్లం.

● తాతినేని దీప్య (పెనమలూరు), మృదుల (చికాగో(యు.ఎస్.ఏ))

ఒకరికొకరు తోడునీడ

అక్కచెల్లెళ్లమైనా ఇద్దరం ఒకరికి మరొకరం అమ్మ మాదిరే చూసుకుంటాం. ఒకరి ఎదుగుదలను చూసి మరొకరం గర్విస్తాం. కష్టం ఎదురైతే ధైర్యం చెప్పుకుంటాం. సంతోషకరమైన సంఘటన ఎదురైతే పంచుకుంటాం. ఎంత బిజీగా ఉన్నా రోజులో ఒక్కసారైనా మాట్లాడుకుంటాం. నాన్న జాస్తి సాంబశివరావు మాకు పదిహేనేళ్లు వచ్చేసరికే గుండెపోటుతో దూరం కావడంతో అమ్మ సత్యవతికి భారం కాకూడదని ఇద్దరం కష్టపడి చదువుకుని జీవితంలో స్థిరపడ్డాం. పండుగలు వస్తే ఇద్దరిలో ఒకరి ఇంటి వద్ద కలుస్తాం.

దర్శి అపర్ణ(గుణదల), కిలారి లక్ష్మీసునీత (పటమటలంక)





పలకరించుకోనిదే పొద్దు గడవదు

వివాహమయ్యాక మా ఇంటి పేర్లు మారినా మా అనుబంధంలో కొంచెం కూడా మార్పు రాలేదు. ఇద్దరం దూర ప్రాంతాల్లో ఉంటున్నా, ఒకరికొకరం మాట్లాడుకోనిదే రోజు గడవదు. అరవైమూడేళ్ల మా బంధంలో ఎలాంటి పొరపొచ్చాలకు తావు లేదు. ఏదైనా పని తలపెడితే నువ్వు చేయగలవంటూ ప్రోత్సహించుకుంటాం. ఏటా రెండు సార్లయినా కలుస్తాం. గుడివాడలోని మా పుట్టింటికి ఒకేసారి వెళ్లేలా ప్లాన్ చేసుకుంటాం. ఎవరికి సమస్య వచ్చినా ఇద్దరికీ వచ్చినట్లు భావిస్తాం.

మద్ది కృష్ణకుమారి(విజయవాడ), కోట లలితకుమారి(ముంబై)

కలిశామంటే సందడే

మేం నలుగురం అక్కచెల్లెళ్లు కావడంతో కలిసామంటే సందడే. చుట్టుపక్కల వారంతా చిన్నపాటి ఫంక్షన్ నిర్వహించుకున్నారేమో అనుకుంటారంతా. అందరం దగ్గరి వయస్సు వాళ్లమే కావడంతో మా ఇష్టాలు కూడా ఒకటిగానే ఉండేవి. వీడియో కాలింగ్ సదుపాయం ఉండటంతో దూరంగా ఉన్నా ఎదురుగా ఉన్నట్లే ఉంటోంది. చదువులో కూడా అందరం చురుగ్గా ఉండేవాళ్లం. ఎవరికైనా సమస్య వస్తే అందరం తోడుగా ఉంటాం. నర్సరావుపేటలోని అమ్మానాన్నలు విజయలక్ష్మి, తాడువాయి రామకోటేశ్వరరావుల ఇంట ఏడాదికి ఒకసారైనా పిల్లలతో కలిసి ఆనందంగా ఉంటాం.

టి.లక్ష్మీసుజాత(గుడివాడ), మారం పద్మావతి (హైదరాబాద్), రాజా ఉమాసావిత్రి (హైదరాబాద్), సిహెచ్.ధనలక్ష్మి(గుంటూరు)





అక్కా చెల్లెళ్ళు త్రిపుర శ్రావ్య, సింధుభవ్య

ఒకరిపై మరొకరికి ప్రేమ ఎక్కువ

నందిగామ : మేం ఇద్దరం అక్కచెల్లెళ్లం. నాన్న వనమా నరసింహారావు. మేం నందిగామలో ఉండేవాళ్లం. వివాహానంతరం ఒకరు ఖమ్మం జిల్లా మధిరలోనూ, మరొకరు భువనేశ్వర్‌లోనూ స్థిరపడ్డాం. మేం ఎంతో అన్యోన్యంగా ఉంటాం. చిన్ననాటి నుండి ఒకరిపై మరొకరికి ప్రేమ ఎక్కువ. మా మధ్య ఉన్న ప్రేమానురాగాలు మా పిల్లల మధ్య కూడా కొనసాగుతున్నాయి. జీవితాంతం మా ఇద్దరి మధ్య ప్రేమ అనురాగాలు ఇలాగే ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం.

మేము కలుసుకుంటే పండగే

మచిలీపట్నం: మేము నలుగురం అక్కా చెల్లెళ్ళం. మేము కలుసుకున్నప్పుడల్లా మాకు పండగే. పెళ్లయి పిల్లలున్నా అక్కాచెల్లెళ్ళం కలుసుకున్నపుడు ఉండే ఆనందం మాటలతో చెప్పలేం. పండగలు, శుభకార్యాల్లో కలుసుకున్నప్పుడల్లా ఎన్నో ఊసులు చెప్పుకుంటూ కాలాన్ని మరిచిపోతం. ఆప్యాయతలు, అనురాగాలను పంచుకుంటాం. జీవితాలలోని కష్ట సుఖాలను చెప్పుకుంటాం. ఒకే తల్లి కడుపున పుట్టిన మేమే వివాహానంతరం వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నా, మేం కలుసుకున్న ప్రతిసారి రక్త సంబంధ ప్రేమను ఆస్వాదిస్తాం.



ఎడమ నుంచి వరుసగా విజయలక్ష్మి, గోవర్ధన కుమారి, గీతామణి

దోస్త్ మేరా దోస్త్

Friendship Day



● తప్పు సరిదిద్దేవారే నిజమైన మిత్రులు
● జీవన విధానంలో మార్పుతోనే స్నేహ పరిమళాలు
● నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవం

పేద, ధనిక బేధం చూడనిది... కులం, మతం తారతమ్యాలు లేనిది బంధుత్వం కన్నా బలమైనది స్నేహం. అమ్మ ఆలన, నాన్న పాలన, ప్రేమ కలగలిసిన స్నేహమాధుర్యం చవి చూడని వారు లోకాన ఎవరూ ఉండరు. కొవ్వొత్తి ఉంటే మనం ఉండే గది కాంతివంతమవుతుంది. మంచి స్నేహితుడు మన పక్కన ఉంటే యావత్ విశ్వంలోని వెలుగే మన సొంతమవుతుంది. నీకు అన్నీ ఉన్నప్పుడే కాదు... ఏమీ లేనప్పుడు కూడా తోడుగా ఉండేవాడే నిజమైన స్నేహితుడు. నిష్కల్మషమైన మనసుతో నిస్వార్థంగా చిగురించే బంధమే స్నేహబంధం... వేద కాలం నుంచి ఒక మనిషి విజయంలో స్నేహానికి ఉన్న స్థానం ఉత్కృష్టమైనదే..ఆధునిక జీవనశైలి అను బంధాలను అతలాకుతలం చేస్తోంది. అవగాహన లేమితో యువత స్నేహం పేరిట తప్పటడుగులు వేయడం మనం చూస్తూనే ఉన్నాం. తప్పు చేసినపుడు హెచ్చరించి సన్మార్గంలో నడిపించలేని స్నేహితులు ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటేనని మనస్తత్వ శాస్త్ర నిపుణులు హెచ్చరిస్తున్నారు. తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మలు, నాయనమ్మలు సైతం పిల్లలతో స్నేహితులుగా వ్యవహరిస్తూ కనిపెట్టుకోవాలని సూచిస్తున్నారు. నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రజ్యోతి అందిస్తున్న కథనం మీకోసం..

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

ఇదీ నేపథ్యం

గ్రీటింగ్స్ కార్డులు ముద్రించే సంస్థ హాల్‌మార్క్ స్థాపకుడు జోయ్స్ సి.హాల్ ఫ్రెండ్‌షిప్ డే కాన్సెప్ట్‌ను 1919లో ప్రతిపాదించారు. ఏటా ఆగస్ట్ నెల మొదటి ఆదివారాన్ని స్నేహితుల దినోత్సవంగా నిర్వహించేలా చేయాలని అమెరికా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల్లో స్నేహ భావాన్ని పెంపొందింపచేయాలనే లక్ష్యంతో అమెరికన్ కాంగ్రెస్ 1935లో ఈ ప్రతిపాదనను బలపర్చింది. నాటి నుంచి ఇతర దేశాలకు స్నేహితుల దినోత్సవం విస్తరించి ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. మన దేశంలోనూ ఆగస్ట్ మొదటి ఆదివారాన్ని స్నేహితులందరూ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు.

జీవన నైపుణ్యాలతోనే సజ్జన సాంగత్యం

పాశ్చాత్య పోకడలతో భారతీయ కుటుంబ విలువలకు యువత దూరమవుతోంది. తాతయ్యలు, బామ్మల ప్రేమకు దూరమవుతున్నారు. రక్తసంబంధీకులే ఒకరికొకరు పరిచయం చేసుకోవాల్సిన దుస్థితి దాపురించింది. డబ్బు సంపాదనే ధ్యేయంగా సాగుతున్న జీవన పోరాటంతో మనుషుల నడుమ ఉండాల్సిన స్నేహ సంబంధాలు పూర్తిగా వ్యాపారమయమైన కాలంలో మనం ఉన్నాం. ఈక్రమంలో నిస్వార్థమైన స్నేహితులను ఎంచుకోవడం కష్టసాధ్యమవుతోందనేది సామాజిక వేత్తల ఆందోళన. ఒకనాడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో అమ్మనాన్నలకు తీరిక లేకపోయినా ఇంటి పెద్దలు సమాజంలో పిల్లలు బతకడానికి అవసరమైన మెలకువలను కథలు, పురాణాలు, మహాభారత, రామాయణాల రూపంలో అందించే వారు. మంచి చెడు విచక్షణ ఎలా చేసుకోవాలో తెలిసేది. ప్రస్తుతం అలాంటి వాతావరణం అక్కడక్కడా మిణుకుమంటున్నా కనుమరుగయ్యే పరిస్థితి వచ్చేసింది. ఈ నేపథ్యంలో తాతయ్యలు, బామ్మలతో చిన్నారులు స్నేహితుల్లా మెలిగి వారి నుంచి జీవితపాఠాలు నేర్చుకోవాలని సూచిస్తున్నారు.

తల్లిదండ్రులే స్నేహితుల్లా మెలగాలి.

మేమిప్పుడు కళాశాలలో అడుగిడబోతున్నాం. మాకు స్వతంత్ర్యం వచ్చేసింది. ఇక ఎవరిపైనా ఆధారపడకుండా సొంత నిర్ణయాలు తీసుకోవచ్చని యువత భావిస్తోంది. ఈ సరికొత్త భావన మంచివైపు నడిపిస్తోందా తప్పటడుగులు వేయిస్తోందా అన్నది పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా గమనిస్తుండాలి. పిల్లలతో స్నేహంగా మెలిగి వారి భావోద్వేగాలను క్రమబద్ధీకరించి లక్ష్యం దిశగా నడిపించాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు సూచిస్తున్నారు. మంచి స్నేహితులను ఎంచుకునేలా వారికి స్ఫూర్తినివ్వాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే.

ప్రపంచ మేధావులేమన్నారో తెలుసా...

1. ఇచ్చింది మరచిపోవడం..పుచ్చుకున్నది జ్ఞాపకం ఉంచుకున్నవాడే అసలైన స్నేహితుడు - మహాత్మాగాంధీ
2. విశ్వాసం లేకుండా స్నేహం ఉండదు - గౌతమ బుద్ధుడు
3. శత్రువు ఒక్కడైనా ఎక్కువే మిత్రులు ఎంత మంది ఉన్నా తక్కువే -- వివేకానందుడు
4. స్నేహం పాతదైనకొద్ది బాగుంటుంది - చింగ్‌చౌ
5. మనిషికి అవసరంలో ఆదుకున్న మిత్రుడి కన్నా ప్రియమైనది ఏదీ ఉండదు - గురునానక్
6. మీ కష్టకాలంలో మీ మిత్రుడు ఎవరో తెలుస్తుంది - మహాత్మాగాంధీ
7. చెడ్డ మిత్రుల కన్నా మిత్రుడు లేకపోవడమే నయం - మార్టిన్ లూథర్ కింగ్
8. నీ తప్పులను నీ ముందు నిజాయితీగా ఉంచేవాడే నీకు నిజమైన స్నేహితుడు - బెంజిమన్ ఫ్రాంక్లిన్

- మొగల్రాజపురం

మంచి స్నేహితులతోనే జీవితంలో ఉన్నతి



మంచి స్నేహితుడు ఉంటే మానసిక రుగ్మతలు దరిచేరవు. జీవన విధానం మారాలి. ఆశలు పెరిగిపోతున్నాయి. రోజుకు పది నిమిషాలు స్నేహితులతో గడిపి ఒత్తిడి నుంచి విముక్తి పొందాలి. మన భావాలతో కలిసే వారితోనే స్నేహం చేస్తే మంచిది. ఏదో ఒక చెడు అలవాటు పేరిట పార్టీలు చేసుకుని అదే నిజమైన స్నేహం అనుకోవడం పొరపాటు. మంచి స్నేహితుడిని ఎంచుకోవడం మన చేతుల్లోనే ఉంది. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఇది చాలా ముఖ్యం.

- గర్రె శంకరరావు, సీనియర్ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్

కలిసి ఉండటమే మా తీరు




శివనాగిరెడ్డి, సాయి పాపినేని

చరిత్రకారుడు, ఆంధ్రనగరి, ఆంధ్రపథం పుస్తకాల రచయిత సాయి పాపినేని, నేను మంచి స్నేహితులం. కొన్ని చారిత్రక విషయాల్లో ఇద్దరికీ పొంతన కుదరదు. ఇద్దరి రుచులు, అభిరుచులు వేరు. ఒకరు చెప్పింది మరొకరం వింటాం. దృక్పధాలు వేరైనా ఎంతలోతుగా విమర్శించుకున్నా అవగాహనతో అర్థం చేసుకుంటాం. స్నేహితులంటే రోజు కలుసుకోవాలనేం లేదు. కలుసుకున్నప్పుడల్లా హితులుగా ఉంటే చాలనేది మా అభిప్రాయం. కాలం గడిచిన కొద్దీ మా స్నేహం కూడా విలువను సంతరించుకుంటోంది. విమర్శలతో పరామర్శిస్తూ ఆప్యాయంగా పలకరించే సాయి పాపినేని వంటి స్నేహితులు అరుదుగా దొరుకుతారు.

-డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త

నాన్నే నా స్నేహితుడు



చిన్ననాటి నుంచి నాన్న నాతో స్నేహంగా మెలిగేవారు. నేను అడగకుండానే అవసరమైనవన్నీ ఏర్పాటు చేసేవారు. తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నాకు స్థానం సంపాదించి పెట్టిన మైక్రో చెస్‌బోర్డు(0.25 చ.సెం.మీ) రూపకల్పనకు స్ఫూర్తిగా నిలిచారు. స్వతహాగా చిత్రకారుడైన నాన్న రవికుమార్ చిత్రకళారంగంలో విజయం సాధించడానికి అవసరమైన సలహాలు ఇచ్చేవారు. ఆర్ట్‌షోల్లో తనతో పాటు పోటీలకు తీసుకువెళ్లేవారు. ఏ.ఎన్.యూలో ఎంఎస్సీ బయోటెక్నాలజీ వర్శిటీ ప్రథమస్థానం సాధించి బంగారుపతకం సాధించాను. ప్రస్తుతం రీసెర్చి అసోసియేట్‌గా పనిచేస్తున్నాను. నా ప్రతి విజయం వెనుక నాన్న ఇచ్చిన ప్రోత్సాహం ఉంది. తన అభిప్రాయాలు నాపై రుద్దకుండా ఎంచుకున్న రంగంలో రాణించే వాతవరణం కల్పించారు.

బి. దీపిక, డాక్టర్ నడిపల్లి రవికుమార్

కలసి లక్ష్యం దిశగా అడుగేశాం



ఉపేంద్ర, కృష్ణ ప్రసాద్

గన్నవరం మండలం సూరంపల్లికి చెందిన బీటెక్ చదివే ఉపేంద్ర నాయక్‌ది వైజాగ్ గాయత్రి విద్యా పరిషత్ కాలేజి హాస్టల్‌లో నా పక్క రూమ్. నేను మూడీగా ఉన్నప్పుడు స్ఫూర్తిదాయకమైన మాటలతో ఉత్తేజపరిచేవాడు. తన లక్ష్యం సివిల్స్ ర్యాంక్ సాధించడం. నా లక్ష్యం యు.ఎస్‌లో ఎం.ఎస్ చేసి ప్రాజెక్ట్ లీడర్‌గా ఎదగడం. బీటెక్ మొదటి సంవత్సరం నుంచి లక్ష్యం దిశగా సాగాల్సిన మార్గం వైపు అడుగులేశాం. త్వరలో ఉపేంద్ర సివిల్స్‌లో మంచి ర్యాంక్ సాధించి ఐఏఎస్ అవుతాడన్న నమ్మకం ఉంది. ఫ్రెండ్‌షిప్ పేరిట గంటల తరబడి బాతాఖానీ కొట్టడం ఎప్పుడూ చేయలేదు. నాకు ఏదైనా సమస్య ఎదురైతే నేనున్నాను అంటూ నిలబడే ఉపేంద్రతో నా స్నేహ బంధం తిరుగులేనిది. వాడు నాఫ్రెండ్ అని చెప్పుకోవడానికి గర్విస్తాను.

-టి.కృష్ణప్రకాష్, ఎం.ఎస్.(సీ.ఎస్.ఈ), యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్, ఆర్లింగ్టన్, టెక్సాస్, యూఎస్ఏ

పేదలపై దాడులు అన్యాయం: పార్థసారథి



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న వైసీపీ నేత పార్థసారథి

గుడివాడ టౌన్: పేదలవాడల సమీపంలో చేపల చెరువుల తవ్వకం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, చెరువు తవ్వకాన్ని అడ్డుకున్న పేదలపై చెరువుల యజమానులు, వారి అనుయాయులు దాడులకు పాల్పడడం అన్యాయమని మాజీ మంత్రి, వైసీపీ నేత కొలుసు పార్థసారథి అన్నారు. దొండపాడులో చేపల చెరువుల తవ్వకాన్ని అడ్డుకున్న పేదలపై యజమానులు, వారి అనుయాయులు చేసిన దాడులకు గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పార్థసారథి శనివారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం పేదలపై దాడులకు పూనుకుంటుందన్నారు. చేపల చెరువుల వల్ల తాగునీరు కలుషితమై అనారోగ్యానికి గురవుతున్నామని, చేపల చెరువుల తవ్వకాలు ఆపాలని అధికారులకు మొర పెట్టుకున్న పేదలపై పోలీసుల అండతో దాడులకు దిగడం హేయమన్నారు. పేదలకు అండగా తాము నిలబడతామని పార్థసారథి భరోసా ఇచ్చారు. దుక్కిపాటి శశిభూషణ్, మండలి హనుమంతరావు, పాలేటి చంటి, జాన్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

దొండపాడులో పోలీస్ పికెట్

గుడివాడ రూరల్: దొండపాడు చేపల చెరువు విషయంలో రెండు వర్గాలు ఘర్షణ పడి బలమైన గాయాలు తగిలిన దృష్ట్యా డీఎస్పీ మహేష్, రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పికెటింగ్ ఏర్పాటు చేశారు. గ్రామం మొత్తాన్ని తమ ఆధ్వర్యంలోకి తీసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా నాలుగైదు చోట్ల పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేశారు.

ఇరు వర్గాలపై కేసు: సీఐ

గుడివాడ రూరల్: దొండపాడు చేపల చెరువుల ఘర్షణ విషయంలో రెండు వర్గాలపై కేసులు నమోదు చేశామని రూరల్ సీఐ జి. శ్రీనివాస్ శనివారం తెలిపారు. సబ్బే అనిల్‌కుమార్, మరికొంతమంది చేసిన ఫిర్యాదు మేరకు గుత్తా చంద్రపాల్, లక్ష్మోజిరావు, చనుమోలు శ్రీహరి మరో 25 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశామన్నారు. అదే విధంగా గుత్తా చంద్రపాల్, చనుమోలు శ్రీహరి తదితరులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్బే అనిల్‌కుమార్, బసవ వెంకట శ్రీనివాసరావు, నత్తా రమణ మరో 20 మందిపై పనులను అడ్డగిస్తున్నట్టు ఫిర్యాదు చేశారని చెప్పారు. తమ చేపల చెరువుల తవ్వకపు పనులకు అడ్డుతగులుతున్నారని, తమను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్సై తెలిపారు. ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, వాస్తవాలు తెలుసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు యువతి

గుడివాడ టౌన్ : అదృశ్యమైన యువతిని పోలీసులు 24 గంటల్లోగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన సంఘటన ఇది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముదినేపల్లి మండలం కోడూరు గ్రామానికి చెందిన వెల్లంపల్లి నాగజ్యోతి (20)ఈ నెల 3వ తేదీన భర్త శివశంకర్‌తో కలిసి గుడివాడ వచ్చింది. ఈ క్రమంలో ట్రైలర్ దగ్గర డ్రెస్ తీసుకొని వస్తానని భర్తతో చెప్పి వెళ్ళినయువతి ఎంతకూ రకాపోవడంతో బస్టాండ్‌తో వెతికి బంధువులకు తెలిపాడు. యువతి ఒకరోజు విజయవాడ బస్టాండ్‌లో ఉండి తాడేపల్లిగూడెంలో ఉన్న ఆమె సోదరుని వద్దకు వెళ్ళేందుకు ఫోన్ చేసింది. తనకు ఇష్టం లేని పెళ్లి చేశారని, తాడేపల్లిగూడెంలో ఏదైనా ఉద్యోగం చేసుకుంటానని ఆమె సోదరునికి ఫోన్ చేయడంతో అతడు ఈ విషయాన్ని బంధువులకు తెలిపాడు. అప్పటికే టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై చంటిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా విషయం తెలుసుకొని అప్రమత్తమైన పోలీసులు విజయవాడ నుంచి తాడేపల్లిగూడెం వెళుతుండగా ఆర్టీసీ డ్రైవర్ ద్వారా ఏలూరు బస్టాండ్ వద్ద ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకొని తల్లిదండ్రులు కృష్ణవేణి, శ్రీనివాసరావుకు అప్పగించారు. 24 గంటల్లో అదృశ్యమైన యువతిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన టూటౌన్ ఎస్సై చంటిబాబును ఎస్పీ అభినందించినట్లు పోలీసులు తెలిపారు.

ఉపాధి నిధులకు కొరత లేదు

రాష్ట్ర డైరెక్టర్ వీరంకి గురుమూర్తి

ముదినేపల్లి: ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల్లో నిరాటంకంగా కొనసాగించేకునేందుకు నిధుల సమస్యలేదని, ఈ పనులు అన్ని వర్గాల వారికి ఉపకరించే విధంగా చేపట్టనున్నామని ఈ పథకం రాష్ట్ర డైరెక్టర్ వీరంకి గురుమూర్తి తెలిపారు. ముదినేపల్లిలో శనివారం ఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయంలో ఉపాధి పనుల నిర్వహణపై అధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మణికుమార్, సర్పంచ్ విన్నకోటి శ్రీహరిరావు, కార్యదర్శి జనార్ధనరావు తదితరులతో కలిసి గురుమూర్తి స్థానిక సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటే ఉపాధికి కొరత ఉండదన్నారు. ఉపాధి పనుల మంజూరుకు, నిధుల వినియోగానికి ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

డయల్ యువర్ కలెక్టర్ ప్రోగ్రామ్ రద్దు

మచిలీపట్నం టౌన్: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మ లపల్లి కళాక్షేత్రంలో సీఎం కార్యక్రమాలు ఉన్నందున ఈ నెల 7న మచిలీపట్నంలో జరగాల్సిన డయల్ యువర్ కలెక్టర్ ప్రొగ్రామ్ రద్దు చేసినట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు.

డెలివరి బాయ్‌పై చీటింగ్ కేసు

జగ్గయ్యపేట: కొరియర్ షాపు యజమానిని మోసం చేసి రూ.2.34 లక్షలు స్వాహా చేసిన డెలివరి బాయ్‌పై శనివారం పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పోలీసుల వివరాల మేరకు, స్థానిక కోదాడ రోడ్డులో బ్లూడార్ట్ కొరియర్ సర్వీసును గుంటూరుకు చెందిన తలకొండపాటి శ్రీనివాసరావు నిర్వహిస్తున్నాడు. వస్తువులు పంపిణి నిమిత్తం జగ్గయ్యపేటకు చెందిన వంకధారు వెంకట తరుణ్‌ను డెలివరీబాయ్‌గా పెట్టుకున్నాడు. నమ్మకంగా పనిచేస్తుండటంతో ఇటీవల అనారోగ్యానికి గురైన శ్రీనివాసరావు అతడికి నిర్వహణ బాధ్యత అప్పగించాడు. తరుణ్.. తండ్రి సూర్యారావుతో కలిసి కొరియర్ సంస్థకు చెందిన రూ.2.34 లక్షలు అవకతవకలకు పాల్పడ్డాడు. తాను లెక్కలు అడిగినా చెప్పకపోవటం, వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వస్తుండటంతో శ్రీనివాసరావు ఇటీవల నిలదీయగా సమాధానం చెప్పకపోవటంతో పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రియకుమార్ వంచన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జడ్పీలో మైక్ వివాదం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం తుది దశలో మైక్ వివాదం చోటు చేసుకుంది. గతం కంటే బిన్నంగా శనివారం జరిగిన సమావేశం కనిపించింది. ఏ విషయంలోను అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోకపోవడం విశేషం. సభ్యులంతా తమతమ మండలాల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్ళడానికే పరిమితమయ్యారు. కాగా, వైసీపీ ఫ్లోర్ లీడర్ తాతినేని పద్మావతి చేతిలో ఉన్న మైక్ కోసం అటెండర్ ఒకరు ప్రయత్నించారు. దీనిపై పద్మావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన చేతిలో ఉన్న మైక్ తీసుకుంటావా అంటూ కన్నెర్ర చేశారు.

బాధ ముంచుకొస్తుంది.. కన్నీళ్లు ఆగకుండా వచ్చేస్తుం టాయి. అంతలోనే ఓ ఆత్మీయ స్పర్శ భుజంపై మెల్లిగా తడుతుంది. ప్రేమతో మాట్లాడే ఆ నాలుగు మాటలతో.. బాధ సగం తగ్గిపోతుంది.

* * *

లంచ్ బెల్ మోగుతుంది. చెట్ల కింద అందరూ కూర్చొంటారు. గబగబా లంచ్‌బాక్సులు తెరుస్తారు. వాళ్లకు దూరంగా ఓ పిల్లోడు బాధ పడుతూ, ఒంటరిగా కూర్చొంటాడు. అటుగా చూసినా ఓ ఇద్దరు.. ఆ పిల్లోడిని గుంపులోకి తీసుకొస్తారు. ప్రేమగా గోరుముద్దలు పెడతారు. అంతే ఎక్కడలేని సంతోషం ఆ చిన్నోడి పెదాలపై వచ్చి చేరుతుంది.

* * *

జీవితం ఎటు పోతోందో తెలియదు. 'ఏం చేయాలనుకుంటున్నావు?' అని నాన్న రోజూ తిడుతుంటాడు. 'కెరీర్ సెట్ చేసుకో రా' అని అమ్మ మెల్లగా మందలిస్తుంది. ఆత్మీయులు 'నెక్స్ట్ ఏంటీ?' అని అడుగుతుంటారు. సరిగా అప్పుడే ఓ చేయి.. ఆ వ్యక్తిని పట్టుకుని.. 'ఇదే నీ దారి! ఇదే నీ జీవితం! కష్టపడు, ఇష్టపడు.. సాధించు' అంటూ దిశానిర్దేశం చేస్తుంది.

* * *



అల్లరి.. ఆనందం.. అనుబంధం

అవసరాల్లో, ఆనందంలో.. ఎప్పుడూ చేయి వీడని స్నేహితులారా! మీ కోసం మళ్లీ వచ్చేసింది.. ఓ పుట్టినరోజు! ఒక పండుగ రోజు! ఏ భేద భావం లేని మనసైన మిత్రుల 'మైత్రీ దినోత్సవం'... ఫ్రెండ్‌షిప్ డే!

జీవితంలో మిత్రులనూ, శత్రువులనూ గుర్తించడం నేర్చుకోవాలి. లేదంటే.. సమస్యల్లో చిక్కుకోవాల్సిందే. కొందరు పైకి గంభీరంగా కనిపించినా అవసరానికి ఆదుకుంటారు. ఇంకొందరు వెన్నంటే ఉంటారు, రాసుకు పూసుకు తిరుగుతారు. కానీ అవసరం వస్తే.. తప్పించుకు తిరుగుతారు. మరికొందరు.. ఆత్మీయ స్నేహితుల మధ్య చిచ్చు పెట్టి, వారిని విడదీయాలని చూస్తుంటారు. అందుకే 'స్నేహితులు తమ మధ్య అపార్థాలు రాకుండా చూసుకుంటూనే.. శత్రువుల వల్ల అనర్థాలు కలగకుండా జాగ్రత్త పడాలి'.

"కలిసిమెలిసి ఉండగలగడం, ఒకరి కోసం ఒకరు పోరాడగలగడం, అవసరమైనపుడు తీరిక లేదనో, అలసిపోయాననో అనకుండా, ఆపదలో ఆదుకోవడం - స్నేహంలో ముఖ్య లక్షణాలు."

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ భార్య నానే అన్నన్ 1998లో 'ఫ్రెండిషిప్ డే'గౌరవార్థం 'విన్నీ ద పూ' అనే కార్టూన్ క్యారెక్టర్‌ని ప్రపంచపు స్నేహదూతగా (ఫ్రెండ్‌షిప్ డే అంబాసిడర్)గా ప్రకటించారు.

2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30వ తేదీని 'అంతర్జాతీయ మైత్రీ దినోత్సవంగా అధికారకంగా ప్రకటించింది. అయినా, మన దేశంతో పాటు, మరికొన్ని దేశాలు మాత్రం ఆగస్టు మొదటి ఆదివారాన్ని 'ఫ్రెండ్‌షిప్ డే'గా జరుపుకొంటున్నాయి.

'స్నేహితుల దినోత్సవం' పుట్టింది అమెరికాలో.. 1935లో అయినా.. స్నేహం పుట్టుక మాత్రం మనిషి పుట్టుకంత ప్రాచీనమైంది.

'స్నేహమంటే పాత పరిచయం కాదు. ఎప్పుడూ వీడని అనుబంధం.'

"నేను మారినపుడు మారిపోతూ, నేను తలూపినపుడు తనూ తలూపుతూ ఉండే స్నేహితుడు నాకు అవసరం లేదు. నా నీడ ఆ పనిని ఇంకా మెరుగ్గా చేస్తుంది"
- ప్లుటార్క్, గ్రీకు తత్త్వవేత్త


"నా వెనక నడవకు - నేను నీకు దారి చూపించలేక పోవచ్చు. నా ముందు నడవకు - నేను నిన్ను అనుసరించకపోవచ్చు. నా జతగా నడు, నా స్నేహితుడిగా ఉండిపో"
- ఆల్బర్ట్ కేమస్, రచయిత, తత్త్వవేత్త

"నీ తప్పును, నీ తెలివితక్కువ పనులను నీ ముందుంచేవాడే నిజమైన స్నేహితుడు."
- బెంజిమిన్ ఫ్రాంక్లిన్


"నీవుంటే వేరే కనులెందుకు
నీకంటే వేరే బతుకెందుకు
నీ బాటలోని అడుగులు నావి
నా పాటలోని మాటలు నీవి"
- సి. నారాయణరెడ్డి

Happy Friendship Day

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్



1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

సూక్తి

వందమంది స్నేహితులు ఉండక్కర్లేదు...
వంద సమస్యలు వచ్చినా అండగా ఉండే స్నేహితుడు ఒకరు ఉంటే చాలు!

పదాలు గుర్తించండి

buddy caring forever friends laughter
listen love share together trust

f	r	i	e	n	d	s	k	f	l	n	s
o	t	o	g	e	t	h	e	r	u	s	n
r	o	m	r	w	a	a	b	v	y	u	i
e	g	j	l	l	t	r	u	s	t	r	e
v	h	m	u	r	t	e	v	f	w	q	b
e	b	v	t	e	h	j	n	r	e	p	u
r	p	o	l	h	c	b	n	l	d	l	d
l	i	s	n	y	a	u	c	o	z	z	d
p	r	e	w	n	r	d	m	v	v	c	y
l	o	y	e	l	l	s	t	e	n	s	s
b	e	c	z	i	n	s	h	a	m	u	l
t	t	l	a	u	g	h	t	e	r	n	e

a cupcake for the teacher

నవ్వుల్ నవ్వుల్



సోని : నాన్నా! శిఖరాగ్ర సమావేశాల్లో అంతా శిఖరాలపై కూర్చొని మాట్లాడుకుంటారా? పడిపోరా మరి?
మిస్టర్ మేధావి : అప్పుడు అక్కడ చదును చేస్తారు రా!
సోని : అవునా!

* * *

పార్థు : నాకు వంద రూపాయలు దొరికాయోచ్!
సోము : ఆ వంద నాదే రా!
పార్థు : నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు.
సోము : అవునా! నా వంద కింద పడినపుడు రెండు ముక్కలైనట్లు ఉంది.
పార్థు : !!!!!!!!!!!!!!

చెప్పగలరా?

పాతికలో ఉన్నాను, కానీ రతికలో లేను
పావులో ఉన్నాను కానీ, పాకలో లేను
రంగంలో ఉన్నాను కానీ, గంగలో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి
1. హవానం ▸ ....
2. స్వాతంగ ▸ ....
3. కిపల్ల ▸ ....

జవాబులు

జంతర్‌మంతర్ : 1. వాహనం 2. స్వాగతం 3. పల్లకి
చెప్పగలరా? : పావురం

దొండపాడులో ఇరువర్గాల ఘర్షణ

చేపల చెరువుల తవ్వకంపై వివాదం ● 8 మందికి గాయాలు ● గ్రామంలో పోలీసు బందోబస్తు

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామంలో 7.5 ఎకరాల చేపల చెరువుల విషయంపై రెండు వర్గాలు ఘర్షణపడటంతో 8 మంది గాయపడ్డారు. గ్రామంలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. గ్రామంలో ఒక వర్గం వారు చేపల చెరువులు తవ్వడానికి ఎక్స్‌కవేటర్‌లతో పనులు ప్రారంభించగా రెండో వర్గం మహిళలతో కలిసి సీపీఎం నాయకుడు బి.వి.శ్రీనివాసరావు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. రెండు వర్గాలు వాదులాడుకుని ఘర్షణ పడ్డారు. మహిళలు కారం, పురుషులు కర్రలతో దాడిచేసుకున్నారు.

శ్రీనివాసరావుకు బలమైన గాయాలయ్యాయి. సబ్బె అనిల్, ఎలిజిబెత్ రాణి చేతులకు గాయాలుకాగా, బేతపూడి కోటేశ్వరమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. రెండో వర్గంకు చెందిన గుత్తా చంద్రపాల్‌కు తలపై బలమైన గాయాలయ్యాయి. పొట్లూరి లక్ష్మీ ఈశ్వరరావు, చనుమోలు హరిబాబు, మండవ శ్రీకాంత్‌కు గాయాలయ్యాయి. వీరంతా గుడివాడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కొంతమందిని విజయవాడ ఆసుపత్రికి తరలించారు. గుడివాడ ఏరియా ఆసుపత్రి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

సీపీఎం నాయకుడు ఆర్.సి.పి.రెడ్డి, దళిత మహిళలు మాట్లాడుతూ, గ్రామానికి చెందిన భూస్వాములు తమను విచక్షణా రహితంగా కొట్టారని, మహిళలని కూడా చూడక చేయి చేసుకున్నారని ఆరోపించారు. దొండపాడులో దళితులకు రక్షణ కరువైందని, రెవెన్యూ, పోలీసు శాఖ నిర్లక్ష్య దోరణి వల్లే గత రెండు నెలల నుంచి తమకు రక్షణ కావాలని కోరుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అనంతరం దొండపాడు భూస్వాములపై తక్షణ చర్యలు తీసుకోవాలని, దళితులపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని రూరల్ పోలీసుస్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు.



రెండు వర్గాలతో మాట్లాడుతున్న ఫిషరీస్ జేడీ యాకూబ్ బాషా, ఆర్డీవో చక్రపాణి

డీఎస్పీ పి.మహేష్ స్టేషన్ వద్దకు వచ్చి చేపల చెరువుల తవ్వకానికి అనుమతి వివరాలు తెలుసుకునేందుకు ఫిషరీస్ జిల్లా అధికారి ఎం.ఎ.యాకూబ్ బాషాతో మాట్లాడారు. అనంతరం డీఎస్పీ, దళితులు చెరువులు తవ్వకాలు జరుగుతున్న చోటుకు వచ్చారు. ఆర్డీవో చక్రపాణి, ఫిషరీష్ జేడీ యాకూబ్ బాషా, డీఎస్పీ చేపల చెరువులకు ఇచ్చిన అనుమతులు పరిశీలించి ఇరువర్గాలతో మాట్లాడారు.

10 రోజులు చెరువు తవ్వకాలు ఆపివేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ పదిరోజుల లోపల రెండువర్గాలు మాట్లాడుకొని వివాదాన్ని పరిష్కరించుకోవాలని సూచించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రఘుతో మాట్లాడి శాంతియుతంగా పరిష్కరించుకోవాలని చెప్పారు. పొలంలో ఉన్న ఎక్స్‌కవేటర్‌ను పోలీసులు బయటకు తరలించారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సీఐ బి.శ్రీనివాస్, టౌన్ సీఐ దుర్గారావు, ఎస్సైలు పి.సుబ్రహ్మణ్యం, సోమేశ్వరరావు, శ్రీహరిబాబు, చంటిబాబు, నందివాడ, ముదినేపల్లి ఎస్సైలు బందోబస్తు నిర్వహించారు.



గాయపడిన గుత్తా చంద్రపాల్, శ్రీనివాసరావు, సబ్బె అనిల్, ఎలిజిబెత్‌రాణి

కట్నం కోసం వేధిస్తున్న నలుగురిపై కేసు

ముసునూరు: అదనపు కట్నం కోసం మహిళను వేధిస్తున్న నలుగురిపై ముసునూరు ఎస్సై కె.శివనారాయణ శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, ముసునూరు మండలం బాసవరప్పాడు గ్రామానికి చెందిన కృష్ణవేణికి, నందిగామ మండలం రైతుపేటకు చెందిన వేళ్ళ మృత్యుంజయరావుకు 2006లో వివాహమైంది. వివాహ సమయంలో కట్నకానుకలను కృష్ణవేణి తల్లిదండ్రులు ఇచ్చారు. కొంతకాలం అనంతరం మృత్యుంజయరావు, అత్త బేబి, ఆడపడుచు తఫాలక్ష్మి, మేనమామ పోరేపల్లి హనుమంతురావు అదనపు కట్నం తేవాలని కృష్ణవేణిని వేధించడం ప్రారంభించారు. దీనికితోడు ఆడపిల్ల పుట్టిందని వేధింపులు మరింత పెరిగాయి. పరిస్థితిని గమనించిన కృష్ణవేణి తల్లిదండ్రులు 2013 మేలో లక్ష రూపాయలు ఇచ్చారు. ఇంకా కట్నం తీసుకురావాలని తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ నలుగురిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇసుకట్రాక్టర్ పట్టివేత

ముసునూరు: మండలంలోని పలుగ్రామాల్లో తమ్మిలేరు నుంచి ఇసుక అక్రమ ఇసుక రవాణాపై ఎస్సై కె.శివనారాయణ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బలివే తమ్మిలేరు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకు తరలిస్తున్న ముసునూరుకు చెందిన ట్రాక్టర్‌ను ఎస్సై పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ విషయాన్ని తహసీల్దారు కె.బి.సీతారామ్‌కు రిఫర్ చేసినట్లు ఆయన తెలిపారు.



పెసర చేను పరిశీలిస్తున్న ఏరువాక శాస్త్రవేత్తలు

పత్తి చేలల్లో పోషక లోపాలు

ఏరువాక శాస్త్రవేత్తల పరిశీలన

కంచికచర్ల: కంచికచర్ల మండలంలో పత్తి చేలల్లో పోషకలోపాలు ఉన్నట్టుగా శాస్త్రవేత్తలు గమనించారు. తగిన మోతాదులో పోషకాలు అందనందున ఎదుగుదల లోపించినట్టు చెప్పారు. మచిలీపట్నం ఏరువాకకు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ వి.మహేశ్వరప్రసాద్, డాక్టర్ కె.వసంత భాను, డాక్టర్ కె.అచ్యుతరాజు శనివారం కంచికచర్ల మండలంలో పర్యటించారు. పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలను పరిశీలించారు. ముఖ్యంగా నీరు నిల్వ ఉన్న పత్తి చేలల్లో ఎదుగుదల లోపించటం, పోషక లోపాలు గమనించారు. దీని వల్ల పత్తి చెట్లు ఎర్రబడుతున్నాయి. నివారణకు లీటరు నీటికి పది గ్రాముల పొటాషియం నైట్రేట్, పది గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేయాలని సూచించారు. గులాబీ రంగు కాయతొలుచు పురుగు ఆశించే ప్రమాదం ఉన్నందున, ఎప్పటికప్పుడు దాని ఉనికిని గమనించాలన్నారు. అపరాలలో నూరుకమచ్చల కాయతొలుచు పురుగు నివారణకు ఒక లీటరు నీటికి ట్రైజోఫాస్ రెండు మిల్లీలీటర్లు లేదా ఏసిఫేట్ ఒక గ్రాము, లేదా ధయోడికార్బ్ 1.5 గ్రాములతో పాటుగా డైక్లోరోఫాస్ ఒక మిల్లీలీటర్ మందును కలిపి పిచికారి చేయాలని సూచించారు. వ్యవసాయాధికారి ఆర్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి ఒకరి మృతి

నందిగామరూరల్: మండలంలోని కంచెల గ్రామం వద్ద శనివారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. గ్రామానికి చెందిన కొణకంచి కోటయ్య ట్రాక్టర్‌పై ఇంటికి వస్తుండగా రోడ్డు పక్కన చెట్టు కొమ్మ అడ్డు తగలడంతో ట్రాక్టర్ పల్టీ కొట్టింది. రోడ్డు పక్కన ఉన్న గోతిలో పడటంతో కోటయ్య మృతి చెందాడు. కోటయ్య మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. అతడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.



కోటయ్య మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

యువకుడి అదృశ్యం

పులిగడ్డ వారధిపై మోపెడ్ లభ్యం

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్): మండల పరిధిలోని పులిగడ్డ - పెనుమూడి జాతీయ రహదారిపై ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. గన్నవరానికి చెందిన కె.తిరుపతిరావు (17) టీవీఎస్ మోపెడ్‌పై తిరుగుతూ అద్దాలు, దువ్వెనలు తదితర సామగ్రిని అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటాడు. తిరుపతిరావు శుక్రవారం రాత్రి ఇంటికి చేరకపోవటంతో బంధువులు ఆందోళన చెందారు. శనివారం ఇదే వ్యాపారం చేసుకునే నిమిత్తం వస్తున్న వ్యాపారులు పులిగడ్డ - పెనుమూడి వారధి మధ్యన తిరుపతిరావుకు చెందిన మోపెడ్ నిలిపి ఉండటాన్ని గమనించారు. వాహనానికి 100 గజాల దూరంలో తిరుపతిరావుకు చెందిన సామగ్రి కూడా పడి ఉంది. సమాచారమందుకున్న తిరుపతిరావు బంధువులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. ఏం జరిగి ఉంటుందో తెలియక ఆందోళనకు గురవుతున్నారు. స్థానిక ఫైర్‌స్టేషన్ అధికారి నిరంజనరావు ఆదేశాల మేరకు అగ్నిమాపక సిబ్బంది పరిసర ప్రాంతాల్లో వెతుకులాట ప్రారంభించారు. అయితే ఎలాంటి సమాచారం తెలియకపోవటంతో బంధువులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయాన్ని అవనిగడ్డ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బంధువులు తెలిపారు.

పేకాటరాయుళ్లు నలుగురి అరెస్టు

జగ్గయ్యపేట రూరల్: చిల్లకల్లు పోలీసు స్టేషన్ పరిధిలోని ఆటోనగర్‌లో పేకాట శిబిరంపై నిర్వహించిన దాడిలో నలుగురిని పట్టుకుని 14 వేల రూపాయల నగదు, ఐదు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి తెలిపారు.



ప్రమాదంలో ధ్వంసమైన ఆటో, మృతిచెందిన ధర్మావతి

లారీని ఢీకొన్న ఆటో: మహిళ మృతి

నలుగురికి తీవ్ర గాయాలు

గుడ్లవల్లేరు: కొత్తగా పెళ్లైన జంటను సాగనంపి బంధువులు తిరిగి వస్తున్న ఆటో లారీని ఢీకొనడంతో ఓ మహిళ అక్కడికక్కడే మృతిచెందగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గుడ్లవల్లేరు ఎస్సై శివప్రసాద్ తెలిపిన వివరాల మేరకు, మచిలీపట్నం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన యువకుడికి నందివాడ మండలం జొన్నపాడు గ్రామానికి చెందిన యువతితో శుక్రవారం రాత్రి పోతిరెడ్డిపాలెంలో వివాహం జరిగింది. వివాహం అనంతరం ఆ జంటను జొన్నపాడులో వధువు ఇంటి వద్ద అప్పగించి బంధువులు తిరిగి పోతిరెడ్డిపాలెం ఆటోలో బయలుదేరారు. శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో వడ్లమన్నాడు వంతెన దాటిన తరువాత రెడ్డిపాలెం సమీపంలో ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న మొవ్వ మండలం నర్సంపాలెంకు చెందిన కాకి ధర్మావతి (45) అక్కడికక్కడే మృతిచెందింది. కోడూరు మండలం విశ్వనాధపల్లి గ్రామానికి చెందిన బత్తుల వనజ, బత్తుల లాజర్, చిగురుపల్లి రేణుక, నరేంద్ర తీవ్రంగా గాయపడ్డారు. వారిని 108లో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్సై తెలిపారు.

320 బస్తాల పీడీఎస్ బియ్యం స్వాధీనం

నందిగామ: నందిగామ పట్టణంలోని వాసవీ మార్కెట్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని తహసీల్దారు శ్రీరామకృష్ణ పట్టుకున్నారు. శనివారం ఆయన సిబ్బంది పారేపల్లి శ్రీనివాసరావు షాపుపై దాడిచేశారు. షాపులో 320 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. సరుకును స్వాధీనం చేసుకున్న తహసీల్దారు మాట్లాడుతూ, పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచితే సహించేది లేదన్నారు. నందిగామలో పలువురు పీడీఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్నట్లు తమ వద్ద సమాచారం ఉందని చెప్పారు. శ్రీనివాసరావుపై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



దుకాణంలో తనిఖీ చేస్తున్న తహసీల్దారు శ్రీరామకృష్ణ

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అబ్బాసీ

పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా పెట్రోలియం, సహజ వనరుల శాఖ మాజీ మంత్రి షహీద్ ఖాకన్ అబ్బాసీ జూలై 29న నియమితులయ్యారు. ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ మోసం, అవినీతికి పాల్పడ్డారని ఆ దేశ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా అతడిపై అనర్హత వేటు పడింది. పనామా పత్రాల కుంభకోణం వ్యవహారంలో షరీఫ్‌తోపాటు కుటుంబ సభ్యులపై దాఖలైన వ్యాజ్యానికి సంబంధించి అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. తదుపరి ప్రధానిగా షరీఫ్ తమ్ముడు, పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి షెహనాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 45 రోజుల పాటు అబ్బాసీ తాత్కాలిక ప్రధానిగా పనిచేస్తారు.

టిబెట్‌లో ఎక్స్‌ప్రెస్ మార్గం ప్రారంభం

ప్రపంచంలోనే ఎత్తయిన పీఠభూమి టిబెట్‌లో చైనా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రారంభించింది. కింఘై ప్రావిన్స్‌లోని గాంగ్వా కౌంటీని పుషు నగరంతో కలుపుతూ దీన్ని నిర్మించారు. 634.8 కి.మీ. పొడవైన ఈ మార్గం నిర్మాణానికి 25.6 వేల కోట్లను చైనా ఖర్చు చేసింది. సగటున 4 వేల మీటర్ల ఎత్తులో ఈ రహదారి ఉంటుంది. రహదారిలో 36 శాతం మంచునేల పెర్మాఫ్రాస్ట్‌పై నిర్మించారు. ఈ మార్గం ద్వారా యుషు, షినింగ్‌ల మధ్య ప్రయాణ సమయం 8 గంటలకు తగ్గింది.

చైనా గోడ కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గం

గ్రేట్ వాల్ ఆఫ్ చైనా కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గాన్ని చైనా నిర్మించనుంది. 2022 శీతాకాల ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న బీజింగ్, ఝూంగ్ జియాకు నగరాలను అనుసంధానించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా మహాకుడ్యానికి చెందిన బాడలింగ్ భాగం కింద 12 కి.మీ. పొడవైన సొరంగాన్ని తవ్వనున్నారు. గోడ కిందే 102 మీటర్ల లోతున 36 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రైల్వే స్టేషన్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో గంటకు 350 కి.మీ. వేగంతో రైళ్లు ప్రయాణించనున్నాయి.

చైనా చేతికి శ్రీలంక రేవు

వ్యూహాత్మక హంబంటోటా రేవులో 70 శాతం వాటాను చైనాకు విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు 110 కోట్ల డాలర్ల ఒప్పందంపై జూలై 29న శ్రీలంక నౌకాయాన మంత్రి మహింద సమరసింఘే, కొలంబోలో చైనా రాయబారి జియాన్ లియాంగ్‌లు సంతకం చేశారు. నష్టాల్లో ఉన్న ఈ రేవును చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని చైనా మర్చంట్ పోర్ట్ హోల్డింగ్స్‌కు అప్పగిస్తారు. 99 ఏళ్ల పాటు ఈ లీజు ఒప్పందం కొనసాగుతుంది. ఈ ఒప్పందంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇరాన్ అధ్యక్షుడిగా రోహానీ ప్రమాణం



ఇరాన్ అధ్యక్షుడిగా హసన్ రోహానీ ఆగస్టు 3న ప్రమాణ స్వీకారం చేశారు. రోహనీ 2013లో మొదటిసారి అధ్యక్షుడయ్యారు. 2015 అణు ఒప్పందం విషయంలో, ప్రపంచ దేశాల ఆంక్షల తొలగింపులో ఈయన కీలక పాత్ర పోషించారు. 2017 మేలో జరిగిన ఎన్నికల్లో రోహానీ 57 శాతం ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

లష్కరే కమాండర్ దుజానా హతం

లష్కరే తోయిబా టాప్ కమాండర్ అబు దుజానాను ఆగస్టు 1న భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్ జాతీయుడైన దుజానాను, అతని అనుచరుడు ఆరిఫ్ నబీదార్‌ను భద్రతా బలగాలు హతమార్చాయి. దుజానా దక్షిణ కశ్మీర్‌లో లష్కరే తోయిబా చీఫ్ కమాండర్, ఏ+++ హోదా ఉగ్రవాది. 2013లో అబు ఖాసీం మరణించాక దుజానా లష్కరే టాప్ కమాండర్‌గా ఉన్నాడు.

క్రీడలు

హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేత వెటెల్

ఫెరారీ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేతగా నిలిచాడు. ఈ విజయంతో వెటెల్ ఎఫ్ 1 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తన ఆధిక్యాన్ని 14 పాయింట్లకు పెంచుకున్నాడు. జూలై 30న బుడాపెస్ట్‌లో జరిగిన రేసులో వెటెల్ మొదటి స్థానంలో, ఫెరారీకే చెందిన రైకోనెన్ రెండో స్థానంలో నిలిచాడు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

2024 ఒలింపిక్స్‌కు ఫ్రాన్స్ రాజధాని పారిస్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబరు 13న పెరూలోని లిమాలో జరిగే సమావేశంలో 2024కి పారిస్, 2028కి లాస్ ఏంజిల్స్‌ను ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఒసి) ప్రకటిస్తుంది. 2020 ఒలింపిక్స్‌కు టోక్యో ఆతిథ్యం ఇవ్వనుంది. 2024 ఒలింపిక్స్‌కు పారిస్, లాస్ ఏంజిల్స్ పోటీ పడగా, 1924లో తొలిసారి ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చి వందేళ్లవుతున్న సందర్భంగా పారిస్‌కు అవకాశం ఇచ్చారు. వింటర్ ఒలింపిక్స్ 2022లో బీజింగ్‌లో జరుగుతాయి.


అవార్డులు

ఆచార్య కృష్ణకు జాతీయ ప్రతిభా అవార్డు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'సెంటర్ ఫర్ ఎర్త్ అండ్ స్పేస్ సైన్సెస్'లో ఆచార్యుడిగా పనిచేస్తున్న కె.ఎస్.కృష్ణ ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రతిభా అవార్డును అందుకొన్నారు. భూశాస్త్ర మంత్రిత్వ శాఖ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జూలై 27న ఈ అవార్డును అందజేశారు. ఈ సంవత్సరం జియో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి డా.కె.ఎస్ కృష్ణ ఎంపికయ్యారు. 1984లో గోవాలోని సముద్ర అధ్యయన జాతీయ సంస్థలో శాస్త్రవేత్తగా చేరి, ముఖ్య శాస్త్రవేత్త స్థాయికి ఎదిగిన ఆయన హెచ్‌సియు ఆహ్వానం మేరకు ఇటీవలే ఆచార్యుడిగా చేరారు. ఎన్ఐఓలో చేసిన పరిశోధనలకు కృష్ణ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష



ఉత్తర కొరియా నెల రోజుల్లో రెండోసారి ఖండాంతర క్షిపణిని పరీక్షించింది. 2017 జూలై 28న 'హ్వాసాంగ్-14' అనే క్షిపణిని ప్రయోగించింది. ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ దీన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్షిపణి 3724.9 కిలోమీటర్ల ఎత్తుకు చేరి 998 కి.మీ. ప్రయాణించింది. తూర్పు తీరానికి చేరువలో సముద్రంలో పడిపోయింది. దీని పరిధి 10 వేల కి.మీ. ఉత్తర కొరియా, రష్యా, ఇరాన్‌లపై ఆంక్షలు విధిస్తూ అమెరికా సెనెట్ ఒక తీర్మానం చేసిన మరుసటి రోజే కొరియా ఈ పరీక్షలను జరిపింది. 750 కిలోల వార్ హెడ్‌తో ఈ క్షిపణి న్యూయార్క్, వాషింగ్టన్ నగరాలను చేరగలదు.

తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'

భారత్ తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'ను రూపొందించింది. చెన్నై సమీపంలోని అవడిలోని ట్యాంక్ పరిశ్రమలో దీన్ని తయారు చేశారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 'కంబాట్ వెహికిల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్'లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ని ప్రదర్శించారు. ఈ యుద్ధ ట్యాంక్‌లు మూడు రకాలు. నిఘా, మందుపాతరల గుర్తింపునకు వీటిని ఉపయోగించనున్నారు.

స్మృతి

ప్రొఫెసర్ పి.ఎం.భార్గవ

ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబీ వ్యవస్థాపక



డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ ఆగస్టు 1న హైదరాబాద్‌లో మరణించారు. 1928లో రాజస్థాన్‌లోని ఆజ్మీర్‌లో జన్మించిన ఆయన లక్నో యూనివర్సిటీ నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. 1950-53 మధ్య ఐఐసీటీలో, 1953-56 మధ్య విస్కాన్సన్ వర్సిటీలో పనిచేశారు. 1986లో పద్మవిభూషణ్ అవార్డు పొందారు. సీసీఎంబీ వ్యవస్థాపక సంచాలకుడిగా 1977లో బాధ్యతలు స్వీకరించి 1990 వరకూ కొనసాగారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మయోనైజ్

మయోనైజ్ అంటే క్రీమీగా చిక్కగా ఉండే సాస్ / డ్రెస్సింగ్ పదార్థమని అందరికీ తెలుసు. దీన్ని వెజిటబుల్ నూనెలు, కోడిగుడ్డు సొన, నిమ్మరసం లేదా వెనిగర్, సీజనింగ్ లేదా ప్రిజర్వేటివ్స్‌తో తయారు చేస్తారు. శాకాహారుల కోసం కోడిగుడ్డు లేకుండా కూడా తయారు చేస్తారు. ఈ సాస్ తెలుపు, పసుపు వర్ణాల మిశ్రమంగా కనిపిస్తుంది. రుచిలో కొంచెం తియ్యదనం ఉంటుంది.

వాడకం

మయోనైజ్‌ను ప్రధానంగా ఆహార పదార్థాల తయారీలో, వినియోగంలో విస్తృతంగా వాడతారు. సలాడ్స్, శాండ్‌విచ్‌లు బర్గర్స్ తయారీలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. మందుల తయారీ, పెయింట్స్, కోటింగ్స్,



మేకప్ ఉత్పత్తులు, డిటర్జెంట్స్ తయారీలో కూడా వినియోగిస్తారు. బేకరీ ఉత్పత్తులు, కాన్ఫెక్షనరీ ఉత్పత్తుల తయారీలో విస్తృతంగా వాడుతు న్నారు. ఆహార పదా ర్థాలకు పరిమ ళాన్ని అందించి ఆకర్షణీయంగా కనిపించేందుకు కూడా మయోనైజ్‌ను వినియోగిస్తారు.

చరిత్ర

ఈ సాస్‌ను 1756లో ఫ్రెంచ్ చెఫ్ Due de Richelieu కనుగొన్నారు. ఆ తరవాత ప్రపంచ వ్యాప్తంగా వివిధ ముడిపదార్థాలతో పలు రుచులతో దీన్ని తయారు చేస్తున్నారు. అమెరికాలో అత్యధిక పరిమాణంలో వినియోగించే కండిమెంట్‌గా ఇది గుర్తింపు పొందింది.

ఇండియన్ మార్కెట్

2014 నివేదిక ప్రకారం మన దేశంలో మయోనైజ్ మార్కెట్ పరిమాణం రూ.350 నుంచి 400 కోట్ల వరకు ఉందని తెలుస్తోంది. ఏటా 25 శాతం వరకు వృద్ధి పొందుతోంది.

దేశీయ మార్కెట్ వృద్ధికి కారణాలు

మారుతున్న పట్టణ ప్రజల జీవన విధానం, పట్టణాల నుంచి నగరాలకు పాకుతున్న ఆధునిక జీవన శైలీ, ఆన్‌లైన్ స్టోర్స్, సూపర్ మార్కెట్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉండటం, విదేశీ ప్రయాణాలు పెరగడం వంటి కారణాల వల్ల మయోనైజ్ సాస్‌కు డిమాండ్ పెరుగుతోంది.

తయారీకి కావల్సిన యంత్ర పరికరాలు

● హై స్పీడ్ మిక్సర్ ● ట్రాన్స్‌ఫర్ పంపు ● హోమోజినైజర్ ● న్యూమాటిక్ ఫిల్లర్. ● బ్యాండ్ సీలర్ ● స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ● టేబుల్

ముడి పదార్థాలు

మయోనైజ్ సాస్‌ను మూడు రకాలుగా తయారు చేస్తారు.
● గుడ్డు సొనతో తయారుచేసిన మయోనైజర్ ● ఎగ్‌లెస్ లేదా వెజిటబుల్ మయోనైజర్ ● హెర్బల్ మయోనైజర్. వీటికి ప్రధానంగా సోయాబీన్ ఆయిల్, ఆవనూనె, వైట్ వెనిగర్, ఉప్పు, ఇంగువ, తులసి నూనె, కరివేపాకు నూనె, గుడ్లు, ప్రిజర్వేటివ్ వంటివి అవసరం.

తయారీ విధానం

సహజంగా కలిసే లక్షణాలు లేని రెండు లేదా అంత కంటే ఎక్కువ వంట నూనెలను హైస్పీడ్ మిక్సర్‌లో నిదానంగా కలుపుతారు. మధ్య మధ్యలో ఇతర ముడి పదార్థాలను నిర్ణీత పరిమాణంలో కలుపుతూ గట్టి పేస్ట్ లా తయారు చేస్తారు. ఈ పేస్ట్‌నే మయోనైజర్ లేదా మాయో అని పిలుస్తారు. దీన్ని పెట్ బాటిల్స్, ప్లాస్టిక్ పౌచ్‌ల్లో ప్యాక్ చేసి మార్కెట్‌కు తరలిస్తారు.

ఆరోగ్య ప్రాముఖ్యం

మయోనైజ్ అనేది ఒక సమతులాహార పదార్థం. ఇది పదార్థాలకు రంగు, రుచి, సువాసనలను అదించడమే కాకుండా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే సోయాబీన్ ఆయిల్, ఆవ నూనెల్లోని ఆల్ఫా లినోలిక్ యాసిడ్, అత్యావశ్యక ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బితోపాటు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు శరీరానికి ఆరోగ్యాన్ని అందిస్తాయి.

మార్కెటింగ్

చైనీస్ రెస్టారెంట్స్, పిజ్జా, బర్గర్ తయారీ సంస్థల్లో నేరుగా మార్కెట్ చేసుకోవచ్చు. గృహ వినియోగదారుల కోసం సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాల ద్వారా మార్కెటింగ్ చేసుకోవాలి. ఇటీవల ఆన్‌లైన్ వ్యాపారం వృద్ధి చెందుతోంది. కాబట్టి సంబంధిత వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నట్లయితే లాభదాయకంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు: పరిశ్రమ సామర్థ్యం: గంటకు 100 కిలోలు
పరిశ్రమ వ్యయం: రూ. 25 లక్షలు

What was the time taken by car..


QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   (1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465
2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   (1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894
3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899} = ?$
   (1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45
4. $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9) = ?$
   (1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785
5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
   (1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	**P**	**Q**
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
   (1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
   (5) None of these
7. What was the time taken by Car Q on Wednesday?
   (1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
   (5) None of these
8. What was the average time taken by Car P in all the five days?
   (1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
   (5) None of these
9. What was the average distance travelled by Car P and Q on Thursday?
   (1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
   (5) None of these
10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
   (1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
   (5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
   (1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220
12. 50 44 52 80 134 220 ?
   (1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324
13. 1115 608 355 229 166.5 ?
   (1) 134.50 (2) 135 (3) 135.30
   (4) 135.75 (5) None of these
14. 220 219 223 196 212 (?)
   (1) 138 (2) 87 (3) 127 (4) 327
   (5) None of these
15. 62 74 98 134 182 ?
   (1) 232 (2) 233 (3) 222 (4) 223
   (5) None of these
16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
   (1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
   (5) None of these
17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
   (1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
   (5) None of these

18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
   (1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
   (3) 12 litres/min (4) 16 litres/min
   (5) $\frac{27}{2}$ litres/min

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   $\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? = 60$
   $\Rightarrow 175 - 320 + ? = 60$
   $\Rightarrow ? = 320 + 60 - 175 = 205$
2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   $\Rightarrow ? \approx 7839 \div \frac{7}{100} \times 880 + 618$
   $= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
   $= 127.25 + 618 = 745.25 \approx 744$
3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
   $= 50 \times 27 \div 30 = 45$
4. (2) $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9)$
   $\approx \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$
   $= \frac{1}{7}(6785 + 996.44)$
   $= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$
5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11$
   $= ?^2$
   $\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$
   $\Rightarrow ?^2 = 720 + 123 + 2002$
   $\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time $= \frac{90}{18} = 5$ hrs.
7. (1) Required time $= \frac{160}{10} = 16$ hrs.
8. (2) Required average
   $= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
   $= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5} = 21$ hrs.
9. (4) Required average
   $= \frac{120 + 180}{2} = \frac{300}{2} = 150$ km
10. (2) Required difference
   $= \frac{160}{10} - \frac{90}{18} = 16 - 5 = 11$ hrs.

(11-15) :

11. (2) The number series is :

```
16    37    75    140    247    416
  +21   +38   +65   +107   +169
     +17   +27   +42   +62
        +10   +15   +20
```

12. (1) The number series is :
   $1^3 + 7^2 = 50$
   $2^3 + 6^2 = 44$
   $3^3 + 5^2 = 52$
   $4^3 + 4^2 = 80$
   $5^3 + 3^2 = 134$
   $6^3 + 2^2 = 220$
   $7^3 + 1^2 =$ **344**
13. (4) The number series is :

```
1115    608    355    229    166.5    135.75
   –507   –253   –126   –62.5   –30.75
       +254   +127   +63.5   +31.75
```

14. (2) The number series is :
   $220 + (1)^3 = 219$
   $219 + (2)^3 = 223$
   $223 + (-3)^3 = 196$
   $196 + (4)^3 = 212$
   $212 + (-5)^3 =$ **87**
15. (5) The number series is :
   62 + 12 = 74
   74 + (12 × 2) = 98
   98 + (12 × 3) = 134
   134 + (12 × 4) = 182
   182 + (12 × 5) = **242**
16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
   ∴ Amount of milk = 40 litre & water = 16 litre
   He replaces 21 litre milk and water mixture.
   Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
   New amount of milk = (40 – 15) = 25 litre
   New amount of water = (16 – 6) = 10 litre
   He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
   Amount of milk added = 9 litre
   Amount of water added = 6 litre
   Amount of honey added = 6 litre
   New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre. It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
   Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
   So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8
   $\Rightarrow ak = 2$ litre & $bk = 2$ litre
   $\Rightarrow a : b = 1 : 1$
17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
   Total amount $= \frac{61}{25} \times 15000 =$ ₹ 36600
   Share of Deepak in profit $= \frac{6}{61} \times 36600$
   = ₹ 3600
18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
   Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
   Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
   $\Rightarrow 8(2a - b) = 60$
   $\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)
   Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
   Thus, the flow rate of outlet becomes greater than the inlet.
   $\Rightarrow 1.5\,b \geq 2\,a$
   $\Rightarrow b \geq \frac{4a}{3}$
   Thus, minimum $b = \frac{4a}{3}$
   Substituting in equation (i)
   $\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
   $\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
   $\Rightarrow a = \frac{45}{4}$ litres/min
   $= 4 \times \frac{45}{12} = 15$ litres/min
   Thus, $b = \frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్ఎఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ

అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.

డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీ రింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్

అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజిఎన్ఆర్ఇజిఎ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.

మొత్తం ఖాళీలు: 77

పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8

అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి

వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 50

పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2

అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఎ/ బిసిఎ

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: www.railtelindia.com

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.

సీట్ల సంఖ్య: 100

అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.

జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017

దరఖాస్తు ఫీజు: రూ.300

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017

వెబ్‌సైట్: www.gitam.edu

సినిమాలు

నటరాజ్	: వైశాఖం
రేవతి	: దువ్వాడ జగన్నాథం
మినీ రేవతి	: అంధగాడు
వినాయక్	: మాయామాల్
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నిన్నుకోరి
రామ్‌కాంతి	: బాహుబలి -2
బృందావన్	: పటేల్‌సర్
రామరాజు	: వాసుకి

కుక్కల బెడద

- రోడ్లపై గుంపులుగా సంచారం
- పాదచారులను వెంటాడి కరుస్తున్న కుక్కలు
- బాధితుల్లో ఎక్కువమంది పిల్లలు, వృద్ధులే
- ఇంకా ప్రారంభం కాని ఆపరేషన్ థియేటర్



మచిలీపట్నం టౌన్: బందరు పట్టణంలో రోజురోజుకీ గ్రామ సింహాల బెడద పెరుగుతోంది. రాత్రి సమయాల్లోనే కాకుండా పగటి పూట కూడా వెంటాడి బాటసారులను కరుస్తున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా వీధికుక్కల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. పురపాలక సంఘం అధికారులు కుక్కలను పట్టి ఊరిచివర వదులుతుండగా తెల్లారేసరికి మళ్లీ ఆ కుక్కలు అదే వీధుల్లో ప్రత్యక్షమవుతున్నాయి. నరసింహనగర్, భాస్కరపురం, సర్కారుతోట, రాజుపేట, చిలకలపూడి, ఈడేపల్లి, బైపాస్‌రోడ్డు, హౌసింగ్ బోర్డుల్లో వందలాది కుక్కలు చీకటి పడేసరికి రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

ప్రారంభం కాని ఆపరేషన్ థియేటర్

కుక్కలను చంపితే భూతకారుణ్య సంఘాలవారు కోర్టులకు వెళతారని మునిసిపల్ అధికారులు కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి వాటి సంతానాన్ని తగ్గించేందుకు ప్రణాళిక రూపొందించారు. స్థానిక వెటర్నరీ ఆసుపత్రి వద్ద కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ థియేటర్‌ను నిర్మించారు. ఈ థియేటర్ నిర్వహణ ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు ఇచ్చారు. ఆ కాంట్రాక్టర్ ఇంకా ఆపరేషన్ థియేటర్ నిర్వహణ చేపట్టలేదు.

కుక్కల బెడద నివారించాలని, అధికారులు సత్వరం ఆపరేషన్ థియేటర్ తెరిపించేందుకు చర్యలు చేపట్టాలని పురప్రజలు కోరుతున్నారు.



ప్రారంభం కాని కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ థియేటర్



అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న తల్లులు, చిన్నారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

తల్లి పాలతో బిడ్డకు ఆరోగ్యం

మచిలీపట్నం-రూరల్: బిడ్డకు పాలిస్తేనే బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అంగన్‌వాడీ కార్యకర్త ఉమా సుశీల అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్లపాలెంలో గల బొట్ల వానిపాలెం అంగన్ వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జొన్నలవారిపాలెం, జొన్నల వారి మోడి, సత్రవపాలెం, తదితర 15 గ్రామాల నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు ఈ వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రి పాలు ఇస్తే, ఆ బిడ్డకు సంజీవని ఇచ్చినట్లేనని పేర్కొన్నారు. ముర్రిపాలు వల్ల రోగనిరోధక శక్తితో పాటు పలు రోగాలకు బిడ్డ తట్టుకొనే పరిస్థితి ఉంటుందన్నారు. నేటి సమాజంలో అందరూ తమ పిల్లలకు పాల డబ్బాలను అలవాటు చేయడం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. అందువల్ల ప్రతి స్త్రీ తమ చిన్నారులకు దివ్య ఔషధం లాంటి తల్లిపాలు ఇవ్వాలని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



సుకర్లాబాద్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న కౌన్సిలర్ గౌసియాబేగం

ఆరునెలల పిల్లలకు చిరుధాన్యాలు తినిపించండి

మచిలీపట్నం-టౌన్: ఆరునెలల వరకు పిల్లలకు తల్లిపాలు తాగించాలని, ఆ తరువాత చిరుధాన్యాలతో పిండి తయారు చేసి ఉడికించి పెట్టాలని 10వ వార్డు కౌన్సిలర్ షేక్ గౌసియా బేగం అన్నారు. స్థానిక సుకర్లాబాద్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ మాట్లాడుతూ, బాలింతలు క్యారెట్, బీట్‌రూట్, పప్పు ధాన్యాలు, ఆకుకూరలు, గుడ్లు, పాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ అమీర్, అంగన్‌వాడీ టీచర్ అంజమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అందించేందుకు గ్రామసభలు

ఎమ్పీడీవో సూర్యనారాయణ

మచిలీపట్నం-రూరల్: ప్రభుత్వం నిర్వహించిన సాధికారత సర్వేతో అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేసేందుకు అవకాశం ఏర్పడిందని ఎమ్పీడీవో జి.వి.సూర్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్లపాలెం, కానూరులో జరిగిన గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను అర్హులకు అందించడానికి ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందన్నారు. లబ్ధిదారులు మరుగుదొడ్లు, ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన ప్రారంభించాలని అన్నారు. ఎన్‌టీఆర్, గ్రామీణ గృహ నిర్మాణ పథకాల ద్వారా ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన వారికి బిల్లులు వేగంగా చెల్లిస్తామన్నారు. ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమ పథకాలను వేగంగా ప్రజలకు చేర వేసేందుకు సాధికారత సర్వే నిర్వహించిందన్నారు. సర్వే ద్వారా చంద్రన్న బీమా, ఇళ్ల మంజూరు తదితర పథకాలను పేదలకు అందిస్తారన్నారు. దీనిలో భాగంగానే ఇళ్లను మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు వాలిశెట్టి రవిశంకర్, గోపు వెంకటేశ్వరమ్మ, ఏఈలు వెంకటేశ్వర్లు, జవహర్‌లాల్, కార్యదర్శి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




తాళ్లపాలెం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్పీడీవో సూర్యనారాయణ. పక్కన సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్, ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ

ట్యాంకు వాల్వు పగిలి వృథాగా పోయిన తాగునీరు

కుళాయిల్లో నీరు రాక 4, 5, 6, 7, 8 వార్డుల ప్రజల ఇక్కట్లు

మచిలీపట్నం-టౌన్: కలెక్టరేట్ వద్ద ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకు వాల్వు శిథిలం కావడంతో శనివారం ఉదయం ఒక్కసారిగా వాల్వు డోర్ తెరుచుకుని దాదాపు 800 కిలోలీటర్ల నీరు వృథాగా పోయింది. ట్యాంకు చుట్టుపక్కల ఉన్న పల్లపు ప్రాంతాలు చెరువులుగా మారాయి. బాల్‌భవన్ గోడల వరకు నీరు వచ్చింది. వాల్వు తుప్పుపట్టి శిథిలమైన సంగతి సిబ్బందికి తెలిసినప్పటికీ ఎప్పటికప్పుడు దాటవేస్తూ వచ్చారు. చివరికి ఒక్కసారిగా వాల్వు పగలడంతో నీరు వేగంగా బైటకు తన్నింది. దీంతో 4, 5, 6, 7, 8 వార్డులకు శనివారం కుళాయిల్లో తాగునీరు అందలేదు. ఇది తెలిసి ఎంఈ త్రినాథ్, డీఈ గుప్తా హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చారు. పాడయిన వాల్వులను వెల్డింగ్ చేయించేందుకు ఫౌండ్రీలకు పంపారు.



కలెక్టరేట్ వద్ద ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి వృథాగా పోతున్న నీరు

ఆటో డ్రైవర్, ప్రయాణికులకు ట్రాఫిక్ పోలీసుల క్లాస్

మచిలీపట్నం-టౌన్: ఆటోలో కిక్కిరిసి ప్రయాణిస్తున్న వారికి, ఆటో డ్రైవరుకు ట్రాఫిక్ పోలీసులు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కలెక్టరేట్ రోడ్డులో 18 మందితో వస్తున్న ఒక ఆటోను ట్రాఫిక్ ఎస్సై మస్తాన్, సిబ్బంది ఆపారు. ఇంతమందిని ఆటోలో ఎక్కించుకోవడం నేరమని డ్రైవర్‌కు హితవు పలికారు. ఆటోలో అంతమంది ఎక్కడం వల్ల ప్రమాదాలకు దారితీస్తుందని ప్రయాణికులను హెచ్చరించారు. మొదటి తప్పు కింద వదిలిపెడుతున్నామని, భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతమైతే కేసులు బనాయించ వలసి వస్తుందని డ్రైవర్‌ను హెచ్చరించారు.

తల్లిపాలు బిడ్డలకు అమృతం: బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్: తల్లిపాలు బిడ్డలకు అమృతమని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 11వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం చైర్మన్ సందర్శించారు. తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలన్నారు. కాగా అడపా రత్నాకర్ తన కుమార్తె సుభిక్ష పుట్టిన రోజు సందర్భంగా అంగన్‌వాడీ పాఠశాలకు కావాల్సిన స్టీలు ప్లేట్లు, బిందె, గ్లాసులు, బిస్కెట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ పదవులు లభిస్తాయి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. బదిలీలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి:(మే21-జూన్21): పీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): ప్రియతములకోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. సెక్యూరిటీస్, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధు మిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖుల సహకారంతో విద్యాసంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై ఒక నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహార్లశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	81, 88, 98
చికెన్ విత్ స్కిన్	156
చికెన్ స్కిన్‌లెస్	166

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	77
రిటైల్ ధర	91
చికెన్ విత్ స్కిన్	127
చికెన్ స్కిన్‌లెస్	150

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.2,94,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,300
వెండి (కిలో)	రూ38,200
వెండి (10 గ్రా)	రూ.382

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూరు	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.16

ఫ్యాక్షనిస్టులా మాట్లాడుతున్న జగన్

ముద్దరబోయిన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ముద్దరబోయిన

నూజివీడు: ప్రతిపక్షనాయక హోదాని మరిచి జగన్ ఫ్యాక్షనిస్టులా మాట్లాడుతున్నాడని నూజివీడునియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు విమర్శించారు. శనివారం నూజివీడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల వేదికగా జగన్ మరోసారి తమ క్రిమినల్ మనస్తత్వాన్ని వెళ్ళగక్కారని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రినే నడిరోడ్డుపై కాల్చిచంపాలని తన ఫ్యాక్షన్ రాజకీయాలను మరోసారి బట్టబయలు చేశారన్నారు. 2014లో దళితులు, మైనార్టీలు మావైపు ఉన్నారని, మతతత్వ బీజేపీతో పొత్తుపెట్టుకున్న తెలుగుదేశంపార్టీని ఓడించాలని బైబిల్ పట్టుకుని బహిరంగ సభలకు హాజరై ప్రసంగాలిచ్చిన జగన్ ఈ రోజు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మతతత్వపార్టీ అని విమర్శించిన బీజేపీకే మద్దతు ఇవ్వడం దళితులను, మైనార్టీలను మోసంచేయడం కాదా అని ప్రశ్నించారు. లక్ష కోట్ల అవినీతికి పాల్పడిన జగన్ తనకేసులన్నీ మాపీ చేయించుకోవడానికి కేంద్రంలోవున్న బీజేపీ పెద్దల కాళ్లపైపడి మొక్కడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. శిల్పాచక్రపాణిరెడ్డి మొన్నటివరకు ఎమ్మెల్సీపదవికోసం గుంటకాడ నక్కలా ఉండి, పదవి వచ్చిన తరవాత విమర్శించటం ఏరుదాటాక తెప్పతగలేసిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు. మాకు మెజార్టీవస్తేనే మగవాళ్లం, లేదంటే ఆడాళ్లతో సమానమని బహిరంగసభలో జగన్ సమక్షంలో శిల్పాచక్రపాణి మాట్లాడి స్త్రీజాతిని అవమానపరిచారని, స్త్రీజాతికి శిల్పామోహన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లాయర్ కుమార్, మోపర్ల కృష్ణంరాజు, నూజివీడు, చాట్రాయి మండల టీడీపీ అధ్యక్షుడు వట్టూరి సత్యనారాయణ, మందపాటి బసవారెడ్డి పాల్గొన్నారు.

ఓటమి భయంతో టీడీపీ తప్పుడు ప్రచారం

ఎమ్మెల్యే రక్షణనిధి



విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో తమ పార్టీ ఓటమి చెందుతుందనే భయంతో టీడీపీ నాయకులు వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలతో ప్రచారం సాగిస్తున్నారని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆరోపించారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 600 వాగ్దానాలతో గద్దెనెక్కిన చంద్రబాబు ఒక్క వాగ్దానం కూడా నేటికీ నెరవేర్చకపోవడంతో అతన్ని నడిరోడ్డుమీద నిలబెట్టి కాల్చాలనే భావన ప్రజలు వ్యక్తం చేస్తున్నారని జగన్ పేర్కొంటే ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుమీద కాల్చాలి అని వైసీపీ అధినేత అన్నట్లు ప్రచారంతో అల్లరి సృష్టించి నంద్యాలలో దొడ్డిదారిన గెలవాలనే ప్రయత్నం టీడీపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ అధినేత నవరత్నాల పథకాలతో ఎక్కడ ప్రజలకు చేరువ అవుతారో అనే భయంతోనే టీడీపీ నేతలు అల్లర్లు సృష్టిస్తున్నారన్నారు. అధికార పార్టీ ఎన్ని కుయుక్తులు, కుతంత్రాలు పన్నినా నంద్యాలలో వైసీపీ గెలుపు ఖాయం అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు శీలం నాగనర్సిరెడ్డి, రామవరపు లక్ష్మణరావు, చిరసాని ప్రకాష్, ఏరువ ప్రకాష్‌రెడ్డి, చిట్టిపోతుల లక్ష్మీనారాయణ, రేగళ్ళ వీరారెడ్డి, మోహనరెడ్డి, రోశిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం అన్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న అక్కినేని వనజ

నందిగామ: అగ్రిగోల్డ్ బాధితుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ అన్నారు. శనివారం స్థానిక చంద్రరాజేశ్వరరావు భవన్‌లో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అగ్రిగోల్డ్ సంస్థకు ప్రభుత్వం అండగా ఉండి బాధితులకు అన్యాయం చేస్తోందన్నారు. సంస్థ ఆస్తులు అమ్మి బాధితులకు అందజేస్తామన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. పేద, మధ్య తరగతి ప్రజలకు అన్యాయం చేసిన సంస్థపై ప్రభుత్వానికి ఎందుకంత ప్రేమ అని ప్రశ్నించారు. అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ, వేలాది మంది యువకులు ఉపాధి కోసం అగ్రిగోల్డ్ సంస్థను నమ్మి ప్రజల వద్ద నుంచి సొమ్ము వసూలు చేశారని, నేడు సమాజంలో వారు నేరస్తులుగా మిగిలారన్నారు. అసలు నేరస్తులకు ప్రభుత్వం అండగా నిలవడం బాధాకరమన్నారు. అగ్రిగోల్డ్ బాధితులంతా కలిసి త్వరలో భారీ ఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చుండూరు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఉభయ గోదావరి జిల్లాల స్టైఫండరీ పోలీసులకు శిక్షణ 7 నుంచి



మచిలీపట్నం-టౌన్: కృష్ణాజిల్లా పోలీసుశిక్షణా కేంద్రంలో సోమవారం నుంచి ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన స్టైపండరీ పోలీసు క్యాడెట్లకు శిక్షణ ఇవ్వనున్నారు. పోలీసు ఉద్యోగాలకు ఎంపికైన తూర్పుగోదావరిజిల్లా, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన 215 మంది పురుష పోలీసు క్యాడెట్లకు ఇక్కడ శిక్షణ ఇవ్వనున్నారు. 9 నెలల పాటు జరిగే ఈ శిక్షణా తరగతుల్లో సివిల్ పోలీసు ఉద్యోగాలకు ఎంపికైన 215 మందికి శిక్షణ ఇస్తున్నారు. శిక్షణా కాలంలో రూ.3500 ల ఉపకార వేతనం ఇస్తారు. బందరు పట్టణానికి దగ్గరలోని తపసిపూడిలో ఈ పోలీసు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కేంద్రానికి అడిషనల్ ఎస్పీ ఎ.డి.వి. సాగర్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు డ్రిల్ చేయిస్తారు. ఆ తరువాత స్నానం, అల్పాహారం తీసుకుంటారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ తరగతులు ఉంటాయి. మధ్యాహ్నం భోజనం, విరామం అనంతరం తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు వ్యాయామం, ఆటలు ఉంటాయి.

అనుభవజ్ఞులచే శిక్షణ...

రిటైర్డు పోలీసు అధికారులు, చట్టాలపై అనుభవం ఉన్న పోలీసు అధికారులు ఇక్కడ శిక్షణ ఇస్తారు. ఐపీసీ, సీఆర్‌పీసీ, స్పెషల్, లోకల్ అంశాలు, ఇతర చట్టాలు, సేవా కార్యక్రమాలు, ప్రకృతి వైపరీత్యాల్లో శిక్షణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తారు.

జిల్లా వారికి ఇతర జిల్లాల్లో శిక్షణ

కృష్ణాజిల్లాకు చెందిన సివిల్ పోలీసు అభ్యర్థులకు చెందిన 176 మంది పురుషులకు చిత్తూరులోను, 55 మహిళలకు ఒంగోలు లోను శిక్షణ ఇవ్వనున్నారు. ఆర్మ్‌డ్ రిజర్వుకు ఎంపికైన 72 మంది పురుష అభ్యర్థులకు కడపలోను, 13 మంది మహిళా అభ్యర్థులకు రాజమండ్రిలోను శిక్షణ ఇవ్వనున్నారు.

చట్టాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ



- ఎ.డి.వి. సాగర్, ఏఎస్పీ, ప్రిన్సిపాల్, పోలీసు శిక్షణా కేంద్రం

పోలీసు శిక్షణ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు మాన్యువల్, చట్టాలతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై శిక్షణ ఇస్తాం. పోలీసు అంటే ప్రజల స్నేహితుడు. ప్రజలకు కష్టం వస్తే ఆదుకునే వాడు అనే ఉద్దేశం కల్పిస్తాం. 9 నెలల పాటు రాటు తేలితే భవిష్యత్‌లో చక్కగా ఉద్యోగం చేయగలుగుతారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కేంద్రాల్లో నేర్పుతాం.

పరికరాల జాడేది..?

● వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి బడ్జెట్ కేటాయింపు
● డీబీటీ తప్పనిసరివల్లే రైతులకు చేరడంలో జాప్యం



కంచికచర్ల : జిల్లాలో ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. తూర్పు కృష్ణాలో వరినాట్లు వేస్తుంటే.. పశ్చిమ కృష్ణాలో మెట్ట పైర్లకు ఆశించిన చీడపీడలు, తెగుళ్ల నివారణకు పురుగు మందులు పిచికారి చేయటం ప్రారంభమైంది. చెరువులు, ఎత్తిపోతల పథకాల ఆయకట్టులో మాత్రం ఇంకా వరినాట్లు ప్రారంభం కాలేదు. వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్న రైతులు, కూలీలు కావల్సిన పరికరాలు మాత్రం అందుబాటులో లేనందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచింది. మెట్ట ప్రాంతంలో జూన్ మొదటివారంలోనే పలు పైర్లు సాగు చేశారు. కొద్ది రోజుల్లో పెసర పంట చేతికి రానున్నది. చీడపీడలు, పురుగుల నివారణకు మందులు పిచికారి చేసేందుకు కావల్సిన తైవాన్ స్ప్రేయర్ల కోసం రైతులు మండల కేంద్రాల్లోని వ్యవసాయ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడు. ఇవాళ.. రేపు అంటూ వ్యవసాయాధికారుల సమాధానంతో కాలం గడిచిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

జిల్లాకు రూ.6.95 కోట్లు

ఎస్ఎంఏఎం పథకం కింద జిల్లాకు 6.95 కోట్ల రూపాయలు కేటాయించారు. సాధారణంగా జూన్ ప్రారంభం నుంచి ఈ పథకాన్ని అమలు చేయాల్సి ఉంది. ఎల్‌పీజీగ్యాస్, ఎరువుల తరహాలోనే వ్యవసాయ పరికరాలకు కూడా డైరెక్టు బెనిపిషియర్ ట్రాన్స్‌ఫర్ విధానాన్ని అమలు చేయాల్సిందిగా కేంద్రం గత ఏడాది చివర్లో ఆదేశాలు ఇచ్చింది. సీజన్ పూర్తి కావటంతో పెద్దగా పట్టించుకోలేదు. డీబీటీ విధానాన్ని ఈఏడాది తప్పనిసరిగా అమలు చేయాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. రైతు పరికరాల పూర్తి ధర చెల్లించాలి. తర్వాత రాయితీ సొమ్ము బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఇందుకు సంబంధించిన స్టాఫ్ట్‌వేర్‌ను ఎన్ఐసీ రూపొందిస్తుంది. సాఫ్ట్‌వేర్ పూర్తిస్థాయిలో అందుబాటులో రావటానికి పది పదిహేను రోజులు పడుతుందని సమాచారం.

రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) పథకానికి నిధులు నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే అందజేస్తుంది. ఈ పథకం ద్వారా మొక్కజొన్న, పెసర, వరి కోత యంత్రాలు, నూర్పిడి యంత్రాలు అందజేస్తారు. ఈ పథకానికి సంబంధించి ఇప్పటి వరకు బడ్జెట్ ఇంకా కేటాయించలేదు.

అందజేయాల్సిన పరికరాలు..

ఉప ప్రణాళిక వ్యవసాయ యాంత్రీకరణ పథకం (ఎస్ఎంఏఎం) ద్వారా రైతులకు ట్రాక్టరు, కలుపుతీసే, పురుగు మందులు పిచికారి చేసే స్ప్రేయర్లు తదితర యంత్రాలను అందజేయాలి. ఎస్సీ రైతులకు70 శాతం, జనరల్ కేటగిరికి 50 శాతం, పెద్ద రైతులకు 40 శాతం రాయితీపై అందజేయాలి. పథకానికి కేటాయించే సొమ్ములో కేంద్ర 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరిస్తాయి. వ్యవసాయ పరికరాల కోసం రైతులు మీ సేవ కేంద్ర ద్వారా దరఖాస్తు అందజేయాలి. రాయితీపోను మిగిలిన సొమ్ముకు డిమాండ్ డ్రాఫ్టు తీసి అందజేయాలి.

కంప్యూటర్ పరీక్షలకు 29 మంది హాజరు

మచిలీపట్నం టౌన్ : కంప్యూటర్ ఉపాధ్యాయులుగా పనిచేసేందుకు సాంకేతిక పరిజ్ఞానమున్న 29 మంది శనివారం జరిగిన పరీక్షకు హాజరయ్యారు. డీఈవో కార్యాలయంలో జరిగిన ఈ పరీక్షలను డీఈవో దేవానందరెడ్డి పరిశీలించారు. నైపుణ్యమున్నవారిని డీఈవో కార్యాలయంతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో నియమిస్తామని డీఈవో అన్నారు.

బదిలీలు ఉత్తర్వులు రాని వివరాలను నివేదించాం: డీఈవో

జిల్లాలో ఇంకా బదిలీల ఉత్తర్వులు నెట్‌లో అందని ఉపాధ్యాయుల వివరాలను కమిషనర్ సంధ్యారాణికి నివేదికలో పంపామని డీఈవో దేవానందరెడ్డి తెలిపారు. పాత పాఠశాలల్లో పనిచేస్తూ ఆప్షన్ ఇచ్చిన ఉపాధ్యాయులకు బదిలీల ఉత్తర్వులు నిలిచిపోయాయన్నారు. వారం రోజుల్లో బదిలీల ఉత్తర్వులు జారీ అవుతాయని డీఈవో తెలిపారు.



జడ్పీ చెరువులో చేపలు వదులుతున్న మంత్రులు ఉమా, రవీంద్ర, చైర్‌పర్సన్ అనురాధ,

పంటకుంటలతో అదనపు ఆదాయం

● మంత్రి దేవినేని ఉమా

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : పంట కుంటల ద్వారా అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంట కుంట ద్వారా తెలుస్తుందని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. జడ్పీలోని పంటకుంటను మంత్రి దేవినేని ఉమాతోపాటు మంత్రి కొల్లు రవీంద్ర, జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ శనివారం పరిశీలించారు. చేపల పెంపకం కోసం పంటకుంటలో చేప పిల్లలను వదిలారు. అనంతరం మొక్కలు నాటారు. దేవినేని ఉమా మాట్లాడుతూ అన్నిచోట్ల పంట కుంటల్లో చేపల పెంపకానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం చేపట్టిన చైర్‌పర్సన్ అనురాధను ఆయన అభినందించారు. ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జ్వరాల విజృంభణ?

● బొడ్డపాడులో 15 వరకూ హోటళ్లు, చికెన్ షాపులు మూసివేయాలని నోటీసులు

బొడ్డపాడు(తోట్లవల్లూరు) : బొడ్డపాడులో మళ్ళీ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రతి ఇంటిలో ఒకరు జ్వరంతో బాధపడుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. అధికారులు నివారణ చర్యలకు ఉపక్రమించారు. అందులో భాగంగా శనివారం తహసీల్దార్ జి భద్రు, సర్పంచ్ నిమ్మగడ్డ సీతారాంబాబు, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోపాలనాయక్, ఎంపీటీసీ సభ్యుడు మూడే శివశంకర్, వీఆర్వో సూరిబాబు, కార్యదర్శి డి.రమాదేవి గ్రామంలో పర్యటించారు. వెంటనే పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌లో అత్యవసరంగా సమావేశమై ప్రజల ఆరోగ్య పరిస్థితులపై చర్చించారు. చాలామందికి టైఫాయిడ్ జ్వరాలున్నాయని, ప్రత్యేక పారిశుధ్య చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఆదేశించినట్లు తెలుస్తుంది. బయట ఆహార పదార్థాలు కూడా అనారోగ్యానికి కారణమని డాక్టర్ తెలిపారు. దీంతో గ్రామంలో పర్యటించి ఆరు చిన్నచిన్న హోటళ్లను, రెండు చికెన్ షాపులను గుర్తించి వెంటనే మూసివేయాలని నోటీసులు జారీ చేశారు. 15వ తేదీ వరకు దుకాణాలు తెరవద్దని వ్యాపారులను ఆదేశించారు.

వైద్య సేవలు చర్యలు

ప్రస్తుతం పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది తట్టు-రుబెల్లా టీకాలు వేసే కార్యక్రమంలో బిజీగా ఉన్నందున చినఆవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రి వైద్యులను తీసుకు వచ్చి వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తహసీల్దార్ భద్రు తెలిపారు. జూన్‌లో 19 నుంచి పది రోజుల పాటు జ్వరాలు విజృంభించగా ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రజల ఆరోగ్యం కుదుట పడ్డాయలే అనుకుంటున్న సమయంలో తిరిగి జ్వరాలు వ్యాపించటం ప్రజలను, అధికారులను ఆందోళనకు గురిచేస్తోంది.

రైతుల కష్టాలు తీర్చేందుకు 'ఎత్తిపోతల'

● ఎస్ఈ శ్రీనివాసరావు



పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు

కృత్తివెన్ను: శివారు ప్రాంత రైతుల కష్టాలను తీర్చేందుకు మండల పరిధిలోని మాట్లం గ్రామం వద్ద ఎత్తిపోతల పథకానికి త్వరలోనే కార్యచరణ ప్రారంభిస్తామని ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు తెలిపారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఓఎస్‌డీ రాజేంద్రప్రసాధ్, మంత్రి వ్యక్తిగత సలహాదారుడు విశాంత్ర డీఈ సుబ్బారావులతో కలిసి శనివారం ఎత్తిపోతల ప్రాంతాన్ని పరిశీలించారు. కొల్లేరు నుంచి ఉప్పుటేరు ద్వార సముద్రంలో కలిసే నీటిని ఎత్తిపోతల ద్వార రైతులకు అందించేందుకు ప్రతిపాదన అందిందన్నారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. మోటర్ల ద్వార లిఫ్ట్ చేసి, 2.5 కిలోమీటర్ల పైప్‌లైన్ ద్వార అండర్ టన్నెల్ వద్ద పంటకాల్వలోకి చేర్చి, అక్కడ నుంచి దిగువనున్న సాగు భూములకు నీటిని అందించటమే లక్ష్యమన్నారు. త్వరలోనే పథకాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రైతులకు ఎస్ఈ తెలిపారు. ఇరిగేషన్ ఈఈ మోహనరావు, ఏఈ సూర్యభరత్, డీసీ నెక్కంటి భాస్కరరావు, తదితరులున్నారు.

జిల్లాలో క్రీడాభివృద్ధికి కృషి

ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యలవర్తి

గుడివాడ టౌన్ : జిల్లాలోని వివిధ క్రీడా సంఘాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి జిల్లాను క్రీడా హబ్‌గా మార్చి ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహిస్తామని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, గుడివాడ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మన్ చాంబర్‌లో కౌన్సిలర్లు, అభిమానులు, మిత్రులు, శానిటేషన్ వర్కర్స్ శనివారం యలవర్తిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ క్రీడా సంఘాలను ఒక్కటిగా చేసి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహించడానికి కృషి చేస్తానన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో గత ఏడాది జాతీయస్థాయి క్రీడలు నిర్వహించి రాష్ట్రంలోనే స్టేడియం ఖ్యాతిని నిలబెట్టామన్నారు. కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి వెంకటకృష్ణారావు, మెరుగు మరియకుమారి, కాటి విశాలి, లింగంశెట్టి నైనజ్యోత్స్న, చింతల వరలక్ష్మి, కె.వెంకటరెడ్డి, పి.రమేష్, తదితరులు క్రీడాకారులను ప్రోత్సహించి గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయస్థాయి క్రీడలను నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ గౌస్, మేరుగు మోజేష్, వెంపల అప్పారావు, గడ్డం ప్రకాష్‌దాస్, మల్లేశ్వరరావు, బంటుమిల్లి త్రిమూర్తులు, వడ్డాది నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



యలవర్తిని సత్కరిస్తున్న కౌన్సిలర్లు, అభిమానులు, టీడీపీ నేతలు



ఆలయ నిర్వాహకులకు వెండిపాదుకలను అందిస్తున్న ఎన్ఆర్ఐ శరత్‌బాబు

పెన్నేరమ్మకు వెండి పాదుకలు బహూకరణ

ఘంటసాల : ఘంటసాల గ్రామదేవతైన పెన్నేరమ్మ అమ్మవారికి ఎన్ఆర్ఐ వెండి పాదుకలను బహూకరించారు. ఘంటసాల గ్రామస్థులు గొర్రెపాటి రామకృష్ణ జ్ఞాపకార్థం వారి కుమారులు ఎన్ఆర్ఐలు గొర్రెపాటి వెంకట శ్రీనివాసరావు, గొర్రెపాటి శరత్‌బాబు, కుమార్తె కనకమేడల వెంకట స్వరాజ్యలక్ష్మిలు రూ.22 వేల విలువ గల వెండి పాదుకలను అమ్మవారికి బహూ కరించారు. ఈ పాదుకలకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్వాహకులు జొన్నలగడ్డ సాయిలతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వేణు, వడ్లమూడి కిరణ్, రవితేజ పాల్గొన్నారు.



విజయమోహన్ దంపతులకు స్వామి చిత్రపటం, ప్రసాదాలు అందిస్తున్న ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావు



స్వామి చిత్రపటం రామారావు దంపతులకు అందజేత...

సుబ్బారాయుడి సేవలో ....

మోపిదేవి : మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని సర్వే సెటిల్‌మెంట్, ల్యాండ్ అండ్ రికార్డ్స్ కమిషనర్ సిహెచ్.విజయమోహన్, సీసీఎల్‌ఏ సెక్రటరీ బి.రామారావులు కుటుంబ సమేతంగా శనివారం సందర్శించారు. ఆలయ అధికారులు, అర్చక బృందం వారికి సాదర స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసి స్వామిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. ప్రధాన అర్చకులు బుద్దు పవన్‌కుమారశర్మ, వేదపండితులు నౌడూరి విశ్వనాధ సుబ్రహ్మణ్యశర్మల నేతృత్వంలో అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో వారిని సత్కరించారు.

ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.

కలుషిత నీటితో

తాబేళ్లు మృత్యువాత



మండలంలో కలుషిత నీటి రక్కసి దెబ్బకు వందల సంవత్సరాలు జీవించే ఉభయచర జీవి తాబేళ్ళు మృత్యువాత పడుతున్నాయి. ఎవరికీ అంతు చిక్కని విధంగా ఎక్కడపడితే అక్కడ ఇటీవల కాలంలో తాబేళ్ళు మృత్యువాత పడుతున్నాయి. సాధారణంగా తాబేళ్ళు నీటితోపాటు నేలపై కూడా జీవిస్తాయి. పంటకాల్వలు, బోదెలు, డ్రెయిన్లల్లో తాబేళ్ళు ఎక్కువగా జీవిస్తుంటాయి. ఇటీవల కాలంలో మండలంలో రొయ్యల పెంపకం అధికమైంది. ఎక్కడ పడితే అక్కడ ఉప్పునీటి బోర్లు ఏర్పాటుచేశారు. దీనికితోడు రొయ్యలకు రసాయనిక ఎరువుల వాడకం అధికమైంది. వీటివలన పంట కాల్వలు, బోదెలు, ఉప్పునీటి కయ్యలుగా మారాయి. రసాయనిక ఎరువుల వాడకం వలన నీరు కలుషితంగా మారింది. దీనివలన 100 సంవత్సరాలు జీవించవలసిన తాబేళ్ళు మృత్యువాత పడుతున్నాయి. ఈ విషయమై మత్స్యశాఖ, భూగర్భ జలాల శాఖ వారు దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. **- నందివాడ**



నాసాకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

'నాసా'కు చైతన్య విద్యార్థులు

విస్సన్నపేట: విద్యార్థుల ప్రతిభను కొలమానం ఉండదని ప్రయత్నిస్తే అన్ని రంగాల్లోనూ రాణిస్తారని విస్సన్నపేట శ్రీచైతన్య విద్యాసంస్థ విద్యార్థులు నిరూపించారని, విద్యాసంస్థ ప్రిన్సిపాల్ ఎస్.కె సైదుల్ సాహెబ్ తెలిపారు. శనివారం నిర్వహించిన నాసా భాగస్వామ్యంలో ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అభినందన సభ నిర్వహించారు. గత సంవత్సరం నాసా నిర్వహించిన కార్యక్రమంలో విస్సన్నపేట శ్రీచైతన్య విద్యార్థులు నిహారిక, బులేఖ్య, నాగసాయి చరణ్, అఖిల్, అనుష్క, తేజశ్వినిలు ప్రాజెక్టు వర్క్‌లో నాసాకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం మురళీకృష్ణ, ఆర్ఐ గురుప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

కన్నుల పండువగా శోభనాచలుని శాంతికల్యాణం

ఆగిరిపల్లి: ఆగిరిపల్లి శ్రీశోభనాచల వ్యాఘ్రలక్ష్మి నరసింహస్వామి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీశోభనా చలస్వామి శాంతి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం స్వామి ఆలయంలో హోమాలు, స్వామివారి విశేష అర్చన, మహా పూర్ణాహుతి కార్యక్రమాలను వేదపండితులు వేదాంతం గోపాలకృష్ణ మాచార్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, జి.అనంతకృష్ణ ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



స్వామి శాంతి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



లంకమ్మ హుండీ ఆదాయం రూ.2.24 లక్షలు

అవనిగడ్డ : శ్రీలంకమ్మ అమ్మవారి హుండీని శనివారం ఆలయ అధికారుల సమక్షంలో లెక్కించారు. 85 రోజులకు సంబంధించి హుండీని లెక్కించగా, రూ.2.24,463 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కె.వి.గోపాలరావు తెలిపారు. ఆలయ కమిటీ ఛైర్మన్ యాసం శ్రీరాములు, దేవాదాయ ఇన్స్‌పెక్టర్ సుధాకర్‌తోపాటు కమిటీ సభ్యులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

భక్తులు సమర్పించిన కానుకలను లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

ఆంధ్రజ్యోతి

మచిలీపట్నం

4

కృష్ణా। ఆదివారం 6 ఆగస్టు 2017

మచిలీపట్నం । మచిలీపట్నం రూరల్

సినిమాలు

నటరాజ్	: వైశాఖం
రేవతి	: దువ్వాడ జగన్నాధం
మినీ రేవతి	: అంధగాడు
వినాయక్	: మాయామాల్
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నిన్నుకోరి
రామ్‌కాంతి	: బాహుబలి -2
బృందావన్	: పటేల్‌సర్
రామరాజు	: వాసుకి



కుక్కల బెడద

- రోడ్లపై గుంపులుగా సంచారం
- పాదచారులను వెంటాడి కరుస్తున్న కుక్కలు
- బాధితుల్లో ఎక్కువమంది పిల్లలు, వృద్ధులే
- ఇంకా ప్రారంభం కాని ఆపరేషన్ థియేటర్

మచిలీపట్నం టౌన్: బందరు పట్టణంలో రోజురోజుకీ గ్రామ సింహాల బెడద పెరుగుతోంది. రాత్రి సమయాల్లోనే కాకుండా పగటి పూట కూడా వెంటాడి బాటసారులను కరుస్తున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా వీధికుక్కల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. పురపాలక సంఘం అధికారులు కుక్కలను పట్టి ఊరిచివర వదులుతుండగా తెల్లారేసరికి మళ్లీ ఆ కుక్కలు అదే వీధుల్లో ప్రత్యక్షమవుతున్నాయి. నరసింహనగర్, భాస్కరపురం, సర్కారుతోట, రాజుపేట, చిలకలపూడి, ఈడేపల్లి, బైపాస్‌రోడ్డు, హౌసింగ్ బోర్డుల్లో వందలాది కుక్కలు చీకటి పడేసరికి రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

ప్రారంభం కాని ఆపరేషన్ థియేటర్

కుక్కలను చంపితే భూతకారుణ్య సంఘాలవారు కోర్టులకు వెళతారని మునిసిపల్ అధికారులు కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి వాటి సంతానాన్ని తగ్గించేందుకు ప్రణాళిక రూపొందించారు. స్థానిక వెటర్నరీ ఆసుపత్రి వద్ద కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ థియేటర్‌ను నిర్మించారు. ఈ థియేటర్ నిర్వహణ ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు ఇచ్చారు. ఆ కాంట్రాక్టర్ ఇంకా ఆపరేషన్ థియేటర్ నిర్వహణ చేపట్టలేదు. కుక్కల బెడద నివారించాలని, అధికారులు సత్వరం ఆపరేషన్ థియేటర్ తెరిపించేందుకు చర్యలు చేపట్టాలని పురప్రజలు కోరుతున్నారు.



ప్రారంభం కాని కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ థియేటర్



అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న తల్లులు, చిన్నారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

తల్లి పాలతో బిడ్డకు ఆరోగ్యం

మచిలీపట్నం-రూరల్: బిడ్డకు పాలిస్తేనే బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అంగన్‌వాడీ కార్యకర్త ఉమా సుశీల అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్లపాలెంలో గల బొట్ల వానిపాలెం అంగన్ వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జొన్నలవారిపాలెం, జొన్నల వారి మోడి, సత్రవపాలెం, తదితర 15 గ్రామాల నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు ఈ వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రి పాలు ఇస్తే, ఆ బిడ్డకు సంజీవని ఇచ్చినట్టేనని పేర్కొన్నారు. ముర్రిపాలు వల్ల రోగనిరోధక శక్తితో పాటు పలు రోగాలకు బిడ్డ తట్టుకొనే పరిస్థితి ఉంటుందన్నారు. నేటి సమాజంలో అందరూ తమ పిల్లలకు పాల డబ్బాలను అలవాటు చేయడం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. అందువల్ల ప్రతి స్త్రీ తమ చిన్నారులకు దివ్య ఔషధం లాంటి తల్లిపాలు ఇవ్వాలని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



సుకర్లాబాద్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న కౌన్సిలర్ గౌసియాబేగం

ఆరునెలల పిల్లలకు చిరుధాన్యాలు తినిపించండి

మచిలీపట్నం-టౌన్: ఆరునెలల వరకు పిల్లలకు తల్లిపాలు తాగించాలని, ఆ తరువాత చిరుధాన్యాలతో పిండి తయారు చేసి ఉడికించి పెట్టాలని 10వ వార్డు కౌన్సిలర్ షేక్ గౌసియా బేగం అన్నారు. స్థానిక సుకర్లాబాద్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ మాట్లాడుతూ, బాలింతలు క్యారెట్, బీట్‌రూట్, పప్పు ధాన్యాలు, ఆకుకూరలు, గుడ్లు, పాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ అమీర్, అంగన్‌వాడీ టీచర్ అంజమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అందించేందుకు గ్రామసభలు

ఎమ్మెల్వో సూర్యనారాయణ

మచిలీపట్నం-రూరల్: ప్రభుత్వం నిర్వహించిన సాధికారత సర్వేతో అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేసేందుకు అవకాశం ఏర్పడిందని ఎమ్మీవో జి.వి.సూర్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్లపాలెం, కానూరులో జరిగిన గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను అర్హులకు అందించడానికి ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందన్నారు. లబ్దిదారులు మరుగుదొడ్లు, ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన ప్రారంభించాలని అన్నారు. ఎన్‌టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకాల ద్వారా ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన వారికి బిల్లులు వేగంగా చెల్లిస్తామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమ పథకాలను వేగంగా ప్రజలకు చేర వేసేందుకు సాధికారత సర్వే నిర్వహించిందన్నారు. సర్వే ద్వారా చంద్రన్న బీమా, ఇళ్ల మంజూరు తదితర పథకాలను పేదలకు అందిస్తారన్నారు. దీనిలో భాగంగానే ఇళ్లను మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు వాలిశెట్టి రవిశంకర్, గోపు వెంకటేశ్వరమ్మ, ఏఈలు వెంకటేశ్వర్లు, జవహర్‌లాల్, కార్యదర్శి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తాళ్లపాలెం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మీవో సూర్యనారాయణ. పక్కన సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్, ఏఎంసీ ఛైర్మన్ గోపు సత్యనారాయణ

ట్యాంకు వాల్వు పగిలి వృథాగా పోయిన తాగునీరు

కుళాయిల్లో నీరు రాక 4, 5, 6, 7, 8 వార్డుల ప్రజల ఇక్కట్లు

మచిలీపట్నం-టౌన్: కలెక్టరేట్ వద్ద ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకు వాల్వు శిథిలం కావడంతో శనివారం ఉదయం ఒక్కసారిగా వాల్వు డోర్ తెరుచుకుని దాదాపు 800 కిలోలీటర్ల నీరు వృథాగా పోయింది. ట్యాంకు చుట్టుపక్కల ఉన్న పల్లపు ప్రాంతాలు చెరువులుగా మారాయి. బాల్‌భవన్ గోడల వరకు నీరు వచ్చింది. వాల్వు తుప్పుపట్టి శిథిలమైన సంగతి సిబ్బందికి తెలిసినప్పటికీ ఎప్పటికప్పుడు దాటవేస్తూ వచ్చారు. చివరికి ఒక్కసారిగా వాల్వు పగలడంతో నీరు వేగంగా బైటకు తన్నింది. దీంతో 4, 5, 6, 7, 8 వార్డులకు శనివారం కుళాయిల్లో తాగునీరు అందలేదు. ఇది తెలిసి ఎంఈ త్రినాథ్, డీఈ గుప్తా హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చారు. పాడయిన వాల్వులను వెల్డింగ్ చేయించేందుకు ఫౌండ్రీలకు పంపారు.



కలెక్టరేట్ వద్ద ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి వృథాగా పోతున్న నీరు

ఆటో డ్రైవర్, ప్రయాణికులకు ట్రాఫిక్ పోలీసుల క్లాస్

మచిలీపట్నం-టౌన్: ఆటోలో కిక్కిరిసి ప్రయాణిస్తున్న వారికి, ఆటో డ్రైవరుకు ట్రాఫిక్ పోలీసులు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కలెక్టరేట్ రోడ్డులో 18 మందితో వస్తున్న ఒక ఆటోను ట్రాఫిక్ ఎస్సై మస్తాన్, సిబ్బంది ఆపారు. ఇంతమందిని ఆటోలో ఎక్కించుకోవడం నేరమని డ్రైవర్‌కు హితవు పలికారు. ఆటోలో అంతమంది ఎక్కడం వల్ల ప్రమాదాలకు దారితీస్తుందని ప్రయాణికులను హెచ్చరించారు. మొదటి తప్పు కింద వదిలిపెడుతున్నామని, భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతమైతే కేసులు బనాయించ వలసి వస్తుందని డ్రైవర్‌ను హెచ్చరించారు.

తల్లిపాలు బిడ్డలకు అమృతం: బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్: తల్లిపాలు బిడ్డలకు అమృతమని మునిసిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 11వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఛైర్మన్ సందర్శించారు. తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఛైర్మన్ మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలన్నారు. కాగా అడపా రత్నాకర్ తన కుమార్తె సుభిక్ష పుట్టిన రోజు సందర్భంగా అంగన్‌వాడీ పాఠశాలకు కావాల్సిన స్టీలు ప్లేట్లు, బిందె, గ్లాసులు, బిస్కెట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు.

నంద్యాలలో టీడీపీ గెలుపుతో వైసీపీ దుకాణం మూత

మచిలీపట్నం-రూరల్: నంద్యాలలో టీడీపీ గెలిస్తే వైసీపీ దుకాణం మూయాల్సి వస్తుందని, తండ్రి వయసున్న చంద్రబాబుపై జగన్ మాట్లాడిన మాటలు అతని సహజ నేర ఆలోచనను తెలియజేస్తోందని రాష్ట్ర టీడీపీ మైనారిటీ సెల్ కార్యదర్శి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాలలో ముస్లిం ఓట్లు చీల్చడానికి శిల్పా మోహన్‌రెడ్డి ప్రలోభాలు పెడుతున్నారన్నారు. టీడీపీ గెలుపుతో రాష్ట్రంలో వైసీపీకి ప్రజలు సమాధికడతారనే భయంతో జగన్ పిచ్చివాడిలా మారిపోయాడన్నారు. కాంగ్రెస్ పార్టీ వైసీపీతో చేతులు కలిపి ముస్లిం అభ్యర్థిని నిలబెట్టి ఓట్లు చీల్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ముస్లింలు గ్రహించాలన్నారు.

గ్రామ సభలలో రైతు సమస్యల పరిష్కారం

తహసీల్దారు నారదముని

మచిలీపట్నం-రూరల్: రైతు సమస్యలు పరిష్కరించటానికి మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభలు వేదికలని తహసీల్దారు నారదముని అన్నారు. శనివారం మండల పరిధిలోని రుద్రవరం, గుండుపాలెంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ, పొలం విస్తీర్ణం ఖరారు, పట్టాదారు పాసుపుస్తకం జారీలో జాప్యం వంటి సమస్యలతో రైతుకు విత్తనాలు, ఎరువులు, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర పథకాలు అందడం లేదన్నారు. ఇలాంటి సమస్యలు పరిష్కరించి రైతులకు వ్యవసాయం ప్రయోజనకరంగా మార్చాలనే ఉద్దేశ్యంతో అధికారులను రైతుల వద్దకు ప్రభుత్వం పంపిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకుని లబ్ధిపొందాలని సూచించారు. రెండో విడత జన్మభూమిలో వచ్చిన సమస్యలలో పరిష్కారమైన రైతుల పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ గ్రామాల్లో 34 మంది రైతులు అర్జీలు అందచేశారు. నీటి సంఘ అధ్యక్షుడు నీలం రామకృష్ణ, సర్వేయర్ రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.



రుద్రవరంలో రైతుల నుంచి అర్జీలు తీసుకుంటున్న తహసీల్దారు నారదముని


విశ్వబ్రాహ్మణ కాలనీలో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

అభివృద్ధి చెందని కాలనీలపై ప్రత్యేక దృష్టి

మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో అభివృద్ధికి నోచుకోని కాలనీలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 7వ వార్డు విశ్వబ్రాహ్మణ కాలనీలో శనివారం కల్వర్టు నిర్మాణానికి చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో అరుణోదయ కాలనీ, ఆర్టీసీ కాలనీల్లో వర్షం వస్తే రోడ్లు ముంపునకు గురయ్యేవని, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముంతా అన్నపూర్ణ, నాయకులు రవీంద్ర, రాము, అంజమ్మ, కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సక్రమంగా భోజనాలు పెట్టండి

మచిలీపట్నం-టౌన్: ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్నం పూట భోజనాలు పెట్టాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ సూచించారు. స్థానిక అంబారయ్య అగ్రహారంలోని మునిసిపల్ ప్రాథమిక పాఠశాలను శనివారం చైర్మన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు గనిపిశెట్టి గోపాల్, టీడీపీ నాయకులు అడపా రత్నాకర్, ఎం.ప్రసాద్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యువరాజు, పాఠశాల టీచరు ఇజ్మతున్నీసా తదితరులు పాల్గొన్నారు.


మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షునిగా భాను

మచిలీపట్నం టౌన్: బందరు డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షునిగా మచిలీపట్నం లిటిల్ ఏంజిల్స్ దివయనీర్ పాఠశాల ప్రిన్సిపాల్ జి.ఎ.భాను ఎన్నికయ్యారు. శనివారం జరిగిన సంఘం ఎన్నికల్లో కార్యదర్శిగా ఎం.వి.నర్సయ్య, కోశాధికారిగా జి.వి.డి.నవీన్‌కృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎన్.రమేష్, జి.ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీలుగా ఎం.శ్రీనివాస్, బి.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు భాను తెలిపారు.

కాపులకు రిజర్వేషన్ కల్పించాలి

మచిలీపట్నం టౌన్: కాపులకు రిజర్వేషన్ కల్పించాలని కాపు నాయకుడు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. శనివారం కాపు జేఏసీ ఆధ్వర్యంలో చింతగుంటపాలెంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేశారు. చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మిరియాల కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంటా సురేష్, పట్టణ కాపునాడు అధ్యక్షుడు హనుమకొండ రామకృష్ణ, కాపునాడు ఫోర్స్ అధ్యక్షుడు హనుమగొండ కృష్ణ, బీజేపీ నాయకుడు నూకల శేషయ్యనాయుడు, మాదాసు సుధాకర్, మణికంఠ, లక్ష్మణరావు, పత్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


చింతగుంటపాలెంలో కాపు నాయకుల నిరసన

కబేళా అభివృద్ధిపై శ్రద్ధ చూపని పాలకపక్షం

మచిలీపట్నం టౌన్: కబేళా ఆదాయంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని ప్రతిపక్ష నాయకుడు షేక్ హత్సాబా విమర్శించారు. శనివారం కబేళాను షేక్ హత్సాబాతో పాటు వైసీపీ కౌన్సిలర్లు సందర్శించారు. 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించి కబేళాను సందర్శించినట్లు హత్సాబా పేర్కొన్నారు. మూడేళ్లుగా కబేళా మూసి ఉన్నప్పటికీ పాలకవర్గం పట్టించుకోలేదన్నారు. ఇళ్ల వద్ద జంతువధ చేస్తున్నారని, దీని వల్ల ప్రజారోగ్యం బెద్దతింటోందన్నారు. గొర్రెలు కోసే చోట గేదెలు కోస్తున్నారన్నారు. కబేళా వద్ద వెటర్నరీ వైద్యుడిని నియమించాలని డిమాండ్ చేశారు. టెండర్లు వేయకుండా కబేళా వద్ద ట్యాంక్‌లు నిర్మిస్తున్నారన్నారు. ఉప ప్రతిపక్ష నాయకుడు శీలం బాబ్జీ మాట్లాడుతూ, కబేళాకు పూర్తిస్థాయిలో వనరులు కల్పించాలన్నారు. కౌన్సిలర్లు మేకా సుబ్బన్న, గూడవల్లి నాగరాజు, లంకా సూరిబాబు, కాగిత జవహర్‌లాల్, కోసూరి లక్ష్మీనాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.


కబేళా వద్ద మీడియాతో మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకుడు షేక్ హత్సాబా

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 5 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 5 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 5 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 5 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

అభివృద్ధి పనులు వేగంగా చేయాలి

మచిలీపట్నం టౌన్: పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతంగా నడిపించాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.జశ్వంతరావు సూచించారు. కమిషనర్ ఛాంబర్‌లో శనివారం మెప్మా, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎం.వి.త్రినాథ్, డీఈ గుప్తా, రెవెన్యూ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న మునిసిపల్ కమిషనర్ జశ్వంతరావు

విద్యార్థులు మొక్కలు నాటి ఆదర్శంగా నిలవాలి

మచిలీపట్నం టౌన్: కళాశాల విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని రూరల్ సీఐ ఎ.ఎన్.నరసింహమూర్తి పేర్కొన్నారు. శనివారం హర్ష కళాశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ప్రిన్సిపాల్ కె.సురేష్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ బి.సంజీవ్‌కుమార్, కె.గణేష్, వి.వి.రావు, వి.మణికంఠుడు, ఎ.హెచ్.ఎస్.నాగమల్లేశ్వరరావు, లంకా నాగబాబు తదితరులు పాల్గొన్నారు.


హర్ష కళాశాలలో మొక్కలు నాటుతున్న సీఐ నరసింహమూర్తి

సర్వే ఉద్యోగుల స్వచ్ఛభారత్



కలెక్టరేట్ ప్రాంగణంలోని సర్వే కార్యాలయం వద్ద శనివారం సర్వే ఉద్యోగులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. దట్టంగా పిచ్చి మొక్కలు పెరగడంతో ప్రాంగణంలో పాములు తిరుగుతున్నాయి. దీంతో పిచ్చి మొక్కలను తొలగించారు - మచిలీపట్నం-టౌన్

What was the time taken by car..


QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   (1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465
2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   (1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894
3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899} = ?$
   (1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45
4. $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9) = ?$
   (1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785
5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
   (1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	**P**	**Q**
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
   (1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
   (5) None of these
7. What was the time taken by Car Q on Wednesday?
   (1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
   (5) None of these
8. What was the average time taken by Car P in all the five days?
   (1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
   (5) None of these
9. What was the average distance travelled by Car P and Q on Thursday?
   (1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
   (5) None of these
10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
   (1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
   (5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
   (1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220
12. 50 44 52 80 134 220 ?
   (1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324
13. 1115 608 355 229 166.5 ?
   (1) 134.50 (2) 135 (3) 135.30
   (4) 135.75 (5) None of these
14. 220 219 223 196 212 (?)
   (1) 138 (2) 87 (3) 127 (4) 327
   (5) None of these
15. 62 74 98 134 182 ?
   (1) 232 (2) 233 (3) 222 (4) 223
   (5) None of these
16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
   (1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
   (5) None of these
17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000 respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
   (1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
   (5) None of these
18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
   (1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
   (3) 12 litres/min (4) 16 litres/min
   (5) $\frac{27}{2}$ litres/min


B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   $\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? = 60$
   $\Rightarrow 175 - 320 + ? = 60$
   $\Rightarrow ? = 320 + 60 - 175 = 205$
2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   $\Rightarrow ? \approx 7839 \div \frac{7}{100} \times 880 + 618$
   $= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
   $= 127.25 + 618 = 745.25 \approx 744$
3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
   $= 50 \times 27 \div 30 = 45$
4. (2) $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9)$
   $\approx \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$
   $= \frac{1}{7}(6785 + 996.44)$
   $= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$
5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11$
   $= ?^2$
   $\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$
   $\Rightarrow ?^2 = 720 + 123 + 2002$
   $\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time $= \frac{90}{18} = 5$ hrs.
7. (1) Required time $= \frac{160}{10} = 16$ hrs.
8. (2) Required average
   $= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
   $= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5} = 21$ hrs.
9. (4) Required average
   $= \frac{120 + 180}{2} = \frac{300}{2} = 150$ km
10. (2) Required difference
   $= \frac{160}{10} - \frac{90}{18} = 16 - 5 = 11$ hrs.

(11-15) :

11. (2) The number series is :
   16 37 75 140 **247** 416
   +21 +38 +65 +107 +169
   +17 +27 +42 +62
   +10 +15 +20
12. (1) The number series is :
   $1^3 + 7^2 = 50$
   $2^3 + 6^2 = 44$
   $3^3 + 5^2 = 52$
   $4^3 + 4^2 = 80$
   $5^3 + 3^2 = 134$
   $6^3 + 2^2 = 220$
   $7^3 + 1^2 =$ **344**
13. (4) The number series is :
   1115 608 355 229 166.5 **135.75**
   –507 –253 –126 –62.5 –30.75
   +254 +127 +63.5 +31.75
14. (2) The number series is :
   $220 + (1)^3 = 219$
   $219 + (2)^3 = 223$
   $223 + (-3)^3 = 196$
   $196 + (4)^3 = 212$
   $212 + (-5)^3 =$ **87**
15. (5) The number series is :
   62 + 12 = 74
   74 + (12 × 2) = 98
   98 + (12 × 3) = 134
   134 + (12 × 4) = 182
   182 + (12 × 5) = **242**
16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
   ∴ Amount of milk = 40 litre & water = 16 litre
   He replaces 21 litre milk and water mixture.
   Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
   New amount of milk = (40 – 15) = 25 litre
   New amount of water = (16 – 6) = 10 litre
   He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
   Amount of milk added = 9 litre
   Amount of water added = 6 litre
   Amount of honey added = 6 litre
   New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre. It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
   Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
   So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8
   $\Rightarrow ak = 2$ litre & $bk = 2$ litre
   $\Rightarrow a : b = 1 : 1$
17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
   Total amount $= \frac{61}{25} \times 15000 =$ ₹ 36600
   Share of Deepak in profit $= \frac{6}{61} \times 36600$
   = ₹ 3600
18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
   Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
   Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
   $\Rightarrow 8(2a - b) = 60$
   $\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)
   Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
   Thus, the flow rate of outlet becomes greater than the inlet.
   $\Rightarrow 1.5\,b \geq 2\,a$
   $\Rightarrow b \geq \frac{4a}{3}$
   Thus, minimum $b = \frac{4a}{3}$
   Substituting in equation (i)
   $\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
   $\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
   $\Rightarrow a = \frac{45}{4}$ litres/min
   $= 4 \times \frac{45}{12} = 15$ litres/min
   Thus, $b = \frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్ఏఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ

అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.

డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీరింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్

అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజీఎన్ఆర్ఈజీఏ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.

మొత్తం ఖాళీలు: 77

పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8

అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి

వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 50

పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2

అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఏ/ బిసిఏ

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బీఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జీనాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.

సీట్ల సంఖ్య: 100

అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.

జీనాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017

దరఖాస్తు ఫీజు: రూ.300

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017

వెబ్‌సైట్: www.gitam.edu

కొమాళ్లపూడి సొసైటీ బ్యాంకు కార్యదర్శిగా పాపారావు

కృత్తివెన్ను: కొమాళ్లపూడి సొసైటీ బ్యాంకు కార్యదర్శిగా కొక్కు పాపారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ కార్యదర్శిగా పనిచేసిన వెంకటరత్నం పదవీవిరమణ చేయటంతో, సీనియర్ ఉద్యోగిగా పనిచేస్తున్న పాపారావుకు కార్యదర్శిగా పదోన్నతి లభించింది. దీంతో బ్యాంకు అధ్యక్షులు ముత్యాల వెంకట రమణ, కూనసాని చిన్న, పుప్పాల చిట్టిబాబు, పిన్నెంటి రత్తయ్య, పట్టపు రాధాకృష్ణ, నాగేశ్వరరావులు పాపారావును అభినందించారు.

తల్లి పాలు అమృతంతో సమానం

పెడన: పసికందులకు తల్లి పాలు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరత్నం పేర్కొన్నారు. తల్లి పాల వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువులకు తల్లిపాలు అందిస్తే డయేరియా, నిమోనియా వంటి ప్రాణాంతక వ్యాధులను తట్టుకునే శక్తి వారికి లభిస్తుందన్నారు. తల్లులకు అండాశయం, రొమ్ము క్యాన్సర్ వ్యాధులు సంక్రమించే ముప్పు తప్పుతుందన్నారు. చిన్నారులకు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లి పాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

పెడన రూరల్‌లో చెన్నూరు, ఉరిమి, నందమూరు, జింజేరు, గొడపాలెం అంగన్‌వాడీ పాఠశాలల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జహీదాబేగం ఆధ్వర్యంలో తల్లుల సమావేశం నిర్వహించారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రిపాలు అందిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్వతి, గీత, విరలేశ్వరి, కుమారి, లక్ష్మీకాంతం, మాధవి తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా తరకటూరు, పోసినవానిపాలెం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల ఆవశ్యకతపై గర్భిణులు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు.


పెడన అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవం

కృత్తివెన్నులో పీతలావ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యాన్ని గర్భిణులు, బాలింతలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఏఎన్ఎం వసంత పాల్గొన్నారు.

పేద కుటుంబాల కోసమే చంద్రన్న బీమా


చంద్రన్న బీమా అందజేస్తున్న ఎమ్మెల్యే కాగిత

పెడన: ప్రభుత్వం పేద కుటుంబాల ఆసరా కోసం చంద్రన్న బీమాను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు పేర్కొన్నారు. టీడీపీ స్థానిక కార్యాలయంలో శనివారం నియోజకవర్గ పరిధిలోని 34 మందికి రూ.34,90,232 విలువ గల చంద్రన్న బీమా క్లెయిమ్ సెటిల్‌మెంట్ ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 1,01,760 మంది చంద్రన్న బీమాలో నమోదయ్యారన్నారు. ఈ పథకంలో నమోదైన వ్యక్తి ప్రమాదంలో మరణిస్తే రూ.5 లక్షలు, అంగవైకల్యం ఏర్పడితే రూ.3.80 లక్షలు, సహజ మరణానికి రూ.30 వేలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీ జి.రవిబాబు, మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయాం, ఏఎంసీ చైర్మన్ గుడిసేవ రామారావు, గూడూరు ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, కొంకేపూడి సర్పంచ్ ప్రసాద్, టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శ్యామలయ్య, వహబ్‌ఖాన్ పాల్గొన్నారు.

నియోజకవర్గంపై టీడీపీ వివక్ష

బంటుమిల్లి: పెడన నియోజకవర్గంపై టీడీపీ వివక్ష చూపుతోందని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రామ్‌ప్రసాద్ ఆరోపించారు. బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్‌లో శనివారం సాగునీటి కోసం వైసీపీ, సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా నియోజకవర్గంపై కక్ష కట్టారన్నారు. ఈ ప్రాంతంలో నాలుగేళ్లలో 50 శాతం సాగు కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కమలాపురం నీటి సంఘం సుమారు రూ.59 లక్షల అవినీతికి పాల్పడిందని, వెంటనే విచారణ చేపట్టక పోతే వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల నాగేశ్వరరావు, రాము, బండారు చంద్రశేఖర్, పిన్నెంటి మహేష్, రాజాబాబు, బొర్రా రమేష్, పట్టపు బుజ్జి, సీపీఎం నాయకులు పోసిన మోహనరావు, అజయ్‌ఘోష్, గొరిసెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.


సాగునీటి కోసం వైసీపీ, సీపీఎం ధర్నా

నీటి పంపకంలో శివారు ప్రాంతానికి అన్యాయం

కృత్తివెన్ను: నీటి పంపకం విషయంలో శివారు ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు యర్నేని నాగేంద్రనాథ్ పేర్కొన్నారు. శనివారం మండలంలో పర్యటించిన ఆయన, పంట కాలువ, పంట పొలాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ లెక్కల్లో చూపినంత నీటిని దిగువకు అందించటంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. నాలుగేళ్లుగా సాగునీటిని అందించకపోవటంతో శివారు ప్రాంతాల్లో పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవతో నీటిని అందించకుంటే రైతుల తిరుగుబాటును ఎదుర్కోవాలన్నారు. కార్యక్రమంలో పత్తి గాంధీ పాల్గొన్నారు.

శరశ్చంద్ర విద్యాబోధన అద్భుతం

గూడూరు: విద్యార్థులకు సులభంగా విద్యాబోధన చేయడంతో పాటు పాఠ్యాంశాలను త్వరగా అర్థం చేసుకునేందుకు శరశ్చంద్ర తీసుకున్న చర్యలు భేష్ అని డీఈవో దేవానంద రెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని జమీ రామరాజుపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శరశ్చంద్ర పాఠశాల గదులపై అక్షరమాల, వత్తులు, గుణింతాలు, దేశ, రాష్ట్ర చరిత్ర, స్వాతంత్ర్య సమర యోధుల చిత్రాలను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన చేశారు. ఈ మేరకు డీఈవో దేవానందరెడ్డి పాఠశాలను సందర్శించి శరశ్చంద్ర విద్యాబోధనకు తీసుకున్న చర్యలపై అభినందనలు తెలిపారు. లెళ్లగరవుకు బదిలీ అయిన శరశ్చంద్రను అక్కడ కూడా ఇదేవిధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుశీల పాల్గొన్నారు.


శరశ్చంద్ర గోడలపై గీసిన బొమ్మలను పరిశీలిస్తున్న డీఈవో దేవానందరెడ్డి

మొక్కలతోనే మానవాళికి మనుగడ


గూడూరులో మొక్కలు నాటుతున్న ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు

గూడూరు: మొక్కలు పెంచడం ద్వారా మానవాళికి ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని మచిలీపట్నం ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో శనివారం మనం-వనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో వన నర్సరీ ద్వారా జిల్లాలో ఈ ఏడాది 80 లక్షల మొక్కలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు చెట్ల పెంపకం వల్ల కలిగే లాభాలపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

జీవో 279 రద్దు చేయాలి

పెడన: జీవో 279 రద్దు చేయాలని కోరుతూ స్థానిక మునిసిపల్ కార్మికులు శనివారం జాతిపిత మహాత్మాగాంధీకి వినతిపత్రం సమర్పించారు. జీవో 279 మునిసిపల్ కార్మికుల పాలిట గొడ్డలిపెట్టు వంటిదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సజ్జా మూర్తిరాజు, పంచల నరసింహారావు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నందమూరి వెంకటేశ్వరరావు, కైలా జ్ఞానప్రసాద్, విష్ణుబాబు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు ప్రజలు సహకరించాలి

పెడన రూరల్: గ్రామాల్లో వ్యాధుల నివారణకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో కెవి రామకృష్ణ పేర్కొన్నారు. కాకర్లమూడి గ్రామంలో శనివారం పారిశుధ్యం, డ్రెయిన్లను ఆయన పరిశీలించారు. వారంలో మూడు గ్రామాల్లో పారిశుధ్యం, డ్రెయినేజీ వ్యవస్థపై పరిశీలన చేయాలని ప్రభుత్వం సూచించిన మేరకు ఈవోఆర్డీ హరనాథ్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలతో పాటు ఎండీవో మూడు గ్రామాల చొప్పున పర్యవేక్షించాల్సి ఉంది. కార్యక్రమంలో సర్పంచ్ మద్దంశెట్టి వాకాలరావు, కార్యదర్శి ఉమాదేవి పాల్గొన్నారు.

గ్రామాల్లో మీ ఇంటికి-మీ భూమి

పెడన రూరల్: నడుపూరు, కూడూరు గ్రామాల్లో శనివారం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ మాట్లాడుతూ భూ సమస్యలుంటే గ్రామసభలో పరిష్కారించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రుక్మిణి, కాగిత బాబూరావు, రాంబాబు, సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఆర్ఐ అనిల్‌కుమార్, హౌసింగ్ ఏఈ మోహనబాస్కరరావు, కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


నడుపూరు గ్రామంలో రెవెన్యూ సిబ్బంది

గూడూరులో మండల పరిధిలోని రెండు గ్రామాల్లో శనివారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ పెద్ది రోజా పర్యవేక్షణలో ముక్కొల్లు, గండ్రం గ్రామాలలో సభలు నిర్వహించారు. అడంగల్‌లో తమ భూముల వివరాల నమోదు కోసం పలువురు దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సమ్మెట ఈశ్వరరావు, అనుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

కృత్తివెన్నులో ప్రభుత్వం రైతుల ప్రయోజనం కోసం తలపెట్టిన మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ భరత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గరిశపూడి పంచాయతీలో శనివారం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వాటాల మంగమ్మ, ఎంపీటీసీ సభ్యుడు నాగిడి నాగర్జున, టీడీపీ మండల అధ్యక్షుడు గుడిశేవ కనకయ్య పాల్గొన్నారు.

బంటుమిల్లిలో మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమంలో భాగంగా శనివారం కంచడం గ్రామంలో 11 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ శేఖరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్ గంధం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామంలో రైతులు తమ భూ సమస్యల పరిష్కారానికి ఆన్‌లైన్‌లో దొర్లిన పొరపాట్లు సరిచేసుకునేందుకు అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
గుడివాడ
4
కృష్ణా, ఆదివారం 6 ఆగస్టు 2017
గుడివాడ | గుడివాడ రూరల్ | నందివాడ | గుడ్లవల్లేరు

బ్యాడ్జీలు లేని ఆటో డ్రైవర్లపై కేసు నమోదు చేస్తాం

గుడివాడ టౌన్: బ్యాడ్జీలు లేని ఆటో డ్రైవర్లపై కేసు నమోదు చేసి ఆటోలు సీజ్ చేస్తామని వన్‌టౌన్ సీఐ ఎం.వి. దుర్గారావు హెచ్చరించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆటోడ్రైవర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాడ్జీలు ధరించకుండా ఆటోడ్రైవర్లు విద్యార్థులను ఆటోలలో ఎక్కించుకొని వెళుతున్నారన్నారు. బ్యాడ్జీ ఉంటనే ఆటోలు నడపాలన్నారు. బ్యాడ్జీలు లేని ఆటోలు ప్రమాదాలకు గురైతే సంబంధిత యజమాని, ఫైనాన్స్ కంపెనీలపై కేసులు నమోదు చేస్తామన్నారు. వన్‌టౌన్ ఎస్సై సోమేశ్వరరావు పాల్గొన్నారు.

పట్టు తప్పితే...ఆస్పత్రికే

● అటూఇటూ గోతులతో బ్యాలెన్స్ తప్పుతున్న వాహనాలు ● అధ్వానంగా గాంధీ ఆశ్రమం రోడ్డు

గుడ్లవల్లేరు: విన్నకోట గాంధీ ఆశ్రమం ప్రధాన రహదారిలో నూజెళ్ళ రైల్వే గేట్ మలుపు నుంచి గాంధీ ఆశ్రమం వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. రోడ్డుకు ఇరువైపులా కుంగిపోయి మధ్యలో గట్టులాగా ఏర్పడి వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా తయారైంది. కొన్నిచోట్ల గుంతలు మరీ లోతుగా ఉండి ఎదురుగా వాహనం వస్తున్నా తప్పుకునే చోటుకూడా లేక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం పోలిమెట్ల, కల్వపూడి, కుచికాయలపూడి గ్రామాల ప్రజలు ఈ రహదారిపై ప్రయాణించాల్సి ఉంటుంది. రహదారి సరిగా లేకపోవడం వల్ల ఆటోలు కూడా రావడం లేదు. రహదారి మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని అనడమే కాని పనులు ప్రారంభిస్తున్న జాడ కనబడడం లేదు. గత రెండేళ్ళుగా ఈ రహదారి రోజురోజుకు అధ్వానంగా తయారవుతూ వస్తోంది. ఇప్పటికైనా అధికారులు మంజూరైన నిధులను ఉపయోగించి రహదారి మరమ్మతులు త్వరితగతిన చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


అధ్వానంగా ఉన్న గాంధీ ఆశ్రమం రోడ్డు...(ఇన్‌సెట్‌లో) రోడ్డు సరిగ్గా లేక పక్కకి ఒరిగిపోతున్న ఆటో

పాతరోడ్డే మెరుగు అనిపిస్తోంది


గతంలో తారురోడ్డు లేనప్పుడు కంకరరోడ్డు ఉన్న రోజులే మేలనిపిస్తోంది, రోడ్డును ఎప్పటికప్పుడు సరిచేసుకునే వారు. ఇప్పుడు తారు రోడ్డు వేసిన తరువాత గట్టిగా ఆరు నెలలు కాక ముందే గోతులు పడుతున్నాయి. ఏళ్ళు గడిచిన ఆ రోడ్డు బాగు చేయడం లేదు.

పి. రాఘవులు, కుచికాయలపూడి గ్రామస్తుడు

ఆటో నడపాలంటే కష్టంగా ఉంది


ఆటో నడపాలంటే చాలా కష్టంగా ఉంటోంది. కొన్నిచోట్ల గోతులు, కొన్నిచోట్ల కుంగిపోయి ఆటోలు నడిపేందుకు వీలులేని విధంగా రోడ్డు ఉంది. నిధులు మంజూరయ్యాయంటున్నారు. వాటితో త్వరగా రోడ్డు వేస్తే మా సమస్య తీరుతుంది.

బాషా, ఆటోడ్రైవర్


సదస్సులో మాట్లాడుతున్న ఎంపీడీవో సువర్ణరాజు

అర్హులందరికీ గృహాలు మంజూరు

నందివాడ: అర్హులైన వారందరికి ప్రభుత్వం గృహాలు మంజూరు చేస్తోందని ఎంపీడీవో సువర్ణరాజు తెలిపారు. మండలంలోని తమిరిశ గ్రామంలో గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక సదస్సు పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగింది. మొత్తం సాధికారక సర్వేలో గ్రామంలో 654 మందికి గృహాలు కావాలని కోరినట్టు తేలిందన్నారు. సదస్సులో అర్హులైన వారి జాబితాను తయారు చేసినట్లు పేర్కొన్నారు. అర్హత ఉంటే కచ్చితంగా గృహం మంజూరు అవుతుందని ఆయన తెలిపారు. ఈవోపీఆర్డీ నాగిరెడ్డి, హౌసింగ్ ఏఈ లీలా ప్రసాద్, సర్పంచ్ తోట వెంకటేశ్వరరావు, కార్యదర్శి లక్ష్మణరావ పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు ఇస్తాం


సమావేశంలో ప్రసంగిస్తున్న తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన

గుడివాడ రూరల్: కౌలు రైతులకు బ్యాంక్‌ల ద్వారా రుణాలు మంజూరు చేస్తామని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. శనివారం మెరకగూడెం లింగవరం గ్రామంలో మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులందరికి గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు కార్యక్రమంలో లింగవరం సర్పంచ్ మలిరెడ్డి నర్సారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కళ్ళేపల్లి శంకర్, మెరకగూడెం, లింగవరం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాదానం గొప్పది


విద్యార్థినిలకు ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న వైస్‌చైర్మన్ అడపా బాబ్జి

గుడివాడ (రాజేంద్రనగర్): అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని మున్సిపల్ వైస్‌చైర్మన్ అడపా వెంకటరమణ (బాబ్జి) అన్నారు. స్థానిక స్థానిక ఏకేటీపీ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో దివంగత ప్రతిపక్ష నేత గణపతి లక్ష్మణరావు వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ సభ శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ 10వ తరగతిలో అత్యధిక జీపీఏ సాధించిన 8 మంది విద్యార్థులకు రూ. 2 వేల చొప్పున నగదును అందించారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించి వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పి. నాగలక్ష్మి, వేణుగోపాలరావు, లక్ష్మణరావు కుటుంబీకులు శివకుమార్, సూర్జం, రమణ తదితరులు పాల్గొన్నారు.

షైనింగ్ స్టార్‌లో రాఖీ ఉత్సవాలు

గుడివాడ రూరల్: శ్రీ సాయి షైనింగ్ స్టార్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం రాఖీ పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్, దొండపాడు ఎంపీటీసీ సభ్యురాలు లింగమనేని స్రవంతి ఆధ్వర్యంలో విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగమనేని జగదీష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


శ్రీ సాయి షైనింగ్ స్టార్ పబ్లిక్ స్కూల్‌లో రాఖీపూర్ణిమ నిర్వహిస్తున్న చిన్నారులు

కలుపు యాజమాన్యంపై శిక్షణ

గుడ్లవల్లేరు: వరిపంటలో కలుపు యాజమాన్యంపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం స్థానిక అంబేద్కర్ నగర్‌లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఘంటసాల కె.వి.కె. శాస్త్రవేత్త డాక్టర్ శైలజ మాట్లాడుతూ విత్తనాల ఎంపిక, విత్తనశుద్ధి, మొలక పరీక్ష, మొక్క సాంద్రత, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం, నీటి యాజమాన్యం, అవసరం మేరకే మందులు వినియోగించాలని డాక్టర్ శైలజ చెప్పారు. కార్యక్రమంలో గుడ్లవల్లేరు వ్యవసాయాధికారి ఎన్. రమాదేవి, ఆత్మ బీటీఎం కె. నర్మద, ఆత్మ ఎస్.ఎం.ఎస్. పి. శ్రీనివాస్, ఏఈ పి. దివ్య, ఆత్మ చైర్మన్ పూర్ణచంద్రరావు, రైతులు వెనిగళ్ల నాగేశ్వరరావు, చాపరాల సుధాకర్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.


గుడ్లవల్లేరులో వెదజల్లిన వరిచేలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

కూరగాయల ధరలు

టమోట	54	క్యారెట్	58	గోరుచిక్కుడు	26	చేమదుంప	24
వంకాయ	14	బంగాళాదుంప	13	దోస	14	కంద	28
బీర	18	ఉల్లిపాయలు	13	చిక్కుళ్ళు	32	బీట్‌రూట్	30
బెండ	18					కీరదోస	28
దొండ	20					బీన్స్	56
కాకర	20					కాప్సికం	48
మిర్చి	26						

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	మరకతమణి
భాస్కర్ 35 ఎంఎం :	వైశాఖం
శ్రీరామ్ :	మాయా మహల్
శ్రీలక్ష్మి :	శమంతకమణి
శ్రీ బ్రహ్మ :	దండుపాళ్యం-2
శ్రీ బాలాజి :	టీమ్-5
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(జి3) :	ఫిదా
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నిన్ను కోరి
మినీ బొమ్మరిల్లు :	పటేల్ సార్

జీఎస్టీని ఉపాధి వనరుగా వినియోగించుకోవాలి

గుడివాడ (రాజేంద్రనగర్): వస్తు సేవల పన్ను(జిఎస్‌టి)ని విద్యార్థులు ఉద్యోగ ఉపాధి అవకాశంగా ఉపయోగించుకోవాలని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఎం.ఆర్. ప్రసాద్ తెలిపారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఎంబీఏ, ఎంకాం విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జీఎస్టీ పరిధి ఏ ఉత్పత్తులకు ఎంత శాతం పన్ను విధిస్తారు అనే అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కె.ఎస్. అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శంకర్, డైరెక్టర్ పి.జె.ఎస్. కుమార్, ఎంబీఎ, ఎంకాం విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల రత్న

ఉపాధ్యాయ విద్య ఉత్తమమైంది

గుడివాడ (రాజేంద్రనగర్): ఉపాధ్యాయ విద్య ఎంతో ఉత్తమమైందని, ఉత్తమ భావిభారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకే ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కృష్ణా జిల్లా అధ్యక్షురాలు తుమ్మల రత్న అన్నారు. స్థానిక వికాస్ రెయిన్‌బో స్కూల్‌లో జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలన్నారు. సంఘ అభివృద్ధికి శక్తివంచన లేకుండా శ్రమిస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి. సుందరరామ్, రాష్ట్ర కార్యదర్శి కొమరగిరి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, జిల్లా కోశాధికారి ఆర్. వేణుగోపాల్, జిల్లా గౌరవ అధ్యక్షులు మోహన్‌రావు, అదనపు కార్యదర్శి వి. నాగప్రవీణ్, ఉపాధ్యక్షుడు దండమూడి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి అజ్జా ప్రసాద్, జిల్లా కన్వీనర్ పుట్టి రామచంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షుడు మాదాసు సత్యనారాయణ, సంఘ నాయకులు నిమ్మగడ్డ శివశంకర్, నరసింహారావు, పి.వి.వి. భానుశంకరరావు, సిహెచ్. విజయకుమార్, తోట సత్యనారాయణ, వి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ సండేను విజయవంతం చేయండి

కమిషనర్ ప్రమోద్‌కుమార్

గుడివాడ టౌన్: ప్రజల సంతోషాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం నిర్వహించే హ్యాపీ సండే కార్యక్రమంలో కళాకారులు, విద్యావంతులు, ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ సిబ్బంది, అధికారులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ వర్క్‌లను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. మొక్కల పెంపకంపై ప్రజలకు అవగాహన కల్పించి వార్డుల్లో ట్రీ ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. సుమారు 5 వేల ట్రీగార్డ్‌లు రానున్నాయని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలన్నారు. తాగునీటి సరఫరాపై ఫిర్యాదులు అందుతున్నాయని, తాగునీటి సమస్య లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఇక నుంచి ఈ ఆఫీస్ ద్వారానే పాలనా వ్యవహారాలు నడుస్తాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, ఎంఈ కెఆర్‌సి చౌదరి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో ఆనంద ఆదివారం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయంలో కొసరాజు బాపయ్యచౌదరి గ్రామ సభావేదికలో ఆనంద ఆదివారం నిర్వహించనున్నట్టు గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.టి.వి. రమణ తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలగాలి



గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్‌పై జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న జిల్లా జడ్జి జి. వల్లభనాయుడు

గుడ్లవల్లేరు: ర్యాగింగ్ విష సంస్కృతని, కళాశాలల్లో విలువలతో కూడిన స్నేహపూర్వక వాతావరణం ఉండడం ఎంతో అవసరమని జిల్లా అదనపు జడ్జి జి. వల్లభనాయుడు అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సాయంత్రం ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు సోదరభావంతో మెలగాలని కోరారు. ఇతర విద్యార్థుల మనోభావాలను కించపరిచే ఎటువంటి మాటలైనా, చేష్టలైనా నేరం కిందకే వస్తాయని, ర్యాగింగ్ చేస్తూ, లేదా ర్యాగింగ్ చేస్తున్న వారికి సహకరిస్తూ పట్టుబడిన వారికి ఆరు నెలల నుంచి చేసిన నేర తీవ్రతను బట్టి మరణశిక్ష వరకు వేసే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఏ మాత్రం ర్యాగింగ్‌కు పాల్పడినా కనీసం ఆరు నెలలు శిక్ష తప్పనిసరి అని, ఆరు నెలల శిక్ష అనంతరం శిక్షపడిన విద్యార్థిని తిరిగి ఏ కళాశాలలోను చేర్చుకోరని ఆయన తెలిపారు. న్యాయ వ్యవస్థ ప్రజల ముంగిటికి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, న్యాయమూర్తులే పల్లెపల్లెకు వెళ్ళి న్యాయ వ్యవస్థపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మాధవరావు, ప్రిన్సిపల్ సివిల్ జూనియర్ జడ్జి శ్రీనివాసబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవిందరాజుశ్రీనివాస్, పీపీ చాపరాల రాజశేఖర్, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నాగేశ్వరరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రవీంద్రబాబు, యాజమాన్య సలహాదారు డాక్టర్ ఎస్.ఆర్.కె. రెడ్డి, ప్రముఖ న్యాయవాది మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏ వయస్సు వారికైనా గుండెజబ్బులు



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ మహేష్, డాక్టర్ పొట్లూరి

గుడివాడ టౌన్: హృద్రోగం అనేది వయస్సుతో సంబంధం లేకుండా వస్తుందని, గుండెజబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని డీఎస్పీ పి. మహేష్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ, కాంత్ ఫౌండేషన్ తానా యుఎస్‌ఎ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఐఎంఎ హాల్‌లో నిర్వహించిన రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బుల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డీఎస్పీ ప్రారంభించి మాట్లాడుతూ తీసుకునే ఆహారంలో వచ్చే మార్పులవల్ల చిన్న వయస్సులోనే గుండె జబ్బులు వస్తున్నాయని, ముందుగానే వాటిని గర్తించి శస్త్ర చికిత్సలు చేయించుకోవాలన్నారు. అత్యంత ఖరీదైన వైద్యాన్ని కాంత్ ఫౌండేషన్ ఐఎంఎ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచిత వైద్య పరీక్షలు, మందులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొట్లూరి గంగాధరరావు మాట్లాడుతూ గుండె జబ్బులు వచ్చిన వారిలో నూటికి 40 శాతం మంది 40 ఏళ్ళ వయస్సు లోపు వారే నన్నారు. గ్యాస్ నొప్పి అని అశ్రద్ధ చేసే వారు చాలా మంది ఉన్నారని, అలా భావించకుండా తక్షణం వైద్యపరీక్షలు నిర్వహించుకుంటే ఉపశమనం కలుగుతుందన్నారు. వల్లేపల్లి మోహన్‌రావు మాట్లాడుతూ ఎక్కడో దూర ప్రాంతాల్లో పేదలకు సేవలు అందించే బదులు సొంత ఊళ్ళోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే ఆత్మసంతృప్తి ఉంటుందన్నారు. లయన్స్ క్లబ్ నేత ఎన్ ప్రభాకరరావు మాట్లాడారు. అనంతరం 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రమేష్ హాస్పిటల్స్ విజయవాడ వైద్యులు అమర్‌కాంత్ రాజు, శ్రీధర్‌రెడ్డి, కోటేశ్వరరావు, పిఆర్‌వోలు, ఎకో టెక్నీషియన్స్, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రమణమూర్తి, ఎ. రంగారావు, సభ్యులు వై.వి. కృష్ణారావు, అడబాల అప్పారావు, ఎన్ శివశంకర్, ఎకెసి ఛటర్జీ, ఎంఎస్సీ బోస్, మాగంటి సీతయ్య, సారథి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

గుడివాడ (రాజేంద్రనగర్): పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని నారాయణ పాఠశాల డీన్ సురేష్ అన్నారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని నారాయణ పాఠశాల విద్యార్థులు శనివారం మానవహారంగా ఏర్పడి పురవీధుల్లో పర్యావరణ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థుల ద్వారా మొక్కలు ప్రతి ఒక్కరికి పంచిపెడుతూ, వీధి, ప్రధాన కూడళ్ళలో మొక్కలు నాటించామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్లడ్ గ్రూప్ తప్పక తెలుసుకోవాలి

గుడివాడ (రాజేంద్రనగర్): ప్రతి ఒక్కరూ వారి బ్లడ్ గ్రూప్‌ను తెలుసుకొని ఉండడం అత్యంత ఆవశ్యకమని కేటీఆర్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కె.బి. సుజాత అన్నారు. స్థానిక కళాశాల ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్, ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థినిలకు బ్లడ్‌గ్రూప్ పరీక్షలు శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తాన్ని అందించాలన్నా, భవిష్యత్‌లో ఏ అవసరం అయినా మనకు రక్తం కావాలన్నా గ్రూపు తెలిసి ఉండడం అనివార్యమన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం ఆక్వా హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ జి. ప్రకాష్, టి. సాయి బృందం విద్యార్థినిలకు రక్తపరీక్ష నిర్వహించారు. కార్యక్రమాల్లో ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ ఎ.వి.వి. మల్లేశ్వరమ్మ, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ ఎన్. నీలాంబకుమార్ పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

గుడివాడ రూరల్: మండలంలోని కల్వపూడి అగ్రహారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బి. శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ పిల్లలు, వారి తల్లులు పాల్గొన్నారు.

నందివాడలో...

నందివాడ: తల్లిపాలు బిడ్డలకు శ్రేష్టమని, పిల్లలకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నారు. తమిరిశ గ్రామంలోని 723 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం శనివారం నిర్వహించారు.

What was the time taken by car..


QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
(1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465
2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
(1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894
3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$ = ?
(1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45
4. $\frac{1}{7}$(6785.2 ÷ 9.999 × 9.5 + 8967.89 ÷ 9)=?
(1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785
5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
(1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	**P**	**Q**
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
(1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
(5) None of these
7. What was the time taken by Car Q on Wednesday?
(1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
(5) None of these
8. What was the average time taken by Car P in all the five days?
(1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
(5) None of these
9. What was the average distance travelled by Car P and Q on Thursday?
(1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
(5) None of these
10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
(1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
(5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
(1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220
12. 50 44 52 80 134 220 ?
(1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324
13. 1115 608 355 229 166.5 ?
(1) 134.50 (2) 135 (3) 135.30
(4) 135.75 (5) None of these
14. 220 219 223 196 212 (?)
(1) 138 (2) 87 (3) 127 (4) 327
(5) None of these
15. 62 74 98 134 182 ?
(1) 232 (2) 233 (3) 222 (4) 223
(5) None of these
16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
(1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
(5) None of these
17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000 respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
(1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
(5) None of these
18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
(1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
(3) 12 litres/min (4) 16 litres/min
(5) $\frac{27}{2}$ litres/min



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
$\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? = 60$
⇒ 175 – 320 + ? = 60
⇒ ? = 320 + 60 – 175 = 205
2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
$\Rightarrow ? \approx 7839 \div \frac{7}{100} \times 880 + 618$
$= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
= 127.25 + 618 = 745.25 ≈ 744
3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
= 50 × 27 ÷ 30 = 45
4. (2) $\frac{1}{7}$(6785.2 ÷ 9.999 × 9.5 + 8967.89 ÷ 9)
$\approx \frac{1}{7}$(6785 ÷ 10×10 + 8968 ÷ 9)
$= \frac{1}{7}$(6785 +996.44)
$= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$
5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11$
$= ?^2$
$\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$
$\Rightarrow ?^2 = 720 + 123 + 2002$
$\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time $= \frac{90}{18}$ = 5 hrs.
7. (1) Required time $= \frac{160}{10}$ = 16 hrs.
8. (2) Required average
$= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
$= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5}$ = 21 hrs.
9. (4) Required average
$= \frac{120 + 180}{2} = \frac{300}{2}$ = 150 km
10. (2) Required difference
$= \frac{160}{10} - \frac{90}{18}$ = 16 – 5 = 11 hrs.

(11-15) :

11. (2) The number series is :
16 37 75 140 **247** 416
+21 +38 +65 +107 +169
+17 +27 +42 +62
+10 +15 +20
12. (1) The number series is :
$1^3 + 7^2 = 50$
$2^3 + 6^2 = 44$
$3^3 + 5^2 = 52$
$4^3 + 4^2 = 80$
$5^3 + 3^2 = 134$
$6^3 + 2^2 = 220$
$7^3 + 1^2 =$ **344**
13. (4) The number series is :
1115 608 355 229 166.5 **135.75**
–507 –253 –126 –62.5 –30.75
+254 +127 +63.5 +31.75
14. (2) The number series is :
$220 + (1)^3 = 219$
$219 + (2)^3 = 223$
$223 + (-3)^3 = 196$
$196 + (4)^3 = 212$
$212 + (-5)^3 =$ **87**
15. (5) The number series is :
62 + 12 = 74
74 + (12 × 2) = 98
98 + (12 × 3) = 134
134 + (12 × 4) = 182
182 + (12 × 5) = **242**
16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
∴ Amount of milk = 40 litre & water = 16 litre
He replaces 21 litre milk and water mixture.
Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
New amount of milk = (40 – 15) = 25 litre
New amount of water = (16 – 6) = 10 litre
He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
Amount of milk added = 9 litre
Amount of water added = 6 litre
Amount of honey added = 6 litre
New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre.
It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8
⇒ ak = 2 litre & bk = 2 litre
⇒ $a : b$ = 1 : 1
17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
Total amount $= \frac{61}{25} \times 15000$ = ₹ 36600
Share of Deepak in profit $= \frac{6}{61} \times 36600$
= ₹ 3600
18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
⇒ 8(2a – b) = 60
$\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)
Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
Thus, the flow rate of outlet becomes greater than the inlet.
$\Rightarrow 1.5\,b \geq 2\,a$
$\Rightarrow b \geq \frac{4a}{3}$
Thus, minimum $b = \frac{4a}{3}$
Substituting in equation (i)
$\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
$\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
$\Rightarrow a = \frac{45}{4}$ litres/min
$= 4 \times \frac{45}{12}$ = 15 litres/min
Thus, $b = \frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్ఏఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ

అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.

డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీ రింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్

అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజిఎన్ఆర్ఇజిఏ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఏ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.

మొత్తం ఖాళీలు: 77

పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8

అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి

వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 50

పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2

అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఏ/ బిసిఏ

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: www.railtelindia.com

ప్రవేశం

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.

సీట్ల సంఖ్య: 100

అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.

జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017

దరఖాస్తు ఫీజు: రూ.300

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017

వెబ్‌సైట్: www.gitam.edu

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : ఫిదా
విజయలక్ష్మి : నక్షత్రం
మాగంటి : గౌతమ్‌నంద

ముదినేపల్లి
పూర్ణిమ : గౌతమ్‌నంద

శ్యామలాంబ అమ్మవారి దర్శనం నిలిపివేత రేపు

కైకలూరు: సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 7వ తేదీన కైకలూరు ప్రాంతంలోని పలు ఆలయాల్లో దర్శనం నిలిపివేస్తున్నట్లు గ్రూపు దేవాలయాల మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. 7వ తేదీ సాయంత్రం నుంచి కైకలూరు శ్యామలాంబ అమ్మవారు ఆలయం, వెంకటేశ్వరస్వామి, వరహాపట్నం లక్ష్మీనరసింహస్వామి, ఆటపాక కనకలింగేశ్వరస్వామి ఆలయాల్లో దర్శనం నిలిపివేసి 8వ తేదీ సాయంత్రం 5 గంటల పునఃదర్శనం ప్రారంభించబడునని తెలిపారు. భక్తులు గమనించి సహకరించాలని కోరారు.

అసౌకర్యాల నిలయం 'ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి'


పెదగొన్నూరులో సౌకర్యాలు లేని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి

ముదినేపల్లి : ముదినేపల్లి మండలం పెదగొన్నూరులోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి అసౌకర్యాల నిలయంగా తయారైంది. ఏళ్ల తరబడి ఆసుపత్రిలో సిబ్బందికి, రోగులకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రజాప్రతినిధులు కాని, ఆయుష్ శాఖాధికారులుగాని పట్టించుకున్న పాపానపోలేదు. గ్రామంలో 1970లో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఏర్పాటు చేసి భవనాన్ని నిర్మించారేకాని ఆసుపత్రిలో ఎటువంటి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయలేదు. చివరికి గ్రామంలోని ప్రధాన రహదారి నుంచి ఆసుపత్రికి వెళ్లేందుకు సరైన రహదారి కూడా ఏర్పాటు చేయలేకపోయారు. తొలుత సమితి ఆధ్వర్యంలో ఉన్న ఈ ఆసుపత్రులను 1995లో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయినప్పటికీ ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వపరంగా ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు. ఆసుపత్రి భవనంలో అప్పటినుంచి విద్యుత్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయకపోవడంతో సిబ్బంది తీవ్ర అసౌకార్యానికి గురవుతున్నారు. ఆసుపత్రిలో ఎక్కువగా మహిళా ఉద్యోగులో విధులు నిర్వహిస్తున్నప్పటికీ వారికి ఇప్పటి వరకు మరుగుదొడ్ల సౌకర్యం కూడా ఏర్పాటుచేయలేకపోయారు. దీంతో మహిళా ఉద్యోగులు టాయిలెట్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. భవనంలో గర్భిణులను పరీక్షించేందుకు ఏర్పాటు చేసిన గదిలో కూడా సౌకర్యాలు లేవు. విద్యుత్‌లేక ఫ్యాన్‌ల సౌకర్యం ఏర్పాటు చేయలేకపోవడంతో వైద్యాధికారులు, సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అయుష్‌శాఖ ఏలూరు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ నియంత్రణలో ఉన్న ఈ ఆసుపత్రిని అధికారులు ఎన్నోసార్లు సందర్శించి వెళ్లడమే తప్ప కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదు. ఆదర్శ గ్రామంగా ఎంపికైన పెదగొన్నూరు ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి నిర్లక్ష్యం నీడన ఉండడంపై పలువురు విమర్శిస్తున్నారు. ఆసుపత్రిలో నిత్యం సగటున 40 నుంచి 50 వరకు రోగుల ఓపీ ఉన్నప్పటికీ ఈ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లిప్త ధోరణిని అవలంబిస్తున్నారు.

'ఉపాధి హామీ'లో ఎక్కువ పనిదినాలు కల్పించాలి


సమావేశంలో మాట్లాడుతున్న గురుమూర్తి

కైకలూరు: ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉపాధి హామీ పథకం పనిదినాలను కల్పించ కపోతే ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకుంటామని ఉపాధిహామీ మండలి డైరెక్టర్ వీరంకి గురుమూర్తి హెచ్చరించారు. కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్, సీనియర్ మేట్లు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రణాళికబద్ధంగా కూలీలకు ఉపాధిహామీ పథకం ద్వారా పనులను కల్పించాలని, అనేక గ్రామాల్లో పనిదినాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ప్రధానంగా గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేరి చేసి వర్మికంపోస్టులు, శ్మశానాల అభివృద్ధి, స్కూల్ క్రీడాప్రాంగణాలు అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ. 12,893 కోట్లు కేటాయిస్తుందని, వీటిలో రూ. 7 వేల కోట్లు కేంద్రప్రభుత్వం, మిగిలినవి రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం మ్యాచింగ్ నిధులను అందజేస్తుందని, 2 వేల జనాభా ఉంటే 20 శాతం ప్రజల వాటా, 5 వేల జనాభా ఉంటే 30 శాతం, ఆపైబడి ఉంటే 50 శాతం ప్రజలు చెల్లిస్తే పూర్తిస్థాయిలో నిధులు వస్తాయని, వాటి ద్వారా సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మాణం చేయాలన్నారు. 5 వేల పైబడి జనాభా గల గ్రామాలకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్‌ల నిర్మాణం కొరకు నిధులను కేటాయిస్తామన్నారు. గ్రామాల్లో దాతలకు కొదవ ఉండదని, స్థానికంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే వారి సహకారంతో గ్రామాభివృద్ధి చేయవచ్చని అన్నారు. కొల్లేరు ప్రాంతంలో ఉపాధిహామీ పథక పనులను కల్పించేందుకు పంచాయతీరాజ్‌శాఖ మంత్రి నారా లోకేశ్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. సమావేశంలో డ్వామా ఏపీడీ హేమంతకుమారి, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు తగదు

కలిదిండి : ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధ్యక్షుడు జగన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని కలిదిండి మార్కెట్‌యార్డు ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాస్‌చౌదరి అన్నారు. శనివారం కలిదిండిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిని కంత్రీ మంత్రి అంటూ అప్రజాస్వామిక భాషలో విమర్శించడమే కాక నడిరోడ్డుపై కాల్చివేయాలంటూ చేసిన వ్యాఖ్యలు ఆయనలోని ఫ్యాక్షనిజం బయటపడిందన్నారు. మానసిక రోగిగా మారి వ్యక్తిగత విమర్శలకు పోతే ప్రజలు సహించరని, నంద్యాల ఎన్నికల్లో వైసీపీని ఓడించి తగిన గుణపాఠం చెబుతారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రజలకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



ప్రజాసన్నిహిత పోలీస్ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రవికుమార్

కైకలూరు: గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లేకుంటే కేసుల్లో ఇరుక్కునే ప్రమాదాలు ఉన్నాయని కైకలూరు సీఐ వి. రవికుమార్ అన్నారు. కైకలూరు మండలం చటాకాయ గ్రామంలో శనివారం ప్రజాసన్నిహిత పోలీస్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ప్రజలు, పోలీసులు మమేకమై పలు కేసులు చట్టాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గతంలో కొల్లేరు గ్రామాల్లో, ఇతర ప్రాంతాల్లో నమోదైన కేసుల వివరాలను వివరించారు. క్రికెట్ బెట్టింగ్‌లు, కోడి పందేలు, ప్రైవేట్ సెటిల్‌మెంట్లు నిర్వహించరాదని, వీటి వలన కేసులు నమోదవుతాయని, రెండుసార్లు కేసుల్లో ఇరుక్కుంటే వారిపై రౌడీషీట్లను ఓపెన్ చేస్తామన్నారు. గతంలో కొల్లేరు గ్రామాల్లో పేకాట, కోడి పందాలపై దాడి చేస్తే పోలీసులతో వివాదానికి దిగడం వలన వారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో మద్యం బెల్టు షాపు ఉండకూడదని, పెద్దలు వారి ఇష్టాను సారంగా పంచాయతీలు నిర్వహిస్తే వారిపై అనేక చట్టపరమైన కేసులు నమోదు చేయవచ్చని హెచ్చరించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై సీహెచ్ రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రొయ్య పిల్లలను చెరువుల్లో వదిలే ముందు మెలకువలు పాటించాలి


గణపతి

కలిదిండి : రొయ్య పిల్లలను చెరువులో వదులుతున్నప్పుడు మెలకువలను పాటించాలని మత్స్య శాఖాభివృద్ధి అధికారి గణపతి తెలిపారు. చెరువులో ఉన్న వ్యర్ధ పదార్ధాలను తొలగించి ఎకరానికి అగ్రికల్చరల్ లైన్ ఒక బస్తా వాడాలన్నారు. వర్మి కంపోస్టు ఒక టన్ను వేయాలన్నారు. చెరువులో ఒక అడుగునీరు తోడిన తరువాత ప్లాంటిన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ప్రో బయోటిక్స్ ఎకరానికి కిలో చొప్పున వాడాలని, రొయ్యల పిల్లలను వదలడానికి చెరువులో కనీసం మూడడుగుల నీరు ఉండాలన్నారు. నీటి గుణగణాలను పరీక్ష చేసి అందులో ప్లాంటిన్ సమతుల్యతను నిర్ధారించుకొని రొయ్య పిల్లలను చెరువులో వదులుకుంటే అధిక దిగుబడులు వస్తాయని ఆయన వివరించారు.

తల్లిపాల వారోత్సవాలు

మండవల్లి: మండవల్లి మండలంలో ఇంగిలిపాకలంక, భైరవపట్నం గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఈ వారోత్సవాలను నిర్వహించారు. గర్భిణులు పిల్లల తల్లులు తీసుకోవాల్సిన జాగ్రతలు, ఆహారంలో పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కలిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఇంగిలిపాకలంక గ్రామంలో జరిగిన ర్యాలీలో గ్రామసర్పంచ్ మోరు వెంకటరమణ, భైరవపట్నంలో పంచాయతీ కార్యదర్శి యార్లగడ్డ శ్యామ్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

● కైకలూరు: కైకలూరు తొమ్మిదో వార్డులో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. వైద్యఆరోగ్య శాఖ, అంగన్‌వాడీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆ ప్రాంత గర్భిణులకు, బాలింతలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల యొక్క విశిష్టతను వారికి వివరించారు. తల్లిపాలలో సంపూర్ణ పోషకవిలువలు ఉంటాయని, వాటి ద్వారా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఏవి రమణ, ఏఎన్‌ఎంలు కె. ప్రమీలారాణి, కె. ఏసుప్రేమ, ఆశావర్కర్ కొమ్ము దేబోరా తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరిస్తాం


పసలపూడి రెవెన్యూ సదస్సులో ఫిర్యాదులను స్వీకరిస్తున్న తహసీల్దార్ మధుసూదనరావు

మండవల్లి: రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ పరమైన సమస్యలను తక్షణమే పరిష్కారించాలని, అధికారులు అంకిత భావంతో రైతుల సమస్యలపై దృష్టి సారించాలని మండవల్లి తహసీల్దార్ మధుసూదనరావు ఆదేశించారు. మండవల్లి మండలం పసలపూడి, పుట్లచెరువు గ్రామాల్లో మీ ఇంటికి-మీ భూమి రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతుల సమస్యలపై రెవెన్యూశాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ ఆదేశాలను విధిగా అమలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ ఆంజనేయులు, పలసపూడి, పుట్లచెరువు సర్పంచ్‌లు, రెవెన్యూశాఖాధికారులు పాల్గొన్నారు.

బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్‌ల అందజేత

కైకలూరు: ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు జరిగితే ప్రభుత్వం అనేక రకాలుగా ప్రోత్సాహాలను అందజేస్తుందని శీతనపల్లి వైద్యాధికారి శంకర్ అన్నారు. శనివారం కైకలూరు మండలం శీతనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత రెండు రోజులుగా జరిగిన ప్రసవాల బాలింతలకు ఎన్టీఆర్ బేబీకిట్‌లను అందజేశారు. పుట్టిన శిశువులకు జీరో డోస్, ఇతర వ్యాక్సిన్‌లను అందించారు. శిశుసంరక్షణ యోజన పథకం ద్వారా ప్రభుత్వం నుంచి అందే నగదును అందజేసి తల్లిబిడ్డల ఎక్స్‌ప్రెస్‌లో వారి ఇళ్లకు చేర్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా శీతనపల్లి వైద్యశాలలో డెలివరీలు జరగడం లేదని గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించేందుకు అన్ని రకాల వసతులను కల్పించినట్లు తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బాలింతలకు తల్లిపాల విశిష్టతను వివరించామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవోలు కె. అప్పారావు, ఈ. రవికుమార్, సూపర్‌వైజర్లు బాబూరావు, ఫార్మాసిస్టులు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్‌లను అందజేస్తున్న డాక్టర్ శంకర్

దేవస్థాన కార్యనిర్వహణాధికారిపై ఎమ్మెల్యే ఆగ్రహం

పామర్రు : వేణుగోపాలస్వామి దేవస్థాన మేనేజర్ బీరం మధుసూదనరావుపై ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవస్థాన అభివృద్ధి, పునర్నిర్మాణాలకు సంబంధించిన వివరాలు తనకు తెలుపకుండా, వాల్‌పోస్టర్లు ఆవిష్కరించడమేమిటని ప్రశ్నించారు. దేవస్థాన పునర్నిర్మాణానికి అభివృద్ధి కమిటీ నియామకం ఎప్పుడు జరిగిందని ప్రశ్నించడంతో మౌనందాల్చాడు. దేవస్థానానికి చెందిన 8 ఎకరాల భూమిని నామమాత్రపు ధరకు కట్టబెట్టారని టీడీపీ నాయకులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ భూమి లీజుకు సంబంధించిన వివరాలన్నీ తనకు పూర్తి సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

పట్టా భూములు ఆన్‌లైన్‌లో పోరంబోకుగా..

● మీ ఇంటికి మీ భూమిలో రైతులు ● మార్చడం కుదరదు : తహసీల్దార్ భద్రు



దేవరపల్లిలో రైతు నుంచి అర్జీ తీసుకుంటున్న తహసీల్దార్ భద్రు

దేవరపల్లి(తోట్లవల్లూరు) : పోరంబోకు భూములను ఆన్‌లైన్‌లో పట్టా భూములుగా మార్చటం కుదరదని తహసీల్దార్ జి.భద్రు అన్నారు. దేవరపల్లి పంచాయితీ వద్ద శనివారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభ నిర్వహించారు. జంగా శివశేషిరెడ్డి అనేరైతు తమ పట్టా భూముల వివరాలు ఆన్‌లైన్‌లో పోరంబోకు భూములుగా వస్తోందని గ్రామ సభలో అర్జీ అందజేశారు. సర్వేనెంబర్ 253లోని భూములకు 30 సంవత్సరాల క్రితం పట్టాదారు పాసుపుస్త కాలు ఇచ్చారని, ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఉన్నాయని శివశేషిరెడ్డి చూపారు. ఆన్‌లైన్‌లో పోరంబోకు భూమి స్థానంలో పట్టాభూమి అని చేర్చాలని రైతు కోరాడు. దీనిని మార్చలేమని తహసీల్దార్ అన్నారు. ఇలాంటి సమస్యలను రైతులు గ్రామసభ దృష్టికి తెచ్చారు. గ్రామసభలో సర్వేయర్ ఏడుకొండలు, ఆర్‌ఐ ప్రసాద్, వీఆర్వోలు యు.కిషోర్ కుమార్, బి.నాగేశ్వరరావు, వెంకట్రామయ్య, వెంకటేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యుడు కొల్లి శ్రీనివాసరెడ్డి, దేవాదాయశాఖ ప్రతినిధి పి.అప్పన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



జురువరంలో పాస్‌బుక్ అందజేస్తున్న తహసీల్దార్ పద్మాకుమారి

రికార్డుల్లో సరిచేయించుకోండి

పామర్రు : జురువరంలో శనివారం మీ ఇంటికి మీ భూమి నిర్వహించారు. తహసీల్దార్ ఎం.పద్మాకుమారి మాట్లాడుతూ రైతులు సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. భూమిపై ప్రభుత్వ రికార్డుల్లో నమోదును పరిశీలించుకుని సరిచేసుకోవాలన్నారు. సంబంధిత పత్రాలలో మార్పులు, చేర్పులు కావాలంటే తగు ఆధారాలు సమర్పించి సరిచేసు కోవాలన్నారు. పట్టాదారు పాస్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్ను నాగమురళి, సహకార సంఘాధ్యక్షుడు జన్ను శోభన్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ నాగభూషణం. సర్వేయర్ మధుసూదనరావు, ఆర్‌ఐ ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంతో ప్రయోజనం

పమిడిముక్కల: భూ సంబంధమైన సమస్యలు పరిష్కరించుకునేందుకు మీ ఇంటికి మీభూమి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జి. విక్టర్‌బాబు కోరారు. అగినపర్రు, మామిళ్ళపల్లిల్లో శనివారం గ్రామసభలు జరిగాయి. పలువురు రైతులు అర్జీలను అందజేశారు. సర్పంచ్‌లు, ఆర్‌ఐ పద్మప్రియ, సర్వేయర్ హుమాయూన్‌బేగ్ పాల్గొన్నారు.

చక్కటి పరిష్కార వేదిక

కోసూరు (కూచిపూడి): రైతు సమస్యలకు చక్కటి పరిష్కార వేదిక రెవెన్యూ గ్రామసభలని తహసీల్దార్ రామానాయక్ అన్నారు. రైతు సేవలో భాగంగా శనివారం కోసూరు, పెదముత్తేవి గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు వారి భూమికి సంబంధించిన సమస్యలను ఈ గ్రామసభల ద్వారా పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. పట్టాదారుపాసుపుస్తకాలు, అడంగల్‌లో సవరణలు తదితర సమస్యలపై అర్జీలు అందించాల్సిందిగా కోరారు. ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, కోసూరుసర్పంచ్ చిందా నాగేశ్వరరాజు, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

40 అర్జీల అందజేత

పెదపారుపూడి : భూ సమస్యల పరిష్కారం కోసం మీ ఇంటికి మీ భూమిని ప్రభుత్వం నిర్వహిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం.డి.ఎం.ఎ. ఆదిల్ అన్నారు. ఈదులమద్దాలి, చినపారుపూడిలో గ్రామసభలు శనివారం జరిగాయి. రైతులు భూ సమస్యలపై 40 అర్జీలను అందజేశారు. పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఆదిల్ మాట్లాడుతూ భూ రికార్డుల్లో ఏమైనా తప్పులుంటే సవరణ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మీ భూమి వెబ్‌సైట్‌లో భూమి వివరాలను పరిశీలించుకోవాలన్నారు. రైతులందరూ భూ వివరాలను ఆధార్ నమోదుతో అనుసంధానం చేయాలన్నారు.



కోసూరులో రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

సర్పంచ్‌లు ఆచంట శ్రీదేవి, చోరగుడి అనిత, వీఆర్వోలు అజయ్‌కుమార్, బాషా, సుబ్బారావు, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.



ఈదులమద్దాలిలో అర్జీ తీసుకుంటున్న తహసీల్దార్ ఆదిల్

శ్రీమహాలక్ష్మికి విశేష పూజలు

మంటాడ (పమిడిముక్కల): మంటాడలోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీమహలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. శనివారం సాయంత్రం శ్రీమహలక్ష్మికి విశేష పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారి దర్శించుకున్నారు.

ఆలయం మూసివేత రేపు

పామర్రు : ఉండ్రపూడి పోలవరం క్రాస్ రోడ్‌లోని శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానాన్ని గ్రహణం సందర్భంగా ఈ నెల 7వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి మూసివేస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి సలాది వెంకటసుబ్బారావు తెలిపారు. ఎనిమిదో తేదీ ఉదయం 4 గంటల నుంచి తిరిగి తెరుస్తామన్నారు.

సమయపాలన పాటించాలి

పామర్రు: ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఈవో పి.విజయలక్ష్మి అన్నారు. విద్యా వనరుల కేంద్రంలో శనివారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల్లో 17మంది మండలం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్ళగా, 25 మంది ఇక్కడకు వచ్చారన్నారు. ప్రభుత్వం అందచేసిన స్పోర్ట్స్ కిట్లను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కె.వి.వి.ప్రసాదరావు, ఎస్.రాజ్‌కుమార్, వై.మృదుల, కె.శ్రీనివాసరావు, కె.రామలక్ష్మి పాల్గొన్నారు.

వ్యాఖ్యలతో జగన్ నేర ప్రవృత్తి స్పష్టం

పెదపారుపూడి : చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలతో జగన్ తన నేర ప్రవృత్తిని బయటపెట్టుకున్నాడని మండల టీడీపీ అధ్యక్షుడు సూరపనేని రమణబాబు అన్నారు. పెదపారుపూడిలోని ఆయన స్వగృహంలో శనివారం మాట్లాడుతూ జగన్‌లాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడు కూడా చూడలేదన్నారు. ఎన్నికల సంఘం సుమోటోగా తీసుకుని జగన్‌పై కేసు నమోదు చేయాలన్నారు. సమావేశంలో ఎంపీపీ పునుకొల్లు వెంకటప్రసాద్(పాపాయి), నీటి సంఘం అధ్యక్షుడు కొల్లి రమణ, దూళ్ళ జమ్మీబాబు, సర్పంచ్ నాగదేశి దయమంతిరాజు, చంద్రశేఖర్, అశోక్, రమేష్, మువ్వా రమణ, చలపతిరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ఖండన

పమిడిముక్కల: సీఎం చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలను మండల టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. వీరంకిలాకులో శనివారం సమావేశం నిర్వహించారు. సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఘైనేని వెంకటనరేంద్ర మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబును కోటికొచ్చినట్లుగా దూషించడం తగదన్నారు. జడ్పీటీసీ సభ్యుడు మోటూరు వెంకటసుబ్బయ్య, ఎంపీపీ మెరసనమెట్ల దుర్గమ్మ, జిల్లా మైనారిటీ నేత అలీ, ప్రధాన కార్యదర్శి కొల్లూరి బాబ్జి పాల్గొన్నారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వృద్ధుల డిపాజిట్లపై బ్యాంక్‌లు వడ్డీరేటు పెంచాలి



మాట్లాడుతున్న సూర్యనారాయణ

పామర్రు : వృద్ధులు బ్యాంక్‌ల్లో వేసిన డిపాజిట్లపై వడ్డీ రేటును 2 శాతం పెంచాలని సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘాధ్యక్షుడు చిమటా సూర్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. సంఘ సర్వసభ్య సమావేశం శనివారం కార్యాలయంలో జరిగింది. రైల్వే చార్జీల్లో మహిళలకు ఇస్తున్న సగం రాయితీ పురుషులకు ఇవ్వాలని, ప్రతి బోగీలో వృద్ధులకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించాలని తదితర తీర్మానాలను చేశారు.వీరవజ్రారావు, సంగం సుబ్బారెడ్డి, జొన్నా జనార్ద నరావు, వేంపాటి కనకలింగేశ్వరరావు, కొల్లి సత్యనారా యణరెడ్డి, వెన్నా కుటుంబరావు, గాంధిరెడ్డి, బోసు పాల్గొన్నారు.

'ద్రోణవల్లి'కి ఘన నివాళి

మామిళ్ళపల్లి (పమిడిముక్కల): పేదలకోసం సర్వం త్యాగం చేసిన వ్యక్తి ద్రోణవల్లి అని పలువురు వామపక్ష నాయకులు అన్నారు. మామిళ్ళపల్లిలో ద్రోణవల్లి సత్యప్రసాద్ వర్ధంతి శనివారం జరిగింది. ఆయన స్మారకస్థూపం వద్ద వామపక్ష నాయకులు నివాళులర్పించారు. సీపీఐ నాయకుడు బాలకృష్ణ మాట్లాడుతూ ద్రోణవల్లి అస్తులను ఉద్యమాల కోసం ఖర్చుచేశాడన్నారు.

బెల్టుషాపు నిర్వాహకుల బైండోవర్

పామర్రు : బెల్ట్ షాపుల నిర్వాహకులపై శనివారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. గతంలో బెల్ట్ షాపులను నిర్వహించిన నలుగురిని తహసీల్దార్ ఎం. పద్మాకుమారి సమక్షంలో హాజరు పరచగా బైండోవర్ కేసులు నమోదు చేశారు. మద్యం విక్రయిస్తే రూ.50 వేలు జరిమానా, జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై లక్ష్మి, రెవెన్యూ అధికార్లు పాల్గొన్నారు.



బైండోవర్ కేసులు నమోదు చేస్తున్న తహసీల్దార్ పద్మాకుమారి

ల్యాప్‌టాప్, పుస్తకాలు బహూకరణ

పెదసనగల్లు (కూచిపూడి): పెదసనగల్లు మాతృభూమి శ్రేయోసంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలకు రూ.38 వేల విలువ గల ల్యాప్‌టాప్‌ను, విద్యార్థులకు రూ.45 వేల విలువ గల పుస్తకాలు, విద్యా ఉపకరణాలు శ్రేయోసంఘం సభ్యులు శనివారం అందజేశారు. శ్రేయోసంఘం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అతిథులు అభినందించారు. కార్యక్రమంలో సూరపనేని రాంబాబు, శ్రీవిద్య, సూరపనేని పద్మకిరణ్, సూరపనేని నీల్‌కాంత్, శిరీష, సూరపనేని రాఘవేంద్రరావు, జయలక్ష్మి, రామతులసీదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరిదేవి తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో సినిమాలు

శివరామ: నక్షత్రం

గగన్‌మహల్ : సముద్రంలో దొంగల వేట

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు టమాట 34.00, వంగ 32.00, బెండ 13.00, పచ్చిమిర్చి 32.00, కాకర 16.00, బీర 9.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 14.00, క్యారెట్ 53.00, దొండ 15.00, బంగాళాదుంప 17.00, ఉల్లిపాయలు 22.00, గోరుచిక్కుళ్ళు 20.00, దోస 18.00, సొర 8/7.00, పొట్ల 12/10.00, అరటి 7/6.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 28.00, చామదుంప 28.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, కాప్సికం 46.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

రోజా.. నోరు అదుపులో ఉంచుకో

నంద్యాలలో టీడీపీదే విజయం : ఎమ్మెల్యే కల్పన

పామర్రు : నంద్యాల ఉపఎన్నికలో టీడీపీదే విజయమని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. పామర్రు టీడీపీ కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధిని చూడలేని వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడు తున్నారన్నారు. మంత్రి అఖిల ప్రియపై రోజా దిగజారుడు వ్యాఖ్యలు మహిళాలోకాన్ని బాధించేలా ఉన్నాయన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన అఖిల ప్రియను సాటి మహిళగా కూడా గౌరవించలేని రోజా నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేదిలేదన్నారు. భూమా దంపతులు వైసీపీకు ఎనలేని సేవ చేశారన్నారు. అపార రాజకీయాను భవమున్న సీఎం చంద్రబాబును దుర్భాషలా డుతూ జగన్ తన ఫ్యాక్షన్ మనస్తత్వాన్ని బయటపెట్టుకున్నారన్నారు. ప్రతిపక్షంలోనే ఉండి ఇలా బెదిరింపులకు దిగుతున్న జగన్ వైఖరిని ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. తెలుగుదేశంలో ఉండి వైఎస్‌తో ఒప్పందం కుదుర్చుకుని, అనంతరం వైసీపీలో చేరిన రోజా పార్టీలు మారారంటూ ఇతరులను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. డ్వాక్రా, రైతు రుణమాఫీలను చూసి సహించలేని వైసీపీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడడం దారుణమన్నారు. సమావేశంలో విజయవాడ కనకదుర్గ దేవస్థాన సభ్యుడు పామర్తి విజయశేఖర్, టీడీపీ మండలాధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, కార్యదర్శి పెదపూడి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు కోటి పాండురంగారావు, వీరంకి మోహన్‌రావు, మండపాక శంకరబాబు, తెలుగు యువత అధ్యక్షుడు మంతెన రామాంజనేయులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కల్పన

మినుము కొనుగోలు కేంద్రం..

ఈ నెల 8న పామర్రు మార్కెట్ యార్డులో మినుముల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ నిర్దేశిత ధరకు మార్క్‌ఫెడ్ ద్వారా మినుములు కొనుగోలు చేస్తారన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ....

మండలంలో 12 మందికి చంద్రన్న బీమా మంజూరు పత్రాలు రూ. 7.26 లక్షలను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బలుసు హరికిరణ్, పరసా సుబ్రహ్మణ్యం, బీసీ సెల్ అధ్యక్షుడు పొనిపిరెడ్డి శ్రీహరి, వీరంకి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

తోట్లవల్లూరు : కళ్ళంవారిపాలెంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు, టీడీపీ నేత కళ్ళం కృష్ణారెడ్డి తల్లి గౌరమ్మ(90), రొయ్యూరులో టీడీపీ నాయకుడు కోడే రాజేంద్రప్రసాద్ ఇటీవల మృతిచెందారు. శనివారం కళ్ళం కృష్ణారెడ్డిని, రాజేంద్రప్రసాద్ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పరామర్శించారు. మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, మాజీ అధ్యక్షుడు భీమవరపు అంజిరెడ్డి, నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కళ్ళం శివారెడ్డి, కళ్ళం వంశీకృష్ణారెడ్డి, పాములలంక సర్పంచ్ పాముల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

మహిళలపై దాడులు అరికడదాం

● ఎస్సై సందీప్

పెదపారుపూడి: సమాజంలో మహిళలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ఎస్సై డి.సందీప్ అన్నారు. వెంట్రప్రగడ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎలా ఎదుర్కోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు కుంగ్‌ఫూ, కరాటే వంటి ఆత్మర క్షణ విద్యలను నేర్చుకోవాలన్నారు. మహిళలపై జరిగే అన్యాయాలను భయపడకుండా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఈవ్ టీజింగ్ చేస్తున్న వారు ఎవరైనా ఉంటే వారి వివరాలను వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. పెదపారుపూడి, వెంట్రప్రగడలో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బళ్ళా శశికుమారి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై సందీప్

'మద్య పానం వద్దు.....ఆరోగ్యం ముద్దు' అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

మొవ్వ (కూచిపూడి): ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మద్యంపానం హానికరమంటూ శనివారం మొవ్వలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. మద్యపానం వద్దు.. ఆరోగ్యం ముద్దు అంటూ అనర్థాలను వివరిస్తూ గ్రామపురవీధుల్లో ర్యాలీ సాగింది. ఎక్సైజ్ సీఐ రమేష్, సిబ్బంది, మొవ్వ జడ్పీ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

146 మందికి వైద్య పరీక్షలు

కూచిపూడి : చంద్రన్న సంచార వైద్యశిబిరంలో భాగంగా పెదముత్తేవిలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో 145 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. డాక్టర్ సువర్ణలత వైద్యసేవలందించగా, ల్యాబ్‌టెక్నిషియన్ తులసీరామ్, ఫార్మాసిస్టు అస్మదాబేగం, స్టాఫ్‌నర్సు రాధ తదితరులు సేవలందించారు.



రోగులకు సేవలందిస్తున్న వైద్యులు



మొవ్వలో జరిగిన అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ఎంపీపీ మంగమ్మ



పమిడిముక్కల అంగన్‌వాడీ కేంద్రంలో ..

తల్లిపాల విశిష్టతపై విస్తృతంగా ప్రచారం అవసరం

మొవ్వ (కూచిపూడి): తల్లిపాల విశిష్టతపై విస్తృతంగా ప్రచారం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ కిలారపు మంగమ్మ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవంలో భాగంగా మొవ్వ ఐసీడీఎస్ కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తల్లిపాల విశిష్టత, ఆవశక్యతలపై తల్లులందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. దీనిపై విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. సీడీపీవో గాయత్రిదేవి, చల్లపల్లి ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రమాదేవి, మధుమాళిని, సూపర్‌వైజర్లు సామ్రాజ్యలక్ష్మి, పుణ్యవతి, నిర్మల, సుబ్బమ్మ, మాలతిదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● **పమిడిముక్కల:** ముర్రుపాలలో రోగనిరోధక శక్తి ఉంటుందని ఏఎన్ఎం ఎల్. రత్నకుమారి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ప్రపం చ తల్లిపాల వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఏఎన్ఎంలు తల్లిపాలు, పోషకాహారం తదితర అంశాల అవగాహన కలిగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పి.వి.రమణ, ఎం.సుభాషిణి, ఎస్.విజయనిర్మల పాల్గొన్నారు.

● **పామర్రు :** ఉరుటూరు శివారు నల్లగుంట అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. సర్పంచ్ బొమ్మిడి ధనలక్ష్మి మాట్లాడుతూ ముర్రుపాలు బిడ్డకు అమృతంతో సమానమన్నారు. వ్యాధినిరోధక శక్తి పెరిగి వ్యాధులను దూరం చేస్తాయన్నారు. కార్యకర్తలు కె.కమలకుమారి, డి. అనూరాధ, సిరియాల ఏసుమణి తదితరులు పాల్గొన్నారు.

● **పెదపారుపూడి :** బిడ్డకు తల్లిపాలు బలమైన ఆహారమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హెలెన్ అన్నారు. వెంట్రప్రగడ అంగ్‌వాడీ కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల విశిష్టతను వివరించారు. బాలింతలు ఆకు కూరలు, పాలు, రొట్టె ఎక్కువగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాగమణి, అంజమ్మ పాల్గొన్నారు.

What was the time taken by car..


QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
(1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465
2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
(1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894
3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899} = ?$
(1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45
4. $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9) = ?$
(1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785
5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
(1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	**P**	**Q**
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
(1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
(5) None of these
7. What was the time taken by Car Q on Wednesday?
(1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
(5) None of these
8. What was the average time taken by Car P in all the five days?
(1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
(5) None of these
9. What was the average distance travelled by Car P and Q on Thursday?
(1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
(5) None of these
10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
(1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
(5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
(1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220
12. 50 44 52 80 134 220 ?
(1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324
13. 1115 608 355 229 166.5 ?
(1) 134.50 (2) 135 (3) 135.30
(4) 135.75 (5) None of these
14. 220 219 223 196 212 (?)
(1) 138 (2) 87 (3) 127 (4) 327
(5) None of these
15. 62 74 98 134 182 ?
(1) 232 (2) 233 (3) 222 (4) 223
(5) None of these
16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
(1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
(5) None of these
17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000 respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
(1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
(5) None of these
18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
(1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
(3) 12 litres/min (4) 16 litres/min
(5) $\frac{27}{2}$ litres/min



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99

$\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? = 60$

$\Rightarrow 175 - 320 + ? = 60$

$\Rightarrow ? = 320 + 60 - 175 = 205$

2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?

$\Rightarrow ? \approx 7839 \div \frac{7}{100} \times 880 + 618$

$= 7839 \times \frac{100}{880 \times 7} + 618$

$= 127.25 + 618 = 745.25 \approx 744$

3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$

$= 50 \times 27 \div 30 = 45$

4. (2) $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9)$

$\approx \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$

$= \frac{1}{7}(6785 + 996.44)$

$= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$

5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11$

$= ?^2$

$\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$

$\Rightarrow ?^2 = 720 + 123 + 2002$

$\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time $= \frac{90}{18} = 5$ hrs.

7. (1) Required time $= \frac{160}{10} = 16$ hrs.

8. (2) Required average

$= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$

$= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5} = 21$ hrs.

9. (4) Required average

$= \frac{120 + 180}{2} = \frac{300}{2} = 150$ km

10. (2) Required difference

$= \frac{160}{10} - \frac{90}{18} = 16 - 5 = 11$ hrs.

(11-15) :

11. (2) The number series is :

16 37 75 140 **247** 416

+21 +38 +65 +107 +169

+17 +27 +42 +62

+10 +15 +20

12. (1) The number series is :

$1^3 + 7^2 = 50$

$2^3 + 6^2 = 44$

$3^3 + 5^2 = 52$

$4^3 + 4^2 = 80$

$5^3 + 3^2 = 134$

$6^3 + 2^2 = 220$

$7^3 + 1^2 =$ **344**

13. (4) The number series is :

1115 608 355 229 166.5 **135.75**

–507 –253 –126 –62.5 –30.75

+254 +127 +63.5 +31.75

14. (2) The number series is :

$220 + (1)^3 = 219$

$219 + (2)^3 = 223$

$223 + (-3)^3 = 196$

$196 + (4)^3 = 212$

$212 + (-5)^3 =$ **87**

15. (5) The number series is :

62 + 12 = 74

74 + (12 × 2) = 98

98 + (12 × 3) = 134

134 + (12 × 4) = 182

182 + (12 × 5) = **242**

16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.

∴ Amount of milk = 40 litre & water = 16 litre

He replaces 21 litre milk and water mixture.

Amount of milk removed = 15 litre & water removed = 6 litre.

New amount of milk = (40 – 15) = 25 litre

New amount of water = (16 – 6) = 10 litre

He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).

Amount of milk added = 9 litre

Amount of water added = 6 litre

Amount of honey added = 6 litre

New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre. It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.

Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.

So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8

$\Rightarrow ak = 2$ litre & $bk = 2$ litre

$\Rightarrow a : b = 1 : 1$

17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5

Total amount $= \frac{61}{25} \times 15000 =$ ₹ 36600

Share of Deepak in profit $= \frac{6}{61} \times 36600$

= ₹ 3600

18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.

Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min

Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.

$\Rightarrow 8(2a - b) = 60$

$\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)

Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.

Thus, the flow rate of outlet becomes greater than the inlet.

$\Rightarrow 1.5\,b \geq 2\,a$

$\Rightarrow b \geq \frac{4a}{3}$

Thus, minimum $b = \frac{4a}{3}$

Substituting in equation (i)

$\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$

$\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$

$\Rightarrow a = \frac{45}{4}$ litres/min

$= 4 \times \frac{45}{12} = 15$ litres/min

Thus, $b = \frac{4a}{3}$

Jobs ఉద్యోగాలు

హెచ్‌ఎఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఎఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ

అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.

డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీ రింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్

అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.

మొత్తం ఖాళీలు: 77

పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8

అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి

వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 50

పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2

అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఎ/ బిసిఎ

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్



గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.

సీట్ల సంఖ్య: 100

అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.

జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017

దరఖాస్తు ఫీజు: రూ.300

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017

వెబ్‌సైట్: www.gitam.edu

బ్యాడ్జీలు లేని ఆటో డ్రైవర్లపై కేసు నమోదు చేస్తాం

గుడివాడ టౌన్: బ్యాడ్జీలు లేని ఆటో డ్రైవర్లపై కేసు నమోదు చేసి ఆటోలు సీజ్ చేస్తామని వన్‌టౌన్ సీఐ ఎం.వి. దుర్గారావు హెచ్చరించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆటోడ్రైవర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాడ్జీలు ధరించకుండా ఆటోడ్రైవర్లు విద్యార్థులను ఆటోలలో ఎక్కించుకొని వెళుతున్నారన్నారు. బ్యాడ్జీ ఉంటనే ఆటోలు నడపాలన్నారు. బ్యాడ్జీలు లేని ఆటోలు ప్రమాదాలకు గురైతే సంబంధిత యజమాని, ఫైనాన్స్ కంపెనీలపై కేసులు నమోదు చేస్తామన్నారు. వన్‌టౌన్ ఎస్సై సోమేశ్వరరావు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ఎంపీడీవో సువర్ణరాజు

అర్హులందరికీ గృహాలు మంజూరు

నందివాడ: అర్హులైన వారందరికి ప్రభుత్వం గృహాలు మంజూరు చేస్తోందని ఎంపీడీవో సువర్ణరాజు తెలిపారు. మండలంలోని తమిరిశ గ్రామంలో గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక సదస్సు పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగింది. మొత్తం సాధికారక సర్వేలో గ్రామంలో 654 మందికి గృహాలు కావాలని కోరినట్లు తేలిందన్నారు. సదస్సులో అర్హులైన వారి జాబితాను తయారు చేసినట్లు పేర్కొన్నారు. అర్హత ఉంటే కచ్చితంగా గృహం మంజూరు అవుతుందని ఆయన తెలిపారు. ఈవోపీఆర్డీ నాగిరెడ్డి, హౌసింగ్ ఏఈ లీలా ప్రసాద్, సర్పంచ్ తోట వెంకటేశ్వరరావు, కార్యదర్శి లక్ష్మణరావు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు ఇస్తాం



సమావేశంలో ప్రసంగిస్తున్న తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన

గుడివాడ రూరల్: కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తామని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. శనివారం మెరకగూడెం లింగవరం గ్రామంలో మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులందరికి గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు కార్యక్రమంలో లింగవరం సర్పంచ్ మల్లిరెడ్డి నర్సారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కళ్ళేపల్లి శంకర్, మెరకగూడెం, లింగవరం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాదానం గొప్పది


విద్యార్థినిలకు ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న వైస్‌చైర్మన్ అడపా బాబ్జి

గుడివాడ (రాజేంద్రనగర్): అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని మున్సిపల్ వైస్‌చైర్మన్ అడపా వెంకటరమణ (బాబ్జి) అన్నారు. స్థానిక స్థానిక ఏకేటీపీ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో దివంగత ప్రతిపక్ష నేత గణపతి లక్ష్మణరావు వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ సభ శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ 10వ తరగతిలో అత్యధిక జీపీఏ సాధించిన 8 మంది విద్యార్థులకు రూ. 2 వేల చొప్పున నగదును అందించారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించి వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి. నాగలక్ష్మి, వేణుగోపాలరావు, లక్ష్మణరావు కుటుంబీకులు శివకుమార్, సూర్యం, రమణ తదితరులు పాల్గొన్నారు.

పట్టు తప్పితే...ఆస్పత్రికే

● అటూఇటూ గోతులతో బ్యాలెన్స్ తప్పుతున్న వాహనాలు ● అధ్వానంగా గాంధీ ఆశ్రమం రోడ్డు

గుడ్లవల్లేరు: విన్నకోట గాంధీ ఆశ్రమం ప్రధాన రహదారిలో నూజెళ్ళ రైల్వే గేట్ మలుపు నుంచి గాంధీ ఆశ్రమం వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. రోడ్డుకు ఇరువైపులా కుంగిపోయి మధ్యలో గట్టులాగా ఏర్పడి వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా తయారైంది. కొన్నిచోట్ల గుంతలు మరీ లోతుగా ఉండి ఎదురుగా వాహనం వస్తున్నా తప్పుకునే చోటుకూడా లేక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం పోలిమెట్ల, కల్వపూడి, కుచికాయలపూడి గ్రామాల ప్రజలు ఈ రహదారిపై ప్రయాణించాల్సి ఉంటుంది. రహదారి సరిగా లేకపోవడం వల్ల ఆటోలు కూడా రావడం లేదు. రహదారి మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని అనడమే కాని పనులు ప్రారంభిస్తున్న జాడ కనబడడం లేదు. గత రెండేళ్ళుగా ఈ రహదారి రోజురోజుకు అధ్వానంగా తయారవుతూ వస్తోంది. ఇప్పటికైనా అధికారులు మంజూరైన నిధులను ఉపయోగించి రహదారి మరమ్మతులు త్వరితగతిన చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


అధ్వానంగా ఉన్న గాంధీ ఆశ్రమం రోడ్డు...(ఇన్‌సెట్‌లో) రోడ్డు సరిగ్గా లేక పక్కకి ఒరిగిపోతున్న ఆటో

పాతరోడ్డే మెరుగు అనిపిస్తోంది


గతంలో తారురోడ్డు లేనప్పుడు కంకరరోడ్డు ఉన్న రోజులే మేలనిపిస్తోంది, రోడ్డును ఎప్పటికప్పుడు సరిచేసుకునే వారు. ఇప్పుడు తారు రోడ్డు వేసిన తరువాత గట్టిగా ఆరు నెలలు కాక ముందే గోతులు పడుతున్నాయి. ఏళ్ళు గడిచిన ఆ రోడ్డు బాగు చేయడం లేదు.

పి. రాఘవులు, కుచికాయలపూడి గ్రామస్తుడు

ఆటో నడపాలంటే కష్టంగా ఉంది


ఆటో నడపాలంటే చాలా కష్టంగా ఉంటోంది. కొన్నిచోట్ల గోతులు, కొన్నిచోట్ల కుంగిపోయి ఆటోలు నడిపేందుకు వీలులేని విధంగా రోడ్డు ఉంది. నిధులు మంజూరయ్యాయంటున్నారు. వాటితో త్వరగా రోడ్డు వేస్తే మా సమస్య తీరుతుంది.

బాషా, ఆటోడ్రైవర్

షైనింగ్ స్టార్‌లో రాఖీ ఉత్సవాలు

గుడివాడ రూరల్: శ్రీ సాయి షైనింగ్ స్టార్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం రాఖీ పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్, దొండపాడు ఎంపీటీసీ సభ్యురాలు లింగమనేని ప్రవంతి ఆధ్వర్యంలో విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగమనేని జగదీష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


శ్రీ సాయి షైనింగ్ స్టార్ పబ్లిక్ స్కూల్‌లో రాఖీపూర్ణిమ నిర్వహిస్తున్న చిన్నారులు

కలుపు యాజమాన్యంపై శిక్షణ

గుడ్లవల్లేరు: వరిపంటలో కలుపు యాజమాన్యంపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం స్థానిక అంబేద్కర్ నగర్‌లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఘంటసాల కె.వి.కె. శాస్త్రవేత్త డాక్టర్ శైలజ మాట్లాడుతూ విత్తనాల ఎంపిక, విత్తనశుద్ధి, మొలక పరీక్ష, మొక్క సాంద్రత, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం, నీటి యాజమాన్యం, అవసరం మేరకే మందులు వినియోగించాలని డాక్టర్ శైలజ చెప్పారు. కార్యక్రమంలో గుడ్లవల్లేరు వ్యవసాయాధికారి ఎన్. రమాదేవి, ఆత్మ బీటీఎం కె. నర్మద, ఆత్మ ఎస్.ఎం.ఎస్. పి. శ్రీనివాస్, ఏఈఓ పి. దివ్య, ఆత్మ చైర్మన్ పూర్ణచంద్రరావు, రైతులు వెనిగళ్ల నాగేశ్వరరావు, చాపరాల సుధాకర్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.


గుడ్లవల్లేరులో వెదజల్లిన వరిచేలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

కూరగాయల ధరలు

టమోట	54	క్యారెట్	58	చేమదుంప	24
వంకాయ	14	బంగాళాదుంప	13	కంద	28
బీర	18	ఉల్లిపాయలు	13	బీట్‌రూట్	30
బెండ	18	గోరుచిక్కుడు	26	కీరదోస	28
దొండ	20	దోస	14	బీన్స్	56
కాకర	20	చిక్కుళ్ళు	32	క్యాప్సికం	48
మిర్చి	26				

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	:	నక్షత్రం
నటరాజ్ ఏసీ	:	ఫిదా
సాయికృప	:	రాధ నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	:	రూ. 29,400 (24 క్యారెట్లు-10గ్రా)
	:	రూ. 27,048 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	:	రూ.38,800 (కేజీ)

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం



ప్రదర్శన నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

జగ్గయ్యపేట: పట్టణంలో చిల్లకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు శనివారం ప్రదర్శన నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం, ముర్రుపాలు ఇవ్వండి, అంటు తల్లిపాలతో తగ్గదు అందం, తల్లిబిడ్డలకు ప్రయోజనం అంటు నినాదాలు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉషారాణి, వెంకట్రావమ్మలు పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో రక్షాబంధన్ వేడుకలు





స్థానిక విజ్ఞాన్ హైస్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బాలురులకు బాలికలతో రాఖీలు కట్టించారు. స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ ఆడపిల్లలకు తల్లిదండ్రుల తర్వాత రక్షకులు సోదరులేనని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - జగ్గయ్యపేట

శనీశ్వరుడికి ప్రత్యేక తైలాభిషేకాలు

జగ్గయ్యపేట: శని త్రయోదశి సందర్భంగా పట్టణంలో నవగ్రహ మండపాలు ఉన్న శివాలయాల్లో శనీశ్వరుడికి ప్రత్యేకంగా తైలాభిషేకాలు నిర్వహించారు. పెద్ద శివాలయంలో, శ్రీమార్కండేయస్వామి, ధర్మశాస్త అయ్యప్పస్వామి, శ్రీకన్యక పరమేశ్వరి, నాగలింగేశ్వరస్వామి ఆలయాల్లో నవగ్రహమండపాల్లో శనీశ్వరుడికి ప్రత్యేక తైలాభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీ స్కూళ్లల్లో బ్లూ కలర్ డే



మరంబజార్ అంగన్‌వాడీ స్కూల్‌లో...

జగ్గయ్యపేట: పట్టణంలో అంగన్‌వాడీ స్కూళ్లలో బ్లూకలర్‌డేను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో రెండు సెక్టార్లలో అంగన్‌వాడీ కేంద్రాల్లో సూపర్‌వైజర్లు వెంకట్రావమ్మ, ఉషారాణిల ఆధ్వర్యంలో పిల్లలకు నీలి రంగుపై అవగాహన కల్పించేందుకు నీలి రంగు బెలూన్లు, దుస్తులతో వచ్చేలా అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాట్లు చేశారు. చిన్నారులకు బాల్యం నుంచే రంగుల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నట్లు సూపర్‌వైజర్లు తెలిపారు.



రంగస్వామి బజార్ అంగన్‌వాడీ స్కూల్‌లో ...

'పేట'లో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయండి

కేంద్రమంత్రి బండారు బీజేవైఎం రఘు వినతి



కేంద్ర మంత్రి బండారుకు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రఘు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గంలో 30 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయాలని రాష్ట్ర బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నోముల రఘు కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయను కలిసి వినతి పత్రం అందజేశారు.

జగ్గయ్యపేట పారిశ్రామిక కేంద్రంగా ఉందని, 15వేల మంది కార్మికులు ఇక్కడ వివిధ కర్మాగారాల్లో పనిచేస్తున్నారని, ప్రస్తుతం చిల్లకల్లులో ఉన్న ఇఎస్ఐ డిస్పెన్సరీ కార్మికుల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు లేవని, అద్దెభవనంలో నడుస్తుందని, కార్మికులు విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. జగ్గయ్యపేటలో భవిష్యత్‌లో పలు కర్మాగారాలు ఏర్పాటు కానున్నందున ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు ఆవశ్యకత ఉందని మంత్రికి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని త్వరలో అధికారుల ద్వారా నివేదిక తెప్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

విత్తనశుద్ధిపై అవగాహన

జగ్గయ్యపేటరూరల్ : మండలంలోని పోచంపల్లి గ్రామంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు వరినారుకు విత్తనశుద్ధి చేసే విధి విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ కళాశాలలో క్షేత్రస్థాయి పని అనుభవ కార్యక్రమంలో భాగంగా గరికపాడు కేవీకేకు వచ్చిన విద్యార్థులు శాస్త్రవేత్తల సూచన మేరకు పోచంపల్లి గ్రామంలో ఉన్నారు. మండెకట్టే విధానం తెగుళ్ళ, తదితర అంశాలపై రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు.



విత్తనం శుద్ధి చేసే విధానాన్ని చూపిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

ఉపాధ్యాయులకు చట్టాలపై అవగాహన ఉండాలి



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి జాకోబ్

జగ్గయ్యపేటరూరల్ : భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టబోయే వారు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జగ్గయ్యపేట జూనియర్ సివిల్ జడ్జి ఎం జాకోబ్ సూచించారు. చిల్లకల్లులోని కొఠారి బీఈడీ కళాశాలలో న్యాయ విజ్ఞానసదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగిఉన్నపుడే సమాజం సుఖశాంతులతో ఉంటుందని తెలిపారు. పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

జగన్ దిష్టిబొమ్మ దహనం



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తూ పెనుగంచిప్రోలులో గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో శనివారం వైఎస్ జగన్మోహనరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జగన్మోహనరెడ్డికి వ్యతిరేకంగా టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య, తిరుపతమ్మ దేవస్థాన చైర్మన్ కర్ల వెంకట నారాయణ, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, పార్టీ మాదినేని వెంకట్రావు, నల్లపునేని కొండ పాల్గొన్నారు. - పెనుగంచిప్రోలు

జగ్గయ్యపేట ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్

హెచ్‌డీఎస్ సమావేశంలో చైర్మన్ వెంకటలక్ష్మీ



ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో పాల్గొన్న చైర్మన్ యలమంచిలి వెంకటలక్ష్మి తదితరులు

జగ్గయ్యపేట: ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ద్వారా కృషి చేస్తున్నట్లు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్ యలమంచిలి వెంకటలక్ష్మి చెప్పారు. ఆసుపత్రి భవనంలో శనివారం ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణలో రూ.2.5 కోట్లతో నూతన భవనాల నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు.

ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై జిల్లా అధికారులను వెంటనే భర్తీ చేయాలని తీర్మానం చేశారు. సమావేశంలో డీసీఎస్ విజయరామన్, కమిషనర్ వెంకటరమణ, ఎంపీడీవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ, హైస్కూల్, సీఎస్‌డీ సెంటర్‌కు జడ్పీస్థలాలు కేటాయించండి

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట-చిల్లకల్లు రోడ్డులో ఉన్న జడ్పీ స్థలాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, జడ్పీ హైస్కూల్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య జడ్పీ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధను కోరారు. చిల్లకల్లు సెంటర్‌లో ఉన్న హైస్కూల్ రోడ్డు విస్తరణలో సగభాగం పోవటంతో ఇబ్బందిగా ఉందని, కొత్త భవనం ఏర్పాటు చేసి హైస్కూల్ షిఫ్ట్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న చిల్లకల్లు పీహెచ్‌సీకి, కమ్యూనిటీ స్కిల్ సెంటర్‌కు స్థలాలు కావాలని కోరారు.

అనుమంచిపల్లి, గరికపాడుల్లో గ్రామసభలు

జగ్గయ్యపేటరూరల్ : భూ సంబంధిత రికార్డులను పరిశీలించుకునేందుకు ప్రభుత్వం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం అనుమంచిపల్లి, గరికపాడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. రికార్డుల్లో వచ్చిన తప్పు ఒప్పులు, వంశపారంపర్యంగా వచ్చే ఆస్తుల రికార్డులను మార్పిడి చేసుకునేవారితో పాటు ఇతర సమస్యలపైన అర్జీలు అందజేయవచ్చునని సూచించారు. గరికపాడు గ్రామసభలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ఈ.సత్యనారాయణ రికార్డుల్లో తప్పుగా నమోదైన తనపేరును సరిచేసుకునేందుకు అర్జీని అందజేసినట్లు అధికారులు తెలిపారు.



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్

నియోజకవర్గ బీజేపీ నేతల హర్షం

పెనుగంచిప్రోలు : బీజేపీ సీనియర్ నేత ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడం పట్ల నియోజకవర్గ బీజేపీ నేతలు హర్షం వెలిబుచ్చి పెనుగంచిప్రోలు సత్రం సెంటర్‌లో మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుర్రా వెంకట్రావు, కార్యదర్శి నలబోతు మల్లేశ్వరి, జగ్గయ్యపేట నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నెట్టెం రామకృష్ణబాబు, పార్టీ ప్రముఖులు ముండ్లపాటి ప్రభాకర్, తునికిపాటి రామాచారి, దివ్వెల మోహనరావు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ		సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత	(ఇండేన్)	1.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ	(హెచ్‌పీ)	2.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య	(ఇండేన్)	3.8.17 వరకు	08654 - 225666	9848824365

రైతుబజార్ చిత్తడి...చిత్తడి!

☛ నడకదారిలోకి వర్షపునీరు ☛ లక్షలు వెచ్చించినా ఫలితం శూన్యం



ఫ్లెక్సీ నీడన అమ్మకాలు చేస్తున్నవ్యాపారులు



గొడుగులు వేసుకుని కూరగాయలు కొంటున్న వినియోగదారులు

జగ్గయ్యపేట: రూ.25 లక్షలతో నిర్మించిన రైతు బజార్ వర్షం కురిస్తే ఏ మాత్రం సౌకర్యవంతంగా ఉండటం లేదు. రైతుబజార్ నిర్మాణ ఆకృతిలో లోపాలలో డొల్లతనం బట్టబయలయ్యింది. శనివారం కొద్దిసేపు కురిసిన వర్షానికే రైతుబజార్ చిత్తడయ్యింది. రైతుబజార్‌లో షెడ్ల నుంచి కారిన వర్షపు నీరు నేరుగా వినియోగదారులపై పడుతుండటంతో కొనుగోలుదారులు అవస్థలు పడ్డారు. రైతుబజార్ లోపల గొడుగులు వేసుకుని కొనుగోలు చేయాల్సి వచ్చింది. రైతుబజార్‌లో కౌంటర్ల నిర్వాహకులు రైతులు అదే విధమైన ఇబ్బంది పడ్డారు. కొందరు పట్టాలు కప్పుకుని, మరి కొందరు ఫ్లెక్సీలు అడ్డం పెట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారు. లోపల వర్షపు నీరు పోయే మార్గం లేకపోవటంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోతున్నాయి. కాగా, ఇతర కాలాల్లో రేకులు తగు ఎత్తులో వేయకపోవటంతో పచ్చిమిర్చి కోరుతో రైతులు సతమతమవుతున్నారు. ఎండా కాలం వేడి దిగడంతో ఆవిర్లు కొడుతూ అమ్మకం దార్లకు చుక్కలు చూపిస్తోంది. మూడు బ్లాకులుగా ఉన్న రేకుల షెడ్డులో వర్షపునీరు నడకదారిలోకి ఏర్పాటు చేశారు. కొత్త రైతుబజార్ కంటే పాత రైతు బజారే మేలుగా ఉందని రైతులు అంటున్నారు. పేరుకు కొత్త భవనంలా ఉన్న డిజైన్ లోపం, అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోకపోవటంతో లక్షలు వెచ్చించినా ఫలితం లేకుండాపోయింది.

రైతులపై ప్రైవేట్ వ్యాపారుల జులుం



రైతుబజార్ ముందు అడ్డంగా పెట్టిన బండిని తీయాలని చెబుతున్న సిబ్బందిపై గొడవకు దిగిన ఓ ప్రైవేట్ వ్యాపారి

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట రైతు బజార్‌కు వచ్చే రైతులపై బయట ప్రైవేట్ వ్యాపారులు జులుం ప్రదర్శిస్తున్నారు. రైతుబజార్‌లోకి కూరగాయల ఆటోలు రాకుండా వారి కూరగాయల బండ్లు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారు. రైతుబజార్ మినీ బైపాస్ రోడ్డు ద్వారం వద్ద కాటాలు వేసుకుని రైతులు ఆ మార్గంలోనే కూరగాయలు రైతుబజార్‌లోకి తీసుకువస్తుంటారు. మెట్ల మార్గం లోను అడ్డంగా బుట్టలు పెట్టి వ్యాపారాలు చేస్తున్నారు. నడకదారిలో రెండు వైపులా ప్రైవేట్ వ్యాపారులు ఆక్రమించి వ్యాపారాలు చేస్తుంటారు. ప్రభుత్వాసుపత్రి వైపు పూల బండ్లు, మినీబైపాస్ రోడ్డు వైపు కూరగాయలు, పండ్ల బండ్లు ఏర్పాటు చేస్తున్నారు. కూరగాయలకు డిమాండ్ ఉన్న రోజుల్లో బయటే రైతులను అడ్డుకుని బలవంతంగా కొనుగోళ్లు చేసి, అధిక ధరకు అమ్ముకుంటున్నారు. రైతుబజార్‌లోని రైతులను అడ్డుకుంటున్న ప్రైవేట్ వ్యాపారులు హెచ్చరించిన సిబ్బందిపైనా జులుం ప్రదర్శిస్తున్నారు. రోడ్డుపై వాహనాలు పెట్టి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్నా పోలీసులు పట్టించుకోవటం లేదు. రద్దీగా ఉండే ప్రాంతంలోను ఓ కానిస్టేబుల్‌ను ఉంచి పర్యవేక్షించేందుకు పోలీసులు శ్రద్ధ చూపటం లేదు. దాంతో ప్రైవేట్ వ్యాపారుల హవా కొనసాగుతోంది. ఒక్కొక్కసారి పార్కింగ్ ప్లేస్‌లో తమ బండ్లు పెట్టి వినియోగదారులపైనా జులుం ప్రదర్శిస్తుంటారు. రైతుబజార్ అధికారులు, పోలీసులు సమన్వయంతో ప్రైవేట్ వ్యాపారులను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చిత్రలేఖన పోటీలు

జగ్గయ్యపేటరూరల్: వనం మనం కార్యక్రమంలో భాగంగా గండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవ మనుగడకు వృక్షాల ప్రాముఖ్యతపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో సీనియర్ విభాగంలో పిట్టల సుప్రజ, చెరుకూరి హేమంత్, దొండపాటి సాయి సుష్మ, జూనియర్ విభాగంలో పున్నా సాయిచరణ్, చాట్ల శిరీషా, లింగనబోయిఎన, వెంకటేశ్వర్లు, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు కైవసం చేసుకున్నారు. విజేతలకు హెచ్‌ఎం చిత్రాల వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అటవీశాఖాధికారి అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.



'వనం-మనం'లో చిత్రలేఖనం వేస్తున్న విద్యార్థులు

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 35, వంగ 32, వంగ (గుండ్రం)24, బెండ 13, పచ్చిమిర్చి 31, బజ్జిమిర్చి 20, కాకర 17, బీర 10, క్యాబేజి 15, క్యారెట్ 52 దొండ 12, బంగాళాదుంప 15, ఉల్లిపాయలు 21, గోరుచిక్కుళ్ల, 20, దోస 16, సొర 9/8, పొట 22, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్ల 28, చామదుంప 27, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 25, బీట్‌రూట్ 24, కీర దోస 20 ఫ్రెంచ్ బీన్స్ 47, కాప్సికం 44, బఠాణి కాయలు--, ఆకాకర 130, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 24, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, కాకరస్టార్ 30, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 10/8, కోడిగుడ్డు -1 రూ.3.40

గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగులు



జగ్గయ్యపేటరూరల్ : కృష్ణాజిల్లా బీజేపీ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిగా ధర్మవరప్పాడు తండాకు చెందిన గుగ్గులోతు నాగులుకు జిల్లా అధ్యక్షుడు చలమచర్ల పద్మరాజు నియామక పత్రాన్ని అందజేశారు. నాగులును బీజేపీ సీనియర్ నాయకులు కీసర రాంబాబు, ముల్లంగి నర్సిరెడ్డి, నెట్టెం రామకృష్ణబాబు, మన్నె శ్రీనివాసరావు అభినందించారు.

పెరటి తోటల పెంపకంపై శిక్షణ శిబిరం



కార్యకర్తలకు బ్రోచర్స్ అందజేస్తున్న కేవీకే పోగ్రాం కోఆర్డినేటర్ రాజశ్రీ, సీడీపీవో గ్లోరి తదితరులు

జగ్గయ్యపేటరూరల్ : గరికపాడు కేవీకే, ఐసీడీఎస్‌ల ఆధ్వర్యంలో చిల్లకల్లులోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు పెరటి తోటల పెంపకం అనే అంశంపై ఒక్కరోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. పోగ్రాం కోఆర్డినేటర్ ఎం.రాజశ్రీ, శాస్త్రవేత్తలు హరికుమార్, శాంతి శిరిషా తదితరులు పెరటితోటలు శాస్త్రీయంగా ఎలా పెంచాలో సవివరంగా వివరించారు. సీడీపీవో గ్లోరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాల విశిష్టతపై వ్యాసరచన పోటీ

జగ్గయ్యపేట: తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో మహిళలకు తల్లిపాలు విశిష్టత అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. పోటీలకు పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. కర్లపాటి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

● **పెనుగంచిప్రోలు:** తల్లిపాలు చిన్నారులకు ఎంతో శ్రేష్ఠమని పీహెచ్‌సీ వైద్యాధికారి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవద్ద నుంచి శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను సక్రమంగా నిర్వహించాలి

జగ్గయ్యపేటరూరల్: అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ చంద్రశేఖర్ సూచించారు. గరికపాడు, అనుమంచిపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం గర్భిణులకు, చిన్నారులకు సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆయా గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైశ్య కార్పొరేషన్ చాన్స్ జగన్‌కు రాదు

రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నేత చారుగుండ్ల

జగ్గయ్యపేట: ఆర్యవైశ్యుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసే అవకాశం జగన్‌కు దక్కదని రాష్ట్ర ఆర్యవైశ్య వర్తకవాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు చారుగుండ్ల కొండా అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు కార్పొరేషన్ ఏర్పాటుపై అధ్యయనం చేయిస్తున్నారని ఆయన చెప్పారు. గతంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, టీజీ వెంకటేశ్ వంటి వైశ్య సామాజిక వర్గ నేతలు సీఎంను కలిసినప్పుడు ఈ విషయం చెప్పారని, జగన్ మాటలను ఆర్యవైశ్యులు విశ్వసించరని అన్నారు. చంద్రబాబే త్వరలో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. త్వరలో ఆర్యవైశ్య రాష్ట్ర కమిటీ ఆర్యవైశ్య ప్రముఖులతో కలిసి మరోసారి సీఎంను కలిసి కార్పొరేషన్ విషయాన్ని గుర్తు చేస్తామని తెలిపారు.


What was the time taken by car..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   (1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465
2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   (1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894
3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899} = ?$
   (1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45
4. $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9) = ?$
   (1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785
5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
   (1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.
Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	**P**	**Q**
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
   (1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
   (5) None of these
7. What was the time taken by Car Q on Wednesday?
   (1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
   (5) None of these
8. What was the average time taken by Car P in all the five days?
   (1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
   (5) None of these
9. What was the average distance travelled by Car P and Q on Thursday?
   (1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
   (5) None of these
10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
    (1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
    (5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
    (1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220
12. 50 44 52 80 134 220 ?
    (1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324
13. 1115 608 355 229 166.5 ?
    (1) 134.50 (2) 135 (3) 135.30
    (4) 135.75 (5) None of these
14. 220 219 223 196 212 (?)
    (1) 138 (2) 87 (3) 127 (4) 327
    (5) None of these
15. 62 74 98 134 182 ?
    (1) 232 (2) 233 (3) 222 (4) 223
    (5) None of these
16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
    (1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
    (5) None of these
17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000 respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
    (1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
    (5) None of these
18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
    (1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
    (3) 12 litres/min (4) 16 litres/min
    (5) $\frac{27}{2}$ litres/min

B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.



RRB, PO's Special

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   $\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? = 60$
   $\Rightarrow 175 - 320 + ? = 60$
   $\Rightarrow ? = 320 + 60 - 175 = 205$
2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   $\Rightarrow ? \approx 7839 \div \frac{7}{100} \times 880 + 618$
   $= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
   $= 127.25 + 618 = 745.25 \approx 744$
3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
   $= 50 \times 27 \div 30 = 45$
4. (2) $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9)$
   $\approx \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$
   $= \frac{1}{7}(6785 + 996.44)$
   $= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$
5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
   $\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$
   $\Rightarrow ?^2 = 720 + 123 + 2002$
   $\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time $= \frac{90}{18} = 5$ hrs.
7. (1) Required time $= \frac{160}{10} = 16$ hrs.
8. (2) Required average
   $= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
   $= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5} = 21$ hrs.
9. (4) Required average
   $= \frac{120 + 180}{2} = \frac{300}{2} = 150$ km
10. (2) Required difference
    $= \frac{160}{10} - \frac{90}{18} = 16 - 5 = 11$ hrs.

(11-15) :

11. (2) The number series is :
    16 37 75 140 **247** 416
    +21 +38 +65 +107 +169
    +17 +27 +42 +62
    +10 +15 +20
12. (1) The number series is :
    $1^3 + 7^2 = 50$
    $2^3 + 6^2 = 44$
    $3^3 + 5^2 = 52$
    $4^3 + 4^2 = 80$
    $5^3 + 3^2 = 134$
    $6^3 + 2^2 = 220$
    $7^3 + 1^2 = \mathbf{344}$
13. (4) The number series is :
    1115 608 355 229 166.5 **135.75**
    –507 –253 –126 –62.5 –30.75
    +254 +127 +63.5 +31.75
14. (2) The number series is :
    $220 + (1)^3 = 219$
    $219 + (2)^3 = 223$
    $223 + (-3)^3 = 196$
    $196 + (4)^3 = 212$
    $212 + (-5)^3 = \mathbf{87}$
15. (5) The number series is :
    62 + 12 = 74
    74 + (12 × 2) = 98
    98 + (12 × 3) = 134
    134 + (12 × 4) = 182
    182 + (12 × 5) = **242**
16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
    ∴ Amount of milk = 40 litre & water = 16 litre
    He replaces 21 litre milk and water mixture.
    Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
    New amount of milk = (40 – 15) = 25 litre
    New amount of water = (16 – 6) = 10 litre
    He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
    Amount of milk added = 9 litre
    Amount of water added = 6 litre
    Amount of honey added = 6 litre
    New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre. It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
    Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
    So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8
    $\Rightarrow ak = 2$ litre & $bk = 2$ litre
    $\Rightarrow a : b = 1 : 1$
17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
    Total amount $= \frac{61}{25} \times 15000 =$ ₹ 36600
    Share of Deepak in profit $= \frac{6}{61} \times 36600$
    = ₹ 3600
18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
    Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
    Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
    $\Rightarrow 8(2a - b) = 60$
    $\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)
    Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
    Thus, the flow rate of outlet becomes greater than the inlet.
    $\Rightarrow 1.5\,b \geq 2\,a$
    $\Rightarrow b \geq \frac{4a}{3}$
    Thus, minimum $b = \frac{4a}{3}$
    Substituting in equation (i)
    $\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
    $\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
    $\Rightarrow a = \frac{45}{4}$ litres/min
    $= 4 \times \frac{45}{12} = 15$ litres/min
    Thus, $b = \frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్ఎఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ
అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.
డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీరింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్
అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజిఎన్ఆర్ఇజిఏ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఏ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.
మొత్తం ఖాళీలు: 77
పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8
అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 50
పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఏ/ బిసిఏ
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.
సీట్ల సంఖ్య: 100
అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.
జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017
దరఖాస్తు ఫీజు: రూ.300
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017
వెబ్‌సైట్: www.gitam.edu

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

నందిగామ: పిల్లలకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి కోరారు. శనివారం 18 వార్డులో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పెద్దయెత్తున పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆమె కోరారు. అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


తల్లి పాల వారోత్సవం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నందిగామలో భారీ వర్షం

- స్పందించిన మునిసిపల్ సిబ్బంది
- యుద్ధప్రాతిపదికన నీటిని తరలించిన వైనం



మార్కెట్ యార్డు వద్ద జాతీయ రహదారిపై, కోనాయపాలెం బస్టాండ్ వద్ద రోడ్డుపై నిలిచిన నీటిని తరలిస్తున్న కార్మికులు


దోమల మందు పిచికారీ చేస్తున్న కార్మికుడు

నందిగామ: నందిగామ పట్టణంలో భారీ వర్షం పడింది. శనివారం ఉదయం నుంచి దశల వారీగా వర్షం కురిసింది. భారీ వర్షంతో డ్రెయిన్లు పొంగి రోడ్ల పైకి నీరు చేరింది. పాతబస్టాండ్, కోనాయపాలెం రోడ్డు, మార్కెట్ యార్డు సమీపంలో రోడ్లపైకి భారీగా నీరు చేరడంతో స్పందించిన మునిసిపల్ సిబ్బంది యుద్ధపాతిపదికన చర్యలు చేపట్టారు. శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది జట్లుగా ఏర్పడి . జోరు వానలో సైతం నీటిని తరలించారు. వర్షం ఆగిన వెంటనే ఆయా ప్రాంతాల్లో దోమల మందు పిచికారీ చేశారు. ప్రజలు కూడా తమ ఇళ్లలో నిలిచిన నీటిని తరలించాలని దుర్గాప్రసాద్ కోరారు. వర్షపు నీరు నిల్వ ఉంటే దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉందని, ప్రజలు మునిసిపాలిటీకి సహకరించి నీటిని తరలించాలని కోరారు. ఖాళీ స్థలాల యజమానులు కూడా స్పందించి తమ స్థలాల్లో నీరు నిలబడకుండా చర్యలు చేపట్టాలని కోరారు.


ఇటుక బట్టీల వద్ద కూలీలతో మాట్లాడుతున్న లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు

ఇటుక బట్టీలను సందర్శించిన లీగల్ సర్వీసెస్ సభ్యులు

నందిగామరూరల్: న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ సభ్యులు మండలంలోని కంచల గ్రామంలో ఇటుక బట్టీలను సందర్శించారు. శనివారం బట్టీలను సందర్శించిన సభ్యులు కూలీలకు అందుతున్న కూలి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూలీలు విధిగా బ్యాంక్ ఖాతాలు ప్రారంభించి వాటి ద్వారా కూలి డబ్బులు తీసుకోవాలని సూచించారు. దీని వల్ల కూలీలకు ప్రమాద బీమా సొమ్ము లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పి.ప్రకాష్, జి.శ్రీనివాసరావు, ఎస్.బాబు, విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అక్షరాలో ఫ్రెషర్స్ వేడుక

కంచికచర్లరూరల్: స్థానిక శ్రీ అక్షరా జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నూతనంగా కళాశాలకు హాజరయ్యే విద్యార్థులకు సోదర భావంతో ఆహ్వానం పలకాలన్నారు. సీనియర్లు, జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలని, ర్యాగింగ్ పేరుతో వేధించవద్దని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ బహుమతులను అందచేశారు.



విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ

ముక్తేశ్వరస్వామి ఆలయ భూముల కౌలు వేలం 8న

నందిగామ రూరల్: జగ్గయ్యపేట మండలం ముక్త్యాల భవానీ ముక్తేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో గల వ్యవసాయ భూములకు కౌలు వేలాన్ని ఈనెల 8న నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో దాసరి శ్రీరామవర ప్రసాద్ తెలిపారు. ఆసక్తి గల రైతులు వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

శనీశ్వరుడికి పూజలు

నందిగామ: శని త్రయోదశిని పురస్కరించుకుని పలు ఆలయాల్లో భక్తులు శనీశ్వరుడికి పూజలు నిర్వహించారు. శనివారం స్థానిక రామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు రామలింగేశ్వరనగర్‌లో గల సాయిఅయ్యప్ప ఆలయాల్లో భక్తులు పెద్దయెత్తున శని దేవునికి పూజలు నిర్వహించారు.

పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

నందిగామ: మండలంలోని కేతవీరునిపాడు గ్రామంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. శనివారం సర్పంచ్ నెలకుదిటి శిరీష ఆధ్వర్యంలో సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. బ్లీచింగ్ చల్లడంతో పాటు దోమల నివారణకు మందు పిచికారీ చేశారు.

వైసీపీలో చేరిన కాంగ్రెస్ నేత కాలవ


ఏఎంసీ మాజీ చైర్మన్ కాలవ వెంకటేశ్వరరావుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్.జగన్మోహనరెడి

కంచికచర్లరూరల్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కాలవ వెంకటేశ్వరరావు (పెద్దబాబు) తన అనుచరులతో కలసి శనివారం వైసీపీలో చేరారు. నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి మొండితోక అరుణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోటస్ పాండ్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వై.ఎస్.జగన్మోహనరెడ్డి సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జగన్ కాలవకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీనియర్ నాయకుడైన కాలవ వెంకటేశ్వరరావు ఇంతకుముందు ఏఎంసీ చైర్మన్‌గా, ఎంపీటీసీ సభ్యునిగా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పనిచేశారు. ఉదయం కంచికచర్ల నుంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమా సురేష్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఐలపోగు ఎబినేజర్, వేమా కిషోర్, తదితర నాయకులు, పలువురు అనుచరులతో కల్సి ఆయన హైదరాబాద్ వెళ్లి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి మంగునూరి కోటిరెడ్డి, మండల కన్వీనర్ బండి జానకిరామయ్య, సొసైటీ అధ్యక్షుడు కోదాటి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ, .వైసీపీని బలోపేతం చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. స్థానిక నాయకులతో కలసి కార్యక్రమాలను రూపొందించి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళతానని చెప్పారు.

రైతు సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి-మీ భూమి

నందిగామ: రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం మీఇంటికి-మీభూమి కార్యక్రమం చేపట్టిందని మండల టీడీపీ అధ్యక్షుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండలంలోని కంచల గ్రామంలో మీ ఇంటికి-మీభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమస్యలు ఉన్న రైతులు ఈ కార్యక్రమంలో పరిష్కరించుకోవాలని సూచించారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టిన ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. 47 మంది రైతులు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ముక్కపాటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు అందజేస్తున్న రైతులు

బత్తినపాడు, మున్నలూరుల్లో 17 అర్జీలు

కంచికచర్లరూరల్: మీ ఇంటికి- మీ భూమి కార్యక్రమం ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ విజయ కుమార్ చెప్పారు. పలు శాఖల అధికారులు గ్రామాలకు వస్తున్నందున, వివాదాలు ఉన్నట్లయితే సత్వరమే పరిష్కరించుకోవటానికి వీలు కలుగుతుందన్నారు. శనివారం కంచికచర్ల మండలం బత్తినపాడు, మున్నలూరు గ్రామాల్లో గ్రామ సభలు జరిగాయి. నివేశన స్థలాల సమస్య ఉండటంతో ఆయన బత్తినపాడు గ్రామంలో పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. రెండు గ్రామాల్లో మొత్తం 17 ఆర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సూర్యదేవర శ్రీనివాసరావు, జంగా తిరుమల బేబి, ఎంపీటీసీ సభ్యురాలు మాదాసు కాంతమ్మ, ఆర్ఐ నాగుల్‌మీరా, వీఆర్ఓలు పాల్గొన్నారు.


బత్తినపాడులో నివేశన స్థలాల సమస్య గురించి విచారిస్తున్న తహసీల్దార్ విజయకుమార్

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

నందిగామ: పిల్లలకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి కోరారు. శనివారం 18 వార్డులో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పెద్దయెత్తున పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆమె కోరారు. అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


తల్లి పాల వారోత్సవం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది


ఇటుక బట్టీల వద్ద కూలీలతో మాట్లాడుతున్న లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు

ఇటుక బట్టీలను సందర్శించిన లీగల్ సర్వీసెస్ సభ్యులు

నందిగామరూరల్: న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ సభ్యులు మండలంలోని కంచల గ్రామంలో ఇటుక బట్టీలను సందర్శించారు. శనివారం బట్టీలను సందర్శించిన సభ్యులు కూలీలకు అందుతున్న కూలి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూలీలు విధిగా బ్యాంక్ ఖాతాలు ప్రారంభించి వాటి ద్వారా కూలి డబ్బులు తీసుకోవాలని సూచించారు. దీని వల్ల కూలీలకు ప్రమాద బీమా సొమ్ము లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పి.ప్రకాష్, జి.శ్రీనివాసరావు, ఎస్.బాబు, విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అక్షరాలో ఫ్రెషర్స్ వేడుక

కంచికచర్లరూరల్: స్థానిక శ్రీ అక్షరా జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నూతనంగా కళాశాలకు హాజరయ్యే విద్యార్థులకు సోదర భావంతో ఆహ్వానం పలకాలన్నారు. సీనియర్లు, జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలని, ర్యాగింగ్ పేరుతో వేధించవద్దని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ బహుమతులను అందచేశారు.


విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ

ముక్తేశ్వరస్వామి ఆలయ భూముల కౌలు వేలం 8న

నందిగామ రూరల్: జగ్గయ్యపేట మండలం ముక్త్యాల భవానీ ముక్తేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో గల వ్యవసాయ భూములకు కౌలు వేలాన్ని ఈనెల 8న నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో దాసరి శ్రీరామవర ప్రసాద్ తెలిపారు. ఆసక్తి గల రైతులు వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

శనీశ్వరుడికి పూజలు

నందిగామ: శని త్రయోదశిని పురస్కరించుకుని పలు ఆలయాల్లో భక్తులు శనీశ్వరుడికి పూజలు నిర్వహించారు. శనివారం స్థానిక రామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు రామలింగేశ్వరనగర్‌లో గల సాయిఅయ్యప్ప ఆలయాల్లో భక్తులు పెద్దయెత్తున శని దేవునికి పూజలు నిర్వహించారు.

పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

నందిగామ: మండలంలోని కేతవీరునిపాడు గ్రామంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. శనివారం సర్పంచ్ నెలకుదిటి శిరీష ఆధ్వర్యంలో సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. బ్లీచింగ్ చల్లడంతో పాటు దోమల నివారణకు మందు పిచికారీ చేశారు.

నందిగామలో భారీ వర్షం

- స్పందించిన మునిసిపల్ సిబ్బంది
- యుద్ధప్రాతిపదికన నీటిని తరలించిన వైనం



మార్కెట్ యార్డు వద్ద జాతీయ రహదారిపై, కోనాయపాలెం బస్టాండ్ వద్ద రోడ్డుపై నిలిచిన నీటిని తరలిస్తున్న కార్మికులు


దోమల మందు పిచికారీ చేస్తున్న కార్మికుడు

నందిగామ: నందిగామ పట్టణంలో భారీ వర్షం పడింది. శనివారం ఉదయం నుంచి దశల వారీగా వర్షం కురిసింది. భారీ వర్షంతో డ్రెయిన్లు పొంగి రోడ్ల పైకి నీరు చేరింది. పాతబస్టాండ్, కోనాయపాలెం రోడ్డు, మార్కెట్ యార్డు సమీపంలో రోడ్లపైకి భారీగా నీరు చేరడంతో స్పందించిన మునిసిపల్ సిబ్బంది యుద్ధపాతిపదికన చర్యలు చేపట్టారు. శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది జట్లుగా ఏర్పడి . జోరు వానలో సైతం నీటిని తరలించారు. వర్షం ఆగిన వెంటనే ఆయా ప్రాంతాల్లో దోమల మందు పిచికారీ చేశారు. ప్రజలు కూడా తమ ఇళ్లలో నిలిచిన నీటిని తరలించాలని దుర్గాప్రసాద్ కోరారు. వర్షపు నీరు నిల్వ ఉంటే దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉందని, ప్రజలు మునిసిపాలిటీకి సహకరించి నీటిని తరలించాలని కోరారు. ఖాళీ స్థలాల యజమానులు కూడా స్పందించి తమ స్థలాల్లో నీరు నిలబడకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

వైసీపీలో చేరిన కాంగ్రెస్ నేత కాలవ


ఏఎంసీ మాజీ చైర్మన్ కాలవ వెంకటేశ్వరరావుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్.జగన్మోహనరెడి

కంచికచర్లరూరల్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కాలవ వెంకటేశ్వరరావు (పెద్దబాబు) తన అనుచరులతో కలసి శనివారం వైసీపీలో చేరారు. నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి మొండితోక అరుణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోటస్ పాండ్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వై.ఎస్.జగన్మోహనరెడ్డి సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జగన్ కాలవకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీనియర్ నాయకుడైన కాలవ వెంకటేశ్వరరావు ఇంతకుముందు ఏఎంసీ చైర్మన్‌గా, ఎంపీటీసీ సభ్యునిగా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పనిచేశారు. ఉదయం కంచికచర్ల నుంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమా సురేష్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఐలపోగు ఎబినేజర్, వేమా కిషోర్, తదితర నాయకులు, పలువురు అనుచరులతో కల్సి ఆయన హైదరాబాద్ వెళ్లి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి మంగునూరి కోటిరెడ్డి, మండల కన్వీనర్ బండి జానకిరామయ్య, సొసైటీ అధ్యక్షుడు కోదాటి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ, .వైసీపీని బలోపేతం చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. స్థానిక నాయకులతో కలసి కార్యక్రమాలను రూపొందించి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళతానని చెప్పారు.

రైతు సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి-మీ భూమి

నందిగామ: రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం మీఇంటికి-మీభూమి కార్యక్రమం చేపట్టిందని మండల టీడీపీ అధ్యక్షుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండలంలోని కంచల గ్రామంలో మీ ఇంటికి-మీభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమస్యలు ఉన్న రైతులు ఈ కార్యక్రమంలో పరిష్కరించుకోవాలని సూచించారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టిన ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. 47 మంది రైతులు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ముక్కపాటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తులు అందజేస్తున్న రైతులు

బత్తినపాడు, మున్నలూరుల్లో 17 అర్జీలు

కంచికచర్లరూరల్: మీ ఇంటికి- మీ భూమి కార్యక్రమం ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ విజయ కుమార్ చెప్పారు. పలు శాఖల అధికారులు గ్రామాలకు వస్తున్నందున, వివాదాలు ఉన్నట్లయితే సత్వరమే పరిష్కరించుకోవటానికి వీలు కలుగుతుందన్నారు. శనివారం కంచికచర్ల మండలం బత్తినపాడు, మున్నలూరు గ్రామాల్లో గ్రామ సభలు జరిగాయి. నివేశన స్థలాల సమస్య ఉండటంతో ఆయన బత్తినపాడు గ్రామంలో పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. రెండు గ్రామాల్లో మొత్తం 17 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సూర్యదేవర శ్రీనివాసరావు, జంగా తిరుమల బేబి, ఎంపీటీసీ సభ్యురాలు మాదాసు కాంతమ్మ, ఆర్‌ఐ నాగుల్‌మీరా, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.


బత్తినపాడులో నివేశన స్థలాల సమస్య గురించి విచారిస్తున్న తహసీల్దార్ విజయకుమార్

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న	నక్షత్రం
విజయ	గౌతమ్‌నంద
మయూరి	ఫిదా

● కంచికచర్ల..

పీవీఆర్ సినీప్లెక్స్	నక్షత్రం
శ్రీనివాస ఏసీ	ఫిదా

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	4 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	4 వరకు	275238	9848824365

సూక్ష్మ పోషక విలువలు కలిగిన ఎరువులను వాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి సురేష్

వీరులపాడు : సేంద్రియ ఎరువులతోపాటు సూక్ష్మ పోషక విలువలు కలిగిన జింక్, బోరాన్ మెగ్నీషియంను కూడా రైతులు తమ భూముల్లో వాటిని వినియోగించాలని వ్యవసాయ అధికారి సురేష్ పేర్కొన్నారు. శనివారం వీరులపాడు మండలం నరసింహారావుపాలెం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో సమగ్ర పోషక యాజమాన్యంపై రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రతి రైతు స్థూల పోషకాలైన నత్రజని భాస్వరం, పోటాష్‌తోపాటు జింక్, మెగ్నీషియం, బోరాన్‌లను ప్రతి రెండు సంవత్సరాలకు ఒక మారు భూమిలో వేసుకోవాలన్నారు. మెగ్నీషియం లోపంవస్తే ఆకులు ఎండిపోయి, దిగుబడి తగ్గుతుందని, బోరాన్ లోపం వల్ల పూత పూర్తిగా రాలిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ మాబు సుభాని, వ్యవసాయ విస్తరణాధికారులు వనమా రవికుమార్, రవీంద్ర, ఆత్మ ఏపీఎం గోపీతోపాటు పలువురు పాల్గొన్నారు.

అధ్వానంగా పారిశుధ్యం

కాలువల మరమ్మతులు, నిర్వహణపై జాతీయ రహదారి అధికారుల నిర్లక్ష్యం


మార్కెట్ యార్డు సమీపంలో డ్రెయిన్‌పై ధ్వంసమైన సిమెంట్ బ్లాక్‌లు


పాతబస్టాండ్ వద్ద డ్రెయిన్‌లో నిలిచిన మురుగునీరు


రంగాచారి అడితి వద్ద ధ్వంసమైన డ్రెయిన్ గోడలు

నందిగామ: నేషనల్ హైవే అథారిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా మారుతోంది. జాతీయ అనాసాగరం నుంచి నందిగామ పట్టణంలోని ఫైర్ స్టేషన్ వరకూ జాతీయ రహదారి పక్కన ఉన్న కాలువల మరమ్మతులు, నిర్వహణ పనులు చేపట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీని వల్ల పాత బస్టాండ్, రైతు పేటల్లో పారిశుధ్యం అధ్వానంగా మారింది. కాలువలలో మరుగు నీరు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కాలువపై వేసిన సిమెంట్ బ్లాక్‌లు ధ్వంసం కావడంతో చెత్తాచెదారం డ్రెయిన్‌లో చేరింది. దీంతో మురుగు నీరు ప్రవహించకుండా నిలబడి దుర్గంధం వెదజల్లు తోంది. సిమెంట్ బ్లాక్‌లు దెబ్బ తినడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. హైవే అథారిటీ అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేయిచండంతో పాటు సిమెంట్ బ్లాక్‌లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ తుంగం శ్రీనివాసరావు

మీ ఇంటికి మీ భూమిని సద్వినియోగం చేసుకోండి

చందర్లపాడు : భూ సమస్యల పరిష్కారానికి ప్రవేశపెట్టిన మీ ఇంటికి మీ భూమిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు కోరారు. మండలంలోని చింతలపాడు గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. రెవెన్యూ రికార్డులలో తప్పులుంటే సరిచేసుకోవాలని రైతులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.శ్రీనివాస్, సర్పంచ్ తుంగం శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ నాగలక్ష్మయ్య, గ్రామ టీడీపీ అధ్యక్షుడు హరినాథ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో



రైతుల నుంచి అర్జీలు తీసుకుంటున్న తహసీల్దార్ రాజకుమారి

వీరులపాడు: రైతుల సమస్యల సత్వర పరిష్కారానికే ప్రభుత్వం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని ఏఎంసీ డైరెక్టర్ కొంద్ర గుంట శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం వీరులపాడు మండలం దాచవరం, వెల్లంకి గ్రామాల్లో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని రైతుల సమస్యలు ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం చేపట్టిన రెండు సంవత్సరాలలో పరిష్కారం అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజకుమారి, దాచవరం సర్పంచ్ మల్నీడి రాణి, మండల తెలుగుయువత అధ్యక్షుడు మల్నీడి మధు, నీటి సంఘం అధ్యక్షుడు కేపీ శర్మ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నండ్రు శ్రీనివాసరావు, ఎస్సీసెల్ మండల కార్యదర్శి కిరణ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

బిడ్డలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టం


తల్లిపాల వారోత్సవాలో డాక్టర్ శ్రావణ్‌కుమార్

చందర్లపాడు : బిడ్డలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమని చందర్లపాడు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలో అంగన్‌వాడి ఆధ్వర్యంలో గర్భిణీ లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ తల్లిపాల వల్ల బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణీలు అత్యధిక పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాటి రంగారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో అందరికీ పక్కా గృహాలు


సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో సుమమాలిని

నందిగామరూరల్ : మండలంలోని కొండూరు గ్రామసభలో శనివారం పక్కా గృహాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఎంపీడీవో సుమమాలిని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందిరికీ ప్రాధాన్యతా క్రమంలో పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని చెప్పారు. పంటలకు సాగునీటి కొరత లేకుండా ఉండేందుకు ప్రతి రైతు పొలాల్లో నీటి కుంటలను ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలు పెరగడంతోపాటు సాగునీటి కొరతను నివారించుకోవచ్చునన్నారు. సభలో సర్పంచ్ తోట నాగమల్లేశ్వరరావు, హౌసింగ్ ఏఈ ఆకుల నరసింహారావు పాల్గొన్నారు.

లబ్ధిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలి


గృహ నిర్మాణ గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో రెడ్డి

కంచికచర్లరూరల్: పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని సకాలంలో నిర్మించుకోవాలని ఎంపీడీవో వై.పి.రెడ్డి సూచించారు. కంచికచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం అర్హులైన లబ్ధిదారుల జాబితాను తయారు చేసేందుకు గ్రామసభ నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. గ్రామ కార్యదర్శి వరదబోయిన బ్రహ్మం, హౌసింగ్ డీఈ వీరభద్రరావు, ఏఈ శివాజి, వీఆర్వో సురేష్ మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు. 1995 అర్జీలకు గాను అర్హత కలిగిన 1337 మంది లబ్ధిదారుల జాబితాను అధికారులు తయారు చేశారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు

వీరులపాడు: ఎన్టీఆర్ గృహ కల్పన కింద ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరుకు ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని సర్పంచ్ బోజడ్ల డూండి సంగమేశ్వరరావు అన్నారు. శనివారం వీరులపాడు మండలం దొడ్డదేవరపాడు, వి.అన్నవరం గ్రామాల్లో ఎన్టీఆర్ గృహ కల్పన గ్రామసభలు నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఇళ్లులేని వారిని గుర్తించి కేంద్రం నుంచి ఎక్కువ మెత్తంలో ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇళ్ల మంజూరుకు దరఖాస్తు చేసుకుని ఆన్‌లైన్‌లో నమోదై ఉన్న ప్రతి ఒక్క అర్హుడికి ఇళ్లు మంజూరు చేస్తారన్నారు. ఎంపీడీవో కె. రామకృష్ణ, సర్పంచ్ మందా చినపుల్లయ్య, ఎంపీటీసీ సభ్యుడు ఆళ్ల సూర్యప్రకాశరావు, బోజడ్ల దుర్గారావు, సొసైటీ అధ్యక్షుడు జమ్ముల రవికుమార్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాననడం అభినందనీయం

నందిగామ: అధికారంలోని రాగానే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని వైసీపీ అధినేత జగన్ ప్రకటించడం అభినందనీయమని ఆ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఇంత వరకూ ఆర్యవైశ్యులను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంక్‌గానే వినియోగించారని, ఒక్క జగన్ మాత్రమే వారి సంక్షేమం కోసం ఆలోచించారన్నారు. ఎంతో మంది పేద ఆర్యవైశ్యులు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. అందరికీ కార్పొరేషన్లు పెడుతున్న ప్రభుత్వం ఆర్యవైశ్యుల గురించి ఆలోచించకపోవడం హేయమన్నారు. వైశ్యుల సంక్షేమం గురించి ఆలోచించిన జగన్‌కు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు ముప్వల శ్రీనివాసరావు, పరిశె మల్లి, సూరె రాంబాబు, నల్లమల్లి మురళి, మొరిశెట్టి కృష్ణ చైతన్య, రాచూరి సీతారామ్, సముద్రాల సుధీర్, అనుమోలు పార్థసారథి తదితరలు పాల్గొన్నారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	34	34
వంగ	30	30
బెండ	12	12
పచ్చిమిర్చి	30	30
బజ్జీ మిర్చి	18	18
కాకర	15	16
బీర	8	8
కాలిఫ్లవర్	18	17
క్యాబేజి	14	15
క్యారెట్	53	50
దొండ	14	15
బంగాళ దుంప	14	14
ఉల్లిపాయలు	20	20
గోరు చిక్కుళ్లు	18	18
దోస	16	17
సొరకాయ	8	10
అరటికాయ	6	7
చామ దుంప	27	26
మునగకాయ	5	4
కంద	25	26
బీట్‌రూట్	24	25
కీరదోస	20	20
బీన్స్	47	48
కాప్సికం	44	46
చిలకడ దుంప	22	22

What was the time taken by car..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
(1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465

2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
(1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894


3. $\sqrt{2499}\times\sqrt{730}\div\sqrt{899}$ = ?
(1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45

4. $\frac{1}{7}$(6785.2 ÷ 9.999 × 9.5 + 8967.89 ÷ 9)=?
(1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785

5. $\sqrt[3]{5831}\times 39.86+\sqrt{15129}+22022.2\div 11=?^2$
(1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	**P**	**Q**
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
(1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
(5) None of these

7. What was the time taken by Car Q on Wednesday?
(1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
(5) None of these

8. What was the average time taken by Car P in all the five days?
(1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
(5) None of these

9. What was the average distance travelled by Car P and Q on Thursday?
(1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
(5) None of these

10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
(1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
(5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
(1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220

12. 50 44 52 80 134 220 ?
(1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324

13. 1115 608 355 229 166.5 ?
(1) 134.50 (2) 135 (3) 135.30
(4) 135.75 (5) None of these

14. 220 219 223 196 212 (?)
(1) 138 (2) 87 (3) 127 (4) 327
(5) None of these

15. 62 74 98 134 182 ?
(1) 232 (2) 233 (3) 222 (4) 223
(5) None of these

16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is a : b. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of a : b?
(1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
(5) None of these

17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
(1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
(5) None of these

18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
(1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
(3) 12 litres/min (4) 16 litres/min
(5) $\frac{27}{2}$ litres/min

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
$\Rightarrow \frac{35}{100}\times 500-\frac{20}{100}\times 1600+?=60$
$\Rightarrow$ 175 – 320 + ? = 60
$\Rightarrow$? = 320 + 60 – 175 = 205

2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
$\Rightarrow ?\approx 7839\div\frac{7}{100}\times 880+618$
$=7839\times\frac{100}{880\times 7}+618$
= 127.25 + 618 = 745.25 ≈ 744

3. (5) $\sqrt{2499}\times\sqrt{730}\div\sqrt{899}$
= 50 × 27 ÷ 30 = 45

4. (2) $\frac{1}{7}$(6785.2 ÷ 9.999 × 9.5 + 8967.89 ÷ 9)
$\approx\frac{1}{7}(6785\div 10\times 10+8968\div 9)$
$=\frac{1}{7}(6785+996.44)$
$=\frac{1}{7}\times 7781.44=1111.63\approx 1112$

5. (5) $\sqrt[3]{5831}\times 39.86+\sqrt{15129}+22022.2\div 11=?^2$
$\Rightarrow ?^2\approx 18\times 40+123+22022\div 11$
$\Rightarrow ?^2=720+123+2002$
$\Rightarrow ?^2=2845=53.33\approx 53$

(6-10) :

6. (3) Required time = $\frac{90}{18}$ = 5 hrs.

7. (1) Required time = $\frac{160}{10}$ = 16 hrs.

8. (2) Required average
$=\frac{\frac{100}{5}+\frac{140}{7}+\frac{150}{3}+\frac{120}{12}+\frac{90}{18}}{5}$
$=\frac{20+20+50+10+5}{5}=\frac{105}{5}$ = 21 hrs.

9. (4) Required average
$=\frac{120+180}{2}=\frac{300}{2}$ = 150 km

10. (2) Required difference
$=\frac{160}{10}-\frac{90}{18}$ = 16 – 5 = 11 hrs.

(11-15) :

11. (2) The number series is :
16 37 75 140 **247** 416
+21 +38 +65 +107 +169
+17 +27 +42 +62
+10 +15 +20

12. (1) The number series is :
$1^3+7^2=50$
$2^3+6^2=44$
$3^3+5^2=52$
$4^3+4^2=80$
$5^3+3^2=134$
$6^3+2^2=220$
$7^3+1^2=$ **344**

13. (4) The number series is :
1115 608 355 229 166.5 **135.75**
–507 –253 –126 –62.5 –30.75
+254 +127 +63.5 +31.75

14. (2) The number series is :
$220+(1)^3=219$
$219+(2)^3=223$
$223+(-3)^3=196$
$196+(4)^3=212$
$212+(-5)^3=$ **87**

15. (5) The number series is :
62 + 12 = 74
74 + (12 × 2) = 98
98 + (12 × 3) = 134
134 + (12 × 4) = 182
182 + (12 × 5) = **242**

16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
∴ Amount of milk = 40 litre & water = 16 litre
He replaces 21 litre milk and water mixture.
Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
New amount of milk = (40 – 15) = 25 litre
New amount of water = (16 – 6) = 10 litre
He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
Amount of milk added = 9 litre
Amount of water added = 6 litre
Amount of honey added = 6 litre
New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre.
It is poured in a container that contains some water honey mixture where water: honey = a : b.
Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8
$\Rightarrow ak$ = 2 litre & bk = 2 litre
$\Rightarrow a:b=1:1$

17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
Total amount = $\frac{61}{25}$ × 15000 = ₹ 36600
Share of Deepak in profit = $\frac{6}{61}$ × 36600
= ₹ 3600

18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
$\Rightarrow 8(2a-b)=60$
$\Rightarrow 2a-b=\frac{15}{2}$ ....(i)
Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
Thus, the flow rate of outlet becomes greater than the inlet.
$\Rightarrow 1.5\,b\geq 2\,a$
$\Rightarrow b\geq\frac{4a}{3}$
Thus, minimum $b=\frac{4a}{3}$
Substituting in equation (i)
$\Rightarrow 2a-\frac{4a}{3}=\frac{15}{2}$
$\Rightarrow\frac{2a}{3}=\frac{15}{2}$
$\Rightarrow a=\frac{45}{4}$ litres/min
$=4\times\frac{45}{12}$ = 15 litres/min
Thus, $b=\frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్ఎఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ

అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.

డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీరింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్

అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజిఎన్ఆర్ఇజిఏ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఏ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.

మొత్తం ఖాళీలు: **77**

పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8

అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి

వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: **50**

పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2

అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఏ/ బిసిఏ

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.

సీట్ల సంఖ్య: 100

అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.

జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017

దరఖాస్తు ఫీజు: రూ.300

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017

వెబ్‌సైట్: www.gitam.edu

సినిమాలు

కమల : నక్షత్రం
నటరాజ్ ఏసీ : ఫిదా
సాయికృప : రాధ నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,400 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,048 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.38,800 (కేజీ)

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం



ప్రదర్శన నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

జగ్గయ్యపేట: పట్టణంలో చిల్లకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు శనివారం ప్రదర్శన నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం, ముర్రుపాలు ఇవ్వండి, అంటు తల్లిపాలతో తగ్గదు అందం, తల్లిబిడ్డలకు ప్రయోజనం అంటు నినాదాలు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉషారాణి, వెంకట్రావమ్మలు పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో రక్షాబంధన్ వేడుకలు





స్థానిక విజ్ఞాన్ హైస్కూల్స్‌లో రక్షాబంధన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బాలురులకు బాలికలతో రాఖీలు కట్టించారు. స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ ఆడపిల్లలకు తల్లిదండ్రుల తర్వాత రక్షకులు సోదరులేనని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - జగ్గయ్యపేట

శనీశ్వరుడికి ప్రత్యేక తైలాభిషేకాలు

జగ్గయ్యపేట: శని త్రయోదశి సందర్భంగా పట్టణంలో నవగ్రహ మండపాలు ఉన్న శివాలయాల్లో శనీశ్వరుడికి ప్రత్యేకంగా తైలాభిషేకాలు నిర్వహించారు. పెద్ద శివాలయంలో, శ్రీమార్కండేయస్వామి, ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి, శ్రీకన్యక పరమేశ్వరి, నాగలింగేశ్వరస్వామి ఆలయాల్లో నవగ్రహమండపాల్లో శనీశ్వరుడికి ప్రత్యేక తైలాభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీ స్కూళ్లల్లో బ్లూ కలర్ డే

జగ్గయ్యపేట: పట్టణంలో అంగన్‌వాడీ స్కూళ్లల్లో బ్లూకలర్‌డేను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో రెండు సెక్టార్లలో అంగన్‌వాడీ కేంద్రాల్లో సూపర్‌వైజర్‌లు వెంకట్రావమ్మ, ఉషారాణిల ఆధ్వర్యంలో పిల్లలకు నీలి రంగుపై అవగాహన కల్పించేందుకు నీలి రంగు బెలూన్లు, దుస్తులతో వచ్చేలా అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాట్లు చేశారు. చిన్నారులకు బాల్యం నుంచే రంగుల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నట్టు సూపర్‌వైజర్లు తెలిపారు.



మరంబజార్ అంగన్‌వాడీ స్కూల్‌లో...



రంగస్వామి బజార్ అంగన్‌వాడీ స్కూల్‌లో ...

'పేట'లో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయండి

కేంద్రమంత్రి బండారు బీజైవైఎం రఘు వినతి

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గంలో 30 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయాలని రాష్ట్ర బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నోముల రఘు కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయను కలిసి వినతి పత్రం అందజేశారు.

జగ్గయ్యపేట పారిశ్రామిక కేంద్రంగా ఉందని, 15వేల మంది కార్మికులు ఇక్కడ వివిధ కర్మాగారాల్లో పనిచేస్తున్నారని, ప్రస్తుతం చిల్లకల్లులో ఉన్న ఇఎస్ఐ డిస్పెన్సరీ కార్మికుల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు లేవని, అద్దెభవనంలో నడుస్తుందని, కార్మికులు విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. జగ్గయ్యపేటలో భవిష్యత్‌లో పలు కర్మాగారాలు ఏర్పాటు కానున్నందున ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు ఆవశ్యకత ఉందని మంత్రికి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని త్వరలో అధికారుల ద్వారా నివేదిక తెప్పిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.



కేంద్ర మంత్రి బండారుకు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రఘు

విత్తనశుద్ధిపై అవగాహన

జగ్గయ్యపేటరూరల్ : మండలంలోని పోచంపల్లి గ్రామంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు వరినారుకు విత్తనశుద్ధి చేసే విధి విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ కళాశాలలో క్షేత్రస్థాయి పని అనుభవ కార్యక్రమంలో భాగంగా గరికపాడు కేవీకేకు వచ్చిన విద్యార్థులు శాస్త్రవేత్తల సూచన మేరకు పోచంపల్లి గ్రామంలో ఉన్నారు. మండెకట్టే విధానం తెగుళ్ళ, తదితర అంశాలపై రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు.



విత్తనం శుద్ధి చేసే విధానాన్ని చూపిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

ఉపాధ్యాయులకు చట్టాలపై అవగాహన ఉండాలి



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి జాకోబ్

జగ్గయ్యపేటరూరల్ : భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టబోయే వారు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జగ్గయ్యపేట జూనియర్ సివిల్ జడ్జి ఎం జాకోబ్ సూచించారు. చిల్లకల్లులోని కొఠారి బిఈడీ కళాశాలలో న్యాయ విజ్ఞానసదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగిఉన్నపుడే సమాజం సుఖశాంతులతో ఉంటుందని తెలిపారు. పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

జగన్ దిష్టిబొమ్మ దహనం



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తూ పెనుగంచిప్రోలులో గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో శనివారం వైఎస్ జగన్మోహనరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జగన్మోహనరెడ్డికి వ్యతిరేకంగా టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య, తిరుపతమ్మ దేవస్థాన చైర్మన్ కర్ల వెంకట నారాయణ, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, పార్టీ మాదినేని వెంకట్రావు, నల్లపునేని కొండ పాల్గొన్నారు. - **పెనుగంచిప్రోలు**

జగ్గయ్యపేట ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్

హెచ్‌డీఎస్ సమావేశంలో చైర్మన్ వెంకటలక్ష్మీ

జగ్గయ్యపేట: ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ద్వారా కృషి చేస్తున్నట్టు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్ యలమంచిలి వెంకటలక్ష్మి చెప్పారు. ఆసుపత్రి భవనంలో శనివారం ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమా వేశంలో ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణలో రూ.2.5 కోట్లతో నూతన భవనాల నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు.



ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో పాల్గొన్న చైర్మన్ యలమంచిలి వెంకటలక్ష్మి తదితరులు

ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై జిల్లా అధికారులను వెంటనే భర్తీ చేయాలని తీర్మానం చేశారు. సమావేశంలో డీసీఎస్ విజయరామన్, కమిషనర్ వెంకటరమణ, ఎంపీడీవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ, హైస్కూల్, సీఎస్‌డీ సెంటర్‌కు జడ్పీస్థలాలు కేటాయించండి

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట-చిల్లకల్లు రోడ్డులో ఉన్న జడ్పీ స్థలాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, జడ్పీ హైస్కూల్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య జడ్పీ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధను కోరారు. చిల్లకల్లు సెంటర్‌లో ఉన్న హైస్కూల్ రోడ్డు విస్తరణలో సగభాగం పోవటంతో ఇబ్బందిగా ఉందని, కొత్త భవనం ఏర్పాటు చేసి హైస్కూల్ షిఫ్ట్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న చిల్లకల్లు పీహెచ్‌సీకి, కమ్యూనిటీ స్కిల్ సెంటర్‌కు స్థలాలు కావాలని కోరారు.

అనుమంచిపల్లి, గరికపాడుల్లో గ్రామసభలు

జగ్గయ్యపేటరూరల్ : భూ సంబంధిత రికార్డులను పరిశీలించు కునేందుకు ప్రభుత్వం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం అనుమంచిపల్లి, గరికపాడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. రికార్డుల్లో వచ్చిన తప్పు ఒప్పులు, వంశపారంపర్యంగా వచ్చే ఆస్తుల రికార్డులను మార్పిడి చేసుకునేవారితో పాటు ఇతర సమస్యలపైన అర్జీలు అందజేయవచ్చునని సూచించారు. గరికపాడు గ్రామసభలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ఈ.సత్యనారాయణ రికార్డుల్లో తప్పుగా నమోదైన తనపేరును సరిచేసుకునేందుకు అర్జీని అందజేసినట్లు అధికారులు తెలిపారు.



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్

నియోజకవర్గ బీజేపీ నేతల హర్షం

పెనుగంచిప్రోలు : బీజేపీ సీనియర్ నేత ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడం పట్ల నియోజకవర్గ బీజేపీ నేతలు హర్షం వెలిబుచ్చి పెనుగంచిప్రోలు సత్రం సెంటర్‌లో మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుర్రా వెంకట్రావు, కార్యదర్శి నలబోతు మల్లేశ్వరి, జగ్గయ్యపేట నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నెట్టెం రామకృష్ణబాబు, పార్టీ ప్రముఖులు ముండ్లపాటి ప్రభాకర్, తునికిపాటి రామాచారి, దివ్వెల మోహనరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

నూజివీడు

4

కృష్ణా, ● ఆదివారం ఆగస్టు 6 2017

నూజివీడు । ముసునూరు । ఆగిరిపల్లి । చాట్రాయి ।

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 6వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 6వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా	- ఫిదా
తిరుమల	- గౌతమ్‌నంద
సత్యనారాయణ	- నక్షత్రం
మినీసత్యనారాయణ	- దర్శకుడు



సినీపాటలకు నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

ఆనందోత్సాహాలతో ఫ్రెషర్స్‌డే

నూజివీడు టౌన్: క్రమశిక్షణతో లక్ష్యసాధనకు కృషి చేసినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోగలరని, నూజివీడు సారధి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీధర్ అన్నారు. శనివారం నూజివీడు శారద డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రెషర్స్‌డే వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీధర్, విద్యార్థులకు వివిధరంగాల్లో లభించే అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో శారదా కళాశాలల డైరెక్టర్ శంకర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



రాఖీలుకట్టి శుభాకాంక్షలు తెలుపుతున్న చిన్నారులు

త్రివిధ పాఠశాలలో రాఖీ వేడుకలు

నూజివీడు టౌన్: నూజివీడు త్రివిధ పాఠశాలలో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాభ్యాసంలో తోటివారితో సోదరభావంతో మెలగాలని గుర్తుచేస్తూ చిన్నారుల చేత రాఖీలు కట్టించి ముందస్తుగా రాఖీపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీడీపీవో భానుమతి

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

నూజివీడు టౌన్: బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే తల్లిపాలను అందిస్తే బిడ్డకు రోగ నిరోధకశక్తి పెరుగుతుందని నూజివీడు మహిళా శిశుసంక్షేమ శాఖ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ పి.భానుమతి అన్నారు. శనివారం నూజివీడు ఎమ్మార్అప్పారావు పీజీ సెంటర్లో వివిధ మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త తల్లి పాల విశిష్ఠతను గర్భిణులకు, కిషోరబాలికలకు, కుటుంబసభ్యులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బి.కె.డి భవానీ, కాగిత కుమారి, జి.విజయకుమారి, మజీదాబేగం, శేషుకుమారి, ఉషశ్రీ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

● **విస్సన్నపేట:** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం తాతకుంట్ల, నరసాపురం సెక్టార్‌ల్లో తల్లిపాల వారోత్సవాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి ఆధ్వర్యంలో జరిగాయి. బాలింతలు, గర్భిణులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పలుసూచనలు, సలహాలు ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

నత్తనడకన బైపాస్ రోడ్డు నిర్మాణం

(నూజివీడు రూరల్)

నూజివీడు వాసులకు చిరకాలవాంఛ అయిన బైపాస్‌రోడ్డు కలగానే మిగులుతోంది. నిర్మాణం ప్రారంభమై దాదాపు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా దీని అభివృద్ధి 'ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కి' అన్నచందంగా మారింది. అధికారులు మాత్రం ఆక్రమణల తొలగింపువల్లే జాప్యం జరుగుతోందని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఈసీజన్‌లో సైతం బైపాస్‌రోడ్డు ప్రజలకు అందుబాటులోకి వచ్చే సూచనలు కనిపించటంలేదు. దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర విస్తరించి ఉండే ఈ బైపాస్‌రోడ్డు ఎంఅండ్‌కె రహదారికి అనుసంధానమయ్యే ప్రదేశం వద్ద ఆక్రమణల తొలగింపులో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఆక్రమణల్లో దుకాణ సముదాయం, నివాసగృహానికి సంబంధించిన కాంపౌండ్ వాల్, భవనంలో కొంతభాగం తొలగించాల్సి ఉండగా, అందుకు సంబంధించిన నష్టపరిహారాన్ని సంబంధిత వ్యక్తులకు ఇప్పటికే అందించారు. తుక్కులూరు పరిధిలో మొత్తం 27 మంది లబ్ధిదారులకు రూ.62,38,653లు నష్టపరిహారంగా పంపిణీ చేసి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఆక్రమణలు తొలగించకపోవడమే ఈ పరిస్థితికి కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా వేసవికాలంలో పనులను నిర్వహించాల్సి ఉండగా, వర్షాకాలంలో పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా బైపాస్ రోడ్డును త్వరగా పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు.



నష్టపరిహారం చెల్లించినా తొలగించని ఆక్రమణలు

భవనాల తొలగింపులో జాప్యం వల్లే ...
సత్యశివప్రసాద్, ఆర్ఈ

బైపాస్ నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై సంబంధిత ఏపీఆర్‌డీసీ జేఈ సత్యశివప్రసాద్, ఆర్ఈ (రెసిడెంట్ ఇంజినీర్) బాషాలను వివరణ కోరాం. నష్టపరిహారం పొందిన వారు సంబంధిత భవనాలను తామే తొలగించుకుంటామని పేర్కొనడంతో కొంత సమయం వారికి ఇచ్చామన్నారు. భవనాలను తొలగించకపోతే తామే తొలగిస్తామని వారు పేర్కొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

10న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

నూజివీడు టౌన్: విద్యార్థి సమస్యల పరిష్కారం కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఈనెల 10వ తేదీన చేపట్టిన బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ చిన్నగాంధీబొమ్మ సెంటర్లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉన్నం అనిల్‌కుమార్, ఎస్ఎఫ్ఐ పశ్చిమకృష్ణా కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు, ఎన్.శ్రీనివాసరావు, పి.సురేంద్రబాబు, అఖిల్, సిహెచ్ రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణంరాజు, కె.లెనిన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● **విస్సన్నపేట:** విద్యారంగ సమస్యలపై ఈనెల 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం విస్సన్నపేట ప్రభుత్వ జూనియర్ కాలేజిలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సంక్షేమ హాస్టళ్ళలో ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తుందని, మాతృభాషలో విద్యాబోధన కుంటుపడిపోతుందని, జీవో 19 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో వున్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ నాయకులు స్వామి, శివాజి, జమలయ్య, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేయటం దారుణం

చాట్రాయి: మోదీ ప్రభుత్వం వంట గ్యాస్ సబ్సిడీని ఎత్తివేయటానికి చర్యలు మొదలుపెట్టడం దారుణమని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్రకమిటీ సభ్యుడు డి.హరినాథ్ విమర్శించారు. శనివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని గ్యాస్‌నిల్వలు అన్నింటిని గుజరాత్‌కు తరలించుకుపోయారని, గ్యాస్ వనరులువున్న రాష్ట్రంలో ప్రజలకు గ్యాస్ అధికరేట్లకు అమ్మటం అన్యాయమన్నారు. మోదీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీల్లాగా వ్యవహరిస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నాయన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో పార్థసారథి

ముసునూరు: అర్హులైన వారందరికీ ప్రభుత్వం పక్కాగృహాల మంజూరు చేసేందుకు నిర్వహిస్తున్న గృహ లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కె.పార్థసారధి అన్నారు. ముసునూరులో 723 మంది, చిల్లబోయినపల్లిలో 234 మంది, కొర్లకుంటలో 208 మంది, తాళ్ళవల్లిలో 25 మందిని స్మార్ట్‌సర్వే ఆధారంగా గృహాలులేనివారిగా గుర్తించామని హౌసింగ్ ఏఈ రమణయ్య తెలిపారు. వీరిలో అర్హులను గుర్తించి, జాబితా తయారుచేసి ఆన్‌లైన్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శంకర్‌రావు, కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు గ్రామస్థాయి నుంచే సన్నద్ధమవ్వాలి

నూజివీడు: సార్వత్రిక స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రామస్థాయి నుంచి పార్టీ యంత్రాంగం సన్నద్ధం కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నూజివీడులో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సంస్థాగత, బూత్ కమిటీల నిర్మాణం పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను నూరుశాతం ఏర్పాటు కావాలని నిర్దేశించారు. ఈకార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు మడుపల్లి మధు రవిశంకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యకమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్‌బాజి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కారుమంచి అరుణ, మజ్దూర్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్, ఉపాధ్యక్షురాలు వసుంధరాదేవి, దళితమోర్చా నాయకులు ఆముదాల ఇస్సాకు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం వెళ్లిన రోటరీ బృందం

నూజివీడు టౌన్: స్నేహితుల దినోత్సవాన్ని పుర స్కరించుకుని రోటరీ సభ్యులు శ్రీశైలం తరలివెళ్ళారు. వివిధసేవా కార్యక్రమాల్లో భాగంగా రోటరీ కార్యక్రమాల్లో భాగం పంచుకునేందుకు, వివిధ ప్రాంతాల్లో రొటేరియన్‌లతో మమేకమయ్యేందుకు ఈ యాత్రలు అవకాశం కల్పిస్తాయని వారు పేర్కొన్నారు.

9 లీటర్ల నాటుసారా స్వాధీనం : వ్యక్తి అరెస్టు

విస్సన్నపేట: నరసాపురం గ్రామంలో నాటుసారా అమ్ముతున్న కాటూరి చెన్నారావును అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వి.టి.వి.వి సత్యనారాయణ తెలిపారు. నాటుసారా అమ్ముతున్నారన్న సమాచారంతో చెన్నారావును అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచామన్నారు. ఎనిమిది రోజుల రిమాండ్ కోర్టు విధించిందని సత్యనారాయణ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ముసునూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై ఎస్సై కె.శివనారాయణ శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మండలంలోని వలసపల్లి గ్రామశివారు నాగేంద్రస్వామి ఆలయ సమీపంలో వున్న పొలాల్లో భారీగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడిచేసి 11మంది పేకాటరాయుళ్ళను అరెస్టుచేసి వారివద్ద నుంచి రూ.11,100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో జూదాలు, కోడిపందేలు నిర్వహిస్తే 9440796441 నంబర్‌కు సమాచారమందించాలని ఆయన కోరారు.

రైతుబజార్ ధరలు

వంకాయ	- రూ.27	పచ్చిమిర్చి	- రూ.30
బెండ	- రూ.15	బంగాళదుంప	- రూ.16
బీర	- రూ.10	చామదుంప	- రూ.30
కాకర	- రూ.19	ఉల్లిపాయలు	రూ.18
టమాట	- రూ.35		

గ్రామసభలో 112 దరఖాస్తులు

చాట్రాయి: మండలంలోని తుమ్మగూడెంలో శనివారం నిర్వహించిన మీ ఇంటికి మీభూమి గ్రామసభలో తమ భూముల రికార్డుల్లో తప్పులు సరిచేయాలని 112 మంది రైతులు తహసీల్దార్ షాకీర్ ఉన్నీసాబేగంకు దరఖాస్తులు అందజేశారు. ఈకార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు కొల్లివర ప్రసాద్, సత్యనారాయణ, ఆర్ఐ కిషోర్‌చంద్ర, వీఆర్వోలు పాల్గొన్నారు.

భూ సమస్యల కోసమే 'మీ ఇంటికి మీ భూమి'

నూజివీడు రూరల్: నూజివీడు మండలంలోని పలు గ్రామాల్లో రైతుల రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న మీఇంటికి మీభూమి కార్యక్రమం శనివారం తుక్కులూరు, సిద్దార్ధనగర్ గ్రామాల్లో తహసీల్దార్ డి.వనజాక్షి ఆధ్వర్యంలో నిర్వహించారు. తహసీల్దార్ వనజాక్షి మాట్లాడుతూ తుక్కులూరు గ్రామాల్లో ఐదు అడంగల్ సవరణలు, ఏడు పట్టాదార్‌పాస్ పుస్తకాల కోసం అర్జీలు రాగా సిద్దార్ధనగర్ గ్రామంలో తొమ్మిది అడంగల్ సవరణలు, 15 పాస్‌బుక్‌లు మంజూరుకు రైతుల నుంచి అర్జీలు అందినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, ఆర్ఐ సాయి, వీఆర్వోలు పాల్గొన్నారు.

● **ముసునూరు:** రైతుల భూసమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన మీఇంటికి మీభూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని వేల్పుచర్ల ఎంపీటీసీ సభ్యుడు శ్రీరామచంద్రమూర్తి (రాము) అన్నారు. శనివారం చిల్లబోయినపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ కె.బీసీతారామ్ ఆధ్వర్యంలో మీ ఇంటికి మీభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా పలు భూసమస్యలపై రైతుల నుంచి 60 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు. పట్టాదార్ పాస్‌పుస్తకాల మంజూరుకు 22 అర్జీలు, అడంగల్ సవరణకు 30 అర్జీలు, ఆధార్ అనుసంధానానికి 8 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బళ్ళా శాంతకుమారి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

● **విస్సన్నపేట:** మీఇంటికి మీభూమి కార్యక్రమం శనివారం కలగర పంచాయతీ కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా పెద్దఎత్తున దరఖాస్తులు వచ్చాయి. పాస్‌బుక్‌లలో పేర్లుమార్పులకు సంబంధించి అడంగల్లో మార్పులకు సంబంధించి దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. అర్హులైన వారికి పాస్‌పుస్తకాలు తహసీల్దార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చిట్టిబాబు, ఆర్ఐ సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ మోతియా, స్థానిక వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.



తుక్కులూరులో మీ ఇంటికి మీభూమి గ్రామసభలో అడంగల్ రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్

● **ఆగిరిపల్లి:** గ్రామాల్లో వున్న భూసమస్యలను పరిష్కరించుకునేందుకు మీభూమి మీఇంటికి కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలని తహసీల్దార్ సిహెచ్ ఉమామహేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని ఈదర గ్రామంలో శనివారం మీఇంటికి మీభూమి కార్యక్రమం క్రింద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు భూసమస్యలపై అర్జీలు స్వీకరించి రైతులకు రుణఅర్హత కార్డులు, ఈ పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దన్నపనేని వెంకటసత్యనారాయణ (వేణు), వీఆర్వో జి.ఆంజనేయప్రసాద్, ఆర్ఐ పి.విజయ్‌లక్ష్మి, దేవస్థానం ఈవో జోగిరాంబాబు తదితరులు పాల్గొన్నారు.



కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ఆర్ఐవో ఆనంద్‌కుమార్

కళాశాలను తనిఖీచేసిన ఆర్ఐవో

ఆగిరిపల్లి: ఆగిరిపల్లి ఎం.వి.ఎన్ అండ్ వై.వి.ఎన్ జూనియర్ కళాశాలను శనివారం రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసర్ ఐనంపూడి ఆనంద్‌కుమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో ఆయన మొక్కలునాటి పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో ఖోఖో కోర్టును ప్రారంభించారు. కళాశాల నుంచి రాష్ట్రస్థాయి ఖోఖో జట్టుకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేదాంతం వెంకట శివయ్య, సీనియర్ లెక్చరర్ చండికనారాయణరావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చండిక నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి కోసం విద్యార్థుల పాట్లు

మండలంలోని నరసింహారావుపాలెం శివారు సిగుడిపాడు పాఠశాలలో చేతిపంపుల సరిగా పనిచేయకపోవడంతో విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. 5,6 ఆరుగురు విద్యార్థులు కలిపి 15 నిమిషాల పాటు పంపుకొడితేనే కొద్దిగా నీరువస్తుంది. అధికారులు స్పందించి ఈ చేతిపంపునకు వెంటనే మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. - చాట్రాయి

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

చాట్రాయి: మండలంలోని పోలవరం కె.ఆర్ కాలనీ పాఠశాలలో సక్రమంగా స్కూలుకు హాజరవుతున్న విద్యార్థులకు స్థానిక రైతు చల్లగుళ్ళ గోపాలకృష్ణయ్య శనివారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. జూలైలో అన్ని రోజులు పాఠశాలకు హాజరైన 12మంది విద్యార్థులకు రూ.20 చొప్పున, ఒక్కరోజు గైర్హాజరు అయిన 15 మంది విద్యార్థులకు రూ.10 చొప్పున అందజేశారు. గత ఐదేళ్ల నుంచి గోపాలకృష్ణయ్య నెలకు ఒకసారి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ఇస్తుండటంతో స్కూల్లో విద్యార్థుల సంఖ్య బాగా పెరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బేబిసరోజిని, గ్రామ ప్రముఖుడు బొర్రా భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పురసేవా పనితీరుపై మాట్లాడుతున్నఅమరయ్య

పురసేవా పనితీరుపై అవగాహన

నూజివీడు టౌన్: పురసేవా పనితీరును మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నోడల్ ఆఫీసర్ అమరయ్య అన్నారు. శనివారం నూజివీడు మున్సిపల్ పరిధిలో ఈఆర్వీలకు పురసేవా పనితీరుపై, ఆన్‌లైన్ సేవలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా లాగిన్ పెండింగ్‌లను ఏవిధంగా సవరించాలి, అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌రావు, ఈఆర్వీలు పాల్గొన్నారు.

నైపుణ్యం ఉంటేనే వృత్తిలో రాణింపు

చాట్రాయి: ప్రతి మనిషి తనపనిలో నైపుణ్యం పెంచుకుంటేనే పోటీ ప్రపంచంలో రాణించటానికి అవకాశం ఉందని, మైనార్టీ నాయకులు కరీముల్లా, అమీర్‌బాషా, జిలానీ అన్నారు. మండలంలోని తుమ్మగూడెం గ్రామంలో మైనార్టీఫైనాన్స్ కార్పొరేషన్, సి.డి.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన తాపీ కార్మికుల నైపుణ్య శిక్షణ ముగింపు సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి వందలకోట్లు ఖర్చుచేస్తుందని, అవగాహనతో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.డి.ఐ సంస్థ అధికారి రాకేష్, ట్రైనింగ్ సెంటర్ ఇన్‌చార్జ్‌లు శ్రీకాంత్‌బాబు, లాల్‌బహాదూర్ శిక్షణ పొందిన యువకులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకోవాలి

ముసునూరు: మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకున్నప్పుడే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తహసీల్దార్ కె.బీసీతారామ్, ఎంపీడీవో కె.పార్థసారథిలు అన్నారు. శనివారం వనం-మనంలో భాగంగా గోపవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను సర్పంచ్ నందిగం శ్రీనివాసరావుతో కలిసి తహసీల్దార్, ఎంపీడీవోలు మొక్కలు నాటారు.

జగన్ వ్యాఖ్యలు అనాగరికం

● టీడీపీ నాయకుల ధ్వజం

చాట్రాయి: భారతదేశంలోనే గొప్ప పరిపాలనాదృక్పథుడు, ప్రజాస్వామ్యవిలువలు తూచాతప్పకుండా పాటించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ్ని నడిరోడ్డుపై కాల్చిచంపినా తప్పులేదని వైసీపీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వై.ఎస్ జగన్ అనుచిత వ్యాఖ్యలు చేయటం అనాగరికమని జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మందపాటి బసవారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు బొట్టు రామచంద్రరావు, మండల తెలుగుదేశం నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, మరిడి వెంకటేశ్వరరావు, పుచ్చకాయల నేబుల్‌రెడ్డి, కొల్లివరప్రసాద్, పలగాని దుర్గారావు ధ్వజమెత్తారు. శనివారం తెలుగుదేశం నాయకులు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ జగన్ వ్యాఖ్యలు ఆయనలోని ఫ్యాక్షన్ సంస్కృతికి అద్దం పడుతున్నదని కొత్త రాష్ట్రం లోటుబడ్జెట్ ఉన్నప్పటికి తన పాలనాదృక్పథతతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలోనే గొప్పగా అమలు చేస్తున్న చంద్రబాబు జనరంజక పాలనతో రాబోయే ఎన్నికల్లో కూడా ఓటమితప్పదని గ్రహించి, ఇటువంటి అనాగరిక వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్షనేతగా జగన్ హుందాగా వ్యవహరించవలసి ఉండగా, విజ్ఞతమరిచి ముఖ్యమంత్రిని దూషించటం ఆయన మానసిక స్థితి తెలియజేస్తున్నదన్నారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేస్తున్న అట్లూరి వెంకటరవీంద్ర తదితరులు

'అట్లూరి' సేవలు అభినందనీయం

ముసునూరు: నూజివీడు నియోజకవర్గంలో అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ పేరంమద్దిరామయ్య, టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షులు శెట్టిపల్లి అప్పారావు అన్నారు. శనివారం లోపూడి గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలోని 50మంది విద్యార్థినీ విద్యార్థులకు అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ట్రస్ట్ అధినేత అట్లూరి వెంకటరవీంద్ర, విద్యార్థినీ విద్యార్థులకు నోటుపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జి.వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు లక్కపాము కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

What was the time taken by car..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
(1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465

2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
(1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894


3. $\sqrt{2499}\times\sqrt{730}\div\sqrt{899}$ = ?
(1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45

4. $\frac{1}{7}$(6785.2 ÷ 9.999 × 9.5 + 8967.89 ÷ 9)=?
(1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785

5. $\sqrt[3]{5831}\times 39.86+\sqrt{15129}+22022.2\div 11=?^2$
(1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.

Days	P	Q
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
(1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
(5) None of these

7. What was the time taken by Car Q on Wednesday?
(1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
(5) None of these

8. What was the average time taken by Car P in all the five days?
(1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
(5) None of these

9. What was the average distance travelled by Car P and Q on Thursday?
(1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
(5) None of these

10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
(1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
(5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
(1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220

12. 50 44 52 80 134 220 ?
(1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324

13. 1115 608 355 229 166.5 ?
(1) 134.50 (2) 135 (3) 135.30
(4) 135.75 (5) None of these

14. 220 219 223 196 212 (?)
(1) 138 (2) 87 (3) 127 (4) 327
(5) None of these

15. 62 74 98 134 182 ?
(1) 232 (2) 233 (3) 222 (4) 223
(5) None of these

16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
(1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
(5) None of these

17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000 respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
(1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
(1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
(3) 12 litres/min (4) 16 litres/min
(5) $\frac{27}{2}$ litres/min

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
$\Rightarrow \frac{35}{100}\times 500-\frac{20}{100}\times 1600+?=60$
⇒ 175 – 320 + ? = 60
⇒ ? = 320 + 60 – 175 = 205

2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
$\Rightarrow ?\approx 7839\div\frac{7}{100}\times 880+618$
$=7839\times\frac{100}{880\times 7}+618$
= 127.25 + 618 = 745.25 ≈ 744

3. (5) $\sqrt{2499}\times\sqrt{730}\div\sqrt{899}$
= 50 × 27 ÷ 30 = 45

4. (2) $\frac{1}{7}$(6785.2 ÷ 9.999 × 9.5 + 8967.89 ÷ 9)
$\approx\frac{1}{7}(6785\div 10\times 10+8968\div 9)$
$=\frac{1}{7}(6785+996.44)$
$=\frac{1}{7}\times 7781.44=1111.63\approx 1112$

5. (5) $\sqrt[3]{5831}\times 39.86+\sqrt{15129}+22022.2\div 11$
$=?^2$
$\Rightarrow ?^2\approx 18\times 40+123+22022\div 11$
$\Rightarrow ?^2=720+123+2002$
$\Rightarrow ?^2=2845=53.33\approx 53$

(6-10) :

6. (3) Required time = $\frac{90}{18}$ = 5 hrs.

7. (1) Required time = $\frac{160}{10}$ = 16 hrs.

8. (2) Required average
$=\frac{\frac{100}{5}+\frac{140}{7}+\frac{150}{3}+\frac{120}{12}+\frac{90}{18}}{5}$
$=\frac{20+20+50+10+5}{5}=\frac{105}{5}=21$ hrs.

9. (4) Required average
$=\frac{120+180}{2}=\frac{300}{2}=150$ km

10. (2) Required difference
$=\frac{160}{10}-\frac{90}{18}=16-5=11$ hrs.

(11-15) :

11. (2) The number series is :
16 37 75 140 **247** 416
+21 +38 +65 +107 +169
+17 +27 +42 +62
+10 +15 +20

12. (1) The number series is :
$1^3+7^2=50$
$2^3+6^2=44$
$3^3+5^2=52$
$4^3+4^2=80$
$5^3+3^2=134$
$6^3+2^2=220$
$7^3+1^2=$ **344**

13. (4) The number series is :
1115 608 355 229 166.5 **135.75**
–507 –253 –126 –62.5 –30.75
+254 +127 +63.5 +31.75

14. (2) The number series is :
$220+(1)^3=219$
$219+(2)^3=223$
$223+(-3)^3=196$
$196+(4)^3=212$
$212+(-5)^3=$ **87**

15. (5) The number series is :
62 + 12 = 74
74 + (12 × 2) = 98
98 + (12 × 3) = 134
134 + (12 × 4) = 182
182 + (12 × 5) = **242**

16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
∴ Amount of milk = 40 litre & water = 16 litre
He replaces 21 litre milk and water mixture.
Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
New amount of milk = (40 – 15) = 25 litre
New amount of water = (16 – 6) = 10 litre
He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
Amount of milk added = 9 litre
Amount of water added = 6 litre
Amount of honey added = 6 litre
New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre.
It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8
⇒ ak = 2 litre & bk = 2 litre
⇒ $a : b$ = 1 : 1

17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
Total amount = $\frac{61}{25}$ × 15000 = ₹ 36600
Share of Deepak in profit = $\frac{6}{61}$ × 36600
= ₹ 3600

18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
⇒ 8(2a – b) = 60
$\Rightarrow 2a-b=\frac{15}{2}$ ....(i)
Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
Thus, the flow rate of outlet becomes greater than the inlet.
⇒ 1.5 b ≥ 2 a
$\Rightarrow b\geq\frac{4a}{3}$
Thus, minimum $b=\frac{4a}{3}$
Substituting in equation (i)
$\Rightarrow 2a-\frac{4a}{3}=\frac{15}{2}$
$\Rightarrow\frac{2a}{3}=\frac{15}{2}$
$\Rightarrow a=\frac{45}{4}$ litres/min
$=4\times\frac{45}{12}=15$ litres/min
Thus, $b=\frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్ఎఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ
అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.
డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీరింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్
అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజిఎన్ఆర్ఇజిఏ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఏ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.
మొత్తం ఖాళీలు: 77
పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8
అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 50
పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఏ/ బిసిఏ
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.
సీట్ల సంఖ్య: 100
అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.
జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017
దరఖాస్తు ఫీజు: రూ.300
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017
వెబ్‌సైట్: www.gitam.edu

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర- నక్షత్రం
న్యూప్యాలెస్ - గ్రీన్‌కార్డ్
శ్రీకృష్ణా - గౌతమ్‌నంద
వెంకట్రామా - ఫిదా

పిల్లల ఆట వస్తువులు సిద్ధం



తిరువూరు : విద్యార్థులు ఆటలాడుకునేందుకు అవసరమైన క్రీడా సామగ్రి స్థానిక ఎమ్మార్సీ భవనానికి చేరుకున్నాయి. మండలంలోని 83 ప్రాథమిక, ప్రాథమికోన్నత ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థుల్లో క్రీడాసామర్థ్యం పెంచేందుకు అవసరమైన ఆట వస్తువులు దిగుమతి కాగా వాటిని ఎంఈవో సిహెచ్.రామకృష్ణ పరిశీలించారు. త్వరలో వీటిని ఆయా పాఠశాలలకు అందించటం జరుగుతుందన్నారు.

ప్రైవేట్ స్కూల్స్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కృష్ణారావు



గంపలగూడెం : ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉటుకూరుకు చెందిన చెరుకూరి కృష్ణారావు శనివారం ఎంపికయ్యారు. ఈమేరకు గుడివాడ వికాస్ రెయిన్‌బో స్కూల్లో కృష్ణారావు ప్రమాణస్వీకారం చేశారు. గతంలో కృష్ణారావు మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా, లయన్స్‌క్లబ్ సభ్యుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఉటుకూరు సిద్దార్థ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్‌గా పనిచేస్తున్నారు.

నేడు హ్యాపీ సండే

తిరువూరు : స్థానిక పాతబస్‌స్టాండ్ శివాలయం వద్ద ఆదివారం హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహించనున్నట్టు కమిషనర్ జి.రఘుకుమార్ తెలిపారు. ఉదయం గం7ల నుంచి నిర్వహించే కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది ప్రజలు పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

జీఎస్టీపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న లీలారాణి

గంపలగూడెం : మండలంలోని వస్త్ర వ్యాపారులకు గంపలగూడెం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ లీలారాణి మాట్లాడుతూ జీఎస్టీపై లేనిపోని అనుమానాలు పెట్టుకోకుండా సమాచార టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. జీఎస్టీపై ఉన్న అనుమానాలను వ్యాపారులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కమలకుమారి, స్పెషలాఫీసర్ ఆలీఖాన్, గంపలగూడెం వర్తకసంఘం అధ్యక్షుడు సుబ్బారావు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరి!

- గతంకంటే పెరిగిన సాగు విస్తీర్ణం
- రైతుల్లో హర్షాతిరేకాలు


చీమలపాడులో వరినాట్లతో కళకళలాడుతున్న పొలాలు

ఎ.కొండూరు : గత రెండేళ్లుగా సకాలంలో వర్షాలు లేక అరకొరగా వరి సాగుచేస్తున్న రైతులు ఈఏడాది ముమ్మరంగా నాట్లను వేస్తున్నారు. ఎ.కొండూరు మండలంలో ప్రధానంగా చెరువులు, వాగులు, బోర్లపైనే వరిసాగు చేస్తున్న రైతులు గత వేసవిలో వచ్చిన సాగర్‌జలాలతో కొంతమేర నిండిన చెరువులు జూలై నెలలో పడిన వర్షాలకు చెరువులు నిండటంతో నాట్లకు రైతులు శ్రీకారం చుట్టారు. గత ఏడాది 17వందల హెక్టార్లలో సాగుచేయగా ఈఏడాది 2వేల హెక్టార్లలో సాగుచేసినట్టు వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇప్పటికీ బోర్లలో నీరు సంవృద్ధిగా ఉండటంతో బోర్ల కింద నాట్లు వేసే ప్రక్రియకు రైతులు ప్రారంభించారు. మండలంలోని రామచంద్రాపురం, చీమలపాడు, కృష్ణారావుపాలెం, రేపూడితోపాటు కొన్ని మెరక ప్రాంతాలైన గ్రామాల్లో వరినాట్లు వేయని రైతులు ఈ సంవత్సరం వరినారును సిద్ధం చేసుకుని ప్రస్తుతం పడుతున్న అరకొర వర్షాలకు దమ్ములు చేయించి నాట్లు వేస్తున్నారు. వరిసాగు పూర్తిస్థాయిలో ఉండటంతో ఆహారధాన్యాల కొరత కూడా తీరుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రెవెన్యూ గ్రామ సభల్ని సద్వినియోగం చేసుకోవాలి



చిట్టేలలో రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రరాజు; కోడూరులో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ సురేష్‌కుమార్

తిరువూరు/ఎ.కొండూరు : రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 'మీ ఇంటికి-మీ భూమి' గ్రామసభల్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం తిరువూరు మండలంలోని చిట్టేల గ్రామంలో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సాగుభూముల ఆన్‌లైన్ సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ టి.రామచంద్రరాజు, ఆర్ఐ ప్రసాదు, సర్వేయర్ సారంగపాణి, కట్టలేరు నీటి సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు. ఎ.కొండూరు మండలంలోని కోడూరు గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ రైతులు తమ హక్కు పత్రాల ద్వారా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందాలని, మార్పులు, చేర్పులకు కూడా మంచి అవకాశమని, గ్రామాల్లో జరిగే ఈ సదస్సుల్లో అర్జీ పెట్టుకుంటే తక్షణం పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. గ్రామంలో కొత్తగా మంజూరైన వారికి పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గొల్లపూడి శ్రీదేవి, సర్పంచ్ షేక్ నాగేంద్రం, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సమష్టి కృషి చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి

విస్సన్నపేట : తిరువూరు నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి పార్టీశ్రేణులు సమిష్టిగా కృషిచేయాలని జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి కోరారు. శనివారం విస్సన్నపేటలో బీజేపీ సర్వసభ్యసమావేశం జరిగింది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జన్మభూమి కమిటీలు రద్దుచేశారని, ప్రస్తుతం కమిటీల వల్ల అభివృద్ధిలో లోపం జరిగిందన్నారు. బూత్‌స్థాయినుంచి పార్టీని మరింతబలోపేతం చేసుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 106సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి పార్టీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అరుణ, మహిళా నాయకురాలు శాంతి, జిల్లాకార్యదర్శి మీసాలసత్యనారాయణ, మైనార్టీమోర్చా అధ్యక్షుడు ఎస్.కె బాజిబాబా, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ జి.వీరభద్రరావు, తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ దారామాధవరావు, మండలప్రధాన కార్యదర్శి మాచిన అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉన్నత చదువు లక్ష్యం కావాలి


మాట్లాడుతున్న ఎస్సై సురేష్‌కుమార్

తిరువూరు/గంపలగూడెం: విద్యార్థులు ఉన్నత చదువులే లక్ష్యంగా సాధన చేయాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించి తమ కుటుంబానికి పేరుప్రఖ్యాతులు తేవాలని స్థానిక ఎస్సై సురేష్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక అక్షర డిగ్రీ కాలేజీ ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్, మత్తుపదార్థల విషసంస్కృతికి దూరంగా ఉండాలని చదువులో పోటీతత్వం అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల డైరెక్టర్ ఏఆర్ ధనుంజయ, తెలుగు అధ్యాపకుడు ముంగా జయరాజు, గద్దె కృష్ణారావు, బ్రహ్మచారి తదితరులు ప్రసంగించారు. స్థానిక శ్రీవాహిని ఇంజనీరింగ్ కాలేజీలో పట్టణంలోని శ్రీనిధి జూనియర్ కాలేజీ ప్రెషర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. తోటమూల విశిష్ఠ జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈసందర్భంగా గంపలగూడెం ఎస్ఐ శివరామకృష్ణ మాట్లాడుతూ ర్యాగింగ్ భూతాన్ని విద్యార్థులంతా తరిమికొట్టాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. కళాశాల కరస్పాండెంట్ యడ్లపల్లి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ జాన్ మియా, కిరణ్‌ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.